ఆంధ్రజ్యోతి

ప్రచురణ

www.navyaweekly.com

నవ్య

వీక్లీ

11-5-2016

₹:20

Mohan
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం - 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

హైదరాబాద్ - అబిడ్స్ రోడ్ | సోమాజిగూడ | కూకట్‌పల్లి | A.S. రావు నగర్ | దిల్‌సుఖ్‌నగర్ | చందానగర్ • కరీంనగర్ • వైజాగ్ - ద్వారకా నగర్ 1 | ద్వారకా నగర్ 2
గాజువాక • విజయవాడ • గుంటూరు • కాకినాడ • రాజమండ్రి • భీమవరం • తిరుపతి • నెల్లూరు • వరంగల్ • శ్రీకాకుళం • ఒంగోలు • ఖమ్మం • అనంతపురం • విజయనగరం • కడప • చెన్నై - టీ. నగర్
కథెడ్రల్ రోడ్ | అన్నానగర్ | పురసైవాక్కం | మైలాపూర్ | వేలచేరి • కోయంబత్తూరు • సేలం • వెల్లూర్ • కాంచీపురం • పుదుచ్చేరి • తిరునెల్వేలి • కరూర్ • తిరుచి • మదురై • తూత్తుక్కుడి
నాగర్‌కోయిల్ • బెంగళూరు - డికన్‌సన్ రోడ్ | జయనగర్ | మారతహళ్ళి | కోరమంగళ • మంగళూరు • బళ్ళారి • ఢిల్లీ - పితంపుర | రజౌరి గార్డెన్ | ప్రీత్ విహార్ • గుర్గాన్ • నోయిడా
దుబాయ్ - కరామా సెంటర్ | మీనా బజార్ | గోల్డ్ సూక్ | షార్జా. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును.) www.khazanajewellery.com

సరదాగా

ముందుగా వెళితే...

రాత్రి ఎనిమిదైంది. చరణ్ ఇంకా ఆఫీసులో కూర్చుని పని చేసుకుంటున్నాడు. బాస్ అది చూసి, "ఏమయ్యా చరణ్, అసలే కొత్తగా పెళ్ళయినవాడివి, ఇంటికి వెళ్ళాలనిపించడం లేదా? ఇంకా పని చేస్తూనే ఉన్నావ్? ముసిముసిగా నవ్వుతూ అడిగాడు. "ఏం లేదు సార్, మా ఆవిడ కూడా ఉద్యోగం చేస్తుంది. విషయం ఏంటంటే ముందుగా ఎవరైతే ఇంటికి వెళతారో... వెళతారో... అని చేతులు నలుపుకోసాగాడు.

"ఆ..ఎవరు ముందు ఇంటికి వెళితే...ఆ తర్వాతేంటి? ముందుకు వంగి మరీ అడిగాడు కుతూహలంగా.

"అదికాదండీ, ఎవరైతే ముందు ఇంటికి వెళితే వాళ్ళే వంట చేయాలి సార్" సిగ్గుపడుతూ చెప్పాడు చరణ్.

ఒక ప్రశ్న?

ఇంటికి దగ్గర్లోనే ఉన్న గుళ్ళో ఎవరో స్వామీజీ ఉన్నారని తెలిసి వెళ్ళాడు రాఘవ. ఎవరూ లేని సమయం చూసి ఆయన్ని కలిశాడు. ఇలా అడిగాడు, "స్వామీ! ఆత్మీయతలు లేని ఈ మనుషులు, బంధాలకు విలువ ఇవ్వని ఈ సమాజం ఇవన్నీ చూసి విసిగిపోయాను. వీటినుంచి నాకు విముక్తి కావాలి. సన్యాసం తీసుకుందామనుకుంటున్నాను స్వామీ! తదుపరి కర్తవ్యమేవిటో ఉపదేశించండి" అంటూ చేతులు జోడించి ప్రార్థించాడు. స్వామీజీ నవ్వుతూ, నీ పరిస్థితేంటో నాకర్థమైంది. కానీ నీవు సన్యాసం తీసుకునే ముందు ఒక పనిచేయాలి. దగ్గరలోని దట్టమైన అడవిలోకి వెళ్ళి, ఏ దారిలో అయితే వెళ్ళావో మళ్ళీ అదే దారిలో తిరిగి రా! అప్పుడు నీ సన్యాసం గురించి ఆలోచిద్దాం! అన్నారు. సరే స్వామీ! కార్యం జయప్రదం అయ్యేలా ఆశీర్వదించండి! అంటూ స్వామీజీ ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాడు రాఘవ. రాళ్ళు, రప్పలు, ముళ్లు, పొదలు దాటుకుంటూ దట్టమైన అడవిలోకి ప్రవేశించాడు. అక్కడో పాడుపడిన దేవాలయం కనిపించింది. ఇంత దట్టమైన అడవిలో ఈ గుడి ఎవరు కట్టారబ్బా! అనుకుంటూ ముందూ వెనుకా చూసుకోకుండా ఆలయం లోపలికి వెళ్దామని అడుగులేశాడు. అంతే, దబ్బున ఒక గోతిలో పడిపోయాడు. మొదట దాన్ని చూసి గొయ్యి అనుకున్నాడు కానీ కాదు దేవాలయ ప్రాంగణంలోని పాడుపడిన నుయ్యి! దాదాపు 20 అడుగుల లోతు ఉందది. పైకి రావడానికి ప్రయత్నాలు మొదలెట్టాడు. పగటిపూట ఎలాగో కష్టపడి ఓ 5 అడుగులు పైకి ఎక్కుతున్నాడు. రాత్రయ్యేటప్పటికి 4 అడుగులు కిందికి జారిపోతున్నాడు. ఇలా 5 అడుగుల పైకి ఎక్కితే, 4 అడుగులు కిందికి జారిపోవడం జరుగుతోంది. ఇలాగే ఎక్కితే రాఘవ నూతిపైకి రావడానికి ఎన్నిరోజులు పడుతుంది? ఇదీ ప్రశ్న.

సమాధానం

16 రోజులు. ఐదడుగులు ఎక్కితే, నాలుగడుగులు జారుతున్నాడు. అంటే రోజుకొక అడుగు. ఈ లెక్కన 15 రోజులకు 15 అడుగులు. ఆఖరిరోజున పగటిపూట ఐదడుగులు ఎక్కేసి నూతిపైకి తేలాడు. కాబట్టి 15+1=16 రోజులు పట్టింది రాఘవ పైకి రావడానికి.

అడపా దడపా నవ్వబ్బా

Jayadev



8

గ్రాఫిక్స్‌ని తలపించే ప్రకృతి దృశ్యాలు

గ్రాఫిక్స్ ఒక సర్వోన్నతమైన టెక్నాలజీ. మానవుడి అద్భుత సృష్టి. కానీ అంతకు మించి, ప్రపంచంలో వాటిని తలపించే అద్భుత సుందర ప్రదేశాలెన్నో! మిణుగురు పురుగుల ద్వీపాలు, ఘనీభవించిన చెరువులు, రెయిన్‌బో పర్వతాలు...అబ్బో! ఎన్నో ఆశ్చర్యాలు.

40

ఎలా ఎలా ఎలా తెలుపను? ఎదలోని ప్రేమను?

ప్రేమను వ్యక్తీకరించడానికి భయమా? చెబితే కాదంటారని గుబులా? ఓ పని చెయ్యండి, కొన్ని టిప్స్ ఉన్నాయ్! అవి ఫాలో అయిపోండి.

72

ఇంటర్వ్యూ

మా పల్లెలో గోపాలుడు చిత్రంలో చేపల పులుసుతో గొప్ప హాస్యం పండించి వెలుగులోకొచ్చిన వెయ్యి చిత్రాల నటి వై. విజయ ఇంటర్వ్యూ....

సీరియల్స్

మృత్యుంజయుడు	18
డేర్ డెవిల్	32
కామరూప	44
నిండు నూరేళ్లు	58

కథలు

వాత్సల్యపు ఒడి	10
విశ్వాసం	26
భాయ్‌దూజ్	37
సూపర్ టీచర్ సింద్రోమ్	52
మరోలా అనుకోకండి	64

ఫీచర్స్

సురభి-15, కంతుగాడి కాశీయాత్ర-16, సినీ నారాయణీయం-24, ఆరోగ్యమే మహాభాగ్యం-31
క్రైమ్-42, వంటలు-49
విజయ విలాసం-50, మనమీదేనట్రోయ్-55
విచిత్ర అద్భుత ప్రదేశాలు-56
పుస్తక సమీక్ష-63
రామాయణం-66 సౌభాగ్యచక్రం-68
నవ్యసినిమా-69, ఆయన్ని చేసుకుందామనుకున్నా-70
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: కేథరిన్
ఫొటో: గోపీకృష్ణ

రచనలు, కథలు పంపవలసిన చిరునామా

నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. **email: navyaweekly@andhrajyothy.com**

కాదా?

కల్యాణి కవలలను కన్నది. ఇద్దరూ మగ పిల్లలే! పెంచే స్తోమత లేక ఇద్దరినీ దత్తత ఇచ్చింది. సూర్యాన్ని అమెరికాలో స్థిరపడిన తెలుగు వారు దత్తత తీసుకుంటే, చంద్రాన్ని ఆస్ట్రే లియాలో స్థిరపడిన తెలుగువారు దత్తత తీసు కున్నారు. పాతికేళ్ళు గడిచాయి. అమెరికాలో పెరిగి పెద్దవాడైన సూర్యం ఫోటోను కల్యాణి చూసింది. చూడచక్కగా ఉన్నాడు. ఆస్ట్రేలియాలో పెరిగి పెద్ద వాడైన చంద్రాన్ని చూడాలనిపించిందామెకు. వాడి ఫోటో లేదు. కన్నీళ్ళు పెట్టుకుంది. ఆమెను ఓదా రుస్తూ అన్నాడిలా భర్త.

"ఏడుపెందుకే పిచ్చిదానా? ఇద్దరూ కవలలు. సూర్యాన్ని చూస్తే చంద్రాన్ని చూసినట్టు కాదా?"

ఎందుకు?

చర్చిలో పెళ్ళి. పదేళ్ళ కొడుకుసహా కొత్తజంటను ఆశీర్వదించడానికి వచ్చిందామె. ఉంగరాలు మార్చు కున్న జంటను చూశాడు కొడుకు. అలాగే తెల్లని దుస్తుల్లో దేవదూతలా మెరిసిపోతున్న పెళ్ళికూతుర్ని చూశాడు. తల్లిని అడిగాడిలా.

"పెళ్ళికూతురేంటి మమ్మీ, వైట్‌డ్రస్ వేసుకుంది, ఎందుకు?"

"ఎందుకంటే...పెళ్ళి కదా! పెళ్ళి అంటే ఆనందం. అలాగే ఈ రోజు ఆమె జీవితంలో మరచిపోలేని రోజు. హ్యాపీయెస్ట్ డే. అందుకు." అంది తల్లి. అలాగా అని ఆలోచనలో పడ్డాడు ఆ కుర్రాడు. తర్వాత పెళ్ళికొడుకుని చూసి తల్లిని మళ్ళీ అడిగాడిలా.

"మరి పెళ్ళికొడుకు ఎందుకు బ్లాక్‌డ్రస్‌లో ఉన్నాడు?"

●●●

లెక్కల టీచర్ పాఠం చెబుతూ అడిగిందిలా.

"వెయ్యి కేజీలు ఒక టన్నుకి సమానమైన పక్షంలో మూడు వేల కేజీలు...?

"టన్ను...టన్ను...టన్నుకి సమానం" గట్టిగా గొప్పగా చెప్పాడు ఓ విద్యార్థి.

●●●

తననెవరో రివాల్వర్‌తో షూట్ చేసి చంపి నట్టుగా కల కన్నాడు రవి. మర్నాడు నిద్రలేస్తూనే తిన్నగా బ్యాంక్‌కి వెళ్ళి తన ఎకౌంట్ క్లోజ్ చేశాడు.

"ఏమైంది సార్? ఎందుకింత పట్టుదలగా ఎకౌంట్ క్లోజ్ చేశారు?" అడిగాడు మేనేజర్. సమాధా నంగా అక్కడ ఉన్న స్లోగన్‌కేసి చేయి చూపించాడు రవి.

అక్కడ ఇలా రాసి ఉంది.

మీ కలలను మేం నిజం చేస్తాం!!

-వైనతేయ

w m w w

నవ్య

సంపుటి: 13 సంచిక: 10

11-5-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎస్.జగన్నాథశర్మ

మొదటి పేజి

నిండునూరేళ్ళు

సీతామాలక్ష్మికి తొంభై ఏళ్ళు. ముదుసలి. నడుము వంగింది. కనుచూపు తగ్గింది. అయినా ఆరోగ్యానికి ఢోకా లేదు. తలనొప్పి కూడా ఎరుగదామె. ఇప్పటికీ ఎంచక్కా చెరకు తింటుంది. జామకాయలను కొరుక్కు తింటుంది. అరగని వస్తువు లేదు. దేనినైనా అరిగించుకుంటుంది. భర్త లేడు. పోయాడు. ఆయనపోయి నలభై ఏళ్ళయింది. పిల్లలున్నారు. ఇద్దరబ్బాయిలూ, ఇద్దరమ్మాయిలూ. అబ్బాయిలిద్దరూ, ఓ అమ్మాయీ విదేశాల్లో ఉన్నారు. ఓ అమ్మాయి ఇక్కడే కలకత్తాలో ఉంటోంది. ఎవరు ఎక్కడున్నా వారెవరూ సీతామాలక్ష్మిని పట్టించుకోరు. కనీసం ఫోన్ చేసి పలకరించరు. అయినా పిల్లల్ని పల్లెత్తు మాటనదామె. పోషించట్లేదని మొరపెట్టుకోదు.

ఏనాటిదో పెంకుటిల్లు. వెనుకభాగం అంతా పడిపోయింది. ముందు భాగంలో ఓ గది మాత్రం మిగిలి ఉంది. ఆ గదిలో ఉంటోంది సీతామాలక్ష్మి. ఎప్పుడు కూలుతుందో తెలియని ఆ గదిలో నిర్భయంగా, ధైర్యంగా ఉంటోందామె. గది నిండా పాతకాలం బొమ్మలూ, పుస్తకాలూ, ఆల్బమ్‌లూ, గ్రామఫోను రికార్డులూ, రేడియోలు... చాలావాటిని దాచి పెట్టుకుంది. వాళ్ళాయన చేతిగడియారం, కళ్ళద్దాలు కూడా దాచి పెట్టిందామె. విలువైనవి అంటుంది వాటిని. అందులో ఏది పోయినా విలవిల్లాడిపోతుంది.

పొద్దున అయిదింటికి మేల్కొంటుంది సీతామాలక్ష్మి. కిలోమీటరు దూరంలో ఉన్న ఏటికి పెద్దగా పాడుకుంటూ బయలుదేరుతుంది. భక్తిపాటలు పాడదు. పాడేవన్నీ సినిమా పాటలే! పాతసినిమా పాటలు పాడుతుంది. అరిగిపోయిన రికార్డులా ఉంటుందామె గొంతు. బాగోదు. అయినా సిగ్గుపడదు. ఎవరేమంటారో అని పట్టించుకోదు. పాడుకుంటూ ఏటికెళ్ళి స్నానం చేస్తుంది. స్నానం చేసి, ఓ రాగిచెంబు నిండా నీరు తీసుకుని, ఆ చెంబుతో నాగేశ్వరాలయానికి వస్తుంది. ఏనాటి ఆలయమో! పాము పడగ నీడన పెద్ద శివలింగం ఉందక్కడ. ఆ లింగం మీద చెంబులోని నీరు పోసి 'నమశ్శివాయ! నమశ్శివాయ' అంటుంది. లింగాన్నోసారి తాకి, ఆ చేతిని తలకు రాసుకుంటుంది. శివలింగాన్ని చూస్తూ కూర్చుంటుంది. ఎప్పటెప్పటి జ్ఞాపకాలో తవ్వి తలపోసుకుంటుంది.

భర్త బతికి ఉన్న రోజుల్లో... ఆయనా, పిల్లలుసహా ఆలయానికి గుర్రపుబగ్గీ మీద హుందాగా వచ్చేది సీతామాలక్ష్మి. ఆలయానికి ఆ రోజుల్లో గొప్ప పేరుండేది. చెంబుడు నీళ్ళు పోసి కోరుకుంటే ఆ కోరిక ఎలాంటిదైనా శివుడు తీరుస్తాడని అప్పట్లో ప్రతీతి. భక్తులకు కొదవుండేది కాదు. పెద్దాడికి ఈ లింగం అంటే ఎంత భక్తో చెప్పలేం. వాడికి ఏది కలిసొచ్చినా అంతా శివుని అనుగ్రహం అనేవాడు. అభిషేకం చేస్తూ కూర్చునేవాడు. చిన్నదానికి కూడా ఈ ఆలయం అంటే తెగపిచ్చి. ఇక్కడి నందివర్ధనాలూ, పున్నాగలంటే పడిచచ్చేది. మాలలు గుచ్చి ముస్తాబయ్యేది. ఇంట్లో ఉన్న పిల్లనగ్రోవి ఇక్కడే ఈ ఆలయం శివరాత్రి ఉత్సవాల్లో చిన్నవాడికి కొన్నదే! అలాగే అమ్మాయిల చందనపుబొమ్మలు కూడా.

బాగా ఎండ ఎక్కేంత వరకూ ఇంతే! ఒకొక్క జ్ఞాపకాన్నీ చప్పరించి, ఆకలేస్తే అప్పుడు ఇంటికి చేరుకుంటుంది మాలక్ష్మి. పాత గ్రామఫోన్ రికార్డులను తుడిచి పెట్టి, పాటలు వింటుంది. పాటలు వింటూనే పిడికెడు బియ్యం ఉడకేసుకుంటుంది. అందులో ఏ కందిపొడో, నువ్వులపొడో వేసుకుని నాలుగు ముద్దలు తింటుంది. ఆ ముద్దలు తింటున్నంతసేపూ మళ్ళీ జ్ఞాపకాలే! పెద్దదానికి కందిపొడి, ఉల్లిపాయ ఉంటే చాలు! నగలూ నాణ్యాలూ అక్కరలేదు. నువ్వులపొడి అంటే చిన్నాడికి చెప్పలేనంత ప్రీతి. వాడు చదువుకున్న రోజుల్లో లంచ్‌బాక్స్ నిండా నువ్వులపొడి అన్నమే! ఆయనకి కూడా నువ్వులపొడి, ముక్కలపులుసంటే చెప్పలేనంత ఇష్టం. నువ్వులపొడిలో కలిపిన అన్నం ముద్దను ముక్కలపులుసులో ముంచి తింటూ సీతా! నువ్వు పెట్టే ముద్దుకన్నా, ఈ ముద్ద రుచి ఎక్కువే అనేవారాయన. నవ్వలేక చచ్చేది తను.

జ్ఞాపకాలు నగల్లాంటివి. వాటిని పెట్టుకోని రోజు లేదు సీతామాలక్ష్మి. అలాగే జ్ఞాపకాలు వాడిపోని పువ్వుల్లాంటివి. వాటి పరిమళాలను ఆఘ్రాణించని ఘడియ లేదు సీతామాలక్ష్మికి. జ్ఞాపకాలు కునుకుల్లాంటివి. క్షణక్షణం వాటితో సేదదీరుతుంది సీతామాలక్ష్మి. ఆ జ్ఞాపకాలతో తొంభై ఏళ్ళు కాదు, నూరేళ్ళొచ్చినా ఆరోగ్యానికి ఢోకా లేదంటుందామె.

నవ్య

సెకండ్ ఒపీనియన్

కొద్దిపాటి జ్వరం వచ్చినా, నొప్పి అనిపించినా కంగారే! హాస్పిటల్‌కు వెళితే ఏం చెబుతారో? ఎన్ని పరీక్షలు చేయించాలో అని ఒకటే దిగులు! తీరా హాస్పిటల్‌కు వెళితే రోగం ఉందో లేదో తెలియదు కానీ వాళ్ళు చేయించే టెస్ట్‌లు చూస్తే హార్ట్ ఎటాక్ రావడం మాత్రం గ్యారెంటీ! ఆ టెస్ట్‌లు, ఈ టెస్ట్‌లు అంటారు, ఏం లేకపోయినా పొట్ట కోయాలంటారు... అబ్బో, ఇలాంటి వెన్నో! అలాంటి అనుభవమే ఎదురైంది అబ్రహాంకి.

కేరళలోని కొచ్చికి చెందిన అబ్రహాం కురియన్ సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్. ఒకరోజు అతడి భార్య ప్రతిభకు పొత్తికడుపులో నొప్పి రావడంతో కార్పొరేట్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళాడు. ఆ టెస్ట్ ఈ టెస్ట్ అంటూ సాయంత్రం వరకూ తిప్పారు. సిటీస్కాన్ చేశారు. పొత్తి కడుపులో ఉన్న ఫ్లూయిడ్ వల్ల ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, దానికారణంగానే ఆమెకు నొప్పి వస్తోందన్నారు. మందు

లకు తగ్గదని, ఆపరేషన్ చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. మెడికల్ ఇన్స్యూరెన్స్ ఏజెంట్ మొత్తం 90 వేలకు లెక్క తేల్చాడు. వెంటనే ఆపరేషన్ చేయక పోతే ప్రాణాలకే ముప్పని కంగారుపెట్టాడు డాక్టర్! ఏం చేయాలో తెలియక కంగారుపడుతూ కూర్చున్న అబ్రహాం తన తల్లిదండ్రులను సలహా అడిగాడు. వాళ్లు ఇంకో డాక్టర్ దగ్గరకు వెళ్ళి సెకండ్ ఒపీనియన్ తీసుకోమని చెప్పారు. వాళ్ళిచ్చిన సూచన నచ్చింది అబ్రహాంకి. ఆలోచించాడు. సెకండ్ ఒపీనియన్ కోసం ఓ గైనకాలజిస్ట్ దగ్గరకు తీసుకెళ్ళాడు. అన్నీ చూశాక అసలు ఆపరేషన్ అవసరం లేదని, ఎటువంటి మందులూ వాడకుండానే తగ్గిపోతుందనే మాట గైనకాలజిస్ట్ నోటి నుంచి విని కురియన్ ఆశ్చర్యపోయాడు. మరి రిపోర్టుల్లో ఉన్న ఫ్లూయిడ్స్ సంగతేంటని అడిగిన అతనితో పోస్ట్ ఓవ్యులేషన్ సమయంలో ఆ విధంగా ఒక్కోసారి జరుగుతుందని, ఏ విధమైన కంగారు అవసరం లేదని విడమరిచి చెప్పింది డాక్టర్. ఒకటి రెండు రోజుల్లోనే ప్రతిభ నొప్పి మటుమాయం. దాంతో కుదుటపడిన అబ్రహాం ఆలోచనలు డాక్టర్లపైకి మళ్ళాయి. వైద్యాన్ని వ్యాపారం చేసేశారు అని తెగ ఇదైపోయాడు. డబ్బుకోసం పొట్ట కోయటానికి కూడా వెనకాడటంలేదెందుకు? అని ఆలోచించసాగాడు. చివరికి తన అనుభవం ఇతరులకు ఉపయోగపడితే చాలు అనుకొని సోషల్ మీడియాలో తన స్టోరీని పోస్ట్ చేశాడు అబ్రహాం. అంతేకాదు "రోగులూ జాగ్రత్త! డాక్టర్లు ఆపరేషన్ అంటే, ఒకటి కాదు రెండు మూడు ఒపీనియన్లు తీసుకొని మరీ జాగ్రత్తపడండి" అంటూ హితం చెబుతున్నాడు.

మెయిల్ బాక్స్

నిండు నూరేళ్ళు

గత జ్ఞాపకాల నేపథ్యంతో ప్రారంభమైన నిండు నూరేళ్ళు సీరియల్ ఆకట్టుకుంటోంది. మనసు ఒకచోట, మనువు ఒకచోట ఉండకూడదని ఈ తరం యువతకు స్పష్టంగా తెలియజేసే సీరియల్. ప్రేమ పెళ్ళి చేసుకోవద్దని ఎవరూ అనరు. కానీ చిత్తశుద్ధి, ఆత్మవిశ్వాసం లేనివారు ప్రేమించడానికి అనర్హులు. ఈ కథలో విజ్జీ జీవితం ఎటు దారితీస్తుందో? అనే ఆసక్తితో చదువుతున్నాం.

-నాగేశ్వరరావు, ఏలూరు

కామరూప

ఆధునిక విజ్ఞానాన్నీ, భారతీయ పురాతన ఆవిష్కరణలను ముడిపెట్టి రచయిత కామరూప సీరియల్‌ను నడిపిస్తున్నారనిపిస్తోంది. ఎక్కడో దూరాన జరుగుతున్న విషయాల్ని తెలుసుకోగల శక్తి భారతీయ ఋషుల సొంతం. నేటి నూతన ఆవిష్కరణలన్నీ ఆ కోవకు చెందినవే. రామచంద్రుడు, దాక్షాయిణి లవ్ స్టోరీ ఫ్లాష్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాం. సురభి, ఇవన్నీ నిజాలే, సినిమా వార్తలు, కార్టూన్లు...అన్నీ బాగుంటున్నాయి.

-వల్లీపద్మావతి, హైదరాబాద్

అందాల నవ్య అదిరింది

అందాల మా నవ్య అదిరింది. ఈ వారం తమన్నా ముఖచిత్రం. సమంత అట్ట చివరి చిత్రం. అదిరిపోయాయి మార్నింగ్ కాఫీలు. అనుభవజ్ఞుడు, బలే! అదరగొట్టేసాడు! కొత్త నడక నడిచింది 'ఒకానొక భ్రమ' కథ. సురభి సమాచారం సూపర్బ్‌గా ఉంది. ఆరోగ్య విషయాలు ఆసక్తిగా ఉన్నాయి. పున్నమి దేవత కథ పలికించిన భాషా ఎక్కడో పెద్ద దెబ్బ తిన్నట్టే ఉంది. ఇలాంటి వడదెబ్బ నాకూ తగిలింది. సినీ నారాయణీయం సొగసుగా సాగుతోంది. డి ఎన్ ఆర్ కాలేజీ ప్రస్తావన, నాటి డబ్ల్యుజిబి కాలేజీ గుర్తుకు తెచ్చింది. తారల అంతరంగాలు తెలుసుకున్నాను. కార్టూన్ల మత్తులో ఊగిపోయాను. రేపటి వారం కోసం ఎదురుచూస్తున్నా.

-డాక్టర్ కె.ఎల్.వి.ప్రసాద్, రామకృష్ణా కాలనీ, హనంకొండ-4

కాఫీ స్కిట్లు నవ్వించాయి

మార్నింగ్ కాఫీ స్కిట్లు తెరలు తెరలుగా నవ్వించాయి. నటి మోనికా థాంప్సన్, నటి కీర్తి సురేష్‌ల గురించి తెలిసింది. సరదాగా, అడపాదడపా బాగా నవ్వించాయి. మొదటిపేజీ దొంగలు దొంగలు సమాజానికి ఒక హెచ్చరిక. వావ్‌లో మహేశ్వరిని గుర్తుపెట్టుకుంటే నవ్వుదానంతట అదే వస్తుంది. ఎమ్మెస్ విశేషాలు ఆసక్తిగా చదివిస్తున్నాయి. సురభి వింతలు ఆనందపరుస్తున్నాయి. కాలుష్యాన్ని కూడా వ్యాపారం చేసిన చైనా గురించి బట్టబయలు చేశారు. హెల్త్ విషయాలు, మండేకాలంలో ఫిట్‌నెస్ జాగ్రత్తలు, స్టడీ మాల్స్, విజయవిలాసం బాగున్నాయి. రామాయణం రంజింపజేస్తోంది. సినిమా సంగతులు అలరించాయి. ఇవన్నీ నిజాలే ఆసక్తి కలిగించాయి. నువ్వు నాటిన విత్తు, కృషితో నాస్తి, సర్పభ్రాంతి కథలు బాగున్నాయి. కంఠంగాడి కాశీ యాత్ర భక్తి ముక్తిలా వుంది.

-కృష్ణ మాధవరపు, కాకినాడ

తెలంగాణ ఉద్యమ నవలల పోటీ

మలి తెలంగాణ ఉద్యమాన్ని చిత్రించే చారిత్రక నవలల పోటీ నిర్వహిస్తున్నట్లు విశాల సాహిత్య అకాడమీ ఒక ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం (1995-2015) ప్రధాన ఇతి వృత్తం. స్థానిక తెలంగాణ భాషలో రాత ప్రతి 200-250 పేజీలు, అచ్చులో 220 పేజీలు ఉండాలి. ఎంపిక చేసిన అయిదు నవలలకు 10 వేల రూపాయలు చొప్పున పురస్కారం అందజేస్తారు. విశాల సాహిత్య అకాడమీ, బి.ఎస్.రాములు, 201 సులేఖ గోల్డెన్ టవర్స్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ -13 చిరునామాకు జూలై 25వ తేదీ నాటికి అందేలా పంపాలి.

వివరాలకు: సెల్: 833 1966 987

ఆకట్టుకున్న సురభి

ఆజన్మవిరోధులైన మృగాలు ఫ్రెండ్లీగా ఉండటం, పుస్తకాలులేని లైబ్రరీ విశేషాలతో సురభి ఆకట్టుకుంది. దూరదృష్టి, ప్రణాళిక, కార్యశీలత ఉంటే ఎవరైనా పరిపూర్ణ నాయకునిగా ఎదుగుతారని విజయవిలాసంలో చెప్పారు. దేవదాస్ కనకాల ఉచిత నట శిక్షణాలయం కోసం కృషి చేయడం శ్లాఘనీయం. రకరకాల మనుషులు, మనస్త్వాలు తెలిసిన ఎమ్మెస్ చాందసవాదులతో నేర్పుగా ఓర్పుతో మాట్లాడి ఉండాల్సింది. రాష్‌గా మాట్లాడి ప్రాణాలమీదికి తెచ్చుకోనేల?

-ప్రభాస్, గాంధీనగరం.

హేట్సాఫ్

ఈగో పక్కన పెడితే దూసుకెళ్తావ్ అని విజయ విలాసంలో చెప్పిన రచయితకు హేట్సాఫ్. దేవదాస్ కనకాల గారు ఎందరినో నటులుగా తీర్చిదిద్దారని చెప్పిన ఇంటర్వ్యూ విశేషాలు అలరించాయి.

-కోలిపాక శ్రీనివాస్, బెల్లంపల్లి

సవరణ

బాలనటిగా నేను 1966లో నటించిన చిత్రం 'భక్త పోతన'. ఈ చిత్ర దర్శకుడు గుత్తా రామినీడుగారు. నిర్మాత టి.విశ్వేశ్వరరావుగారు. ఈ చిత్రం రీమేక్ కాదు. ఏప్రిల్ 27వ తేదీ నవ్య వీక్లీలో ప్రచురితమైన నా ఇంటర్వ్యూలో పొరపాటు దొర్లినందుకు ఎంతగానో చింతిస్తున్నాను.

-జయచిత్ర

సయాటికా, నడుంనొప్పులకు చెక్

నడుం నొప్పి ఉంటే జీవితం నిర్జీవంగా మారుతుంది. నొప్పి మూలంగా ఏ పనీ చేసుకోలేకపోతారు. ఉదయం వేళ నొప్పి తీవ్రంగా ఉంటుంది. అరుదుగా మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. దీర్ఘకాలంగా బాధపడే వారిలో శృంగార సమస్యలు కూడా ఎదురవుతాయి. సరియైన భంగిమలో కూర్చోకుండా పని చేసే వారిలోనూ, గంటల తరబడి కూర్చుని పనిచేసే వారిలోనూ ఈ సమస్య వస్తుంది. కొందరిలో నొప్పి నడుం నుంచి మోకాళ్లు, పిక్కల ద్వారా అరికాళ్లు, కాలివేళ్ల దాకా వ్యాపిస్తుంది. దీన్ని సయాటికా అంటారు. వెన్నులో ప్రతి రెండు వెన్నుపూసల మధ్య కొంత ఖాళీ ప్రదేశం, ఒక సయాటిక్ నరం, పూసలను బంధించి ఉంచే కొన్ని కండరాలు ఉంటాయి. మన దైనందిన పనుల్లోని కొన్ని లోపాల వల్ల కొందరిలో ఈ పూసలను బంధించి ఉంచే కండరాలు బలహీనమవుతాయి. ఫలితంగా పూసల మధ్య సహజంగా ఉండవలసిన ఖాళీ తగ్గిపోతుంది. దీనివల్ల పూసల మధ్య ఉండే సయాటికా నరం ఒత్తిడికి లోనవుతుంది. దీనివల్ల ఆ నరం వెంట నొప్పి వస్తూనే ఉంటుంది.

లక్షణాలు : చాలా మందిలో కుడి వైపు నొప్పి ఎక్కువగా వస్తుంది. నడుము నొప్పి రావడం, కొద్దిగా శారీరక శ్రమ చేయగానే నొప్పి తీవ్రత పెరగడం, మొదట నడుము భాగంలో మొదలై క్రమేణా తొడ వెనక భాగానికి పాకుతుంది. కరెంట్ షాక్ కొట్టినట్లు నొప్పి వస్తుంది. కొన్నిసార్లు నడవడానికి, కూర్చోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది.

హోమియో చికిత్స : నొప్పి ఏదైనా సమూలంగా తగ్గాలంటే హోమియో చికిత్స ఒక్కటే మార్గం.లుంబార్‌స్పాండిలోసిస్, సయాటికా సమస్యలకు హోమియోలో మంచి మందులు ఉన్నాయి. వీటితో నడుం నొప్పి శాశ్వతంగా పోతుంది.

ఫైల్స్, ఫిస్టులా పోవాలంటే..?

ఫైల్స్, ఫిస్టులా సమస్యలతో బాధపడే వారి సంఖ్య తక్కువేమీ కాదు. కాకపోతే, సమస్య మరీ తీవ్రమై భరించలేని స్థితికి వస్తే కానీ , చాలా మంది డాక్టర్‌ను సంప్రదించరు. సమస్య బాగా ముదిరిన తరువాత ఆపరేషన్‌కు వెళతారు. నిజానికి శస్త్ర చికిత్సల వల్ల తాత్కాలిక ఉపశమనం లభిస్తుందే తప్ప సమస్య సంపూర్ణంగా పోదు. వ్యాధి మూలాలను సమూలంగా తొలగిస్తే గానీ ఈ సమస్యలు పూర్తిగా కనుమరుగైపోవు. అలాంటి మూల వైద్యం చేయడంలో హోమియో వైద్యులు ఎంతో సిద్ధహస్తులు.

యానల్ ఫిస్టులా (భగంద్రం) : ఫిస్టులా రోగికి ప్రాణాంతకమేమీ కాకపోయినా, అది కలిగించే బాధ వర్ణనాతీతం. ఆ బాధల్లో ముఖ్యంగా చీము, రక్తం కలగలిసిన ద్రవం పిరుదులు, మలద్వారం వద్దనుంచి తరుచూ రావడం. భరించలేని నొప్పితో పాటు జ్వరంగా కూడా ఉంటుంది. కొందరికి మలంతో పాటే రక్తమూ రావచ్చు.

అర్శమొలలు(ఫైల్స్) : మలద్వారం పక్కన ఉండే దమనులు ఉబ్బిపోవడాన్నే అర్శమొలలు అంటారు. ఈ సమస్య ఉన్న వారిలో మల విసర్జన సమయంలో రక్తం పడుతుంది. కొన్నిసార్లు రక్తం మలంతో కలిసి వస్తుంది.

హోమియో వైద్యం : ఫైల్స్‌కు సంబంధించిన వైద్యంలో హోమియోలో ఒక విలక్షణమైన విధానం ఉంది. ప్రత్యేకించి దెబ్బతిని వాచిపోయిన దమనులను తిరిగి పూర్వస్థితికి తెచ్చే సామర్థ్యం హోమియో మందులకు ఉంది. అందుకే ఇక్కడ ఫైల్స్ సమస్యశాశ్వతంగా, సంపూర్ణంగా తగ్గిపోతోంది. ఫిస్టులా లోనూ ఆ మార్గాన్ని మూసి వేయడమే కాకుండా, హోమియో మందులు సమస్య మరోసారి రాకుండా కూడా చేసి ప్రశాంతమైన జీవితం గడిపేలా చేస్తాయి.

Dr. K Ravikirane
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

మైగ్రేన్ తలనొప్పి మళ్లీ రాదు

తలనొప్పి వచ్చిందంటే చాలు తగ్గే వరకు మామూలు మనిషి కాలేరు. రోజూ నరకం అనుభవిస్తారు. వెలుతురు చూడలేరు, చిన్న శబ్దాలను వినలేరు. తలనొప్పిఅంత తీవ్రంగా ఉంటుంది. మరి కొందరికి రెండు, మూడు రోజులకొకసారి తలనొప్పి వస్తూనే ఉంటుంది. తలనొప్పితో పాటు వాంతులు, తలతిరగడం వంటి లక్షణాలుంటాయి. ఏ పని చేసుకోలేకపోతారు. నెలలో 10 రోజులు ఆఫీసుకు సెలవు పెట్టాల్సి వస్తుంది. ఏదైనా పనిచేస్తున్నప్పుడు తలనొప్పి మరింత తీవ్రమవుతుంది. తీవ్రమైన తలనొప్పి వల్ల ఏ పనీ చేసుకోలేకపోతారు వికారం, వాంతులు, వంటి లక్షణాలు ఉంటాయి.

కారణం ఏమై ఉంటుంది? : సైనసైటిస్‌తో బాధపడే వారిలోనూ తలనొప్పి ఉంటుంది. తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే వారిలోనూ తలనొప్పి ఉంటుంది. కాబట్టి ముందుగా కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.. మెదడులో కొన్ని రకాల కెమికల్స్ విడుదల కావడం, రక్తనాళం ఎన్‌లార్జ్‌మెంట్ కావడం వంటివి తలనొప్పికి కారణమవుతుంది. అలర్జీ, లైట్, పెర్‌ఫ్యూమ్, స్ట్రెస్, స్మోకింగ్, ఆల్కహాల్, సమయానికి భోజనం చేయకపోవడం వంటి కారణాలు అందులో ఉంటాయి.

హోమియో చికిత్స తరువాత : మైగ్రేన్ సమస్యకు ఇతర చికిత్సా విధానాల్లో పరిష్కారం లేదనే చెప్పవచ్చు. ఇతర చికిత్సల్లో లక్షణాలు తగ్గించేందుకు చికిత్స ఇస్తారే తప్ప మూలకారణాన్ని తొలగించేలా చికిత్స ఉండదు. నాలుగు రోజుల తరువాత మళ్లీ మామూలే అవుతుంది. కానీ హోమియో చికిత్స అలా కాదు. మూలకారణాన్ని తొలగిస్తుంది. మైగ్రేన్‌కు కారణమవుతున్న నరాలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. కెమికల్స్ విడుదలను అడ్డుకుంటుది. ఫలితంగా మైగ్రేన్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతుంది. సమస్య మళ్లీ పునరావృతం కావడం అంటూ ఉండదు.

హెపటైటిస్ బి, సి, హెర్పిస్‌లపై విజయం

హెపటైటిస్... ఈ మధ్యకాలంలో చాలా మందిని భయపెడుతున్న వైరస్ ఇది. ఇతర జబ్బులకు చికిత్స కోసం వెళ్లినపుడు, అనుకోకుండా చేసిన పరీక్షల్లో హెపటైటిస్ ఉన్నట్లు భయటపడుతుంది. దాంతో ఇక తమ జీవితం ముగిసినట్టేనని నిర్ధారణకు వస్తారు. ఈ వైరస్ శరీరంలో నుంచి పూర్తిగా పోదని, దీర్ఘకాలంలో కాలేయం దెబ్బతినే అవకాశం కూడా ఉందని వైద్యులు చెప్పడంతో వాళ్ల ఆ నిర్ణయానికి వస్తారు. నిజానికి హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేసే మందులు హోమియోలో ఉన్నాయి. హెపటైటిస్ ఉందని నిర్ధారణ అయ్యాక భయపడకుండా హోమియో వైద్యం తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం దక్కుతుంది. ఆకలి వాంతులు వచ్చినట్టు అనిపించడం, ఒళ్లంతా నొప్పులు, మూత్రం పచ్చగా రావడం, కామెర్లు, చర్మంపైన దద్దుర్లు రావడం జరుగుతుంది. కడుపులో ఉబ్బరంగా ఉండటం, పొట్టలో నొప్పి వంటి లక్షణాలన్నీ హోమియో మందులతో దూరమవుతాయి.

హెర్పిస్ సింప్లెక్స్ : పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. సాధారణ పొక్కులే కదా అని వాటిని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఆ నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు మాదిరిగా తయారవుతాయి. పురుషుల్లోనే కాకుండా స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి విపరీతమైన నొప్పి ఉంటుంది. ఈ సమస్యకు చికిత్స తీసుకోకుండా వదిలేస్తే అనేక ఇతర సమస్యలకు దారితీస్తుంది. శృంగార జీవితం దెబ్బతింటుంది. సుఖం దూరమవుతుంది. దంపతుల మధ్య గొడవలకు కారణమవుతుంది. అయితే హెర్పిస్ సమస్యకు హోమియో అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టడం ఉండదు. శృంగారజీవితం ఆనందమయం అవుతుంది.

ADVT

గ్రాఫిక్స్‌ని తలపించే ప్రకృతి దృశ్యాలు

సినిమాలలో గ్రాఫిక్స్ పనితనం గురించి మనందరికీ తెలిసిందే! టెక్నాలజీ ఉపయోగించి లేనిదాన్ని ఉన్నట్లుగా చూపించగల మానవుడి అద్భుత సృష్టి గ్రాఫిక్స్. కానీ ఈ ప్రపంచంలో గ్రాఫిక్స్‌ను తలపించే అద్భుతమైన ప్రకృతి రమణీయ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. సహజసిద్ధంగా ఏర్పడిన ఆ ప్రదేశాలను చూస్తే ఒకింత ఆశ్చర్యం కలుగక మానదు. తరచి తరచి చూడాలే కానీ ప్రపంచంలో ప్రతీదీ వింతే! దాన్ని గుర్తించడమే ఆలస్యం. కొన్ని రకాల ప్రదేశాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తే మరికొన్ని ప్రదేశాలు ఆశ్చర్యంతో పాటు అద్భుతమనిపిస్తాయి. ఈ అద్భుతమైన ప్రదేశాల గురించి మీరు కూడా చదివేసేయండి కుదిరితే ఓసారి వెళ్లి చూసిరండి!



వైటోమో గుహలు

అవతార్ సినిమా గురించి అందరికీ తెలిసిందే. అడవి, అక్కడ ఉండే మనుషులు అంతా గ్రాఫిక్స్ మాయాజాలం కనిపిస్తుంది. ఉత్తర న్యూజిలాండ్‌లో ఉన్న ఓ ద్వీపానికి వెళ్తే మాత్రం మనకు అవతార్ సినిమా గుర్తుకురాక మానదు. ఎందుకంటారా అక్కడ ఉన్న వైటోమో గుహలు అంత అద్భుతంగా ఉంటాయి మరి!

మిణుగురు పురుగుల ద్వీపం

కొండల మధ్యన ఉండే వైటోమో గుహలు భూగర్భంలోపల ఉంటాయి. ఈ గుహలను చూడాలంటే అడవిలో నుంచి నడిచి వెళ్లాల్సిందే! ఇంతకీ ఇందులో ఏముంది వింత అంటారా! ఈ గుహలోకి వెళ్లగానే ప్రకాశవంతంగా మిణుగురు పురుగుల వెలుతురుతో ఒక సుందర దృశ్యం మన కళ్లముందు ఆవిష్కృతమవుతుంది. ఈ ద్వీపం మొత్తం మిణుగురు పురుగులు ఆవరించి ఉంటాయి. మిణుగురు పురుగులు మనకు చాలా ప్రాంతాలలో కనిపించినా ఒక గుహలో ఒకేచోట అలా లెక్కనేనన్ని మిణుగురు పురుగులు ఉండడం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. ఈ ద్వీపంలోనే ఈ దృశ్యం మనకు కనిపిస్తుంది. చుట్టూ గుహ మధ్యలో నీళ్లల్లో బోటులో కూర్చుని ఆ గుహ సౌందర్యాన్ని మిణుగురుపురుగుల వెలుతురులో చూస్తుంటే మాటలకు అందని ఒక భావన కలుగుతుంది. ఈ ప్రాంతం కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండే ఉన్నప్పటికీ, 1887లో మాత్రమే అది వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతాన్ని ఫ్రెడ్ జాపత్రి అనే ఒక ఆంగ్ల అన్వేషకుడు కనుగొన్నాడు. ప్రస్తుతానికి ఈ ప్రాంతాన్ని అక్కడ ఉండే గిరిజన తెగలు సంరక్షిస్తున్నాయి.

భూమి, ఆకాశం నిజంగా కలిశాయా?

ఎప్పుడైనా భూమి ఆకాశం కలిసే ప్రదేశం చూశారా? పోనీ అలాంటి అనుభూతిని కలిగించే ప్రదేశం గురించి విన్నారా? అదే బొలీవియాలో ఉండే సాలర్ దే ఉయుని ప్రాంతం. ఇది ప్రపంచంలోనే అతి పెద్దదయిన ఉప్పు గని. దీని వైశాల్యం 10,582 చదరపు కిలోమీటర్లు. ఎత్తు 3,656 మీటర్లు ఎత్తు ఉంటుంది. అంటే సముద్ర మట్టం కన్నా ఎక్కువ ఎత్తులో ఉంటుంది. ఈ ఉప్పు నీటి గనులు అక్కడ ఉండే నీటి సరస్సులతో పూర్తిగా పలుచని పొరతో కప్పబడి ఉంటాయి. వర్షాకాలంలో అయితే అద్దాలుగా మారుతాయి. ఎండాకాలంలో అయితే సరస్సులోని నీరు ఆవిరైపోయి కేవలం ఉప్పు మాత్రమే మిగులుతుంది. ఉప్పు గనులపై ఎండ పడినప్పుడు ప్రతిబింబం కనిపిస్తుంది. ఫలితంగా చూపరులకు భూమి, ఆకాశం కలిసే ఉన్నాయేమో! అనే అనుభూతి కలుగుతుంది.





ఘనీభవించిన చెరువులు

మీరు గనుక ఆ చెరువు దగ్గరకు వెళితే నీళ్లలో ఆడుకోవడానికి అవకాశం దొరకదు. ఆ అవసరం ఉండదు. ఎంచక్కా చెరువు పై నుంచి లారీని డ్రైవ్

చేసుకుంటూ వెళ్ళి పోవచ్చు. ఎందుకంటారా ఆ చెరువు సంవత్సరంలో 365 రోజులూ గడ్డకట్టుకు పోయి ఉంటుంది. ఇంతకీ ఎక్కడుందీ చెరువు అని అనుకుంటున్నారా? స్విట్జర్లాండ్‌లో ఉంది. ఈ జియోమెట్రిక్ చెరువులోని నీరు ఎందుకు ఘనీభవించిందో ఇప్పటికీ ఎవరూ సరైన కారణం చెప్పలేకపోయారు. దీనిపై ఒక్కొక్కరు ఒక్కోరకమైన సిద్ధాంతాన్ని వినిపిస్తున్నారు. నీటిలో ఉండే ఒకరకమైన ఖనిజం వల్లనే ఇలా మంచు స్ఫటికాలు ఏర్పడతాయి. అయితే ఇలాంటి చెరువులు కేవలం స్విట్జర్లాండ్‌లోనే కాదు, రష్యా, కెనడా, అంటార్కిటికా వంటి కొన్ని ప్రాంతాలలో మొత్తం 15 రకాల చెరువులు ఉన్నాయి. ఈ 15 చెరువులపై ఇంకా పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి.

ఎరుపురంగు సముద్రం

సముద్రం అనగానే అక్కడ నీటితో పాటు ఇసుక కూడా గుర్తొస్తుంది కదా! కానీ అసలు ఇసుకే లేని బీచ్ ఎక్కడైనా చూశారా? అయితే మీరు చైనాలోని పంజిన్ ప్రాంతానికి వెళ్లాల్సిందే! అక్కడ దగ్గరలో ఉన్న రెడ్ బీజ్ అనే బీచ్‌లో ఇసుక ఉండదు. కానీ ఆ ప్రాంతం అంతా ఎర్రటి రంగులో నాచులాంటి చిన్న గడ్డి మొక్కలతో చూడముచ్చటగా కనిపిస్తుంది. అక్కడ ఇలా ఎరుపు రంగు గడ్డి మొక్కలు ఏర్పడడానికి కారణం సుడా అనే రకం విత్తనం ఉండడమే కారణమట. ఈ విత్తనం ఏప్రిల్, మే నెలలో పెరగడం ప్రారంభించి మెల్ల మెల్లగా ఆకుపచ్చ రంగు నుంచి జూలై నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో పూర్తిగా ఎరుపురంగులోకి మారిపోతుంది. అయితే ఈ బీచ్ సంరక్షణార్థం 1988 సంవత్సరం నుంచి చైనా గవర్నమెంట్ మొత్తం బీచ్ సందర్శించడాన్ని నిషేధించింది. నిర్ణీత సమయాల్లో నిర్ణీత ప్రదేశాన్ని మాత్రమే చూడడానికి సందర్శకులను అనుమతిస్తున్నారు.

రెయిన్‌బో పర్వతాలు

ఇంద్రధనుస్సు రంగులని చూస్తే ఎంత అందంగా కనిపిస్తాయో కదా! మరి కేవలం వాన పడినప్పుడేకాదు ఎప్పుడూ ఇంద్రధనుస్సులా కనిపించే పర్వతాల గురించి ఎప్పుడైనా విన్నారా! చైనాలోని గన్స్యూ ప్రాంతంలో ఉండే ఈ పర్వతాల ఇంద్రధనుస్సు రంగులతో ఉంటాయి. ఈ పర్వతాల పేరు ఝూంగే దాక్సియా. ఇలా ఇంద్రధనుస్సు రంగులతో ఉన్న ఈ పర్వతాలు దాదాపు 50 మిలియన్ల సంవత్సరాల పూర్వమే ఏర్పడ్డాయని కొందరు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ పర్వతాల రంగు, వాటిమీద ఉండే చారికలు, పొరలు ఇవన్నీ ఇంద్రధనుస్సు రంగులో ఉండడానికి కారణం ఆ పర్వతాలలో ఉన్న అవక్షేపణ రాయి వల్లేనట. ఈ పర్వతాలు వర్షాకాలంలో గానీ, సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్లో గానీ చూస్తే ఇంకా అద్భుతంగా కనిపిస్తాయి.

పింక్ కలర్ సరస్సు

సరస్సులను చూస్తుంటే చాలా అందంగా కనిపిస్తాయి కదూ. సరస్సులోని నీరు దాదాపు తెల్లగానే ఉంటుంది. మరి పింక్ కలర్‌లో ఉండే సరస్సు గురించి మీరెప్పుడైనా విన్నారా? ఆ సరస్సు పేరు లేక్ హిల్లర్. ఈ సరస్సులో ఉండే నీరు ఏ కాలంలో అయినా సరే పింక్ కలర్‌లో ఉంటుంది. దీనికి ఈ రంగు రావడానికి కారణం అందులో ఉండే సూక్ష్మజీవులేనట. నీటిని గులాబీ రంగులోకి మార్చే ఓ సూక్ష్మజీవి నీటిలో గల లవణాలతో చర్య జరపడం వల్ల నీటికి పింక్ కలర్ వస్తుందట. కేవలం సరస్సులో మాత్రమే ఆరంగులో ఉంటుందను కుంటే పొరపాటే! ఈ నీరును మీరు పాత్రలోకి తీసుకున్నా సరే అదే రంగులో ఉంటుంది. నీరు రంగు మారగానే విషపూరిత మైన జలాలు గామోసు? అనుకునేరు వీటిలో ఎంచక్కా సురక్షితంగా ఈత కొట్టవచ్చు కూడా.

రెయినో యూకలిప్టస్

నీలగిరి చెట్ల గురించి మనందరికీ తెలిసిందే. వాటిని మందులకు, కాగితం తయారీ పరిశ్రమలకు విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఈ రెయినో యూకలిప్టస్ చెట్లు చూడాలంటే ఇండోనేషియా వెళ్లాల్సిందే! ఎందుకంటే మామూలు నీలగిరి చెట్లు కావండోయ్! వీటి బెరడు మొత్తం రంగు రకరకాలుగా ఉంటుంది. కేవలం అక్కడ మాత్రమే మనం ఇలాంటి చెట్లు చూడగలం. ఈ చెట్లు మొదట మామూలుగానే పెరుగుతాయి. తర్వాత నీలం, ఊదా, నారింజ, ముదురు ఎరుపు రంగు చివరికి గోధుమ రంగు సంతరించుకుంటాయి.

మనసును మైమరిపించే చెట్లు

ప్రపంచంలో అనేక రకాలైన వింత చెట్లు ఉన్నాయి. అలాగే ఉత్తర ఐర్లాండ్‌లో కూడా అద్భుతమైన చెట్లు ఉన్నాయి. వీటిని 18వ శతాబ్ధంలో స్టార్ట్ అనే వ్యక్తి కుటుంబం నాటిందట. చూడడానికి ఒకదానికొకటి పెన వేసుకున్నట్లు ఎంతో అందంగా కనిపించే ఈ చెట్లు నిజంగా ప్రకృతి ఏర్పరిచిన గ్రాఫిక్స్ కాకుంటే మరేంటీ?

మౌంట్ గ్రిన్నేల్

మౌంట్ గ్రిన్నేల్ శిఖరం యూఎస్‌లో ఉంది. ఇది నిజానికి ఓ మామూలు కొండ మాత్రమే కానీ సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాలలో ఈ కొండపై పడిన సూర్య కిరణాలు కొండను బంగారు వర్ణంలో ప్రకాశింప జేస్తాయి. దాంతో అక్కడ ఒక ప్రకృతి సుందర దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ప్రతి రోజూ వేలాది మంది ప్రజలు ఈ దృశ్యాన్ని చూడ్డానికి ఆ ప్రాంతానికి వెళ్తుంటారు.

- సంతోషి దహగాం





వాత్సల్యపు ఒడి

కాండ్రేకుల శ్రీనివాసరావు



మంత్రి గారి కార్యాలయం జన సందోహంగా ఉంది.

తన నియోజకవర్గంలోని ప్రజలకు, అందుబాటులో ఉండటం కోసం మంత్రిగారు స్వయంగా ఏర్పాటు చేసుకున్న క్యాంపుకార్యాలయం అది.

తమ సమస్యలు విన్నవించుకోవటానికి ప్రజలు, ఆగిపోయిన బిల్లులకి రికమెండేషన్ కోసం కాంట్రాక్టర్లు, మంత్రిగారి మెప్పు సంపాదించటానికి అవస్థలు పడుతున్న అధికారులు, మేము మీ మనుష్యులమే అని నమ్మించే ప్రయత్నంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, ఇలా అన్నిరకాల మనుష్యులతో సందడి సందడిగా ఉంది ఆ క్యాంపు కార్యాలయం.

అక్కడ మంత్రిగారికన్నా బిజీగా ఉన్న వ్యక్తి పియ్యే సుందరం.

అభ్యర్థనలతోనూ, వినతి పత్రాలతోనూ, సందేహాలతోనూ, సంశయాలతోనూ, తలోవైపు అతణ్ణి వేధించటమే పనిగా పెట్టుకున్నట్లు అతడి చుట్టూ గుమిగూడిన జనం ప్రవర్తిస్తున్నారు. టేబుల్ మీద ఉన్న ఫ్యాక్స్‌మిషన్ నిర్విరామంగా పని చేస్తూనే ఉంది. ల్యాండ్‌లైన్ ఓ వైపు, సెల్‌ఫోన్ మరో వైపు, అతడికి క్షణం తీరిక లేకుండా చేస్తూనే ఉన్నాయి.

మంత్రి గారి గది తలుపు తెరచుకోవటమే తరువాయి, లోపలికి ఎవర్ని అనుమతించాలో అన్నది ముందుగా నిర్ణయించుకుని, వాళ్లందర్నీ వరుస క్రమంలో కూర్చోబెట్టటం, లోపలికి ఒకరి తరువాత ఒకర్ని పంపిస్తూ మధ్యమధ్యలో ఇంటర్‌కమ్‌లో మంత్రిగారి సూచనలూ, సలహాలూ, ఆజ్ఞలూ తీసుకుంటూ సవ్యసాచిలా తల మునకలయి ఉన్నాడు పియ్యే సుందరం.

ఆ హాల్లో ఎవరికీ పట్టనట్లు ఓ మూలనున్న కిటికీ దగ్గర ఒంటరిగా నిలుచుని ఉంది ఓ వృద్ధురాలు. పండిన తల, వంగిన నడుం, ముడతలు పడ్డ ముఖం, బోసినోరు, నుదుటిన పసుపు, ఆపైన రూపాయి కాసంత కుంకుమ బొట్టు, మోకాళ్ల వరకు కట్టిన నేత చీరతో ఎవరి గురించో ఎదురు చూస్తున్నట్లుగా నిలుచుని ఉంది ఆమె.

తన పనిలో నిమగ్నమై హడావిడిగా ఉన్న సుందరం, యథాలాపంగా ఆ ముసలిదాని వైపు చూశాడు. అంత బిజీలో కూడా ఆమెని ఆసక్తిగా గమనించసాగాడు. గత ఆర్నెల్లుగా ఆ వృద్ధురాలిని చూస్తూనే ఉన్నాడు. అక్కడికి ఎందుకొస్తోందో, ఎవరితో వస్తోందో, ఏ పని మీద వస్తుందో తెలియదు. కానీ గంటల తరబడి ఉంటుంది. కార్యాలయం సద్దుమణిగేదాకా ఆ పరిసరాల్లోనే తచ్చాడుతూ ఉంటుంది. మినిస్టర్ గారి కాన్వాయ్ కదిలేదాకా అక్కడే ఉంటుంది. ఆ తరువాత ఇంటివైపు దారి తీస్తుంది.

వృద్ధాప్య పింఛను కోసమో, లేదా పట్టాదారు పాసు పుస్తకం కోసమో, లేదా రేషన్ కోసమో అడగటానికి వచ్చి ఉంటుందని మొదట్లో అనుకునేవాడు సుందరం.

కానీ ఇంతదాకా ఆమె తన టేబుల్ దగ్గరకు వచ్చింది గానీ, ఏమైనా అడిగింది గానీ లేదు. సుందరానికి మరీ దగ్గరగా ఎదురుపడినప్పుడు మాత్రం నవ్వుతూ వినయంగా పక్కకు తప్పుకుంటూ దారి ఇచ్చేది.

ఆమె పట్ల ఆసక్తి పెరిగింది సుందరానికి. ఈరోజు ఎలాగైనా ఆమెతో మాట్లాడాలి అని మనసులో అనుకున్నాడు.

క్యాంపు కార్యాలయం సద్దు మణిగింది. నలుగురైదుగురు తప్ప, అంతా నిష్క్రమించారు. మంత్రిగారికి కూడా భోజన సమయం కావొస్తుంది. ఒకటి రెండు నిమిషాలలో మంత్రిగారు బయటకు వచ్చేస్తారనగా, కాస్త రిలాక్స్‌గా ఉన్న సుందరం ఆమెని తన దగ్గరకు పిలిచాడు.

అతడి టేబుల్ దగ్గరకు మెల్లగా, కాస్త బిడియ పడుతున్నట్లుగా వచ్చిందామె.

ఏ పనిమీద వచ్చావమ్మా? అడిగాడు సుందరం.

ఆమె తెల్లమొహం వేసింది.

ఇక్కడకు ఎందుకొచ్చావు? కాస్త చిరాకుగా అడిగాడు.

ఆమె ఏదో చెప్పబోయి తటపటాయించింది. అంతలో గది తలుపు తెరుచుకుని గన్‌మేన్లు వెలుపలికి వచ్చారు. బయట కూర్చున్న ఎస్కార్ట్ సిబ్బంది లేచి నిల్చున్నారు. ధవళ వస్త్రాలతో ఉన్న మంత్రిగారు హుందాగా నడచి వచ్చి పియ్యే సుందరం టేబుల్ దగ్గర కాసేపు ఆగారు. ఏవో రెండు మూడు ప్రశ్నలు సుందరాన్ని అడగడంతో వాటికి జవాబు చెప్పాడు అతడు.

మంత్రిగారిని చూసి ఆ వృద్ధురాలు చేతులు జోడించి నమస్కరించబోయింది. మళ్లీ అంతలోనే ఎందుకనో, ఆ ప్రయత్నం విరమించుకుంది. మంత్రిగారు ఆమెని గమనించలేదు. తన హడావిడిలో తానున్నారు. అందరూ వడివడిగా బయటకు నడిచి, వాహనాలు అధిరోహించారు. సుందరం కూడా వాళ్లని అనుసరించాడు. కాన్వాయ్ కదిలింది. వాహనాలు వేగం అందుకుని దుమ్ము లేపుకుంటూ ముందుకు సాగిపోయాయి.

ఎస్కార్ట్ వాహనం సైరెన్ మోగిస్తూ ట్రాఫిక్‌ని క్లియర్ చేస్తూ ముందుకు సాగిపోతూనే ఉంది. ఆ వెనుక రెండు కార్లు, ఆ తరువాత మినిస్టర్ గారి వాహనం, ఆ వెనుక మరో మూడుకార్లు ప్రయాణిస్తూనే ఉన్నాయి. లైను క్లియర్ చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మంత్రి గారి వాహనం సమీపించగానే గౌరవ సూచకంగా సెల్యూట్ చేస్తున్నారు.

'ఏనాడో పెట్టిపుట్టాడు మహానుభావుడు' అన్నట్టుగా జనాలు ఈర్ష్యగా, అసూయగా, ఆసక్తిగా చూస్తూ ఉన్నారు. కాన్వాయ్ వేగంగా దూసుకుంటూ సాగిపోతుంది.

కార్లో మంత్రిగారు ఉల్లాసంగా ఉన్నారు. తనకు అనుకూలంగా లేని జిల్లా యంత్రాంగం అధికారులను, ఎక్కడెక్కడకి ట్రాన్స్‌ఫర్‌లు చేయించాలో పియ్యేకి వివరంగా చెబుతున్నారు. అంతే కాదు, రానున్న ఎలక్షన్‌లో తన ప్రత్యర్థికి డిపాజిట్ కూడా దక్కకుండా చేయాలని, తను అధికారంలో ఉండగానే సిటీలో మరో రెండు కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టాలని, ఇలా అవీ ఇవీ అన్ని సంగతులూ ఆప్తులైన తన సిబ్బందితో ఉషారుగా పంచుకోసాగారు.

అతని ధోరణి దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నట్టుగా ఉంది.

'సార్... ఓ విషయం.. ఇందాక నా టేబుల్ దగ్గర ఓ ముసలామె నిల్చుని ఉంది తమరు చూశారా సార్?' అడిగాడు సుందరం.

'సరిగ్గా చూళ్లేదు. ఏం???' అడిగారాయన.

'సార్... ఆవిడెవరో తెలియదు. డెబ్బయ్యేళ్లు దాకా వయసు ఉంటుందేమో... మన క్యాంపు ఆఫీసుకి తరచూ వస్తూ ఉంటుంది. ఎవరినీ ఏమీ అడగదు. మనతో పని ఉన్నట్లు కూడా కనిపించదు. కానీ మన క్యాంపు ఉన్న ప్రతీసారి క్రమం తప్పకుండా వస్తూ ఉంటుంది".

'అలాగా... ఈసారి నాకామెను చూపించండి. వీలైతే ఎందుకు వస్తున్నట్లో కనుక్కోండి..' దర్పంగా అన్నారు మంత్రిగారు.

'ఈ రోజే అడిగాను సార్... కానీ ఆమె ఏమీ చెప్పలేదు'.

'ఆమెకి డెబ్బయి ఏళ్లు అని అన్నారుగా, ఒకవేళ మతి స్థిమితం లేదేమో..'

'అలా కూడా అనిపించదు సార్'

'మరి ఎందుకు వస్తున్నట్టు?'

'అదే నాకూ అర్థం కావటం లేదండీ... ఒకవేళ మీకు గానీ తెలిసిన వారెవరైనా అయి ఉంటారేమోనని మీకు ఈ విషయం చెప్పాను'.

'అలాగా... ఈసారి నా దగ్గరకు పంపించండి.. చూస్తాను'.

'అలాగే సార్...' అన్నాడు పియ్యే సుందరం.

వారం గడిచాక, అదే క్యాంపు కార్యాలయానికి మంత్రి గారు మళ్లీ వచ్చారు.

ఆ వృద్ధురాలు కూడా ఠంచనుగా హాజరయింది. జనం రద్దీ తగ్గాక ఇంటర్‌కమ్‌లో పియ్యే సుందరం మినిస్టర్ గారికి చెప్పాడు 'సార్... అప్పుడు చెప్పాను కదా.. ఆ ముసలామె వచ్చింది సార్...'

'సరే... లోపలికి పంపించండి..'

పియ్యే సుందరం ఆమెని దగ్గరకు పిలిచి 'మంత్రిగారితో మాట్లాడుతావా???' అని అడిగాడు. ఆమె ఆందోళన పడుతూ 'వద్దు... వద్దు...' అంటూ తల అడ్డంగా ఊపింది. మళ్లీ అంతలోనే ఏమనుకుందో ఏమో వెళ్లటానికి తన సమ్మతిని సుందరానికి తెలియజేసింది. వెంటనే ఆమెని లోపలకు పంపించాడు అతడు.

ఎయిర్ కండీషన్ వల్ల అతి చల్లగా ఉన్న ఆ గదిలోనికి బెరుకు బెరుకుగా అడుగుపెట్టింది ఆమె. అక్కడున్న ఖరీదైన సోఫాల్లో నలుగురైదుగురు పెద్ద మనుష్యులెవరో కూర్చొని ఉన్నారు. రివాల్వింగ్ ఛైర్‌లో మంత్రి గారు హుందాగా ఉన్నారు. టేబుల్ మీద ఏవేవో కాగితాల కట్టలు ఉన్నాయి. ఆమెకి ఆ వాతావరణం అంతా కొత్తగా ఉంది. ముందు వరండాలో, అటు నుంచి అటే తప్ప, ఆమె ఈ గదిలోనికి ఎప్పుడూ రాలేదు. బితుకు బితుకుమంటూ అందర్నీ చూస్తూ నిలుచుంది.

'రండమ్మా... కూర్చోండి..' అన్నారు మంత్రి గారు కుర్చీ చూపిస్తూ.

కూర్చోలేదామె. నిలుచునే ఉంది. చేతులు జోడించి నమస్కరించబోయి, మళ్లీ అంతలోనే విరమించుకుంది.

తనని చూసీ చూడగానే అందరూ వంగి వంగి దండాలు పెట్టేవాళ్లే: అలాంటిది ఈ ముసల్ది చెయ్యి ఎత్తకుండా లోపలికి రావటంతో, మినిస్టర్ గారి అహం ఒకింత దెబ్బ తిన్నది. ఆ వృద్ధురాలు, ఆ విషయాన్ని గ్రహించినట్లే ఉంది. 'వయసులో చిన్నవాడికి నమస్కరిస్తే ఆయుక్షీణం బాబూ..' అంది.

మంత్రిగారు చిన్నగా నవ్వారు.

'చెప్పండి మీకే సహాయం కావాలి..' అని అడిగారు.

"నాకా??? నాకే సహాయం వద్దు బాబు..." అంది.

'అదేమిటి? మరి నన్నెందుకు కలవాలనుకున్నారు?' అడిగారాయన.

రెండు క్షణాలు మౌనం వహించింది. 'చిన్నప్పుడు మీ పొరుగింట్లో ఉండేవాళ్లం. అప్పుడు నెలల పిల్లాడు మీరు. అయిదు సంవత్సరాల దాకా అక్కడే ఉండి ఆ తరువాత పట్టణం వెళ్లిపోయారు మీరు.." అంది.

"అలాగా... మిమ్మల్ని పోల్చుకోలేక పోయాను. బావున్నారు కదా... కాఫీ గానీ, టీ గానీ తీసుకుంటారా' అడిగారాయన. నిజానికి ఆమె ఎవరో అతడికి తెలియదు. మర్యాద కోసం అలా మాట్లాడారు.

'వద్దు బాబూ.. మిమ్మల్ని చంకనేసుకుని తిప్పేదాన్ని. అంత బిడ్డ ఇంతగా ఎదిగారంటే సంతోషంగా ఉంది బాబూ..'

ఆ మాటకి మంత్రిగారు పొంగిపోలేదు. ముసల్ది పొగడ్తలతో ముంచెత్తుతోంది. అంటే, తన నుండి ఏదో ప్రయోజనాన్ని ఆశిస్తుందనే అర్థం. మంత్రిగారి మెదడు చురుకుగా ఆలోచిస్తోంది.

'బాబూ... ఏవేవో వ్యాపకాలతో తీరిక లేకుండా మీరుంటారు. కళ్లారా తమర్ని చూశాను, మాట్లాడాను. అదే చాలు. మరి వెళ్లొస్తాను బాబూ..' వెనక్కి తిరిగి వడివడిగా నడచుకుంటూ, గదిలో నుండి బయటకు వెళ్లిపోయింది. మంత్రిగారికి ఏవీఁ అర్థం కాలేదు.

ఆమె ఎందుకొచ్చినట్లు? ఎందుకు వెళ్లినట్లు??

ఆ రాత్రి ఇంట్లో పినతల్లిని పరామర్శించటానికి వెళ్లారు మంత్రిగారు. ఆవిడ పెద్ద వయస్కురాలు. ఆరోగ్యం నిలకడగా ఉండదు. మంచమ్మీదే ఎక్కువ సేపు పడుకుని విశ్రాంతి తీసుకుంటూ ఉంటుంది. ఆమె పక్కనే కూర్చుంటూ 'చిన్నమ్మా... ఒంట్లో ఎలా ఉంది? కులాసేనా? వేళకు మందులు వాడుతున్నావా?' అడిగారాయన ఆప్యాయంగా.

'బాగానే ఉంది నాయనా.. ఆకు పండిపోయింది. నేల రాలిపోక తప్పదు కదా. నువ్వు వేళకు తింటున్నావో లేదో? ఎప్పుడూ పరుగులే పరుగులు.. టీవీలో వార్తలు చూస్తూ ఉంటే భయం వేస్తూంది. మొన్న అదేదో నగరంలో బాంబుపేలుళ్ళు... జాగ్రత్త నాయనా? పేల్చింది తీవ్రవాదులో, ప్రతిపక్షం వారో తెలియదు. మనుష్యుల్ని మనుషులు చంపుకోవటాలు ఏమి రాజకీయాలో ఏమిటో?' నిట్టూర్చింది ఆమె.

మంత్రి గారి క్యాంపు కార్యాలయం కోలాహలంగా ఉంది. ఎందరో ఎన్నో పనులకోసం అక్కడికి వస్తూ ఉంటారు. పనులు చేయించుకుని నిష్క్రమిస్తూ ఉంటారు. కానీ చాలాకాలంగా ఒక వృద్ధురాలు అక్కడికి వస్తోంది. వెళ్తోంది. కానీ ఏమీ అడగదు. చెప్పదు. మంత్రి పి.ఏ కి అంతుబట్టలేదు. ఏ ప్రయోజనం ఆశించి మంత్రిగారి దగ్గరకు ఆమె వస్తోంది? ఆమెకు ఏం కావాలి? ఆ మంత్రి సానుకూలంగా స్పందించారా? లేదా?

కాలంగా ఓ ముసలమ్మ క్రమం తప్పకుండా వస్తోంది చిన్నమ్మా... ఇంచుమించు నీ వయసే ఉంటుంది... ఈవాళే ఆమెతో మాట్లాడాను. మన ఎదురింట్లో ఉండేవారట.. నన్నెత్తుకుని ఆడించేదట... ఏం కావాలి? అని అడిగితే ఏవీ వద్దంటూ వెళ్లిపోయింది. కానీ చిన్నమ్మ... ఆమె ఏదో దాస్తున్నట్టు, ఏదో పెద్ద సహాయమే అడగబోతున్నట్టు అనిపిస్తూ ఉంది. ఆ విషయం గురించి ఏవైనా చెబుతావేమోనని..'

జేజమ్మకు బాహుబలి సాయం?

టాలీవుడ్ జేజమ్మ అదేనండి అనుష్కకు, బాహుబలి ప్రభాస్ సాయం చేయబోతున్నాడు. అదీ ఓ సినిమా విషయంలోనట! యువీ క్రియేషన్ వారు అనుష్కతో 'భాగ్‌మతి'సినిమా తీయాలని ప్లాన్ చేశారు. అయితే 'సైజ్ జీరో' ఫలితాన్ని చూసిన తరువాత ఈ సినిమాకి యువీ క్రియేషన్ వెనుకంజ వేసిందట! అయితే ప్రభాస్ మాత్రం కథ బాగుంది కనుక ప్రొసీడ్ అయిపొమ్మని చెప్పాడట! అవసరమైతే తాను కూడా సినిమాలో ఓ పాత్ర చేస్తానని హామీ ఇచ్చాడట! ప్రభాస్ హామీతో యువీ క్రియేషన్ సంతోషంతో ఉక్కిరిబిక్కిరి కావడమే కాకుండా, సినిమా ప్రారంభానికి ఏర్పాట్లు కూడా చేసుకుంటోందని సమాచారం! అయితే ఈ విషయాలను యువీ క్రియేషన్ వారు అధికారికంగా వెల్లడి చేయలేదు.

'నా విషయం గురించి బెంగపడకు చిన్నమ్మా... కట్టుదిట్టమైన పోలీస్ నెట్‌వర్క్ మాకు ఉంటుంది. చాపకింద నీరులా సెంట్రల్ ఇంటెలిజెన్స్ పని చేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ ఉంటుంది. నా గురించి దిగులు పడమాకు..'

'ఏం ఇంటెలిజెన్సో, ఏం పోలీసులో? ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని, రాజీవ్‌గాంధీని మాత్రమే కాదు, రాష్ట్రంలో ఎందరు నాయకుల్ని పొట్టన పెట్టుకోలేదూ! అప్పుడు ఏం చేస్తోంది మీ వ్యవస్థ???' అడిగింది ఆమె సూటిగా.

మంత్రిగారు ఖంగుతిన్నారు.

'సర్లే గానీ చిన్నమ్మా... ఇప్పుడా విషయాలు ఎందుకు గానీ నీతో ఓ విషయం మాట్లాడదామని వచ్చాను'.

'ఏవిటో???'

'అదే... మన క్యాంపు కార్యాలయానికి చాలా

'మనింటికి ఎదురిల్లా? ఎవరయి ఉంటారు చెప్మా... నాకు అంతగా గుర్తుకు రావటం లేదు. అయినా నువ్వు మంత్రివి కదా.. అలా రకరకాలుగా చెబుతూ వస్తూ ఉంటారు. నీకు మరింత దగ్గరవటానికి... సర్లే ఇప్పుడు ఏమైంది?' అడిగింది ఆమె.

'ఏం కాలేదు. ఆర్నెల్లుగా క్రమం తప్పకుండా వస్తూ పోతూ ఉంటుంది. ఏ పనీచేసి పెట్టమని అడగనే అడగదు' చెప్పాడు.

'అలాగా, తెల్లగా ఎత్తుగా ఉంటుందా?' జ్ఞాపకం చేసుకుంటూ అడిగిందావిడ.

'కాదు.. చామన చాయగా, పెద్ద కుంకుమ బొట్టుతో ఉంటుంది'

'కుంకుమ బొట్టు అనగానే గుర్తొచ్చింది. నుదుటిన పసుపురాసి రూపాయి కాసంత బొట్టు పెట్టుకుని ఉందా?'

'ఆఁ... అచ్చం అలాగే ఉంది. నువ్వు చెబుతున్నట్లుగానే..'

'ఆవిడా... ఆవిడయితే నాకెందుకు తెలీదూ...'

'ఆఁ... ఆవిడే... ఎవరు చిన్నమ్మా???' ఆత్రంగా అడిగారు మంత్రిగారు.

'పేరు గుర్తొచ్చి చావడం లేదు... మర్చి పోయాను. మనిషి చాలామంచిది. అభిమానం గల మనిషి. అన్నట్టు ఓ విషయం... నీ చిన్న తనంలో మీ అమ్మకు పురిట్లోనే కామెర్లు సోకి చని పోతే ఆవిడే నిన్ను పెంచింది. తల్లి లేని పసికందు వని చాలా ప్రేమగా చూసేది నిన్ను. అప్పటికి ఆవిడ కూడా బాలింతరాలే... నీ ఈడు కొడుకో కూతురో ఉన్నట్లు గుర్తు. తన పిల్లాడికి పట్టు పాలు అలవాటు చేసి, తల్లి లేని పిల్లాడివని నీకు చనుబాలు పట్టేది. నాలుగయిదేళ్ల వయసు దాకా ఆమె దగ్గర చంక దిగకుండా పెరిగావు. ఏది ఏమైనా ఆమెకి మనం చాలా రుణపడి ఉన్నాం బాబు... ఒకవేళ మళ్లీ వచ్చి ఏదైనా సహాయం కోరితే తప్పకుండా చేయ్... అంతేకాదు ఈసారి వస్తే నా దగ్గరకు తీసుకురా.. ఇన్నేళ్లతరువాత ఆవిడ ఎలా ఉందో? చూడాలి... మాట్లాడాలి..'

మంత్రి గారికి విషయం బోధ పడింది. పిన తల్లి చెప్పిన సంగతి వాస్తవమే కావొచ్చు. కానీ ఆ సంగతి ఎట్టి పరిస్థితిలోనూ అతడికి రుచించ లేదు. తనేమిటి??? ఆ ముసల్దేమిటి?? ఆ పేద రాలు తనబోటి వాడికి పాలివ్వటమేమిటి? ఏ కోశానా నమ్మబుద్ధి కావటం లేదు. మనసు అంగీక రించటం లేదు. ఇదంతా అబద్ధం అయితే బాగుణ్ణు. అయినా తను పినతల్లిని అనవసరంగా కదిపేడు. అతడిలో ఈగో గతాన్ని అంగీకరించలేకపోతోంది.

పరిపరి విధాలుగా పరిభ్రమిస్తోంది మంత్రి గారి మనసు.

అతనికి చిరాకుగా ఉంది. అనీజీగా ఉంది. అసహనంగా ఉంది.

కొన్నిరోజులు తరువాత తన క్యాంపు కార్యాల యంలో ఆ వృద్ధురాలిని మళ్లీ చూశారు మంత్రిగారు.

ఆమె అదే కిటికీ దగ్గర, అదే చోటులో నిలు చుని ఉంది. అతను ఓరగా ఆమెని చూసినప్పటికీ కూడా చూడనట్లే వడివడిగా నడుచుకుంటూ తన చాంబర్‌లోకి వెళ్లిపోయారు. తన ఛైర్‌లో కూర్చున్నారన్న మాటే గానీ మనసు స్థిమితంగా లేదు. ఆమె తరచూ ఎందుకు వస్తున్నట్టు? ఏం ఆశిస్తున్నట్లు??

ఇంటర్‌కమ్ బటన్ నొక్కారు. అట్నుంచి సుందరం లైన్‌లోకి వచ్చాడు.

'ఆ ముసలామె వచ్చింది. నేను బిజీగా ఉన్నా నని చెప్పి ఓ వెయ్యి రూపాయలు ఇచ్చి పంపిం చండి' చెప్పారాయన పియ్యేతో.

ఐదేళ్లకాలంగా, తనలోని సత్తువని క్షీరధార లుగా చేసి తనని పెంచి పోషించినందుకు నజ రానా వెయ్యి రూపాయలేనా? అని తన అంత రాత్మ నిలదీస్తూ అడిగినట్లయింది. మళ్లీ పియ్యేకి డయల్ చేసి 'వెయ్యి కాదు. అయిదు వేలు ఇచ్చి పంపించండి' చెప్పారు అసహనంగా.

పియ్యే సుందరం సైగచేసి పిలవటంతో మెల్లగా నడిచి అతని టేబుల్‌ని సమీపించింది ఆమె. 'సార్ తీరికగా లేరు.. నీకు ఈ సొమ్ము ఇమ్మ న్నారు' అంటూ అతడు అయిదొందల రూపా యల కాగితాల్ని అందించాడు.

వాటిని చూసి ఉలిక్కిపడినట్లయింది ఆమె. 'నేను అందుకోసం రాలేదు... నేను అందుకోసం రాలేదు.. వద్దు... వద్దు..' తనలో తాను సణుక్కుంటూ, వెనకడుగు వేస్తూ దూరదూరంగా జరిగి పోయింది.

ఆమె నిరాకరిస్తూ కిటికీ దగ్గరకు వెళ్లిపోవ టాన్ని చూసిన పియ్యే సుందరం హతాశు డయ్యాడు. ఆమెకి మినిస్టర్ గారికి మధ్యలో అసలు ఏం జరుగుతుందో అతడికేమీ అంతుబట్టటం లేదు.

మినిస్టర్ గారు ఫ్రీ అయ్యాక ఆమె డబ్బు తీసుకోలేదన్న సంగతి చెప్పాడు సుందరం.

మంత్రిగారు వెళ్లిపోయేటప్పుడు కూడా ఆ వృద్ధురాలు అక్కడే నిల్చుని దీనంగా దిగులుగా చూడసాగింది అతడి వైపు. ఆమె వైపు చూడకుండా, పట్టించుకోకుండా కారు దగ్గరకు వడివడిగా నడిచి వెళ్ళిపోయారాయన.

ఆ రాత్రి మంత్రి గారికి నిదుర దూరమైంది. అపరాధ భావమేదో అతడిని వెంటాడుతూ ఉంది. మంచమ్మీద నుంచి లేచారు. భార్య గాఢ నిద్రలో ఉంది. ఏం చేయాలో తోచక పిన్నమ్మ గది వైపు అడుగులు వేశారు. తలుపు చిన్నగా తెరచి లోపలికి చూశారు.

అలికిడికి 'ఎవరదీ..' అంటూ అడిగిందామె. 'చిన్నమ్మా... నేనే... ఇంకా నిదుర పోలేదా నువ్వు?' అడిగారాయన. 'లేదు నాయనా... నిశాచరిని... నిద్ర ఎలా వస్తుంది? నా సంగతి సరే నువ్వింకా పడుకోలేదేమిటి?' అడిగింది.

'లేదు చిన్నమ్మా, నిద్ర రావటం లేదు. అందుకే నీ గదిలోనికి వచ్చాను'.

'రా నాయనా, ఇలా వచ్చి కూర్చో...' పినతల్లి మంచమ్మీద చతికిలబడ్డారాయన.

'చిన్నమ్మా... ఆమె గురించి ఇంకా ఏమైనా చెప్పు..' అడిగారు ఆసక్తిగా.

'ఆమె అంటే ఎవర్రా? నీ భార్య గురించా???'

'కాదు చిన్నమ్మ, నా చిన్నతనంలో మన ఎదు రింట్లో ఉన్న ఆమె గురించి అదే... తరచూ క్యాంపు కార్యాలయానికి వస్తోందని చెప్పాను కదా.. ఆమె గురించి..''

'ఇంత అర్ధరాత్రివేళ ఆ విషయాలు ఎందుకు?'

'ఎందుకంటే.. అదే.. ఏమీ లేదు.. చిన్నప్పటి సంగతులు కదా... తెలుసుకోవాలని ఆసక్తి... అంతే..' తడబడుతూ అన్నారు మంత్రిగారు.

'అలాగా.. జ్ఞాపకం చేసుకోనీ మరి... ఆఁ ఓసారి నీళ్ల గోళెం దగ్గర నువ్వు ఆడుకుంటూ అందులో తల కిందులుగా పడిపోయావు. కాసిన్ని నీళ్లు కూడా తాగేసి ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటే అప్పుడామె ఎంతగా అల్లాడి పోయిందో తెలుసా? నా కొడుకో... నా కొడుకో అంటూ నెత్తీ నోరూ బాదుకుంటూ పెద్దగా రోదించసాగింది. పెంచిన ప్రేమ తీపి కాబోలు, వాడికేం కాలేదు అని మేమంతా చెబుతున్నప్పటికి కూడా ఒకింత ఆమె కుదుట పడలేదు'.

'ఆ తరువాత???'

'తరువాత అంటే ఇంకా ఏం చెప్పను. సొంత బిడ్డలా నిన్ను సాకేది. గారాబం చేసేది. మీ నాన్నకి ట్రాన్స్‌ఫర్ అయి ఆ ఊరు వదిలేసి వెళ్ళి పోయేసరికి ఆమె మీద నువ్వు బెంగ పెట్టుకుని అనారోగ్యం పాలయ్యావు. అప్పుడప్పుడు వచ్చి చూసి పోతూండేది. ఆ తరువాత తరువాత నీకు ఊహ తెలిసి పెద్దాడివి అవుతున్నకొద్దీ, ఆమెక్కూడా కుటుంబ వ్యాపకాలు పెరగ సాగాయి. కాలక్ర మంలో దూరం పెరిగిపోసాగింది. తరువాత తరు వాత ఆమె సంగతులు ఏవీ మనకి తెలిసేవి కావు. మళ్ళీ, ఇన్నాళ్ల గడిచాక ఆమె గురించి నువ్వు చెప్పటమే'.

చెప్పటం ఆపింది ఆమె.

'మరి మన కుటుంబ సభ్యులందరితోనూ ఎలా ఉండేది?'

'మా ఎవరితోనూ అంతగా ఏమీ మాట్లాడేది కాదు. తల్లి లేని వాడివనో, పురిటి పసికందువనో,

నీ మీదే ఎక్కువ సానుభూతితోనూ, ప్రేమతోనూ ఉండేది. నీ గురించే మనింటికి తరచూ వచ్చేది. నీతోనే గడిపేది. నీతోనే ఆడుకునేది.'

'వాళ్లాయన ఏమీ అనేవారు కాదా?' అంతటి మంత్రిగారు సైతం చిన్నపిల్లాడిలా అడిగారు.

'అప్పట్లో ఇరుగుపొరుగు వారు ఒకే కుటుంబ సభ్యుల్లా మెలిగేవారు. ఒకరికి ఆపద వస్తే పక్క నున్న వారు కూడా స్పందించేవారు. మన స్ఫూర్తిగా సాయపడేవారు. భర్త అభ్యంతరం చెప్పి ఉంటే అంతలా నిన్ను చూసుకోగలిగేదా?'

మంత్రి గారు ఇంకా ఏదో అడగబోయారు.

'నాకు నిద్ర వస్తోంది నాన్నా... చాలా రాత్ర యింది.. పోయి పడుకో" ఆమె నిద్రకుపక్ర మిస్తుంటే ఇక తప్పదన్నట్లుగా బయటకు నడిచారు.

ఆ మరుసటి రోజు ఆమె గురించి ఆరా తీయ మని సుందరాన్ని పురమాయించారు.

రెండు రోజుల తరువాత మంత్రి గారికి ఆమె గురించి అన్ని వివరాలూ అందచేశాడు పియ్యే సుందరం. ఆమె పేరు పున్నమ్మ... ఒక కొడుకు, కూతురు ఉన్నారనీ, కూతురికి పెళ్లయి వేరే ఊళ్లో ఉంటోందనీ, కొడుకు పిల్లలు కూడా కాలేజీ చదువులు చదువుతున్నారనీ, పున్నమ్మ పాల వ్యాపారం చేస్తూ రెండు డాబా ఇళ్ళు కట్టించిందని, ఇప్పటి క్కూడా అదే వ్యాపారాన్ని కొడుకు కోడలు చూసు కుంటున్నారనీ ఆర్థికంగా కూడా వాళ్లకి పర్వా లేదని చెబుతూ ఆఖరున ఆసక్తికరమైన విషయం చెప్పాడు సుందరం.

పున్నమ్మకి ఆ ఏరియా నాయకుడు వృద్ధాప్య పింఛను మంజూరు చేయిస్తే తీసుకోవటానికి నిరాకరించిందట. 'కాలు చేయి ఆడుతూ ఉండగా ప్రభుత్వం సొమ్ము సోమరిగా తినటం ఎందుకు? నా బదులు అర్హులైన మరో వృద్ధులెవరికైనా ఇప్పిం చండి' అంటూ తిరస్కరించిందట. అంతేకాదు పున్న మ్మకి ఆత్మాభిమానం ఎక్కువ? తన స్వశక్తి మీద నమ్మకం, బతికినంత కాలం ఒకరి దగ్గర చేయి చాచకూడదనే నైజం, ఇవీ ఆమె గురించి సుందరం సేకరించిన వివరాలు.

అటువంటి మనిషికి డబ్బు ఇవ్వజూపుతూ అనవసరంగా బాధ పెట్టాం అనుకున్నారు మంత్రి గారు. ఎన్ని విన్నా, ఎన్ని కన్నా, ఆమె మీద మంత్రి గారికి మమకారం ఏర్పడలేదు.

బాల్యంలో పాలిచ్చినంత మాత్రాన ఇలా వస్తూ, పోతూ, తనని విసిగించటం ఎందుకు? రేపు ఏ మీడియా వాడో ఆమెని ఇంటర్వ్యూ చేసి అసలు విషయాన్ని పక్కనబెట్టి లేనిపోని అవాకులు, చెవా కులు రాసి ప్రసారం చేసేయరా? అంతటితో వ్యవ హారం ఆగుతుందా? మంత్రిగారి తండ్రి గారి అక్రమ సంబంధం... లేదా మంత్రిగారి సవతి తల్లి లాంటి హెడ్డింగులతో లేనిపోనివి కప్పించి వార్తలు రాసేయరా?

తనకేమిటీ సమస్య? తనకెందుకీ తలనొప్పి?

దీనికి పరిష్కారం ఎలా??? తీవ్రంగా ఆలో చించసాగారు మంత్రిగారు.

పున్నమ్మ గురించి సుందరం చెప్పిన మరో విషయం ఆ క్షణాన మంత్రిగారికి గుర్తొచ్చింది. క్యాంపు కార్యాలయానికి పున్నమ్మ తన ఇంటి నుండి దాదాపు రెండు కిలోమీటర్లు దూరం నడిచే వస్తుందట.. ఆ వయసులో అంత దూరం ట్రాఫి క్‌లో అలా నడిచి వస్తున్నప్పుడు ఏ గుర్తు తెలి యని వాహనమో ఢీకొంటే??? అవును ఆమెని ఏ వాహనమో గుద్దేసి వెళ్లిపోతే ఏమిటి పరిస్థితి.

మంత్రిగారి పెదాల మీద సన్నని నవ్వు మెరిసి మాయమైంది. అవును. పున్నమ్మ సమస్యకి పరిష్కారం లభించింది.

ఆ వారం రోజులూ శాసనసభా సమావేశా లతో మినిస్టర్ గారు బిజీగా ఉన్నారు. తిరిగి నగ రానికి ఆరోజే రాక. ఎయిర్‌పోర్టులో కార్యకర్తల ఘనస్వాగతాన్ని అందుకుంటూ క్యాంపు కార్యా లయానికి విచ్చేశారు.

జనసందోహం కాస్త మందగించేక పియ్యే సుందరం మంత్రిగారి చెంతకు వచ్చి విచారంగా చెప్పాడు. 'సార్... పున్నమ్మ చనిపోయిందట..'

ఆ మాటకి ఆయన అదిరిపడ్డారు. 'ఎప్పుడు? ఎలా?' అడిగారు ఆత్రంగా.

'నిన్న ఉదయం బాత్రూమ్‌లో కాలు జారి గోడకు కొట్టుకుందంట. తలకి బలమైన గాయం తగిలి ప్రాణం పోయిందట.... అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం అని తెలిసింది' చెప్పాడు సుందరం.

మంత్రిగారికి మనస్సంతా పిండేసినట్లయింది.

'ఎవరినీ లోపలకు పంపించకండి...' అంటూ పియ్యేకి చెబుతూ మౌనముద్రలోనికి వెళ్ళి పోయారు. అతడి మనసు మనసులో లేదు. తను అపరాధి. అవును నిజంగా తను అపరాధే. తన నుండి ఏమీ ఆశించని పిచ్చితల్లి మూగ ప్రేమకు, బదులుగా ఒక్కటంటే ఒక్కటి స్వచ్ఛమైన, ఆప్యాయ మైన, చిరునవ్వుతో కూడిన పలుకరింతను, ఇవ్వ లేక పోయాడు. సరికదా ఆమె తన నుండి ఏం ఆశిస్తుందోనని నిరంతరం భయపడిపోయాడు. అంతేకాదు ఆమె ఉనికి, తనకెక్కడ ప్రతిబంధకం అవుతుందోనని భయపడుతూ ఒకానొక దశలో ఆ అడ్డు తొలగించుకోవాలని కూడా యోచించాడు.

ఎంత మూర్ఖంగా ప్రవర్తించాడు తను.

ఎంత అమానుషంగా ఆలోచించాడు.

అసలు తను అంతటి నీచాతినీచంగా ఆలో చించి ఉండకపోతే ఆమెకి మరణం ఆసన్నమై ఉండేది కాదేమో? మరి కొన్నేళ్ళు జీవించి ఉండేదేమో?

తను అలా ఆలోచించబట్టే ఆమెకి మరణం ఆసన్న మైందనే ఆలోచన అతన్ని మరింత బాధించ సాగింది.

ప్రాణం పోసిన తల్లి, పొత్తిళ్లలోనే ప్రాణం కోల్పోతే, పొడి బారిన పాల పెదవులకు స్తన్యమందించి మాతృత్వపు మాధుర్యాన్ని చవి చూపించిందామె. పిడికెడు పొట్టని పాలతో నింపి, ఫలాపేక్షలేని ధర ణితల్లిలా ధన్యజీవి అయింది పున్నమ్మ.

మరి తను? పాలు తాగి విషమయ్యాడు. అధి కారం, అంతస్తు, అందలం, అన్నీ ఉండి కూడా ఏమీ ఇవ్వలేని అభాగ్యుడు. ఇవ్వటానికి మనసురాని, మనస్కరించని మూర్ఖుడు. పెంచిన కొడుకు, ప్రయోజకుడూ పెద్ద నేత అయ్యాడని, తనని చూస్తూ మురిసిపోవడానికి వస్తుండేది కాబోలు.. పున్నమ్మ తను ఎప్పటికీ తీర్చుకోలేని రుణం.

తలచుకుంటున్న కొలది మంత్రిగారి గుండెలో ఎక్కడో కలుక్కుమంటూనే ఉంది. అతడి హృదయం సుషుప్తి నుండి మేల్కోసాగింది. చేయవలసిన కర్తవ్యం గుర్తుకొచ్చింది.

గది నుండి విషాదవదనంతో బయటకొచ్చారు ఆయన. సుందరంతో పాటూ సిబ్బంది అంతా గౌరవ సూచకంగా లేచి నిల్చున్నారు. మంత్రిగారూ మూలగా ఉన్న ఆ కిటికీ వైపు చూశారు. పున్నమ్మ తరచుగా నిలుచునే చోటు అది. బోసిపోయి కనిపించింది. ఆపేక్ష నిండిన కళ్ల వాత్సల్యపు చూపులు, ఇక మీదట కనుమరుగయి పోతాయి. అతడి గుండెని పిండినట్లయింది.

'సుందరం గారూ... పున్నమ్మ అంత్యక్రియలు నా చేతులు మీదుగా జరిపించే ఏర్పాట్లు చూడండి' చెప్పారాయన గద్గద స్వరంతో.

'సార్... కలెక్టర్లతో మీకు అత్యవసర సమా వేశం ఉంది. మీరు అక్కడికి తప్పక వెళ్ళాలి' సుందరం చెప్పబోయాడు.

'అవన్నీ కాన్సిల్ చేయండి. నాకు ఇంతకన్నా ముఖ్యమైన పనేది లేదు' స్థిరంగా అన్నారాయన.

సుందరం ఆదేశాల మేరకు, తక్షణమే ఎస్కార్టు వాహనం సైరన్ మోగించుకుంటూ సెక్యూ రిటీ చెక్ కోసం పున్నమ్మ ఇంటివైపు దూసుకుపో సాగింది. ఆ ఇంటి నుండి శ్మశానంవరకు మొత్తం ఆ ప్రదేశాన్ని భద్రతా సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకోసాగారు.

అక్కడికి కాసేపట్లో మంత్రి గారొస్తున్నారనే భోగట్టా జనాల్లో గుప్పుమంది.

సెల్:98851 39993



సురభి

మార్జాల ఆహ్వానం

ఏప్రిల్ ఫస్టన అందరినీ ఫూల్స్ చేయడం పిల్లలకో సరదా. పెద్దలకో ఆట. ఆ సరదా కాస్తా శ్రుతిమించితే వచ్చే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రష్యాలోని ఓ మ్యూజియం వారికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. వాళ్ళ ఏప్రిల్ ఫస్ట్ సరదాకి ఓ పిల్లికి ఉద్యోగం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది!

రష్యాలోని సెర్పకోవ్ ప్రాంతంలో ఉన్న హిస్టరీ అండ్ ఆర్ట్స్ మ్యూజియం సిబ్బంది అన్నా మారైవా అనే పిల్లిని పెంచుతున్నారు. ఏప్రిల్ ఫస్టన స్థానికుల్ని ఫూల్స్ చేద్దామనే ఉద్దేశంతో అన్నా మారైవా అనే పిల్లి ఉద్యోగం కోసం అప్లికేషన్ పెట్టినట్లుగా, వాళ్ళే దరఖాస్తు నింపి మీడియాకి రిలీజ్ చేశారు. పిల్లి దరఖాస్తు చేయడమేంటని అందరూ ఆశ్చర్యపోయారు. అయితే మీడియా మాత్రం మ్యూజియాన్ని వదిలిపెట్టలేదు. పిల్లికి ఉద్యోగం ఇచ్చారా, లేదా అని రోజూ వాకబు చేయటంతో, గత్యంతరం లేక పరువు కాపాడుకోవడానికి అన్నాకు ఉద్యోగం ఇచ్చారు మ్యూజియం సిబ్బంది. డోర్‌మ్యాన్ ఉద్యోగంలో దాన్ని నియమిస్తున్నట్టు అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు పనివేళలు. అక్కడే భోజనం. రాత్రిపూట పడుకునేందుకు ప్రత్యేక వసతి. దీంతో సాధారణ పిల్లి కాస్తా సెలబ్రిటీగా మారిపోయింది. సందర్శకులు కూడా గేటులో నిలబడ్డ మారైవాను చూసి తెగ ముచ్చటపడి సెల్ఫీల మీద సెల్ఫీలు దిగేస్తున్నారట! మొత్తానికి అన్నామారైవా డోర్‌మ్యాన్‌గా ఉద్యోగం సంపాదించేసింది.

అవి బాగా పనిచేస్తాయి!

చైనాలోని సిచువాన్, షాండాంగ్, జియాంగ్ సూ వంటి రాష్ట్రాల్లో వెరైటీ ఫ్యాక్టరీలు వెలిశాయి. ఆ ఫ్యాక్టరీల్లో అణుబాంబు పేలుళ్ళను సైతం తట్టుకుని నిలబడేవాటిని పెంచుతున్నారు. అలాంటివి ఏమున్నాయబ్బా? అని ఆశ్చర్యపోతున్నారా!

1945లో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలు అణుబాంబ్ దాడితో ధ్వంసమయ్యాయి. అయితే ధ్వంసమైన ఈ నగరాల్లో బొద్దింకలు మాత్రమే బతికి బట్టకట్టాయట. అందువల్ల తమ ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకి ఇవి బాగా పనిచేస్తాయని చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారట. అందుకని రైతులు వీటిని పెంచుతున్నారు. బంకర్ల వంటి క్షేత్రాలను ఏర్పాటుచేసి వ్యవసాయంలా ఇదే వృత్తిని కొనసాగిస్తున్నారు. వీటికి ఆహారంగా బంగాళదుంపలను వాడుతున్నామని, వీటి బ్రీడింగ్‌కి ఆధునిక పద్ధతులు వాడుతున్నామని చెబుతున్నారు. వేలంవెర్రిగా వీటిని పెంచుతున్నారు. జబ్బులు వచ్చేందుకే కాదు జబ్బుల నివారణకు కూడా బొద్దింకలు ఉపయోగపడుతున్నాయంటున్నారు చైనీయులు.

వీరాభిమాని!

సాహసకృత్యాలు చేసే స్పైడర్‌మేన్, బ్యాట్‌మేన్, శక్తిమాన్‌ల సినిమాలు ఎప్పుడెప్పుడు వస్తాయా? అని ఎదురు చూస్తుంటారు జనం. కొంత మంది విపరీతంగా అభిమానం పెంచేసుకుంటారు. అభిమానం కాస్తా వెర్రిగా మారితేనే ఇబ్బంది. ఆ వెర్రితోనే బ్యాట్‌మేన్ వీరాభిమాని ఒకరు ఏకంగా తన బెడ్‌రూంను ఓ గబ్బిలాల గుహలా మార్చేశాడు! ఇంగ్లాండ్, విల్‌షైర్ కౌంటీలోని కానే అనే చిన్న పట్టణానికి చెందిన డారెన్ విల్సన్, బ్యాట్‌మేన్ వీరాభిమాని. అతని ఇంట్లో బ్యాట్‌మేన్ ఫోటోలు, బొమ్మలు, పుస్తకాలు కోకొల్లలు. వాటన్నింటికీ ఒక రూం ఉంటే ఎలా ఉంటుంది? ఆ రూం కూడా బ్యాట్‌మేన్‌ను గుర్తుకు తెచ్చేదే అయితే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనలే అతడి సెకండ్ బెడ్‌రూంను గబ్బిలాల గుహగా మార్చేలా చేశాయి. ఇదంతా చేయడానికి అతనికి దాదాపు ఏడాదిన్నర సమయం పట్టిందట! గుహ ఆకారం రావడానికి కాగితాలను ఉపయోగించాడు. ఆ గది గోడలకి, పైకప్పుకి ఏడు రకాల బ్రౌన్ కలర్ షేడ్స్ ఉపయోగించాడు. ప్రస్తుతం దాన్ని కంప్యూటర్ రూంగా ఉపయోగించుకుంటు న్నాడు. ఇంక ఏ గదినీ అలా మార్చనని ప్రామిస్ చేశాకే అతడి భార్య బెడ్‌రూంను గుహలా మార్చడానికి అంగీకరించిందట! అభిమానం అంటే ఇలా కూడా ఉంటుంది మరి!

కుర్చీ ఖరీదు రెండు కోట్లే!

హ్యారీపోటర్ నవలలకున్న క్రేజ్ అంతాఇంతా కాదు. జేకే రౌలింగ్ కలం నుంచి వచ్చిన అద్భుతమైన నవలలవి. వాటి అమ్మకాలు రికార్డు స్థాయిలోనే ఉంటాయి. ఆ నవలలకే కాదండీ ఆమె కూర్చున్న కుర్చీకి కూడా అంతే క్రేజ్ ఉంది. ఆమె కుర్చీ అక్షరాలా 278,000 యూరోలకు అమ్ముడుపోయింది. అంటే మన రూపాయల్లో రెండు కోట్ల పైమాటే!

ఇటీవల రౌలింగ్ వాడిన కుర్చీని అమెరికాలోని న్యూయార్క్‌లో వేలం వేశారు. ఆమె ఈ కుర్చీలో కూర్చునే హ్యారీపోటర్ మొదటి రెండు నవలలు రాశారు. పిల్లల సంక్షేమం కోసం పనిచేసే ఒక స్వచ్ఛంద సంస్థకు ఈ కుర్చీని విరాళంగా ఇస్తూ ఓ ఉత్తరం కూడా జతచేశారు. టైప్‌రైటర్ ముందు కూర్చుని నేను నవల రాసుకునేందుకు ఈ కుర్చీ నాకెంతో సహకరించింది. ఇది చాలా సౌకర్యవంతమైనది కూడా. హ్యారీపోటర్ నవలను నేను ఈ కుర్చీలో కూర్చునే రాశా' అంటూ రౌలింగ్ ఆ ఉత్తరంలో పేర్కొన్నారు. ఆ కుర్చీ మీద రౌలింగ్ సంతకంతో పాటు హ్యారీ పోటర్ అని రాసి ఉంది.

-నర్మద వాసిరెడ్డి

కంఠుగాడి కాశీయాత్ర

- శివసతీపురం శర్మ

10

భోజనాలు వచ్చాయి. వడ్డిస్తున్నారు. పళ్ళెంలో ఏది పెడితే దానిని రుచి చూస్తున్నాడు సుబ్బారావు. తిండిపట్ల అతనికింకా ఆబ పోలేదు. అప్పడం లేదు. దానిని కావాలన్నాడు సుబ్బారావు. తెస్తానని వెళ్ళాడు సర్వర్.

నీళ్ళు తాగి నిమ్మళించింది పిల్ల తల్లి. కన్నీళ్ళు తుడుచుకుంది.

"ఊళ్ళో మీ అమ్మ నిన్ను తలచుకుంటున్నట్టుగా ఉంది. పదపద" బలవంతాన పిల్ల తల్లిని అక్కణ్ణుంచి లాక్కుపోయాడు తండ్రి. పసిపిల్ల వాసన అతను పసిగట్టినట్టున్నాడు. జాగ్రత్తపడ్డాడు. వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ వెనక్కి తిరిగి భూతాలపంతులు భార్య ఒడిలోని పిల్లను ఆమె జాలి జాలిగా చూడడాన్ని కంఠు గమనించాడు. కళ్ళు చెమర్చుకున్నాడు.

"కూర కారంగా ఉందా?" అడిగింది వాణి.

అవునన్నట్టుగా తలూపి భోంచేయసాగాడు కంఠు.

వరి అన్నం, వంకాయ కూర విసుగనిపించవు. పైగా ఆ రెండూ రోజుకి ఓ పూటైనా లేకపోతే భోజనం చేసినట్టుగా ఉండదు. పొద్దుటి నుంచి భోజనం లేదేమో! పళ్ళెంలో తెల్లగా మల్లెపోగులా అన్నం, ఎంచక్కా వంకాయకూర కనిపించేసరికి రెచ్చిపోయి తినసాగారంతా.

భోజనాలు అయ్యాయి. లేచి లాడ్జికి బయల్దేరారు. బిల్ చెల్లిస్తున్నప్పుడు డాక్టర్‌బాబు, నిర్మల భూతాలపంతుల్నీ, వాళ్ళావిడ్నీ, పసిపిల్లనీ గమనించారు. అయితే ఆ విషయాన్ని ఇతరులకి చెప్పడం ఇద్దరికీ ఇష్టం లేకపోయింది. హోటల్ నుంచి బయటికొస్తూ తప్పు చేసిన వాడిలా భూతాలపంతుల్ని కొనగంట చూశాడు కంఠు. అయితే అతను ఎవరినీ పట్టించుకుంటున్నట్టుగా లేదు. కావాలనే అలా ప్రవర్తిస్తున్నట్టుగా ఉంది. పిల్ల మీదే ధ్యాస పెట్టుకుని ఉన్నాడతను. పిల్లను నిద్రబుచ్చుతున్నాడు.

లాడ్జికి చేరుకున్నారంతా. ఎవరి గదుల్లోకి వారు వెళ్ళిపోబోతుంటే, ఆగండి ఆగండన్నాడు మోహన్.

"ఓ అయిదు నిముషాలు అందరం ఓ గదిలో కూర్చుని రేపటి ప్రోగ్రాం గురించి మాట్లాడుకుంటే బాగుంటుంది." అన్నాడు. సరేనన్నారు. కంఠూవాళ్ళ రూంలో కూర్చున్నారంతా.

"గయ, బోధ్‌గయ రేపు చూసేయండి. ఓ పని అయిపోతుంది." అన్నాడు మోహన్.

"ఇక్కడికి అవి దగ్గరేనా?"

"దగ్గరేం కాదు, దూరమే! పొద్దున టాక్సీ బుక్ చేసుకుని వెళ్తే ఆ రెండూ చూసుకుని మళ్ళీ మీరంతా కాశీకి తిరిగొచ్చేసరికి సాయంత్రం ఆరేడు అవుతుంది."

"ఇన్నోవాలాంటిది బుక్ చేస్తే బెటర్" అంది వాణి.

"అవునవును! ఐదుగురం కదా, అదే బెటర్! స్పేషియస్‌గా ఉంటుంది." అంది నిర్మల.

"మీకేది కావాలంటే అదే బుక్ చేస్తారు లాడ్జీ వాళ్ళు. నేను ఉన్నప్పుడు బుక్ చేసుకుంటే... బేరా లాడొచ్చు, పదీ పరకా తగ్గుతుంది." అన్నాడు మోహన్. నవ్వాడు.

"మేం బేరాలు ఆడలేమా? మాకు తగ్గించరా?" అడిగాడు డాక్టర్‌బాబు.

"తగ్గించరని కాదు, కాకపోతే మోసపోతారేమోనని నా భయం."

"పుణ్యక్షేత్రాల్లో మోసాలు ఉంటాయా?" ఆశ్చర్యపోయాడు సుబ్బారావు.

"అక్కడే మోసాలెక్కువ." అన్నాడు మోహన్.

"గయలో పిండప్రదానాలూ అవీ చేసే ఉద్దేశం ఉంటే చెప్పండి, నాకు తెలిసిన ఒకాయన ఉన్నాడు, ఆయన ఫోన్ నెంబరిస్తాను, మాట్లాడుకోండి. కార్యక్రమం శ్రద్ధగా చెయ్యడమేకాదు, భోజనాలు ఫ్రీగా పెడతాడు." చెప్పాడు మోహన్.

"పిండప్రదానాలు తర్వాత సంగతి, ముందు మా వారి అస్థికలు గంగలో నిమజ్జనం చెయ్యాలి. రేపు అది జరిగిన తర్వాతే ఏదైనా." అంది వాణి.

"తొందరగా లేస్తే అన్నీ చేసుకోవచ్చమ్మా! నాలు గున్నర, అయిదుకి లేచి, గంగలో స్నానం చేసి అస్థికలు నిమజ్జనం చేస్తానంటే చెప్పండి, ఘాట్‌కి తీసుకుని వెళ్తాను. ఓ గంటలో ఆ పని ముగించుకున్నారో, ఆరు, ఆరున్నరకి గయకి బయల్దేరిపోవచ్చు."

"ఓకే! నేను అయిదుగంటలకు రెడీ." అంది వాణి.

"చలిగా ఉంటుంది మరి! తట్టుకోగలగాలి."

"తట్టుకుంటాను."

"సరే! ముందెళ్ళి ఇన్నోవా బుక్ చేసుకుని రండి." చెప్పాడు బాబు. అలసిపోయాడేమో! మంచం మీద వాలిపోయాడతను.

కంఠూ, సుబ్బారావూ, మోహన్ రిసెప్షన్ దగ్గరకు నడిచారు. గయ ప్రయాణం గురించి చెప్పి, ఇన్నోవా కావాలన్నారు. టాక్సీవాళ్ళతో రిసెప్షనిస్ట్ మాట్లాడాడు. పన్నెండు వేలు అవుతుందన్నాడు. అంతెందుకు అవుతుందంటూ రిసెప్షనిస్టు మీద కోప్పడి, వాడి మీద పడి బేరం పదివేలకు సెటిల్ చేశాడు మోహన్. అడ్వాన్స్ అయిదు వేలు ఇచ్చేయండన్నాడు. కంఠు అయిదు వేలు చెల్లించాడు. రేపు ఆరు గంటలకు మీరంతా వెళ్ళి రండంటూ, హేపీ జర్నీ అన్నాడు మోహన్. వీలయితే రేపు రాత్రికి కలుద్దాం అన్నాడు. వెళ్ళిపోబోయాడు. అతన్ని అడ్డుకున్నాడు సుబ్బారావు. అడిగాడు.

"మాతో పాటు మీరు రారా?"

"రానుసార్! రాలేను. వస్తే అయిదుగంటలకి వాణి గారి కోసం వస్తాను. లేదంటే మీరూ ఆవిడా ఘాట్‌కి వెళ్తే పండిట్ దొరుకుతాడు. అస్థికలు నిమజ్జనం చేసేయండి." చెప్పాడు మోహన్.

"మీ గురించి మా మాణిక్యం గొప్పగా చెప్పాడు, మమ్మల్ని అల్లుళ్ళా చూసుకుంటావన్నాడు." అన్నాడు కంఠు.

"మీకిప్పుడు ఏదైనా లోపం చేశానా? లేదు కదా?" అని నవ్వాడు మోహన్.

"చిన్న చిన్న పనులు ఉన్నాయిసార్! అవన్నీ రేపు చూసుకోవాలి. నన్ను వదిలేయండి సార్." అన్నాడు అంతలోనే. మరో మాటకు అవకాశం ఇవ్వకుండా వస్తాన్సార్ అని వెళ్ళిపోయాడు. వెళ్ళిపోయిన మోహన్

కాలింగ్ బెల్ మోగింది. అప్పుడే తెల్లారిందా అనుకుని తలుపు తీశాడు కంఠు. ఎదురుగా నిర్మల. ఆందోళనగా, భయం భయంగా ఉందామె. ఏమైందని అడిగాడు. వాణి ప్రవర్తన నాకు అంతుచిక్కట్లేదు, నువ్వొచ్చి చూడు అంటూ లాక్కెళ్ళింది. రూమ్‌లో వెల్లకిలా పడుకునుంది వాణి. ఏముంది? హాయిగా నిద్రపోతోందిగా? అన్నాడు. దుప్పటి తీసి చూడమని చెప్పింది నిర్మల. తీసిచూసి ఆశ్చర్యపోయాడు. కంఠుకి ఏం కనిపించింది?

కేసి తల్లిని కోల్పోయిన బిడ్డలా దీనంగా చూస్తున్న సుబ్బారావుని చూసి నవ్వాడు రిసెప్షనిస్ట్.

"ఆయన లేకపోతే ఏం సార్, డ్రైవర్ ఉన్నాడు కదా?" అన్నాడు. అవునవుననుకుని సుబ్బారావు సహా వెను తిరిగాడు కంఠు. రూంకి చేరుకున్నారు.

"రేపు ఆరుగంటలకు అంతా రెడీగా ఉండాలి." చెప్పాడు కంఠు. ఓకే అంటే ఓకే అన్నారంతా.

ఆడాళ్ళిద్దరూ వాళ్ళ రూంలోకి వెళ్ళిపోయారు. మగాళ్ళు ముగ్గురూ మిగిలారక్కడ.

"చలి బాగా ఉంది." అన్నాడు సుబ్బారావు. స్వెట్టర్ వేసుకున్నాడు.

"ఇందాక ఘాట్‌లో చలి చుట్టబెట్టేసింది. పిచ్చెక్కిపోయాననుకో." అన్నాడు అంతలోనే!

"ఇక్కడివాడు కదా, ఘాట్‌లో చలి వేస్తుంది, స్వెట్టర్ వేసుకోండి, మఫ్లర్ చుట్టుకోండి అని మోహన్ చెప్పాలి కదా! చెప్పలేదు. పైగా ఏంట్సార్, మరీ అంత చలిగా ఉందా? వణికిపోతున్నారంటూ నవ్వుతాడు. ఏంటో మనిషి పద్ధతిగా లేడు." అన్నాడు సుబ్బారావు.

"పైసలిస్తే పద్ధతిగా ఉంటాడు. నువ్వింకా ఇవ్వలేదు కదా?"

"ఇవాళంటే ఇవ్వలేదు, రేపిస్తాం కదా? ఇవ్వకుండా చెక్కేసినట్టు మాట్లాడతావేంటి?" కంఠు మీద కస్సుమన్నాడు సుబ్బారావు.

"ఎవరి సహాయాలూ, సలహాలూ మాకు ఉచితంగా అక్కర్లేదు." అన్నాడు అంతలోనే!

"ఊరుకోరా బాబూ! పడుకో." అన్నాడు కంఠు. డాక్టర్‌బాబు పక్కగా పడుకున్నాడు సుబ్బారావు. ముసుగుతన్నాడు.

పదిగంటలయింది అప్పటికి. ఆలయానికి దగ్గరగా లాడ్జి ఉండడంతో అక్కడ జరిగే అన్ని కార్యక్రమాలూ వినవస్తున్నాయి. నిర్విరామంగా గంటలు మోగుతున్నాయి. పవిత్రంగా ప్రశాంతంగా ఉంది వాతావరణం. ఆలోచనలో పడ్డాడు కంఠు.

అల్లుళ్ళా చూసుకుంటాడు. అన్నీ దగ్గరుండి చూస్తాడంటే... ఎందుకు చూసుకుంటాడు మోహన్? అతనికి మనం ఏమవుతామని? కాశీలో ఉండే తెలుగువారికి ఇదో సైడ్ బిజినెస్. ఆదరణ పేరుతో తెలుగు యాత్రికులను వారు ఆకర్షిస్తారు. కాణీ పరకా ఆశిస్తారు. అందులో తప్పులేదనుకున్నాడు కంఠు. లాడ్జింగ్ రెంట్స్ దగ్గరా, టాక్సీల దగ్గరా అన్నిటి దగ్గరా మోహన్‌లాంటివాళ్ళకి కమీషన్లు ఉంటాయి. ఉండడం సహజం అనుకున్నాడు. నిద్ర ముంచుకొస్తోంటే... గోడకి తలాన్చి నిద్రపోయాడు.

కాలింగ్‌బెల్ మోగింది. మెలకువ తెచ్చుకున్నాడు కంఠు. అప్పుడే తెల్లారిందా? అనుకున్నాడు. తలుపు తెరిచాడు. ఎదురుగా నిర్మల. ఆందోళనగా భయం భయంగా ఉందామె.

"ఏమైంది?" అడిగాడు కంఠు.

"వాణి ప్రవర్తన నాకేం అంతు చిక్కట్లేదు. నువ్వొచ్చి చూడు." అంది నిర్మల. నిద్రమత్తులో కంఠింకా అడుగు ముందుకు వెయ్యనేలేదు, అతని చేయి పట్టుకుని లాక్కెళ్ళింది నిర్మల.

రూంలో బెడ్ మీద వెల్లకిలా పడుకుని నిద్రపోతోంది వాణి. దుప్పటి కప్పుకుని ఉందామె. మంచి నిద్రలో ఉంది.

"ఇందులో అంతుచిక్కకపోవడానికి ఏముంది? హాయిగా నిద్రపోతోంది." అన్నాడు కంఠు.

"దుప్పటి తీసి చూడు." చెప్పింది నిర్మల.

తీసి చూసి ఆశ్చర్యపోయాడు కంఠు.

వాణి ఫ్యాంటూ షర్టు మీద ఉంది. టై పెట్టుకుని ఉంది. కోటు కూడా వేసుకుని ఉంది. అన్నీ వాళ్ళాయన దుస్తులే! భర్త అస్థికల సంచిని గుండెల మీద పెట్టుకుని, దానిని కౌగిలించుకుని నిద్రపోతోంది.

"నిద్రపట్టినట్టే పట్టి మెలకువ వచ్చింది. ఎందుకో దీనిని లేపాలనిపించి, తట్టాను, లేవలేదు. దుప్పటి తొలగించి చూస్తే ఇదీ అవతారం. భయం వేసింది. నీ దగ్గరకు పరిగెత్తుకు వచ్చాను." అంది నిర్మల.

ఏం మాట్లాడాలో ఏం చెప్పాలో తెలియలేదు కంఠుకి. ఆలోచిస్తూ నిల్చున్నాడు.

"కాసేపట్లో లేస్తుంది కదా, అప్పుడు తేల్చుకుందాం అన్నీ." అన్నాడు కంఠు. అక్కణ్నుంచి వచ్చేశాడు. మూడు అయిందప్పటికి. బాగా చలిగా ఉంది. ఈ చలిలో ఓ సిగరెట్ తాగితే బాగుణ్ణనిపించి, నవ్వుకున్నాడు కంఠు. సిగరెట్లు మానేసిన పదిహేనేళ్ళకి మళ్ళీ తాగాలనిపించడం వాతావరణ మహాత్మ్యం అనుకున్నాడు. యథాస్థానంలో కూర్చుని నిద్రపోయాడు. రెప్పవాలినట్టనిపించనే లేదు, మళ్ళీ కాలింగ్ బెల్ మోగింది. తలుపు తెరిచి చూశాడు. వాణి! చీర, జాకెట్టుతో ఉండి, చేతిలో అస్థికల సంచీతో కనిపించింది.

"అప్పుడే ఐదయిందా?" అడిగాడు.

"అయిదున్నరైంది. పద! గంగలో అస్థికలు నిమజ్జనం చేసి వద్దాం." అంది వాణి.

"మోహన్‌కోసం వెయిట్ చేస్తూ కూర్చున్నాను, ఇడియట్ రాలేదు." అంది అంతలోనే!

"ఆరుగంటలకి మనం గయకి బయల్దేరాలి."

"అందుకే! తొందరగా పద" అంది వాణి.

"అది కాదు వాణీ! ఇప్పుడీ కార్యక్రమం ఎంతసేపు పడుతుందో ఏమో! రేపు పెట్టుకుంటే..."

"లేదు, ఇవాళ ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జనం జరగాలి. నువ్వు రానంటే చెప్పు, నేనొక్కదాన్నీ వెళ్ళిపోతాను."

అన్నంత పనీ చేసేలా ఉంది వాణి. తప్పదనుకున్నాడు. కూడా వెళ్ళాల్సిందే అనుకున్నాడు కంఠు. డాక్టర్‌బాబునీ, సుబ్బారావునీ లేపి, గయకు రెడీ అవమని చెప్పి, వాణితో గంగకు బయల్దేరాడు. ఆసరికే భజనబృందాలు కాశీవీధుల్లో శివుణ్ణి స్తుతిస్తూ బయల్దేరాయి. తప్పెట్లు, తాళాలు, మృదంగనాదాలు, శంఖద్వానాలు... హోరెత్తుతున్నాయి. అయిదున్నర అయినా ఇంకా చీకటిగానే ఉంది. ఘాట్ వైపుగా నడుస్తూ అడిగాడు కంఠు.

"రాత్రేమిటే ఆ వేషం? మీ ఆయన బట్టలు కట్టుకుని పడుకున్నావేమిటి?"

"ఆయన పోయిన దగ్గర నుంచీ రోజూ అంతే! అలాగే పడుకుంటున్నాను, నిన్న రైలులో వీలవ్వలేదంతే."

వాణిని ఆశ్చర్యంగా చూశాడు కంఠు.

"ఆయన బట్టలు కట్టుకుని పడుకుంటే, ఆయన్ని కౌగిలించుకుని పడుకున్నట్టుగా ఉంటుంది. భయం వెయ్యదు."

తలొంచుకుని నడుస్తున్నాడు కంఠు.

"అచ్చం ఆయన్లాగే ముస్తాబై రోజూ క్లినిక్‌కి వెళ్ళాలనిపిస్తుంది. ఆయన తాగినట్టుగానే సిగరెట్ తాగాలనిపిస్తుంది." అంది వాణి.

"ఈ చలిలో నీకు సిగరెట్ తాగాలనిపించిందా?" అడిగింది.

"అనిపించింది"

"దేర్ యు ఆర్! అలవాట్లు మానుకోవడం కష్టం కంఠు! అదే నా బాధ." అంది వాణి. ఏడుస్తూ నిల్చుంది. మంచులో ఘాట్లన్నీ ముడుచుకుపోయినట్టుగా ఉన్నాయి. పెద్దగా జనసమ్మర్దం లేదు. గంగ కూడా చలికి వణుకుతున్నట్టుగా ఉంది. దాని ధ్వని సన్నసన్నని మూలుగుల్లా వినిపిస్తోంది.

(సశేషం)



“ప్రవేశపెట్టు!” ధీరేంద్రమహారాజు కంఠం వినిపించింది.

సేవకుడు తలుపు బార్లా లోపలికి తోసి, ప్రవేశించమన్నట్టు వీరధర్మకు సైగ చేశాడు మర్యాదపూర్వకంగా. వీరధర్మ మంత్రాలోచన మందిరంలోకి అడుగు పెట్టాడు. అతని వెనక తలుపు చిన్న చప్పుడుతో మూసుకుంది.

“రా, వీరధర్మా...ఇలా కూర్చో!” ధీరేంద్రుడు ఆహ్వానించాడు.

వీరధర్మ ముందుకు అడుగులు వేశాడు. మందిరంలో ధీరేంద్రుడితో బాటు మహామంత్రీ, రాజగురువూ, మార్తాండుడూ, సేనాపతి దుర్జయుడూ ఉన్నారు. వీరధర్మ అందరికీ నమస్కరించాడు. వాళ్ళ దగ్గరగా కూర్చున్నాడు.

“మహారాజా...” వీరధర్మ అన్నాడు.

ధీరేంద్రుడు మహామంత్రి వైపు చూశాడు. “చెప్పండి.”

“వివాహ మహోత్సవం పరిసమాప్తం అయిపోగానే, విపత్తు తరుముకు వస్తోంది నాయనా...” మహామంత్రి అన్నాడు.

వీరధర్మ ప్రశ్నార్థకంగా చూశాడు.

“రాజ్యానికి నాలుగు వైపులా ఉన్న నలుగురు సామంత రాజులు ఒక్కటైపోయారు. ఉదీచరాజు పరంతపుడి నాయకత్వంలో ఈ రాజ్యం మీదికి దండెత్తి వస్తున్నారు. వేగులు ఈ దుర్వార్తను మోసుకు వచ్చారు.”

“అలాగా...అయితే సైన్యాన్ని అప్రమత్తం చేయండి!” అన్నాడు ఆ విషయం తనకెందుకు చెప్తున్నారో అర్థం కాని వీరధర్మ.

“సైన్యం... మనకు చతురంగ బలం లేదు..” సేనాధిపతి దుర్జయుడు కల్పించుకున్నాడు. “జీవంతక మహారాజుగారు కేవలం గజ బలాన్నే విశ్వసించారు. రథ బలం నామ మాత్రం. అశ్విక బలం అంతంత మాత్రమే. ఇంక పదాతి దళం దశాబ్దాలుగా స్తబ్ధుగానే ఉంది! జీవంతక మహారాజు నిరంకుశ వైఖరీ, మదగజాల మహాబలమూ శత్రువుల్ని దూరంగా ఉంచాయి ఇంత కాలమూ.”

“ఫలితాంశం ఏమిటంటే, మదగజ రాజ్యానికి ప్రస్తుతం శత్రువుల దండయాత్రను ఎదుర్కొని నిలువరించే శక్తి లేదు!” రాజగురువు అన్నాడు.

“జీవంతకుడు తన శారీరక బలాన్నీ, తన నిరంకుశ క్రౌర్యాన్నీ తామర తంపరగా ఉన్న ఏనుగుల బలాన్నీ నమ్ముకుని, రాజ్యం చేశాడు. అది అతిశయం. .అహంకారం... మూర్ఖత్వం!” మార్తాండుడు అన్నాడు.

“ఆర్యులు మన్నించాలి. ఇది మీ రాజ్యానికి సంబంధించిన ఆంతరంగిక సైనిక రహస్యం. నాకెందుకు చెప్తున్నారు?” వీరధర్మ అన్నాడు.

“ఆ రోజు నీ ఆరాధ్య దేవత సింహదేవత ప్రభావంతో ఈ నగరంలోని, రాజ్యంలోని ఏనుగులు ఎటో వెళ్ళిపోయాయి. ఉన్న ఒక్కగానొక్క బలం అంతరించిపోయింది! ఇది మేము అరికట్టలేని ఆపద! నువ్వే ఆదుకోవాలి! నలు దిక్కుల నుండీ కమ్ముకొస్తున్న సామంత రాజుల సేనలను తరిమి కొట్టాలి”.

“నేనా?!” వీరధర్మ ఆశ్చర్యంగా అన్నాడు.

జరిగిన కథ

వైశాలిక రాజ్య యోధుడు వీరధర్మ. సంపూర్ణాయుస్సు సాధించే లక్ష్యంతో అన్వేషణకు బయలుదేరతాడు. ఎన్నో కష్టాలు, అనుభవాలు చవిచూస్తూ చివరకు శ్వేత మరాళ మార్గదర్శనంతో చిరంతన యోగిని ప్రసన్నం చేసుకుని మరణ రహస్యం గ్రహిస్తాడు. పునరాలోచనలో పడతాడు. మదగజ నగరంలో వృద్ధ దంపతుల కుమార్తెల్ని రాజు చెర నుండి విడిపించే యత్నంలో మరణశిక్షకు గురవుతాడు. సింహగాయత్రీమంత్ర ప్రభావం వల్ల దుష్టరాజు జీవంతకుడు అంతమవుతాడు. ప్రజలు దుష్పరిపాలన నుండి విముక్తులవుతారు. గిరిజ, గిరికలను దేవుడిచ్చిన సోదరీమణులుగా స్వీకరిస్తాడు వీరధర్మ. వారికి రాజు ధీరేంద్రతో వివాహం జరిపిస్తాడు.

ఆ తర్వాత....

నవ్యవీక్లి-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

ప్రథమ బహుమతి పొందిన నవల

"నువ్వే వీరధర్మా!" ధీరేంద్ర మహారాజు అన్నాడు. "మేమూ, మా సైన్యమూ అందుకు చాలం!"

వీరధర్మ చిరునవ్వు నవ్వాడు. "ఇది ఒక్క వ్యక్తి సాధించే కార్యమని మీరు అనుకుంటున్నారా? ఇది మీ అందరికీ కలిగిన అపోహ! నా శక్తిని మీరు శతకోటి రెట్లు పెంచి, ఊహించుకున్నారు!"

"నీ ప్రార్థన మన్నించి ప్రత్యక్షమైన ఆ దేవతామూర్తి ప్రభావంతో మా రాజ్యంలోని గజ సంపద అంతరించిపోయింది! మా చతురంగ బలంలో ప్రముఖమూ, ప్రధానమూ అయిన యదార్థ బలాన్నీ ఆ విధంగా మేం కోల్పోయాం..."

వీరధర్మ తన తీక్షణమైన చూపులతో మహామంత్రి ఉపన్యాసాన్ని అడ్డుకున్నాడు. "నా మూలంగా మీ గజ సైన్యం పోయిందని నింద వేస్తున్నారా, మహామంత్రిగారూ?"

"అయ్యయ్యో...ఎంత మాట నాయనా! రాజ్య రక్షణకు అవసరమైన రథగజతురగపదాతి బలంలో ముఖ్యమైనదీ, మా రాజ్యం ఆధారపడినదీ అయిన గజబలం..."

"ఆ మాత్రం అర్థమైంది!" వీరధర్మ అన్నాడు. "అది నా నిర్వాకమే అని మీరు.."

"అనుకోవడం లేదు, వీరధర్మా!" ధీరేంద్ర మహారాజు చిరునవ్వుతో అన్నాడు.

"మా అందరి ఆలోచనల సారాంశాన్ని నేను నీకు వివరిస్తాను, నాయనా!" రాజగురువు అన్నాడు. "మేమిప్పుడు అశక్తులం, నాయనా! రాజ్య రక్షణా, ఆత్మ రక్షణా చేసుకునే శక్తి ప్రస్తుతం మాకు లేదు. మహారాజులు ధీరేంద్రులు కొత్త. నూతన వరుడాయన. మా రాజ్యానికి ప్రస్తుతం రక్ష నువ్వే. నీకు వశమై ఉన్న 'సింహగాయత్రీ దేవతను ప్రార్థించి, ప్రసన్నం చేసుకుని, ఆ మహాశక్తి ప్రతాపంతో శత్రురాజుల బలాలు పలాయనం చేసేలా చేయాలి నువ్వు!"

వీరధర్మ పకపక నవ్వాడు. "పెద్దలకు తెలీదు! ఆ దేవత నా ఆరాధ్య దేవత కాదు; నేను ఆమె ఉపాసకుడిని కాను! ఆనాడు కూడా నాకు ప్రసన్నమై, ఏనుగులనూ, జీవంతక మహారాజునూ నాశనం చేయమని నేను ప్రార్థించలేదు! నన్ను నమ్మండి! మదగజ బృందం మీదికి వస్తూంటే, సింహం గుర్తొచ్చింది. అప్రయత్నంగా నా అంతరంగం సింహగాయత్రిని మననం చేసుకుంది! అంతే!"

"అది సరే నాయనా! అయితే..." మార్తాండుడు అన్నాడు.

"క్షమించండి! మానవుడు స్వయంగా చేయగలిగిన కార్యాన్ని దైవం మీదికి నెట్టడం నా తత్త్వం కాదు! అందుబాటులో ఉన్న బలంతో శత్రువును ఎదుర్కోండి!" వీరధర్మ అన్నాడు.

"నాయనా ధర్మా, ధీరేంద్రుడు మహావీరుడు! నా శిక్షణలో యుద్ధ విద్యలో ఆరితేరిన బలవంతుడు. అయితే అతను నూతన వరుడు. కల్యాణ కంకణ విసర్జన కూడా జరగలేదు! వివాహానంతరం జరిగే పదహారవనాటి



ఇక్కడ అలాంటి సినిమాలు చేయదట!

అడల్ట్ కామెడీ, సెక్స్ సినిమాలు చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ, అవి బాలీవుడ్‌లో మాత్రం చేయనని కుండబద్దలు కొట్టేస్తోంది నర్గీస్ ఫక్రీ! పై సినిమాలు బాలీవుడ్‌లో ఇబ్బడిముబ్బడిగా వస్తున్నా, వాటికి సరైన ఆదరణ దక్కడం లేదని అభిప్రాయపడింది. కలెక్షన్ల పరంగా అవి కాసుల పంట కురిపిస్తున్నా, మంచి సినిమాలుగా వాటిని ప్రేక్షకులు గుర్తించడం లేదని వాపోతోంది. అదే హాలీవుడ్‌లో అయితే ఇలాంటి పరిస్థితులు ఉండవనీ, పై సినిమాలను వారు చాలా బాగా ఆదరించి అర్థం చేసుకుంటారని సెలవిస్తోంది. పై సినిమాల్లో తనకు ఆఫర్లు వచ్చినా వాటిని తిరస్కరించానని చెప్పుకొచ్చింది.

మదగజ రాజ్య సామంతులు నలుగురూ ఏకమై ఆ రాజ్యంపై యుద్ధం ప్రకటించారు. గజబలమే ఆ రాజ్యానికి ఆయువుపట్టు. ఇప్పుడా గజబలం అడవిపాలైంది. ఆశ్వికదళం లేదు, సైన్యం నిర్వీర్యమైంది. ఎటూపాలుపోని స్థితి. వీరధర్మను పిలిపించి మార్గం చెప్పమని అడిగాడు మహారాజు ధీరేంద్ర. నిస్సహాయత వ్యక్తం చేశాడు వీరధర్మ. కానీ ఒక ఉపాయం మాత్రం చెప్పాడు. ఏమిటా ఉపాయం?

పర్వమూ జరగలేదు. నూతన వధువుల పాదాల మీది పారాణి ఆరలేదు! ధీరేంద్రుడిని యుద్ధరంగానికి పంపించలేము. కంకణ విసర్జన కాకుండా ఖడ్గ ధారణ చేయరాదు!" మార్తాండుడు అన్నాడు.

"సేనాధిపతిగారున్నారు కదా!" వీరధర్మ దుర్జయుడి వైపు చూస్తూ అన్నాడు. "మహారాజు గారు రణరంగ ప్రవేశం చేయడం దేనికి?"

"మా శక్తి సామర్థ్యాలు మాకు చక్కగా తెలుసు. జీవంతక మహారాజుగారి క్షమించాలి, రాక్షసపాలన ఇరుగు పొరుగు రాజ్యాలకు కూడా సింహస్వప్నమే! మదపుటేనుగుల తరువాతే మా బలం! దశాబ్దాలుగా యుద్ధాలూ లేవు; మా సైనికుల బల ప్రదర్శనలూ లేవు! రాజుగారి చెప్పు చేతలలో ఉంటూ, యుద్ధ తంత్రాలను మరిచి పోయాం! శత్రువుల ధాటికి ఒక్క క్షణం పాటు కూడా ఆగే శక్తీ, నేర్పూ, ధైర్యమూ మాలో లేవు!"

"దుర్జయసేనాని నిస్సంకోచంగా నిజం చెప్పాడు!" మహామంత్రి అన్నాడు. "తరుణోపాయం నువ్వే సూచించాలి వీరధర్మా!"

"అవును మిత్రమా! అందరమూ నిన్నే నమ్ముకున్నాం! నీ సోదరీమణులు కూడా!" ధీరేంద్ర మహారాజు అన్నాడు.

వీరధర్మ అందరినీ కలియజూశాడు. "నలుదిక్కుల నుండీ కమ్ముకొస్తున్న నాలుగు రాజ్యాల చతురంగ బలాలను సవ్యసాచిలాంటి, భీమసేనుడిలాంటి వాడైనప్పటికీ, ఒక్క వీరుడు ఎదిరించి, ఎదురు నిలిచి, నిలువరించగలడా? దయచేసి, చిత్త శుద్ధితో ఆలోచించండి!"

వీరధర్మ ప్రశ్న అందరినీ మౌనంలోకి నెట్టివేసింది. వీరధర్మ సమాధానం కోసం నలుగురినీ మార్చి మార్చి చూశాడు. రాజు ధీరేంద్రుడు ఆశ్చర్యం నుండీ తేరుకున్నాడు.

"నీకు రాజవీధిలో గజగర్త శిక్ష విధించిన నాడు జరిగిన అద్భుతం నీ సహాయం కోరేలా మమ్మల్ని ప్రేరేపించింది, మిత్రమా! నువ్వే ఒంటి చేత్తో శత్రువులను చెండాడగలవని మా నమ్మకం..."

వీరధర్మ చిన్నగా నవ్వాడు. "ఇందాకే మనవి చేశాను. ఆనాటి అద్భుతం ఈ వీరధర్మది కాదు! సేనానిగారి మాట ప్రకారం మీ రాజ్య సైనికులు యుద్ధం చేయలేరని స్పష్టమైపోయింది! అది బలహీనత. ఆ బలహీనత సైన్యానిది కాదు! పరిపాలించిన దురహంకార దుర్మార్గ చక్రవర్తిది. ఆర్యులను మరొక ప్రశ్న అడుగుతాను. దయచేసి సమాధానం చెప్పండి! ధీరేంద్ర మహారాజుగారికి కల్యాణం జరగలేదని అనుకుందాం. ఆయనకు కంకణధారణ జరగలేదని అనుకుందాం. ఆయన యుద్ధ తంత్రం తెలిసిన యోధాగ్రేసరుడు. అందుకు సాక్ష్యం మన మార్తాండ మహాశయులే! నేను ఇక్కడ, ఈ రాజ్యంలో లేనని అనుకుందాం. ధీరేంద్ర మహారాజుగారు ఒంటరిగా శత్రుసైన్యాలను తరిమి కొట్టగలరా?"

మహామంత్రీ, రాజగురువూ, మార్తాండుడూ, సేనాపతి దుర్జయుడూ ముఖాలు చూసుకున్నారు. ధీరేంద్ర మహారాజు శత్రు సైన్యాలను తరిమి కొట్టలేడు. అది అసంభవం! కానీ ఆ నిజాన్ని చెప్పకూడదు. చెప్పి, రాజుగారిని అవమానించకూడదు! నలుగురూ ఇబ్బందిగా రెప్పలు దించుకున్నారు...ఆలోచనలో మునిగిపోతున్నట్టు నటిస్తూ.

"నీ ప్రశ్నకు నేను సమాధానం ఇస్తాను, వీరధర్మా!" ధీరేంద్రుడు అన్నాడు.

వీరధర్మ ఆయన వైపు తిరిగాడు. అందరి చూపులూ తమ నూతన చక్రవర్తి వైపు మళ్ళాయి.

"ఒంటరిగా శత్రు సైన్యాలను తరిమి కొట్టలేను!" ధీరేంద్ర మహారాజు చిరునవ్వుతో అన్నాడు.

"నిజం చెప్పినందుకు ధన్యవాదాలు!" వీరధర్మ చిరునవ్వుతో అన్నాడు. "నేను కూడా తరిమి కొట్టలేను!"

పెద్దలు నలుగురూ ఒకేసారి బరువుగా నిట్టూర్చారు.

"సామంతులుగా పడి ఉన్న ఆ దుర్మార్గులు సభ్యత విస్మరించారు. వివాహ సందర్భం అన్న విచక్షణ కూడా లేకుండా విరుచుకుపడుతున్నారు!" మహామంత్రి కసిగా అన్నాడు.

"అందుకేనేమో వివాహానికి స్వయంగా రాకుండా తమ ప్రతినిధులుగా రాజగురువులను పంపించారు!" రాజగురువు సుధాముడు అన్నాడు.

"ముప్పు ముంచుకు వస్తోంది! కర్తవ్యం?" మార్తాండుడు హెచ్చరించాడు.

"ఉన్నంతలో మన సైన్యాన్ని మోహరిస్తాను..." సేనాధిపతి నీరసంగా అన్నాడు.

"నా శక్తి మీద మీరందరూ ఆశలు పెట్టుకున్నారు. విశ్వాసాన్ని పెంచుకున్నారు. మీ భావాలను గౌరవిస్తూ ఒక యుద్ధ తంత్రం మనవి చేస్తాను..." వీరధర్మ అందరినీ కలియజూస్తూ అన్నాడు.

అందరూ ఆశగా తలలు తిప్పి చూశారు.

"మహామంత్రిగారూ, రాజగురువుగారూ, మార్తాండుల వారూ, సేనాపతిగారూ - నలుగురూ సంధానకర్తలుగా వ్యవహరించాలి..."

నాలుగు ముఖాల మీదా ప్రత్యక్షమైన ఆశ అంతర్ధానం అయిపోయి, దాని స్థానంలో ఆశ్చర్యం వచ్చి చేరింది.

"యుద్ధం జన నాశనానికి కారణం. సైనికులతో బాటు సాధారణ ప్రజలూ బలైపోతారు. 'జన నాశనాన్ని ఆపుదాం' అనే స్ఫూర్తితో మీరు నలుగురూ నాలుగు దిక్కులకూ వెళ్ళండి. నాలుగు సామంత రాజ్యాల సేనావాహినులను చేరుకోండి..."

"నాయనా, ఈ శాంతి మంత్రం..." మహా మంత్రి అడ్డు తగులుతూ అన్నాడు.

"దయచేసి పూర్తిగా వినండి!" వీరధర్మ అన్నాడు. "మన గజబలం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్న నమ్మకం వాళ్ళది. 'మహాగజశాలల్లోని మత్తేజాలు వందలకొద్దీ ఇంకా క్షేమంగా ఉన్నాయని పరోక్షంగా చెప్పండి. యుద్ధం జరుగుతుంది. యుద్ధం చేద్దాం. గెలిచిన వాళ్ళదే రాజ్యం! మీరు గెలిస్తే, మా మదగజ సామ్రాజ్యాన్ని మీకు వదిలి, వెళ్ళిపోతాం. మేం గెలిస్తే మీ రాజ్యాలు యథాప్రకారం మాకు విధేయ సామంత రాజ్యాలుగా ఉండిపోవాలి' అనే నిబంధన విధించండి..."

"నాయనా, యుద్ధంలో మనది పరాజయమే!" మహామంత్రి మళ్ళీ ఆదుర్దాగా అన్నాడు.

"మన బలం ఒకింత. వాళ్ళ బలం నాలుగింతలు!" రాజగురువు అన్నాడు.

"మిత్రమా వీరధర్మా, నీ ఆలోచనలో..." ధీరేంద్రుడు అందుకున్నాడు.

"దయచేసి పూర్తిగా-పూర్తిగా వినండి!" వీరధర్మ కంఠం ఖంగుమంది. "ప్రధానమైన అంశం ఆలకించండి! అప్పుడు ఆలోచించండి! అప్పుడు అభిప్రాయం చెప్పండి! వాళ్ళ బలం నాలుగింతలు; మన బలం ఒకింత! సైన్యాలకూ, సైన్యాలకూ మధ్య పోరు వద్దు. అయితే యుద్ధం జరుగుతుంది. మన పక్షాన ఒక వీరుడు. శత్రువుల నాలుగు సేనావాహినుల పక్షాన నలుగురేసి వీరులు...అడ్డు రాకండి...వినండి! ఒక్కొక్క సామంత రాజ్య సైన్యం నుండీ గదా యుద్ధం నిపుణుడు ఒక్కడు; ధనుర్విద్యా నిపుణుడు ఒక్కడు; ఖడ్గవిద్యానిపుణుడు ఒక్కడు; మల్ల యుద్ధ యోధుడు ఒక్కడు-నాలుగు దిక్కుల నుండీ వస్తున్న నాలుగు సేనావాహినుల నుండీ నలుగురు గదా యుద్ధ వీరులు; నలుగురు ధనుర్విద్యా వీరులు; నలుగురు ఖడ్గ యుద్ధ వీరులు; నలుగురు మల్ల యుద్ధ వీరులు- మొత్తం పదహారుగురు....

ఆ పదహారుగురూ నాలుగు సామంత రాజ్యాల ప్రతినిధి వీరులుగా మన రాజ్యానికి ప్రతినిధి అయిన ఒక్క వీరుడితో పోరాడుతారు..."

"ఒ...ఒ...ఒక్క వీరుడితోనా?" సేనాపతి కంఠం వణికింది.

"ఔను. మన నుండీ ఒక వీరుడు వాళ్ళ పదహారుగురు వీరులతో తలపడతాడు." వీర ధర్ముడు అన్నాడు. "ఈ పందెం శత్రువులకి చక్కగా నచ్చుతుంది. అవకాశాన్ని అందిపుచ్చుకుంటారు. పదహారుగురు పరాక్రమవంతులు ఒక్కడిని హతమారిస్తే మదగజరాజ్యం వాళ్ళదే! వాళ్ళ సైనికులు కూడా ఈ ప్రతిపాదనను ఆనందంగా స్వాగతిస్తారు."

"ఇది మహాప్రమాదం! మా రాజ్యంలో గదా యుద్ధంలో, ధనుర్విద్యలో, ఖడ్గయుద్ధంలో, మల్ల యుద్ధంలో చెయ్యి తిరిగిన వీరుడు లేడు నాయనా! శత్రువులకు రాజ్యం అప్పగించి, అడవులు పట్టి వెళ్ళి పోవడం ఉత్తమం!" మహామంత్రి అన్నాడు.

"శత్రువులు వెళ్ళనివ్వరు! మన నగరాన్ని పీనుగుల పెంటగా మార్చి, కసి తీర్చుకుంటారు!" సేనాని అన్నాడు.

"ఒక్క క్షణం!" ధీరేంద్ర మహారాజు అన్నాడు. "మిత్రమా వీరధర్మా, మా రాజ్యంలో, అదే మా సైన్యంలో అలాంటి వీరుడు ఉన్నాడని ఎందుకు అనుకున్నావు?"

"ఎందుకు అనుకుంటాను, మహారాజా?" వీరధర్మ చిరునవ్వుతో అన్నాడు. "మీ సైనికుల శక్తి సామర్థ్యాల గురించి ముందే చెప్పారుగా!"

సిద్ధార్థకు బై బై చెప్పిన ఆలియా

సిద్ధార్థ, ఆలియా ప్రేమ వ్యవహారం బెడిసికొట్టిందన్న వార్తలు బాలీవుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నాయి. ఇటీవల జరిగిన ఓ పార్టీలో తలెత్తిన విభేదాలు బ్రేకప్‌కి దారితీశాయని అంటున్నారు. అయితే ఈ విషయంలో ఇద్దరూ నోరు మెదపడం లేదు! వీరి నుంచి కనీసం చిన్న వివరణ కూడా రాకపోవడంతో వీరి బ్రేకప్ మీద కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

"మరైతే గదా యుద్ధంలో, ఖడ్గ యుద్ధంలో, బాణ యుద్ధంలో, మల్ల యుద్ధంలో పదహారు గురు శత్రు వీరులను ఎదుర్కోగలిగిన మహా వీరుడు నీ దృష్టిలో ఎవరు? సేనాని దుర్జ యుడా? నేనా?"

"కాదు; వీరధర్ముడు."

అంతులేని ఆశ్చర్యంతో బరువెక్కిన నిశ్శబ్దం మంత్రాలోచన మందిరాన్ని ఆవరించింది. ధీరేం ద్రుడితో పాటు అందరూ నోళ్ళు వెళ్ళబెట్టి, కళ్ళు చించుకుని ఆశ్చర్య ప్రతిమల్లా ఉండిపోయారు. మహామంత్రి ముందుగా తేరుకున్నాడు.

"నాయనా వీరధర్మా...నీ శక్తి సామర్థ్యాలను సందేహించాననుకోకు. నీ ప్రతిపాదన నీ ప్రాణా నికి ముప్పు. మా రాజ్యం ఉనికికి ముప్పు!"

"ఔను...వీరధర్మ! ప్రతిపాదన దుస్సా హసమే! సందేహం లేదు!" మార్తాండుడు అన్నాడు.

వీరధర్మ మౌనంగా అందరినీ కలియ జూశాడు. "నా ప్రాణాల మీద నాకు ఆశ లేదని పెద్దలు అనుకుంటున్నట్టుంది. సవినయంగా మీ అందరికీ ఒక విషయం మనవి చేస్తాను. ఈ వీరధర్మ ధైర్యశాలి అనీ, సింహగాయత్రీదేవి అను గ్రహం కలిగిన భక్తుడనీ మాత్రమే మీకు తెలుసు. అది నాలోని ఒక పార్శ్వం మాత్రమే. నా సాధనతో, దశాబ్దాల శిక్షణతో సిద్ధించిన యదార్థ పార్శ్వం మరొకటి ఉంది. అదేమిటో మీకు తెలీదు.

గద, ఖడ్గ, బాణ, మల్ల యుద్ధాలలో మహా నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న ఎదురులేని వీరుడు, యోధాశ్రమ కంఠీరవ గురుదేవుల ప్రియశిష్యుడు, ఈ వీరధర్మలో ఉన్నాడు!"

"వీరధర్మా...నిజమా?!" మహామంత్రి ఆశ్చ ర్యంగా అన్నాడు.

"నిజమో కాదో యుద్ధ రంగంలో నిర్ణ యించుకోండి!" వీరధర్మ గంభీరంగా అన్నాడు. సైనికుల ప్రాణ నష్టాన్ని నివారించడానికి ఈ ప్రతిపాదన చేస్తున్నట్టు వివరించండి. ఒడం బడిక చేసుకోండి! మీ వీర ప్రతినిధి అవిశ్రాం తంగా వాళ్ళ వీరులతో పోరాడతాడనండి. మహా మంత్రిగారూ, మార్తాండుల వారూ, రాజ గురువు గారూ, సేనాధిపతి గారూ నలుగురూ నాలుగు దిక్కులకు వెళ్ళండి. ఒడంబడిక చేసు కుని యుద్ధరంగ ప్రదేశాన్ని నిర్ణయించి, తిరిగి రండి!

"మహామంత్రీ, బయలుదేరండి!" ధీరేంద్ర మహారాజు ఆజ్ఞాపించాడు.

●●●

సువేగాశ్వం రీవీగా పరిగెడుతోంది. కవ చమూ, శిరస్త్రాణమూ, భుజకీర్తులూ, ముంజేతు లకు రక్షణగా లోహ కవచాలూ, మోకాళ్ళ నుంచీ క్రిందికి జాను రక్షలూ ధరించిన వీరధర్మ అశ్వం మీద నిటారుగా కూర్చున్నాడు. అతని వెన్నంటి ఒక రథం వేగంగా వస్తోంది. వీరధర్మ క్రీడా ప్రాంగణాన్ని ప్రవేశించే క్రీడాకారుడిలా చిరు నవ్వుతో యుద్ధ క్షేత్రాన్ని పరికిస్తున్నాడు.

ఒకవైపున మదగజనగర ప్రజానీకం, సైన్యం ఉన్నారు. ముందు భాగంలో మహామంత్రీ, రాజ గురువూ, మార్తాండుడూ, సేనానీ ఉన్నారు. ఆ బృందానికి అభిముఖంగా నాలుగు శత్రు రాజ్యాల సైనికులూ, వాళ్ళ ముందు భాగాన ఆ రాజ్యాల ప్రముఖులూ ఉన్నారు. వాళ్ళ దగ్గరగా పదహారుగురు యోధులు వరుసగా నిలుచు న్నారు. తనలాగే వాళ్ళూ శిరస్త్రాణాలూ, కవ చాలూ మొదలైన రక్షణ పరికరాలు ధరించారు. వాళ్ళ చేతులలో గదలూ, ఖడ్గాలూ, ధనుస్సులూ ఉన్నాయి. చివర పిడికిళ్ళు బిగించిన మల్ల యోధులు!

వీరధర్మ అశ్వాన్ని ఆపి, క్రిందికి దిగాడు. వెంబడిస్తూ వచ్చిన రథం అతని దగ్గరగా ఆగింది. వీరధర్మ సారథికి ఏదో చెప్పాడు. సారథి దిగి, రథాశ్వాలను నొగల నుండి తప్పిం చాడు. రథాన్ని అక్కడే వదిలేసి, అశ్వాలను దూరంగా తీసుకెళ్ళిపోయాడు. వీరధర్మ సువే గుడి శరీరాన్ని నిమిరి, ఏదో చెప్పాడు. సువే గాశ్వం ఒక్కసారి చిన్నగా సకిలించి, దూరంగా వెళ్ళిపోయింది. బారులుతీరిన జనం దగ్గరగా నిలుచుని, తన యజమాని వైపే చూస్తోంది. అందరి చూపులూ వీరధర్మ మీదే ఉన్నాయి.

వీరధర్మ రథం దగ్గరగా నడిచాడు. శిరస్త్రా ణాన్ని తీసి, రథం మీద ఉంచాడు. కవచాన్ని విప్పదీసి, రథం మీద పడేశాడు. భుజకీర్తులూ, ముంజేతి రక్షలూ, జానురక్షలూ-అన్నింటినీ వొలిచి, నిర్లక్ష్యంగా రథం మీద పడేశాడు. భుజం మీదున్న అంగవస్త్రాన్ని తీసి, రథం వైపు విసి రాడు. రథం పై భాగాన ఉన్న పొడుగాటి కర్రకు తగిలించి ఉన్న ఎర్రటి అంగవస్త్రం గాలికి రెపరెప లాడుతోంది; యుద్ధానికి ముందే ఎగరవేసిన విజయపతాకంలా!

వీరధర్మ తన కంఠం నుండీ, నడుము క్రింది దాకా ఉన్న బంగారు రంగు అంగీని తీసి, రథం మీదికి విసిరాడు. ఇప్పుడు అతని శరీరం మీద నడుము చుట్టూ బంధించబడి, రెండు కాళ్ళ నూ, పాదాల దాకా చుట్టిన రక్త వర్ణంలోని ధోవతి తప్పా, మరో ఆచ్ఛాదన లేదు. కండలు తిరిగిన వీరధర్మ శరీరం పై భాగం ఎర్రగా, ఆరో గ్యంగా ఎండలో మెరుస్తోంది.

శరీరానికి రక్షణగా ఉన్న కవచాన్నీ, శిర స్త్రాణాన్నీ అన్నింటినీ తీసిపారేసి, కేవలం కట్టు కున్న వస్త్రంతో నిలుచున్న వీరధర్మను మహా మంత్రీ, రాజగురువూ, మార్తాండుడూ, సేనాని దుర్జయుడూ అర్థం కానట్టు చూస్తూ ఉండి పోయారు.

తమతో ఒంటరిగా చతుర్విధ యుద్ధం చేయ డానికి వచ్చిన వీరుడు కవచాన్నీ, శిరస్త్రాణాన్నీ తీసి వేసిన చర్యను ఆశ్చర్యంగా గమనించిన పదహారుగురు ప్రత్యర్థులూ అయోమయంగా ఒకరినొకరు చూసుకున్నారు. వాళ్ళ కళ్ళల్లో ఆశ్చ ర్యమూ, ఏదో అర్థం కాని భయమూ కలిసి కని పిస్తున్నాయి.

వీరధర్మ ముందుకు వంగి, భూమాతకు నమస్కరించాడు. తల్లినీ, తండ్రినీ, గురువునూ స్మరించాడు. లేచి, కుడివైపు తిరిగి మదగజ నగర ప్రముఖులు నలుగురినీ కలయజూస్తూ, వాళ్ళ వైపు చెయ్యి ఊపాడు.

"శరీర రక్షణకు ధరించిన ఉపకరణాలన్నిం టినీ తీసిపారవేసి, వీరధర్ముడు ఎందుకో సాహసం చేస్తున్నాడు" రాజగురువు సందేహం వెలి బుచ్చాడు.

"ఔను...వీరధర్మ సాహసం చేస్తున్నాడు.." మహామంత్రి సాలోచనగా అన్నాడు.

"కవచాన్నీ, ఇతర ఉపకరణాల్నీ తొడగడం ఎందుకు? ఇక్కడ విడవడం ఎందుకు?" దుర్జ యుడు అన్నాడు.

"అది...ఒక వీరోచితమైన చర్య! యుద్ధ రంగంలో వీరుడి నిర్భయత్వాన్నీ, తెగింపునీ సూచించే చర్య! ప్రత్యర్థులను ఆందోళనలో పడవేసే చర్య!" మార్తాండుడు వివరించాడు. "అక్కడ ధీరేంద్రుడికీ, మనకూ ధైర్యం కలిగించడానికి యోధుడి వేషం ధరించాడు. ఇక్కడ ప్రత్యర్థి వీరులకు భయం కలిగించడానికి త్యజించాడు."

(ఇంకా వుంది)



హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
రికరెంట్ యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్స్ నివారణ సులభం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

నా వయస్సు 28 సం॥లు. నేనొక గృహిణిని. గత కొంత కాలంగా తరచూ మూత్రంలో మంట, నడుమునొప్పి వంటి సమస్యలతో నేను బాధ పడుతున్నాను. మందులు వాడినంత కాలం మేరకు బాగానే ఉన్నట్లు అనిపించినా, తిరిగి మరలా తరచూ ఈ సమస్య నాకు ఎదురవుతుండటంతో డాక్టరు గారిని సంప్రదిస్తే మూత్ర వ్యవస్థలో ఇన్‌ఫెక్షన్ వలన ఇలాంటి సమస్య ఉత్పన్నమవుతోందని చెప్పారు. నా ఈ సమస్యకు హోమియోపతి చికిత్స ద్వారా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందా? నాకు సలహా ఇవ్వగలరు.

యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్:

మూత్రమార్గం యొక్క భాగాలు సంక్రమణకు (Infection) గురి కావడాన్ని యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ అని అంటారు.

- తరచూ ఈ పరిస్థితి ఏర్పడితే దీనిని Recurrent Urinary Tract Infection అని అంటారు.
- దీర్ఘకాలికంగా ఈ పరిస్థితి కొనసాగితే దీనిని క్రానిక్ యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ అని అంటారు. దీని వలన మూత్ర వ్యవస్థ విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ప్రతి సంవత్సరం దాదాపు 150 మిలియన్ల మంది ఈ మూత్రకోశ సంక్రమణ (Urinary Tract Infection) తో బాధ పడుతున్నారంటే ఈ వ్యాధి తీవ్రత ఎంతగా ఉందో మనం ఊహించవచ్చు. ఇది చిన్నపిల్లలలో మరియు పురుషులలో కంటే స్త్రీలలో, యురేత్ర చిన్నదిగా ఉండటం వలన స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ వేధించే ఈ సమస్య 16-35 సం॥ల వయస్సు వారిలో ఎక్కువగా కలిగే అవకాశం ఉంటుంది.

యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ 2 రకాలు:

మొదటిది Upper Urinary Tract Infection మరియు
రెండవది Lower Urinary Tract Infection.



(1) అప్పర్ యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్: మూత్రపిండాలు, మూత్రనాళాలు ఇన్‌ఫెక్షన్‌కు గురికావడం.

లక్షణాలు: నడుము నొప్పి, కడుపు భాగానికి ఇరువైపులా నొప్పి (Flank Pain), చలితో కూడిన జ్వరం, మూత్రంలో మంట, వికారం, వాంతుల వంటి లక్షణాలను గమనించవచ్చు.

(2) లోవర్ యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్: దీనిలో మూత్రాశయం మరియు యురేత్ర (మూత్రాశయం నుండి వెలుపలికి వెళ్ళే మార్గము) ఇన్‌ఫెక్షన్‌కు గురికావడం.

లక్షణాలు: పొత్తికడుపులో నొప్పి, తరచూ "మూత్రానికి వెళ్ళాలి" అనిపించటం, మూత్రంలో మంట మరియు నొప్పి, మూత్రంలో రక్తం లేదా చీము కనిపించడం వంటి లక్షణాలు గమనించవచ్చు.

చిన్నపిల్లలలో: వీరిలో జ్వరం, ఆహారం సరిగా తీసుకోకపోవడం, వాంతులు, ఎక్కువ సమయం నిద్ర పోవడం, మూత్ర విసర్జనపై నియంత్రణ కోల్పోవడం వంటి లక్షణాలను గమనించవచ్చు.


Child Urinary System

కారణాలు: 80-85% బ్యాక్టీరియా ముఖ్యంగా (E. Coli) ఇ. కోలీ వైరస్ మరియు ఫంగస్ యురేత్ర ద్వారా గానీ, రక్తప్రవాహము ద్వారా గానీ, లింఫ్ లేదా ప్రేగుల నుండి గానీ మూత్రవ్యవస్థకు చేరే అవకాశం ఉంటుంది. • రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం • పరిశుభ్రత పాటించకపోవడం, క్యాథెటర్స్, గర్భధారణ సమయంలో • మూత్రమార్గము అసాధారణంగా ఏర్పడటం • సంభోగం వలన, ఋతుచక్రము ఆగిపోయిన స్త్రీలలో • పురుషులలో ప్రాస్టేట్ గ్రంథి దీర్ఘకాలిక శోథము • కొన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు: డయాబెటిస్, కిడ్నీలో రాళ్ళు, వెన్నుపామునకు దెబ్బ తగలడం వలన మూత్రవిసర్జన సరిగా లేకపోవటం • చిన్నపిల్లలలో మూత్రము అసాధారణ రీతిలో మూత్రాశయంలోకి, మూత్రనాళాలు లేదా మూత్రపిండాలకు ప్రవహించటం వంటి అంశాలన్నీ ఈ మూత్రకోశ సంక్రమణకు కారణాలు అవుతాయి.

దుష్ప్రభావాలు:

- సరైన చికిత్స తీసుకోకపోవడం వలన దీర్ఘకాలిక ఇన్‌ఫెక్షన్‌కు గురై మూత్రపిండాలు పాడైపోవడం.
- ఇన్‌ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా రక్తప్రవాహంలో కలిస్తే సెప్సిస్ వంటి ప్రాణాంతక పరిస్థితి కలిగే అవకాశం ఉంటుంది.
- గర్భధారణ సమయంలో - పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం వంటి దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంటుంది.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స:

మూత్రవ్యవస్థ తాలూకు ఇన్‌ఫెక్షన్లను సాధ్యమైనంత త్వరలో నయం చేయడంలో హోమియోమందులు ఎంతగానో సహాయపడతాయి. మూత్రవ్యవస్థకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్లకు గురి కావడానికి శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనపడటమే ప్రధాన కారణం. హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో వ్యాధి లక్షణాలతో పాటుగా రోగి యొక్క మానసిక, శారీరక సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. తద్వారా వ్యక్తి శరీరంలోని రోగనిరోధక శక్తి మరింతగా ప్రేరేపితమై కిడ్నీల పనితీరు బాగా మెరుగుపడటంతో వాటి ఇన్‌ఫెక్షన్స్ తాలూకు సమస్యలు సంపూర్ణంగా పరిష్కరింపబడతాయి.

ఉచిత కన్సల్టేషన్ **955 000 1188 / 99**

www.homeocare.in

సినీ నారాయణీయం

(ఎమ్మెస్ నారాయణ జీవితచిత్రం) 16

నీకు జన్మించిన పుత్రుడు నీకంటే గొప్ప కేడర్‌లో ఉండొచ్చు. కానీ నా తండ్రి వెధవ అనుకున్న ఆ కొడుకు వెధవకాక మరేమవుతాడు? కేడర్ ఈజ్ డిఫరెంట్ ఫ్రమ్ జన్మ. అలాగే నా దగ్గర చదువు నేర్చుకొని నా ఇన్‌స్పిరేషన్‌తో గొప్పోడైన నువ్వు కలెక్టరు కావచ్చు. కానీ ఆ స్ఫూర్తి నీకు నా దగ్గర నుండి వచ్చింది. గురువును మర్చిపోయి 'నేనే గొప్పోడిని' అనుకుంటే నువ్వు అసమర్ధుడివే. దట్ ఈజ్ టీచర్. ప్రతివాడు ఒక టీచర్ దగ్గరే గొప్పవాడవుతాడు.

ఇంజనీరింగ్ కాలేజీలో రోడ్లు ఎలా వేస్తారో నేర్పుతారు. నువ్వు గొప్పోడివి అవుతావు. గొప్ప ఇంజనీరై కోట్లు సంపాదిస్తావు. కానీ నీ గురువు కంటే గొప్పోడివి కావు. దిస్ ఈజ్ నోట్స్. అది తెలుగు కావచ్చు. లిటరేచర్ కావచ్చు. ఏదయినా అవ్వ విఠాకుల నర్సింహారావుగారని మా ప్రిన్సిపాల్ ఉండేవారు. ఆర్‌జేడీ గారు వస్తున్నారు అందరూ టీచింగ్ నోట్స్‌లు సబ్‌మిట్ చేయమంటూ టీచర్లందరికీ నోటీస్ పంపించారు. సరే 1972 నుంచి 1998 దాకా సర్వీస్ చేశాను కానీ ఏనాడు టీచింగ్ నోట్స్ రాయ పాఠాలు ఎలా చెప్తున్నానో రాసే ఆ టీచింగ్ నోట్స్ ఎవరికి ఇవ్వాలి అన్నాను. నాకివ్వాలి అన్నారు. మీకెందుకండీ, నేను పాఠాలు మీకు చెప్పడానికి నాకీ ఉద్యోగం ఇచ్చారా, మీరు కావాలంటే నేను ఎలా చెప్తానో క్లాసుకు వచ్చి చూడండి అన్నాను. నేను మళ్ళీ రాయటమేంటండీ. నాకో టెక్స్టుబుక్ ఉంది. నాకు తెలుగొచ్చు. అది వాళ్ళకి చెప్తే సరిపోతుంది. ఇవ్వాల్సిందే... నేను ఎలా చెప్తున్నానో మీకివ్వడం వల్ల నాకు ఉపయోగమేంటండీ, వాళ్ళకు ఉపయోగమేంటండీ అన్నా. నేను ఇస్తాను, మీరు చదువుతారా? చదివి ఇది కరెక్ట్ కాదు ఇలా చెప్పకూడదని చెప్తారా మీరు? అసలీ సిస్టమే రాంగ్ అన్నా.

రౌడీ స్టూడెంట్! ఆ దెబ్బకి బెస్ట్ ఫ్యానైపోయాడు

నీయండి. ఇది నా ఐడియా".

నోట్స్ రాయను, సస్పెండ్ చేసుకోండి

ఎమ్మెస్ గారికి లెక్చరర్‌గా మంచి పేరు వచ్చింది. ఈయన క్లాసు ఎవ్వరూ మిస్ అయ్యేవారు కాదు. పక్క క్లాసు పిల్లలు కూడా వచ్చి కూర్చునేవారు. ఆయనలోని చురుకుదనం, ఆకర్షించే గుణం ఆయనకు కొన్ని కష్టాలు కూడా తెచ్చిపెట్టాయి.

"కాలేజీలో జరిగినవి కొన్ని చెప్తాను. కాలేజీలో లేదు. ఆయన పిలిచి అడిగారు. టీచింగ్ నోట్స్ ఇవ్వాలండీ, లేకపోతే సస్పెండ్ చేస్తాం అన్నారు. సస్పెండ్ చెయ్యండి, సస్పెండ్ చేయడమంటే బర్తరఫ్ కాదు కాబట్టి సస్పెన్షన్ పూర్తయ్యాక నేను జాయిన్ అవుతాను కానీ, టీచింగ్ నోట్స్ రాయనన్నాను. ఎందుకు రాయరు? అని ప్రశ్నించారు. నేను టీచర్‌గా ఎలిజిబుల్. కాబట్టే నాకు ఉద్యోగం ఇచ్చారు. తరువాత సిలబస్ ఒకటుంది. నాకో టెక్స్టుబుక్ ఇచ్చారు. నేను రాంగ్ ఏంటండీ. ఎప్పటినుంచో ఉన్న పద్ధతిది. మీరు చెయ్యాలి అన్నారు. చెయ్యను..సస్పెండ్ చేస్తే.. చెయ్యండిగానీ, నేను రాయనన్నాను.

నిజంగా నాకు ఎదిరించాలనిలేదు, బద్ధకమూ కాదు. ఆ సిస్టమ్ రాంగ్ అనిపించింది. నిన్నొక లెక్చరర్‌గా పెట్టుకుని నువ్వు మళ్ళీ ఏదో రాసుకుని నువ్వు ఏం చెప్తున్నావో ఎవడికో చెప్తావా, అవసరమా అని. నేనన్నా. ఆర్‌జేడీగారొస్తున్నారు అన్నారు. రమ్మనండి క్లాస్‌కి, నేను పాఠంచెప్తా అన్నా. సరే నెక్స్ట్ డే పిలిచారు. పిలిచి సోమవారంనాడు మీరు సెలవుపెట్టండి అన్నారు. ఈ ఆర్గ్యుమెంట్లన్నీ ఎందుకు బాబూ, నాకు సెలవు పెట్టెయ్యమని చెప్పారాయన. నేను సెలవు పెట్టేశాను. నా డెస్క్ క్లోజ్ చేసుంది. ఏదో చెప్తారు. అయినా ఈ టీచింగ్ నోట్స్‌లన్నీ ఆర్‌జేడీ చూసుకుంటూ కూచుంటాడా, అతను స్టూడెంటా, అంటే ఆర్‌జేడీ, మా ప్రిన్సిపాల్ కూడా స్టూడెంట్‌గా కన్వర్ట్ అయిపోయినట్టే కదా. వాళ్ళు ఇవన్నీ ఎక్కడ స్టడీ చేస్తారు. అంత టైమేదీ! అంచేత నాకు ఆ సిస్టం మీద అలా అనిపించి చెప్తే ఆ రోజు సెలవు పెట్ట మన్నారు.

ఎందరో స్టూడెంట్స్‌కి స్ఫూర్తి

నేను పాఠాలు చెప్తుంటే పక్క క్లాసుల వాళ్ళు వాళ్ళ క్లాసు పాఠాలు వినకుండా నాదే వింటుండేవారు. జనరల్‌గా తెలుగు మాస్టారు అంటే ఒక బఫూన్ కింద లెక్క. ఏడిపించడానికి స్టూడెంట్లు తెలుగు మాస్టారినే ఎన్నుకునేవారు. కానీ నేను ఆ చరిత్రని తిరగరాశా. చాలామంది రాశారు.

అద్భుతమైన మహానుభావులున్నారు. వాళ్ళల్లో నేను ఒకణ్ణి. నేను పాఠం చెప్తుంటే పక్కక్లాసులో వాళ్ళు వచ్చారు. ఒక లేడీ లెక్చరర్ నా మీద కంప్లయింట్ ఇచ్చారు ప్రిన్సిపాల్‌కి. ఏమండీ ఆయన గట్టిగా పాఠం చెప్తు న్నారు. వాళ్ళందరూ వచ్చి వింటున్నారు. ఆయ నొచ్చి ఏమండీ అంత గట్టిగా చెప్పకండి పక్కవాళ్ళు డిస్టర్బ్ అవుతున్నారంట అన్నారు. పక్కవాళ్ళు డిస్టర్బ్ అవట్లేదండీ, వాళ్ళు పక్కక్లాసు వినకుండా ఉండేలాగా వాళ్ళు పాఠం చెప్పలేకపోతున్నారు. వాళ్ళు కరెక్ట్‌గా డీల్ చేస్తే నా పాఠం ఎందుకు వింటారండీ, అదే వింటారు. అలాగ కొన్ని వందల మంది స్టూడెంట్స్ నేను చెప్పిన పాఠాలకి ఇన్స్‌పైరయ్యారు. నా శిష్యులుగా మారి చక్కగా మెయిన్‌టైన్ చేసినటువంటివి ఎన్నో.

ఊరుకోవయ్యా దేవదాసూ భలేవాడివి

దేవదాసు అని ఇంకొక కుర్రాడు ఉండేవాడు. బీఏ క్లాసుకి చదువు చెప్తున్నాను అప్పుడు. అతను క్లాసులో ఉంటే ప్రతి లెక్చరర్‌కి భయం. వాడు ఎలా ఉండే వాడంటే, ఉదాహరణకు ఒక జాగ్రఫీ లెక్చరర్ ఎవరన్నా వెళ్ళారనుకోండి. కాశీలో గంగానది.. అని మొదలెడితే, “ఊహూ దిగారేంటీ మీరు” అనేవాడు. కాశీలో గంగానది దగ్గర నుంచి లెసన్ ముందుకు వెళితే ఒట్టు. ఊరుకోవయ్యా దేవదాసు అనిచెప్పి కాశీలో గంగానది.. అని మళ్ళీ మొదలెడితే, ‘ఈత కొట్టారా’ అనేవాడు. ఊరుకోవయ్యా దేవదాసు భలేవాడివి. కాశీలో గంగానదీ... ‘కాశీ ఎప్పుడు వెళ్ళారు మీరు’ ఊరు కోవయ్యా దేవదాసు...! ఇలా ఉండేది తంతు! ఎకనామిక్స్ లెక్చరర్ కాంతశ్రీ అనే ఒకావిడ ఉండేది. లిటరల్‌గా ఆమె కన్నీరుపెట్టుకుని ఏడుస్తూ డిపార్ట్‌మెంట్‌కి వచ్చేసింది ఆ క్లాసులోంచి. ఆర్థోడాక్స్ భక్తురాలు. క్రిస్టియన్. ఆవిడంటే చాలా ప్రేమ మా అందరికీ.

నువ్వు కూడా అమ్మకీనాన్నకీ పుట్టావా?

ఏంటమ్మా ఏడుస్తున్నావు అన్నా. ఏడిపించేస్తున్నాడండీ, పాఠం చెప్పనివ్వటంలేదు అంది కాంతశ్రీ. సరే వాడికి ఎలాగో అలా చెప్పాలనుకున్నా. ఆ క్లాసుకే వేయించుకున్నాను. అదేంటండీ దేవదాసుగాడున్నాడు అన్నారు ప్రిన్సిపాల్‌గారు. అందుకే నాకా క్లాసు ఇవ్వండి అన్నాను. వేశారు.

నేను చెప్పేది నాన్ డీటైల్. డీటైల్‌కు ఇంకో పెద్ద లెక్చరర్ ఉన్నాడు. నేను వెళ్ళా. వివేకానందుడి పాఠం. వివేకానందుడి జన్మ రహస్యం అనీ ఒక చాప్టరు ఉంది. అతని పుట్టుకకు ఒక కారణం ఉంది, అతడి జన్మరహస్యం తెలుసా మీకు అన్నాను. నాకు తెలుసన్నాడు దేవదాసు. ఎలా పుట్టాడు అన్నా. వాళ్ళ అమ్మకి, నాన్నకి పుట్టాడు అన్నాడు. మరి నువ్వు అన్నా. నిశ్శబ్దం. వీడంటే భయం క్లాసు అందరికీ. పెద్ద రౌడీ వాడు. ఆ పేటకే రౌడీ వాడు. మరి నువ్వు అన్నా. ఆ ఏంటీ అన్నాడు. నువ్వు కూడా మీ అమ్మకీ, నాన్నకీ పుట్టావా? లేదా నీకేదన్నా ప్రత్యేకంగా ఉందా అది? అని నేనడిగాను. వాడికి కోపం వచ్చేసింది. నవ్వితే కొడతాడని భయం. నేనన్నా అందరూ

ఎమ్మెస్ పాఠాలు విని ఎంతోమంది విద్యార్థులు స్ఫూర్తి పొందేవారు. ఆయన క్లాసు స్టూడెంట్లే కాదు, అన్ని క్లాసుల విద్యార్థులూ ఆయన పాఠాలు వింటూ ఉండేవారు. వ్యవస్థలో ఉన్న లోపాల్ని ధైర్యంగా ఎదిరించేవారు ఆయన. దారితప్పిన స్టూడెంట్స్‌ని దార్లోకి తీసుకొచ్చారు. దేవదాసు అని రౌడీ స్టూడెంట్ ఉండేవాడు. అతడంటే లెక్చరర్లందరికీ భయమే. కానీ ఎమ్మెస్ భయపడలేదు. ఆయన ఏం చేశారు?

అమ్మకి నాన్నకే పుడతారు. అప్పటికి టెస్ట్‌ట్యూబ్ బేబీలు కూడా లేవు. కానీ ఆయన పుట్టుకకి ఒక కారణం ఉంది. అది తెలుసుకోవడం కోసం నువ్వు క్లాసులో కూర్చు న్నావు. అందరూ అమ్మకి నాన్నకి పుడతారనేది తెలుసుకోడానికి నువ్వు చదువుకోవాల్సిన అవసరం లేదు. కాలేజీకి రానక్కర్లేదు. వేరే స్టడీ చేయక్కర్లేదు కూర్చో అన్నా.

లెక్చరర్స్‌తో బెట్

వాడు ఎవడికీ విషెస్ ఇవ్వడు. నేను డిపార్టుమెంట్‌లో కాంతశ్రీ మేడమ్ ఎదురుగా బెట్ వేశా. ఓ వారంలో వాడు నాకు దండం పెట్టకపోతే నేను రిజైన్ చేస్తా అని. బెట్టంటే బెట్ అన్నారు లెక్చరర్స్ అందరూ.

ఓ వారం అయిన తరువాత డిపార్టుమెంటులో నలుగురైదుగురు ఉన్నారు. రండి అటెండెన్స్ రిజిస్టర్‌లో సైన్ చేసొచ్చేద్దాం అన్జెప్పేసి నలుగురిని తీసుకెళ్తున్నా. దేవదాసు ఎదురుగా వస్తున్నాడు. గుడ్‌మార్నింగ్ సార్ అన్నాడు. నేనూ గుడ్ మార్నింగ్ అన్నా. అది వంద బెట్. మధ్యాహ్నం బిరియానీలు అవీ ఇవీ తెచ్చారు. ఏంటిదీ అని అక్కడ అడిగారు.

దారికాసి గుడ్‌మార్నింగ్ చెప్పేవాణ్ణి

గుడ్‌మార్నింగ్ దేవదాసు అని నేను అనేవాడిని. వాడు గుడ్‌మార్నింగ్ అనేవాడు మొహమాటానికి. వీడు అన్నాడు కదా మనం అనాలని వాడు అనేవాడు. గుడ్ ఆఫ్టర్‌నూన్ అంటే వాడు గుడ్ ఆఫ్టర్ నూన్ అనేవాడు. ఈవెనింగ్ పద్మశ్రీ టాకీస్ దగ్గర కెళ్ళి వీడు సినిమా కెళ్ళడం చూశా. వాడు బయటికి వస్తుంటే ఆ గుడ్‌నైట్ దేవదాస్ అన్నా ఫస్ట్ షో అయ్యాకా, అంతకు ముందే నేను ఒకచోట వాడి కోసం వెయిటింగ్! వాడు బయటికొస్తున్నాడు. ఆ గుడ్‌నైట్ దేవదాసు అన్నా. ఆ గుడ్‌నైట్ అన్నాడు. మొత్తానికి వాడికి నేను కనపడగానే గుడ్‌మార్నింగ్ గానీ, గుడ్ ఆఫ్టర్‌నూన్ గానీ చెప్పేట్టు ఎడిక్ట్ చేశాను. ఎడిక్ట్ చేసేసి ఇప్పుడు వీళ్ళందరి తోటి వెళ్ళేటప్పుడు నేను వాడికి గుడ్‌మార్నింగ్ చెప్పలేదు. వాడే చెప్పాడు గుడ్‌మార్నింగ్ అని. ఆ తరువాత నాకు వాడు బెస్ట్ ఫ్యాన్. అప్పుడు వాడికి ఒకటే చెప్పాను. అల్లరి చెయ్యి. రౌడీతనం వద్దు. ఇతరులను డిస్టర్బ్ చేసే పనేదీ చెయ్యొద్దు అని.

పిల్లల్ని ట్యూన్ చేసి వదిలేసేవాణ్ణి

ఒకసారి సెక్రటరీగారితో మీటింగ్... మార్కులు ఎక్కువ, తక్కువ రావడానికి కారణాలేంటో చెప్పండి అన్నారు. నా సబ్జెక్ట్‌లో స్టూడెంట్స్‌కి మార్కులు ఎప్పుడూ తక్కువ రాలేదు. నా స్టూడెంట్స్‌కి ఒకటే నేర్పాను. చదువంటే పుస్తకం తీసుకుని చదవటం కాదు. వినటం. భగవంతుడు మీకిచ్చిన వరం అది. జస్ట్ మీ చెవుల్ని ఉపయోగించి, చెవుల్లోంచి లోపలకెళ్ళినటువంటి సౌండ్‌ని మీ బ్రెయిన్‌కు పట్టించుకంటే అదే చదువు. అక్షరాలు చదువుకోనక్కర్లేదు చదువంటే. చదువు అనేదానికి అర్థమేంటంటే, టు లెర్న్ అని ఈ పిల్లల్ని ట్యూన్ చేసి వదిలేసేవాడిని. దాంతోటి వీడు టెక్స్ట్ బుక్ తీసి చెప్పట్లేదేంటి అనే బాధలేదు ఇక్కడ. అలా ఎప్పుడైతే ట్యూన్ చేసి వదిలేశామో వాళ్ళు చదివేసుకుంటారు. మనం వాళ్ళకింక నెత్తిమీద పోయక్కర్లేదు. మ్యాథమెటిక్స్ ఒక టైప్ లెర్నింగ్ అయితే, తెలుగులో గ్రామర్ ఒక టైపు లెర్నింగ్. ఇది నేర్చుకునేవాడికి అన్నే మార్కులొస్తాయి.

(ఇంకావుంది)

-కూనపరాజు కుమార్
సెల్: 99899 99599

విశ్వాసం

-ముసునూరి సుబ్బయ్య చౌదరి



రాజశేఖర్ బ్యాంక్ మేనేజర్. జీతంతో పాటు గీతం కూడా ఎక్కువేనని ఆ బ్యాంక్ స్టాఫ్ గొణుక్కుంటుంటారు. అఫ్‌కోర్స్ అంతకంటే ఏంచేయలేరు కూడా. ఎందుకంటే రాజశేఖర్ ఒకరకంగా కర్కోటకుడు. స్టాఫ్ విషయంలో వాళ్ళు రావడం ఆలస్యమైనా, డ్యూటీలో చిన్న తప్పుచేసినా అతను మామూలుగా మందలించడు. అవతలి వ్యక్తి కుళ్లి కుళ్లి చావాలి. అలాంటి పరుషమైన మాటలంటాడు. కానీ పై అధికారులు తననంటే మాత్రం తెగ బాధపడిపోతూ అందరితో చెప్పుకుంటాడు.

ఏంచేస్తాం, కొంతమంది అంతే... వాళ్ళకు వాళ్ళ గురించి తప్ప, పక్కవాడి గురించి, వాడి బాధ గురించి ఆలోచన ఉండదు. ఎంతసేపూ తను, తన కుటుంబం, వాళ్ళను సంతోషపెడుతూ తను సంతోష పడటం అందుకు పక్కవాడు నాశనమైనా సరే.

రాజశేఖర్ అంతకుముందే అర్హతలు లేని వాళ్ళకు లోన్ శాంక్షన్ చేయించాడు. ఫీల్డ్ ఆఫీసర్ ఆయన వాటా తీసుకొచ్చి బల్లమీద పెట్టాడు. వాటిని లెక్కపెట్టుకొని సరిగ్గా ఉన్నాయనుకున్న తరువాతే ఫీల్డ్ ఆఫీసర్‌ని వెళ్ళమని చెప్పాడు. డబ్బులు జేబులో పెట్టుకొని ఎత్తుగా ఉన్న జేబుని తడుముకొని ఆనందపడుతూ వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్‌ని ప్రేమగా చూశాడు.

అతను ఈ బ్రాంచ్‌కి ట్రాన్స్‌ఫరై వచ్చిన కొత్తలో చాలా ఆర్థిక ఇబ్బందుల్లో బాధపడుతూ ఉండేవాడు. చాలా ఒబీడియంట్. ఎన్ని తిట్టినా ఏమీ అనుకునేవాడు కాదు. ఒక సందర్భంలో తన బాధలన్నీ చెప్పుకున్నాడు. తను ఒక మార్గం చెప్పి ఇద్దరికీ లాభం ఉంటుంది, ఏమైనా అయితే నేను చూసుకుంటానని చెప్పడంతో ఫీల్డ్ ఆఫీసర్ తన వలలో పడ్డాడు. తను చెప్పిన వాళ్ళకే లోన్లు శాంక్షన్ చేస్తూ వాళ్ళు కమీషన్‌గా ఇచ్చిన దాంట్లో ఎంతో కొంత అతని జేబులో పెడ్తే సంతోషించేవాడు.

అతని ఆర్థిక ఇబ్బందులన్నీ తీరిపోయాయి. అందుకే బాస్ అంటే చచ్చేంత గురి. బాస్‌తో పాటు పార్టీలకి వెళ్ళడం ఎంజాయ్ చేయడం నేర్చుకున్నాడు. ఖరీదుగా బతకడం మొదలు పెట్టాడు. ఇంత ఆనందం తనకు దక్కేలా చేసిన బాస్ అంటే ప్రత్యేకమైన ఆరాధన. రాజశేఖర్ కూడా కుక్కలా విశ్వాసంతో పడి ఉండే అతనంటే ప్రత్యేకమైన అభిమానం చూపిస్తాడు.

ఇంతలో ఫోన్ రింగయింది. ఫోన్‌లో రంజని. అతని భార్య, ఆమె మాట వేదవాక్కు అతనికి. "ఏమండీ ఈరోజు బేబీ పుట్టినరోజు, గుర్తుంది కదా! దానికి మంచి ప్రెజెంటేషన్, అదీ ఇష్టమైనదే ఇవ్వాలి. తీసుకొని వీలైనంత త్వరగా వచ్చేయండి" అంది రంజని.

"అలాగే, అలాగే, త్వరగా వచ్చేస్తాను... ఆc... ఆc..... ప్రెజెంటేషన్‌తోనే, ఒకే ఉంటాను" ఫోన్ పెట్టేశాడు రాజశేఖర్. అతని కూతురు పేరు బేబి, పన్నెండేళ్ళు. సెవెంత్ క్లాస్ చదువుతోంది. రాజశేఖర్‌కి కూతురంటే పంచప్రాణాలు. బేబీకి ఏమిష్టమా అని ఆలోచించసాగాడు.

సడెన్‌గా అతనికి ఒక విషయం గుర్తుకొచ్చింది. రెండు నెలల క్రితం ఫ్యామిలీ అంతా కలిసి సిటీలో స్పెషల్‌గా నిర్వహిస్తున్న డాగ్‌షో చూడటానికి వెళ్ళినప్పుడు ఒక హచ్ డాగ్‌ని చూసి, బేబి ముచ్చట పడటం, అది కావాలని పట్టుబట్టటం, అప్పటికేదో సర్దిచెప్పి ఊరుకోబెట్టటం గుర్తొచ్చింది. దాంతో బేబీకి బహుమతిగా ఏమివ్వాలో తెలిసిపోయిందతనికి. నెట్‌లో కొట్టి కుక్కల్నమ్మే కేంద్రాల అడ్రెస్‌లు రాసుకున్నాడు.

లోనికి ప్రవేశించిన దొంగల్ని చూసీ చూడనట్టు ఊరుకుంది ఆ ఇంటి పెంపుడు కుక్క. కోటి రూపాయల క్యాష్, నగలు దోచుకుని మూటలు కట్టుకున్నారా దొంగలు. మెల్లిగా గేటు బయటకు వచ్చారు. ఆ అలికిడి విన్న వీధికుక్క అమాంతం వారిపైకి ఉరికింది. వీరోచితంగా పోరాడింది. ఆ వీధికుక్కకు ఎందుకంత విశ్వాసం? కానీ ఆ ఇంటి పెంపుడు కుక్క ఎందుకు అలా స్తబ్దుగా ఉంది? ఆ ఇంట్లో ఏం జరిగింది?

లంచ్ కాగానే అసిస్టెంట్ మేనేజర్‌కు బాధ్యతలప్పగించాడు. కుక్కకోసం ఒక అడ్రెస్‌కు వెళ్ళి ఎంక్వయిరీ చేస్తే అక్కడతనికి కావలసిన కుక్క లేక పోవడంతో తిరిగి తిరిగి మొత్తానికి ఎలాగైతేనేం తనకు కావలసిన కుక్కపిల్లను ఒకచోట చూశాడు. భలే ముద్దొస్తోందది.

దాన్ని బుజ్జగిస్తూనే రేటెంత అని అడిగాడు. వాళ్ళు యాభైవేలు అని చెప్పగానే అప్పనంగా జేబులో కొచ్చిన లంచం డబ్బు వాళ్ళకిచ్చేసి కుక్కపిల్లను ఒక కార్డుబోర్డు పెట్టెలో ప్యాక్ చేయించి ఇంటికి బయలుదేరాడు.

“ఏంటీ అప్పుడే వచ్చేశారు. తొమ్మిది గంటలే అయింది. వచ్చిన పిల్లలందరూ వెళ్ళిపోయారు. చెప్పానా, లేట్ చేయొద్దని, అవున్లెండి నా మాటలెప్పుడు పట్టించుకున్నారు గనుక. నా సంగతి సరే అదిగో పుట్టిన రోజున అది ఏడుస్తూ కూర్చుంది. ముందు మీ కూతురికేం సంజాయిషీ ఇచ్చుకుంటారో ఇచ్చుకోండి” విసవిసలాడుతూ లోపలికి వెళ్ళిపోయింది రంజని.

“అరెరే, ఏదీ ఎక్కడుంది నా బుజ్జి బేబి, నా బర్త్‌డే బేబి, ఆలస్యంగా వచ్చినందుకు డాడీ సారీ చెప్తున్నాడు” అంటూ కూతురి దగ్గరకొచ్చి రెండు చెవులూ పట్టుకున్నాడు. అది చూసి బేబి కిలకిలా నవ్వి తండ్రి భుజాల చుట్టూ చేతులేసి ముద్దిచ్చింది.

తనుకూడా ముద్దిచ్చి “చూడు నీకోసం ఏం తెచ్చానో” అంటూ కార్డ్‌బోర్డు మూత తీశాడు. కుయ్‌కుయ్ మంటూ శబ్దం వినబడటంతో ఆసక్తిగా చూసింది బేబి. పప్పీని బయటకు తీసి చూపించాడు రాజశేఖర్. “వావ్” అంటూ చేతుల్లోకి తీసుకొని దానికి ముద్దులిచ్చి “థాంక్యూ డాడీ, థాంక్యూ వెరీమచ్.. మమ్మీ, మమ్మీ చూడు డాడీ నాకేం తెచ్చారో” అంటూ తల్లికి చూపించటానికి పరుగుతీసింది బేబి.

ముచ్చటగా ఉన్న కుక్కపిల్లను చూసి తనూ ముచ్చటపడింది రంజని. దాని ఖరీదు యాభై వేలని తెలియగానే ఆ కుక్కపిల్ల మీద ఇంకా గౌరవం పెరిగిపోయింది. అందరూ కలిసి దానికో మంచి పేరు పెట్టాలనుకున్నారు. చర్చల తరువాత ‘పోనీ’ అని నామకరణం చేశారు. ఆ రకంగా పోనీ ఆ ఇంట్లో నాలుగో సభ్యురాలయింది. అందరికంటే గౌరవం, గారాబం, దానికే. యువరాణిలా తోక ఊపుకుంటూ ఇంట్లో తిరుగుతుండేది. దాని అవసరాలన్నీ పని మనిషి రాములమ్మ చూసుకునేది.

పోనీ కోసం బజారు నుండి మాంసం, రొయ్య పొట్టు లాంటివి తీసుకొచ్చి దానికి ప్రత్యేకంగా వండి పెట్టేది రాములమ్మ. మూడు పూటలా రోడ్డు మీదకు తీసుకొచ్చి అటూ ఇటూ తిప్పి దాని పనులన్నీ పూర్తయ్యాక లోనికి తీసుకుపోయేది.

కడుపునిండా పాలు, బిస్కెట్లు, ఆహారం పెట్టడంతో, అవన్నీ తినలేక వదిలేస్తుంది పోనీ. వాటినన్నింటినీ తీసి ఇంటి బయటున్న చెత్తకుండీలో వేస్తుండేది రాములమ్మ. అదే సమయంలో తల్లి దగ్గర పాలు వదిలిపెట్టిన కుక్కపిల్ల ఒకటి అక్కడికి చేరింది. పోనీ వదిలిపెట్టినది, ఇంట్లో మిగిలిపోయినవి తినడానికి బాగా అలవాటు పడింది.

ఇప్పుడా వీధికుక్క ఇల్లు ఆ చెత్తకుండీయే. అది దాని రాజ్యం. వేరే కుక్కను అక్కడికి రానిచ్చేది కాదు.

కానీ తనకు తిండి పెడుతున్న ఇల్లంటే చాలా ఇష్టం. ఆ ఇంట్లో మనుషులన్నా చాలా ఇష్టం. తిండి తెచ్చి పడేసే రాములమ్మంటే ఇంకా ఇష్టం. అన్నిటికంటే తన జాతిదే అయినా ప్రత్యేకంగా కనిపిస్తున్న యువరాణి కుక్కంటే ఇంకా ఇష్టం. చెత్తకుండీ దగ్గర పడుకొని ఇంట్లో వాళ్ళు ఎప్పుడు కనపడతారా అని చూస్తుండేది.

సాధారణంగా ఇంట్లో వాళ్ళందరూ కార్లోనే బయటికి వెళ్ళి వచ్చేవారు. కాబట్టి దానికి వాళ్ళను దగ్గరగా చూసే అవకాశం ఎప్పుడో కాని రాదు. ఎప్పుడైనా డాబా పైన తిరుగుతున్నప్పుడు మాత్రమే వాళ్ళు కనపడుతుంటారు. అలా కనిపించినప్పుడల్లా వీధికుక్క కుయ్ కుయ్ కుయ్యో మంటూ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెగ అరుస్తుండేది. కానీ దాని తాపత్రయం వాళ్ళకేం తెలుస్తుంది. పైగా అది కుయ్యోమని అరిస్తే అరిష్టమని తిట్టుకొని దానివంక చిరాగ్గా చూసేవారు.

డాబామీద అటూ ఇటూ తిరుగుతున్న పోనీ మాత్రం వీధి కుక్కను చూసి “ఫో ఫో పోతావా పోవా ఫోఫో” అన్నట్టు అరుస్తుండేది. తమ జాతి యువరాణి తనతో మాట్లాడినందుకు అఫ్‌కోర్స్ ఛీదరించుకుంటున్నా సరే ఆ వీధికుక్క ఎంతో సంబరపడిపోతూ, కుయ్‌మంటూ రోడ్డు మీద పొర్లిగింతలు పెడుతూ ఆనందిస్తూ ఉండేది.

రాములమ్మ పోనీని వీధిలో తిప్పుతున్నప్పుడు దానికి పదడుగుల దూరంలో దానికి బాడీ గార్డులా నడుస్తుండేది. యువరాణిగారి బాడీ గార్డుగా ఉన్నందుకు అది బోల్డు గర్వపడేది. దార్లో కనిపిస్తున్న సాటి వీధి కుక్కల వంక “చూశారా, మా యువరాణి ఎంత దర్జాగా ఉందో” అన్నట్టు చూసేది. యజమానికి అంగ రక్షకుడిలా పోనీ ఇంట్లోకి వెళ్ళే వరకూ కూడా నడుస్తూనే ఉండేది. అది లోపలికి వెళ్ళిపోయాక కూడా గేటు సందుల్లోంచి అది కనపడేవరకు చూసి ఆనక తన కుప్పతొట్టి దగ్గరకొచ్చి పడుకునేది. రోజులు గడుస్తున్నాయి, కుక్క పిల్లలు పెరిగి కుక్కలయ్యాయి. కష్టపడకుండా తిండి దొరుకుతుంది. పైగా రాజ

పాపం సాయిపల్లవి

ఈ అమ్మాయి మంచి నటే! అందులో ఎలాంటి సందేహం లేదు. కాకపోతే కాలమే కలిసి రావడం లేదు అంటున్నారు సినీ జనాలు. ‘ప్రేమమ్’లో సాయిపల్లవి నటనకు ముగ్ధుడైన మణిరత్నం తన తాజా సినిమాలో పిలిచి అవకాశం ఇచ్చాడు. ఏవో కారణాలు చూపించి వాటిని వదులుకుంది సాయి పల్లవి. అదే ఆమె చేసిన తప్పు అంటున్నారు సినీ జనాలు. మణిరత్నం సినిమాలో సాయి పల్లవికి ఆఫర్ వచ్చిందని తెలియగానే టాలీవుడ్ స్టార్ హీరో ఒకరు తన సినిమాలో ఆమెకు ఛాన్స్ ఇద్దామని అనుకున్నారట! కానీ మణిరత్నం సినిమాను సాయి పల్లవి వదులుకుందని తెలియగానే, ఆ హీరో కూడా డ్రాప్ అయ్యారట! మణిరత్నం సినిమా సాయి పల్లవి అంగీకరించి ఉంటే టాలీవుడ్‌లో ఓ స్టార్ హీరో పక్కన నటించే అవకాశం వచ్చేది...పనిలో పనిగా టాలీవుడ్‌లో పాగా వేయడానికి అవకాశం దొరికేది అంటున్నారు. మొత్తానికి ఓ గోల్డెన్ ఛాన్స్ మిస్ అయిన సాయిపల్లవిని చూసి ఇప్పుడు అందరూ పాపం అని అనుకుంటున్నారట!

భోజనం. తినలేక తింటుంది పోనీ. దాంతో మామూలుగా ఉండవలసిన సైజుకంటే లావుగా తయారైంది. కడుపునిండా తిండి పడటంతో నిద్ర ముంచుకొస్తుండేది. ఓ మూల చేరి పడుకునేది. తినడం, పడుకోవటం తప్ప మరేం పనిలేని పోనీ ఎవరెలా పోతే పోనీ అని దర్జా ఒలకపోస్తుండేది.

కానీ ఆ ఇంటిమీదే ఆధారపడ్డ వీధికుక్కకు మాత్రం రోజూ చాలినంత దొరికేది కాదు. ఒక్కోరోజు మొత్తం పస్తే. మరోరోజు తినలేనంత. తిండి దొరికినా, దొరకక పోయినా అది మాత్రం చెత్తకుండీని, ఆ ఇంటిని మాత్రం వదిలేది కాదు. దానికి అనుమానం వస్తే ఆ ఇంట్లోకి ఎవరూ వెళ్ళడానికి వీల్లేదంతే. అంతలా ఉండేది దాని విశ్వాసం. దాని చూపులెప్పుడూ ఇంటి గేటు మీదే. మొత్తానికి అది ఆ ఇంటికి జీతం లేని కాపలా దారై పోయింది.

ఆరోజు బ్యాంక్‌లోకి ఓ పెద్ద కస్టమర్ వచ్చాడు. పెద్ద కస్టమర్ అంటే వయసులో పెద్ద వాడని కాదు. ఆ బ్యాంక్‌కి అత్యధిక మొత్తాల్లో లావాదేవీలు జరిపే ఖాతాదారుడు. అతను కారు దిగి నేరుగా మేనేజర్ రూమ్‌లోకి వెళ్ళి రాజశేఖర్ ముందు కూర్చున్నాడు. అతన్ని చూడగానే లేచి

కుంటాడు. దానికి బదులు రోజువారీ 2% కమీష న్‌తో డబ్బు తిరిగి ఇచ్చేస్తాడు. రాజశేఖర్ తన బాబుగారి సొమ్ములా బ్యాంకు డబ్బుని అతనికి స్తుంటాడు, కమీషన్‌కి కక్కుర్తిపడి. కాకపోతే జాగ్రత్తకోసం పోస్ట్‌డేటెడ్ చెక్కులు తీసుకుంటాడు.

ఈ వ్యవహారాలన్నీ స్టాఫ్‌కు తెలియవా? అంటే తెలుస్తాయి. కానీ అతని నోట్లో నోరు పెట్టలేక చూస్తూ ఊరకుండిపోతారు. ఒకటి రెండుసార్లు అతని మీద రిపోర్టు చేసినా లక్కీగా ఆరోజే డబ్బు వచ్చేయడం మూలాన అతను దొరకలేదు. కానీ కంప్లయింట్ చేసిన వాడిని మాత్రం శంకరగిరి మాన్యాలు పట్టించాడు.

రాజశేఖర్ మామూలు పద్ధతిలోనే చెక్స్ తీసు కుని పెద్ద మొత్తంలో డబ్బు కాబట్టి ఫీల్డ్ ఆఫీసర్ని పిలిపించి లోన్ శాంక్షన్ చేస్తున్నట్టు సంతకాలు పెట్టించాడు. డబ్బు తీసుకొని అతను వెళ్ళిపోయాడు.

మూడో రోజు డబ్బు తీసుకున్నతను డబ్బులు తీసుకొని బ్యాంక్‌కి వచ్చాడు. ఆ రోజెందుకో రాజ శేఖర్ సెలవు పెట్టాడని తెలిసింది. మర్నాడిద్దా మంటే మరో రెండు లక్షలు కమీషన్ అవుతుంది. అందుకని అతను నేరుగా రాజశేఖర్ ఇంటికెళ్ళి కమీషన్‌తో సహా కోటి రూపాయలు ఇచ్చేసి,



విష్ చేశాడు రాజశేఖర్. వాళ్ళిద్దరికీ చాలా లావాదేవీలున్నాయి మరి.

"ఏంటి సర్, ఏంటిలా వచ్చారు. ఏదైనా అవ సరమైతే ఫోన్ చేస్తే సరిపోయేది కదా!" నవ్వుతూ అన్నాడు రాజశేఖర్.

"ఫోన్‌తో పనికాదులేవయ్యా! పర్సనల్, అందుకే వచ్చా. నాకర్జంటుగా కోటి రూపాయలు కావాలి. ఎకౌంట్లన్నీ నిల్ బ్యాలెన్స్. నీకు ఈ డబ్బు ఎల్లుండికల్లా ఇచ్చేస్తాను. మంచి కాంట్రాక్ట్. అది కుదిరిందంటే మనకు చాలా డబ్బు కుప్పలుగా వచ్చి పడుతుంది. మామూలుగానే నీ కమీషన్ నీకు ఇచ్చేస్తాలే" నవ్వుతూ అన్నాడతను, ఇది మామూలేగా అన్నట్టు.

నిజానికి ఈ వ్యవహారం వాళ్ళ మధ్య చాలా రోజులుగా జరుగుతుంది. అతనికెప్పుడైనా అవసర మొచ్చినప్పుడు రాజశేఖర్ దగ్గరకొచ్చి డబ్బు తీసు

ఇచ్చినట్టుగా రిసీట్ తీసుకొని వెళ్ళిపోయాడు.

విచిత్రంగా ఆరోజే రాజశేఖరం దగ్గర భారీగా డబ్బున్నట్టు ఆచూకీ తెలిసిందో, లేక కాకతా ళీయమో కాని ఆ ఇంట్లో దొంగలు పడ్డారు. దొంగలు వెనుకవైపు నుండి వచ్చారు. పోనీ వాళ్ళని చూసింది. కానీ నిద్ర బద్ధకంలో నాకెందుకు పోనీలే అనుకొని కళ్ళు మూసుకొని పడుకుంది.

దొంగలు ఇల్లంతా చుట్టపెట్టేశారు. ఆ రోజు వచ్చిన డబ్బుతోపాటు విలువైన నగలు, ఖరీదైన వస్తువులు వాళ్ళ మూటల్లోకి వెళ్ళిపోయాయి. ఈలోగా వెనకనుండి పోలీస్ పెట్రోలింగ్ వ్యాన్ వస్తున్నట్టు సౌండ్ రావడంతో వాళ్ళు హడావిడి పడి ఇంటి ముందువైపు గేటు తీసుకొని వెళ్ళి పోదామనుకొని గేటువైపు పరుగెత్తారు.

ఆ మాత్రం అలికిడికి బయటున్న వీధి కుక్క చెవులు నిక్కాయి. శబ్దం ఇంకా ఎక్కువ కావ డంతో కళ్ళు తెరిచి పరీక్షగా చూసింది. గేటు తీస్తున్న చప్పుడు కావడంతో అది అలర్ట్ అయిపోయింది. కొత్త వ్యక్తుల వాసన దాని ముక్కెప్పుడో పసిగట్టింది. దాడి చేయడానికి సిద్ధమైపోయిందది.

ముగ్గురు దొంగల్లో మొదటివాడు గేటు తీసి బయటకు రాగానే సింహంలా కోరల్ని ఇంతలా చాచి గుర్రుమంటూ చూస్తున్న వీధికుక్కను చూడగానే వాడి పై ప్రాణాలు పైనే పోయాయి. వాడి తత్తరపాటు, అనుమానపు చూపులు చూడ గానే దానికి తెలిసి పోయింది. వీడెవడో పరాయి వాడని వాడిమీదకో దూకు దూకింది.

అంతెత్తున ఎగిరి మీదపడిన కుక్కను చూడ గానే వాడి ప్రాణాలు ఠారుమన్నాయి. నెమ్మదిగా ఛీ ఛీ అంటున్నాడు. గట్టిగా అరవలేదు. వాడి గొంతు వాడికే వినబడటం లేదు. అది ఎప్పుడు ఎగిరిందో ఎప్పుడు తొడను పట్టుకుందో వాడు పరిసరాలు మర్చిపోయి కెవ్వుమన్నాడు. వాడు చేతి లోని మూటను వదిలేసి తన తొడను పట్టుకొని పీకుతున్న కుక్కను దూరంగా తోసేయాలని ప్రయత్నించసాగాడు. దాని పళ్ళు మరింత లోతుగా దిగుతున్నాయే గాని వాడిని మాత్రం వదలటం లేదు.

అప్పుడే బయటకొచ్చిన ఇద్దరు దొంగలు పరి స్థితి చూసి కంగారుపడ్డారు. వాళ్ళలో ఒకడు చేతిలో ఉన్న మూటెత్తి కొట్టబోతున్నట్టు ముందుకు రాసాగాడు. ఆ మూటను చూడగానే అది మొదటివాడిని వదిలి అమాంతం ఎగిరి వాడి చేయి నందుకుంది. వాడు వదిలించుకోడానికి గిర్రున తిరిగాడు. కుక్క కూడా గిర్రున తిరిగింది కానీ వాడి చేతిని మాత్రం వదలలేదు.

మూడవ వాడు దాని తోకను పట్టుకొని గట్టిగా లాగి గిర్రున తిప్పి దూరంగా విసిరేశాడు. ఆ దెబ్బతో అది దూరంగా పారిపోతుందను కున్నారు వాళ్ళు. కానీ పడ్డ కుక్క పడిన వెంటనే లేచి ఒక్కసారి ఒళ్ళు దులుపుకొని చెంగున ముందుకు దూకింది. మూడే మూడు అంగల్లో మూడవవాడి మీదకుదూకి వాడి మెడను పట్టు కుంది. వాడు కుయ్యోమని అరిచాడు. మిగిలిన ఇద్దరికీ ఏంచేయాలో తోచటం లేదు.

ఒక్కక్షణం కళ్ళతో సంప్రదించుకున్నారు వాళ్ళు. మూటలు కింద బెట్టారు. ఒకడు పొడవ టానికి కత్తి తీశాడు. రెండవ వాడు కుక్క కాళ్ళు పట్టుకున్నాడు గట్టిగా. కత్తితో దాన్ని ఇష్టం వచ్చి నట్టు పొట్టలో పొడిచాడు మొదటివాడు. కుక్క పొట్టలో నుండి పేగులు బయటికి వేలాడు తున్నాయి. రక్తం ధారలుగా కారసాగింది. మూడవ వాడి మెడ వదిలిపెట్టి కిందకు జారిపోయింది. బాధతో కుయ్ కుయ్‌మంటూ మూలగ సాగింది.

దొంగలు సర్దుకుని ముగ్గురూ మూటలు తీసుకుందామని ముందుకు వంగారు. అంతే అంతవరకు బాధతో మూలుగుతున్న వీధికుక్క అమాంతం మూటల మీద కూర్చుని భౌ భౌమంటూ మొరగ సాగింది. అంతవరకూ జరిగిన పోరాటం కాస్త నిశ్శబ్దంగానే జరిగింది కాబట్టి సరిపోయింది. దొంగ

పైల్స్ - హోమియో చికిత్స

డా. మురళి అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

పైల్స్ వున్న వారి బాధవర్ణనాతీతం, మలవిసర్జన తర్వాత ఈ బాధ కొన్ని గంటల వరకు ఉంటుంది. నొప్పి, మంట, దురద ఉండి, సూదులతో గుచ్చు కున్నట్లువుండి వీరు ఒకచోట కూర్చోలేరు, నిల్చో లేరు. ఈ మొలలు చిట్లడంవలన రక్తస్రావం జరుగు తుంది. చాలారోజుల వరకు రక్తస్రావం అయితే శరీరంలో హిమోగ్లోబిన్ శాతంతగ్గి ఎనీమియా రావడానికి ఆస్కారంఉంది. జీవనవిధానం, మారుతున్న ఆహారపు అలవాట్లు, నిద్రలేమి, వాహనాలు అధికంగా నడపటం, వేసవికాలం, నీరు అధికంగా తీసుకోకపోవడం వలన ఇవి వస్తాయి. మలద్వారంతో కలుపబడిన పెద్దపేగు చివరి భాగాన్ని మలనాళం లేదా రెక్టమ్ అంటారు. ఇక్కడ ఉన్నకణజాలంలో అధికంగాఉండే రక్తనాళాల వాపు వలన ఈ స్థితివస్తుంది. పురీషనాళం వెలుపలి భాగంలో వస్తే బాహ్య హెమరాయిడ్స్ అని, లోపలి భాగంలో వస్తే లోపలిహెమరాయిడ్స్ అనిఅంటారు. ఇవి బఠాణీగింజ లేదా ద్రాక్షపండు పరిమాణంలో గులాబీ రంగులో, మూడు లేదా నాలుగు గుత్తులు గా లేదా విడిగాకూడా ఉండే ఈ స్థితిని మూలశంక (పైల్స్) వ్యాధిగా పేర్కొంటారు.

ఎవరికి వస్తుంది ?: గర్భిణులలో, ప్రొస్టేట్ గ్రంథి వాపు ఉన్నవారిలో సాధారణంగా చూస్తాం. పిల్లలలో ఈ వ్యాధిని అరుదుగా చూస్తాం.

కారణాలు : 1. మలబద్ధకం మూలంగా అధికంగా ముక్కుటం 2. దీరకాలిక విరేచనాలు 3.గర్భస్థ పిండం ఒత్తిడి వలన, అధికంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్ల వలన 4. పొత్తికడుపు లేదా పేగులలోని క్యాన్సర్ సంబంధ కణుతుల వలన 5. వంశపారం పర్యంగా 6. అధిక బరువు 7. పీచు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారాన్ని రోజూ తీసుకోవడం.. వంటివి.

హెమరాయిడ్‌లు – రకములు: మొదటి తరగతి (ఫస్ట్ డిగ్రీ పైల్స్). రెక్టమ్ లేదా మలనాళం లోపలే ఉంటాయి. రెండవ తరగతి (సెకండ్ డిగ్రీ పైల్స్). పురీషనాళం తెరుచుకొని ఉన్నప్పుడు వెలుపలికి వచ్చి, మలద్వారం మూసుకున్న వెంటనే లోపలికి వెళ్ళిపోతాయి . మూడవ తరగతి (థర్డ్ డిగ్రీ పైల్స్) వెలుపలికి వచ్చి, హెమరాయిడ్‌లను లోపలికి చొప్పించిన వెంటనే లోనికి వెళ్ళిపోతాయి. నాల్గవ తరగతి (ఫోర్త్ డిగ్రీ పైల్స్) మలద్వారం వెలుపల శాశ్వతంగా వేలాడుతూ ఉంటాయి.

లక్షణాలు: చాలా మంది ఎక్కువగా లోపలి హెమరాయిడ్‌ల(ఇంటర్నల్ పైల్స్)తో ఏ లక్షణాలు లేకుండానే ఉంటారు. మలద్వారం తెరుచుకున్న వెంటనే తాజా రక్తం మలద్వారం ద్వారా వెలుపలికి వస్తుంది. మలద్వారం చుట్టూ దురద ఉండవచ్చు. మూడు - నాలుగు దశలలోని హెమరాయిడ్‌లు, అధికంగా నొప్పి ఉండి చీమువంటి పలుచనిద్రవం విసర్జింప బడుతుంది.

నివారించవచ్చా: మొలలు వచ్చిన తరువాత కంటె మొలల లక్షణాలు కనబడిన వెంటనే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చు. మొలలతో బాధపడేవారు ఆహారపు అలవాట్లలో, జీవన విధానంలో మార్పుతీసుకొస్తే నివారించవచ్చు ముఖ్యంగా తాజా పండ్లు, ఆకుకూరలు, ఫైబర్‌తో కూడిన పదార్థాలు, దప్పికఉన్న లేకున్నా పది నుండి పన్నెండు గ్లాసులనీరుతీసుకోవడం, మాంసాహారం, మసాలాలు, పచ్చళ్లుతీసుకోకుండా ఉంటే మంచిది. ఎక్కువసేపు కూర్చోకుండా, యోగా, వ్యాయామం చేయడం వలన నివారించవచ్చు.

హోమియో చికిత్స వలన ప్రయోజనం ఉంటుందా?: మొదటి మూడు దశలలోని హెమరాయిడ్‌లను పూర్తిగా నయం చేయుటమేకాక, శాస్త్రచికిత్స, అవసరం లేకుండా చేస్తుంది. అంతేకాకుండా హెమరాయిడ్ వలన వచ్చే బలహీనతను తగ్గించి, శాశ్వతంగా రాకుండా చేస్తుంది. హోమియోలో ఆస్కులస్ హిప్, ఆలోస్, హెయామెలిస్, కొలింగ్ సోనియా, ఆర్సెనిక్ ఆల్, నక్సామికా మందులు బాగా పనిచేస్తాయి.

www.starhomeo.com
సికింద్రాబాద్ , కొత్తపేట , కూకట్‌పల్లి , వరంగల్ , గచ్చిబౌలి
విజయవాడ , తిరుపతి , వైజాగ్ , రాజమండ్రి , కర్నాటక
© 90300 64224

ఆయుర్వేదంతో మైగ్రేన్ మటుమాయం

భరించరాని తలనొప్పి, మామూలు తలనొప్పిలా గంటో, కొద్దిసేపో వేధించి వెళ్ళిపోదు, రోజుల తరబడి తలలో ఒకవైపే తీవ్రమైన నొప్పిఉందంటే అది మైగ్రేన్‌గా భావించాలి. పార్శ్వపు నొప్పిగా వ్యవహరించే మైగ్రేన్‌ను ఆయుర్వేదచికిత్సతో సమూలంగా, శాశ్వతంగా నయం చేయవచ్చని అంటున్నారు ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ లక్ష్మి.

నేటి ఆధునికజీవతంలో మానసికఒత్తిడి, నిద్రలేమి సర్వ సాధారణమైన సమస్యలు. వీటి కారణంగా తలనొప్పి రావడం మామూలే. అంతేగాక ఎండలో తిరగడం, భౌగోళిక ఉష్ణోగ్రతలు పెరగడంవంటి కారణాల వల్ల కూడ తలనొప్పి వస్తుంది. మెదడులో జరిగే రసాయనిక మార్పులు, నరాల పనితీరులో జరిగే మార్పులే తలనొప్పి కి ప్రధాన కారణాలని చెప్పవచ్చు మైగ్రేన్ అనే వ్యాధిని ఆయుర్వేదంలో శిరశ్శూల లేదా పార్శ్వపు తలనొప్పి అని అంటారు. **ప్రధానకారణాలు:** తలనొప్పి లేదా మైగ్రేన్ సమస్యతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. తలనొప్పి రావడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రస్తుతయాంత్రికజీవితంలో పగలు నిద్రపోయి రాత్రిళ్ళు మేలుకుని చేసే ఉద్యోగాలు, దీనికారణంగా జీవనశైలిలో వచ్చే మార్పులు వంటివి కూడా మైగ్రేన్ రావడానికి ప్రధాన కారణాలు. మైగ్రేన్ తలనొప్పి తలలో ఒక వైపు మాత్రమే వస్తుంది. తీవ్రంగా వచ్చే ఈ నొప్పిని భరించడం చాలాకష్టంగా ఉంటుంది. కనుబొమలు, కనుగుడ్ల చుట్టూ నొప్పి అధికంగా ఉంటుంది. నొప్పి కారణంగా వాంతులు అవుతుంటాయి. నిద్రలేమి, మానసిక ఒత్తిడివల్ల నొప్పి పెరుగుతుంది. మద్యపానం, మత్తు పదార్థాల సేవనం, ధూమపానం, వేళకు ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాలు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అలాగే వేసవి ఎండలో సూర్యకిరణాల ప్రభావం, ఎక్కువ సేపు టీవీచూడటం, కంప్యూటర్ ముందు ఎక్కువ సేపు పని చేయడం వల్ల కూడా ఈ సమస్యఏర్పడుతుంది. **మైగ్రేన్‌రకాలు:**అన్ని తలనొప్పులకు మైగ్రేన్‌గానే భావించకూడదు. టెన్షన్ లేదా మానసిక ఆందోళన కారణంగా వచ్చే తలనొప్పిని టెన్షన్ హెడ్‌ఏక్ అంటారు. మానసిక ఒత్తిళ్ళు, ఆఫీసుల్లో వచ్చే సమస్యలు, కుటుంబసమస్యలు ఉన్నవారికి టెన్షన్‌హెడ్‌ఏక్‌వస్తుంది. ఈ తలనొప్పి ఉదయం కంటే సాయంత్రం ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు తలతిర గడం జరుగుతుంది. తలనొప్పితో పాటు కడుపునొప్పి రావడాన్ని అబ్డామినల్ మైగ్రేన్ అంటారు. వెన్నుసమస్యల కారణంగా కూడా తలనొప్పి రావచ్చు. **ఎవరికి వస్తుంది?:** సాధరణంగా మైగ్రేన్ 20-30సం॥ల లోపు వారికి వస్తుంది. చిన్న వయస్సులో 6 నుండి 7 సం॥రాల మధ్య పిల్లల్లోనూ ఈ తలనొప్పి వస్తుంది. బాలుర కంటే బాలికలలో పార్శ్వపు నొప్పి ఎక్కువగా వస్తుంది. వంశపారంపర్యంగా కూడా ఈ తలనొప్పివస్తుంది. **ముందుజాగ్రత్తలు:** ఆల్కహాలు, మత్తుపదార్థాలు సేవించకూడదు. ప్రతినిత్యం సరైనసమయానికి ఆహారం తీసుకోవాలి. రాత్రివేళ సమయానికి నిద్రపోవాలి.ఎండలో వెళుతున్నప్పుడు, టీవీ చూసేటప్పుడు, కంప్యూటర్‌పై పనిచేసేటప్పుడు యాంటీగ్లేర్‌కళ్లద్దాలు పెట్టుకోవాలి. చైనీస్ ఫుడ్‌లో వాడే అజినోమోటోను వాడకూడదు. **ఆయుర్వేద వైద్యం:** ఆయుర్వేదశాస్త్రంలో మైగ్రేన్‌నిఅర్థావభేదికంగా వర్ణించారు. ముఖ్యంగా ఇది వాతనిదానం వల్ల వస్తుంది. అంటే ఎక్కువగా వేపుడుపదార్థాలు తినడం, ద్విచక్ర వాహనాలపై ఎక్కువగా ప్రయాణం చేయడం, మలమూత్రాదివేగాలను ఆపటం,అధికంగా శ్రమించడం, అధిక వ్యాయామం వంటివి వాత కారణాలుగా చెప్ప వచ్చును. ఈ వాత ప్రకోపంచెంది. తలలో సగభాగాన చేరి మన్యాశిరలు, కనుబొమలు,కణతలు, చెవులు, కళ్ళు, నుదురువంటి అవయవాల సగభాగాన్నిశస్త్రంతో ఛేదించి నట్లు తీవ్రమైన బాధ కలుగుతుంది. అందుకే దీనిని అర్థావభేదికంగా ఆయుర్వేద ఆచార్యులు వర్ణించారు. దీనికి ప్రారంభ దశలోనే చికిత్స చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వ్యాధి తీవ్రమై కంటికి, చెవికి సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ తలనొప్పి మొదలైన తర్వాతమూడురోజుల వరకు బాధిస్తుంది. **ఆయుర్వేద చికిత్స:** ఆయుర్వేదంలో మైగ్రేన్ సమస్యకు రెండురకాల చికిత్సలు అందచేయాల్సి ఉంటుంది. మొదటిది ఔషధచికిత్స కాగా రెండవది పంచకర్మచికిత్స. పంచకర్మలలో ముఖ్యంగా అభ్యంగా, స్వేదన, నస్యకర్మ, తక్రధార, శిరోవస్తి లాంటి చికిత్సా పద్ధతులుఅవసరాన్నిబట్టి ఆయుర్వేదవైద్యుల పర్యవేక్షణ లో తీసుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయి.

డా. మనోహర్. M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT

© 90300 85456
సికింద్రాబాద్ , కొత్తపేట , కూకట్‌పల్లి , వరంగల్ , గచ్చిబౌలి
విజయవాడ , తిరుపతి , వైజాగ్ , రాజమండ్రి , కర్నాటక
www.starayurveda.com

తోడు కావాలంటున్న చార్మి

తోడు అంటే జీవిత భాగస్వామి కాదు. పార్టీకి వెళ్ళడానికి చార్మికి తోడు కావాలట! ఇంతకీ అసలు సంగతేమిటంటే దర్శకనిర్మాతలెవరూ చార్మి వంక కన్నెత్తి కూడా చూడడం లేదు. అలాగే తెలిసిన వారు కూడా చార్మిని అవాయిడ్ చేస్తున్నారట! పార్టీకి వెళదాం వస్తారా? అంటే స్నేహితులతో పాటు తెలిసిన వారు కూడా మొహం చాటేస్తున్నారట! దాంతో తనకి చాలా బోర్ కొడుతోందనీ, పార్టీకి వెళ్ళడానికి తోడు కావాలంటూ ట్వీట్ చేసింది.

లను మూటల దగ్గరకు రానివ్వకుండా ఓపికను కూడదీసుకుంటూ భౌ భౌమంటూ భయంకరంగా అరుస్తూనే ఉందది.

కుక్క అరుపులకు విసుక్కుంటూ ఏమైందో చూద్దామని చుట్టుపక్కల ఇళ్ళలోని కిటికీలు, తలుపులు తెరుచుకోసాగాయి. చకచకమంటూ ఇళ్ళలో లైట్లు వెలగ సాగాయి. జనం ఒక్కొక్కరే బయటకు రాసాగారు. పరిస్థితి అర్థమైంది దొంగలకు. మూటల కోసం కక్కుర్తిపడితే ప్రాణాలకే ముప్పు వస్తుందని అర్థమైంది. వాటినక్కడే వదిలేసి ఒక్కసారిగా పరుగు లంకించుకున్నారు.

అదిచూసిన ఇద్దరు ముగ్గురు దొంగలు దొంగలు అని అరుస్తూ వాళ్ళని వెంబడించడం మొదలుపెట్టారు. ఆ అరుపులకు మిగిలిన ఇళ్ళలోని వాళ్ళందరూ రోడ్డు మీదికి వచ్చేశారు. రాజశేఖర్ కుటుంబం కూడా హడావిడిగా కిందకి దిగి వచ్చింది. తీరా చూస్తే వాళ్ళ గేటు ముందే మూటలు పడి ఉన్నాయి. వాళ్ళను చూడగానే వీధికుక్క సంతోషంగా ఒకసారి తోకాడించింది. రెండోసారి ఆడించటానికి దానికి ఓపిక లేకపోయింది.

"దొంగ వెధవలు, పారిపోయారు" అంటూ వెంబడిస్తూ వెళ్ళిన వాళ్ళు తిరిగి వచ్చారు. రాజశేఖర్ మూట విప్పి చూశాడు. అదంతా అతని డబ్బే. బంగారు వస్తువులన్నీ వాళ్ళవే. ఇతర వస్తువులు కూడా వాళ్ళవే. "థాంక్ గాడ్! ఇవన్నీ మా ఇంట్లోవే నండి. అసలు మెలకువరాకుండా ఎలా దొంగతనం చేశారు వీళ్ళు. ఆరితేరిన దొంగల్లా ఉన్నారు. ఏదైతేనేం దేవుడి దయ మామీదుంది. మా సొమ్ము మాకు దక్కింది" అన్నాడు రాజశేఖర్. భార్య, కూతురు చెరో మూట గుండెలకు హత్తుకున్నారు ఆప్యాయంగా.

"అదృష్టవంతులండి రాజశేఖరం గారూ, పొద్దున్నే ఎవరి ముఖం చూశారో" అన్నాడు పక్కింటాయన.

"ఇంకెవరిదండి, మా పోనీదే. అసలు దాని రాకతోనే మాకు అదృష్టం కలిసి వచ్చింది" నవ్వుతూ అన్నాడు రాజశేఖరం.

"అందుకే అంటారు, బిడ్డొచ్చినవేళ, గొడ్డొచ్చిన వేళ అని, మొత్తానికి పోనీ రాక మీ సొత్తు పోనీకుండా చేసింది" అంది పక్కింటావిడ పైకి నవ్వుతూ.

"మీ పోనీ సంగతి మాకు తెలియదు కాని మాకు మాత్రం ఈ దెబ్బతిన్న కుక్క అరుపు వల్లనే మెలకువ వచ్చింది. దాని అరుపులకు భయపడే దొంగలు పారిపోయుంటారు. ఏదైతేనేం ఇన్నిరోజులు మన వీధిలో ఉన్నందుకో మంచిపని చేసింది. ఇది చచ్చేలా ఉంది. ఏంచేద్దాం" అన్నాడు దొంగల వెంట పరుగెత్తుకు వెళ్ళి వచ్చినవాళ్ళలో ఒకడు.

"వీధి కుక్కనేం చేస్తామండి. కాసేపటికెలాగూ మునిసిపాలిటీ వాళ్ళు క్లీన్ చేయటానికి వస్తారు కదా! వాళ్ళే దానిని చెత్తబండిలో తీసుకుపోతారులెండి. ఎనీహౌ మీరంతా వచ్చి హెల్ప్ చేసినందుకు థాంక్స్" అందరికీ చెప్పి రాజశేఖర్ కుటుంబం లోనికి వెళ్ళిపోయింది.

కుయ్‌కుయ్‌మంటూ మూలుగుతున్న కుక్కను జాలిగా చూస్తూ ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు పొరుగింటివాళ్ళు.

రాజశేఖర్ కుటుంబం లోనికి వెళ్ళాక సొత్తంతా చూసుకున్నారు. ఏం పోలేదని తెలుసుకొని సంతోషపడ్డారు. ఆ సంతోషంతో నిద్రపోతున్న పోనీని లేపి ముద్దులు పెట్టాడు రాజశేఖర్. ఇంట్లో అందరూ ముద్దులు పెట్టి వెళ్ళాక "ఏమిటీ న్యూసెన్స్" అన్నట్లు ముందుకాళ్ళతో ముఖాన్ని తుడుచుకుంది పోనీ.

అదే సమయంలో రెండు జీపులాగాయి. ఒకటి బ్యాంక్ వాళ్ళది. మరొకటి పోలీస్ వాళ్ళది. వాళ్ళంతా బిలబిలమంటూ ఇంట్లోకి వచ్చేశారు. రాజశేఖర్ కుటుంబం ఆశ్చర్యంగా చూస్తుండిపోయింది. పోలీస్‌వాళ్ళు ఇల్లంతా వెతికారు. ఇంకా బీరువాలో పెట్టని డబ్బు, నగలు, ఖరీదైన వస్తువులు వాళ్ళ కళ్ళబడ్డాయి.

"ఇవన్నీ ఎక్కడి నుండి వచ్చాయి. బ్యాంక్‌లో కోటి రూపాయలు ఎమౌంట్ తక్కువైంది. ఇదేనా అది. ఇంటి దగ్గర ఎందుకు పెట్టావ్. వీటన్నిటికి నువ్వే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇదిగో మీ ఫీల్డ్ ఆఫీసర్ మాకు ఫోన్‌చేసి చెప్పాడు. నిన్ను అరెస్ట్ చేస్తున్నాం." అరెస్ట్ చేయమన్నట్టుగా చూశాడు ఇన్‌స్పెక్టర్.

"నేను మనిషిని సార్. మీరు లెక్కలేనన్నిసార్లు విశ్వాసమున్న కుక్కవురా అంటే ఎన్నిరోజులు పడుంటాను సార్. మీరు మాంసం తిని నాకు బొమికెలను విసిరేస్తున్నారు. నేనెలా సరిపెట్టుకుంటాను సార్. అందుకే ఈ కోటి రూపాయల ఇన్ఫర్మేషన్ నేనే వాళ్ళకిచ్చాను. ఈ రోజది మీ దగ్గరుందని రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోతారని నాకు తెలుసు. నేను మనిషిని సార్, మనిషిని" కసిగా నవ్వుతూ రాజశేఖర్‌కి మాత్రమే వినపడేటట్టు అన్నాడు ఫీల్డ్ ఆఫీసర్.

అతనివంక చూస్తుండిపోయాడు రాజశేఖర్. పోలీసులు అతన్ని లాక్కెళ్ళిపోయారు. ఇంట్లో వాళ్ళు కాసేపు గొల్లుమని, ఆనక ఇంట్లోకెళ్ళిపోయారు. ఈ గొడవంతా చూసి చిరాగ్గా అటూ ఇటూ తిరగసాగింది పోనీ.

రోడ్డు మీద నుండి కుయ్‌కుయ్ మంటూ వినిపిస్తున్న సన్నని మూలుగు వినగానే దానికి చిరాకేసింది. అది వీధి కుక్క మూలుగని దానికి తెలుసు. అదంటేనే అసహ్యం పోనీకి. రెండు కాళ్ళు పిట్ట గోడ మీద వేసి మూలుగుతున్న కుక్క వంక చూసి "ఛీ ఛీ అవతలికి ఫో ఫోఫో" అన్నట్టు గట్టిగా మొరిగింది. మొరుగుతూనే ఉంది.

పోనీని చూడగానే వీధికుక్క కళ్ళలోకి మెరుపు వచ్చింది. తల ఎత్తి రెండు కళ్ళనిండుగా దాన్ని చూసింది. సంతోషంగా కుయ్ కుయ్‌మంది. ఆనందంగా తోకూపుదామని తోకను పైకి లేపింది. కానీ లేచిన తోక అలాగే కిందకు జారిపోయింది. దాని ప్రాణం పోయింది. వీధి కుక్క కళ్ళు పైన డాబామీద నుండి అరుస్తున్న పోనీనే చూస్తున్నాయి. ఇంకా ఆ కళ్ళలో విశ్వాసం నిండుగా తొణికిసలాడుతూనే ఉంది.

సెల్:99499 41996

ఆరోగ్యమే మహాభాగ్యం

పల్లీలు తింటే బరువు తగ్గుతారు

ఊబకాయం సమస్య ఇప్పుడు పెనుభూతంలా అందర్నీ భయపెడుతోంది. ముఖ్యంగా పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనపడుతోందనీ దీన్ని పల్లీల (వేరుశనగకాయలు) తో అరికట్టవచ్చు అంటున్నారు హ్యూస్టన్ యూనివర్సిటీ పరిశోధకులు. పిల్లలు ఊబకాయం బారిన పడడానికి కారణం వారి చిరుతిండి అలవాట్లేనని వారు స్పష్టం చేస్తున్నారు. సుమారు మూడు వందల మంది పిల్లల మీద పదిహేను వారాల పాటు పరిశోధనలు నిర్వహించారు. పిల్లలను రెండు గ్రూపులుగా విభజించి ఒక గ్రూపు వారికి గుప్పెడు పల్లీలు స్నాక్స్ కింద ఇచ్చారు. మరో గ్రూపు వారికి పల్లీలు బదులు ఇతర పదార్థాలను స్నాక్స్ కింద ఇచ్చారు. పదిహేను వారాల అనంతరం పిల్లల బాడీ మాస్ ఇండెక్స్ పరిశీలించగా, పల్లీలు తిన్న పిల్లల్లో బాడీమాస్ ఇండెక్స్ అంతకు ముందు కన్నా తగ్గగా, రెండవ గ్రూపు పిల్లల్లో బాడీమాస్ ఇండెక్స్ పెరగడం గమనించారు. పల్లీల్లోని పోషకాలు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంచుతాయనీ, ఇందువలన ఎక్కువ చిరుతిండి తినాలన్న కోరిక పిల్లల్లో కలగదని పరిశోధకులు చెబుతున్నారు. మిగతా పదార్థాలు స్నాక్స్‌గా తీసుకున్నప్పుడు అవి త్వరగా జీర్ణమై తిరిగి ఏదైనా తినాలన్న కోరిక కలుగుతుందని వారు చెబుతున్నారు. అయితే రోజూ గుప్పెడు లేదా అంతకంటే తక్కువ పల్లీలు మాత్రమే తినాలని వారు సూచిస్తున్నారు. వేయించిన పల్లీలకంటే కూడా ఉడికించిన పల్లీలు తినడం మంచిదని వారు సూచిస్తున్నారు.

జాగింగ్ చేస్తున్నారా? జాగ్రత్త!

అధికబరువు త్వరగా తగ్గించుకునే క్రమంలో చాలా మంది జాగింగ్ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. వాకింగ్ చేయకుండా నేరుగా జాగింగ్ చేయడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జాగింగ్ చేయాలనుకునే వారు కనీసం రెండు లేదా మూడు నెలల పాటు ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్ చేయాలనీ, ఆ తరువాతే జాగింగ్ చేయాలని వారు సూచిస్తున్నారు. నడక ప్రాక్టీసు లేకుండా నేరుగా జాగింగ్ చేస్తే మోకాలిచిప్పలు అరిగి పోయి తీవ్రమైన నొప్పులతోపాటు కొన్ని సందర్భాలలో మోకాలి చిప్ప మార్పిడి కూడా చేయవలసి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. నడక ప్రాక్టీసు లేకుండా జాగింగ్ చేసేవారు తప్పనిసరిగా ట్రైనర్ సహాయం తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

పచ్చదనంతో వ్యాధులు పరార్

పదినిమిషాలు పార్కులో చెట్ల సమీపంలో నడిస్తే ఆరోగ్యం బాగుంటుందన్న సంగతి తెలిసిందే! అదే పచ్చని చెట్ల మధ్య జీవిస్తే దీర్ఘకాల వ్యాధులు పారిపోతాయనీ, కొన్ని ఆరోగ్య సమస్యలు దరిచేరవని అంటున్నారు పరిశోధకులు. ఇంటి చుట్టూ చెట్లు, మొక్కలు ఉన్నవారిలో చక్కెర వ్యాధి వచ్చే అవకాశం 14 శాతం, అధికరక్తపోటు వచ్చే అవకాశం 13 శాతం, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం పది శాతం తగ్గిపోతుందన్న విషయం వీరి సర్వేలో వెల్లడైంది. సుమారు రెండున్నర లక్షల మంది ఆరోగ్య విషయాలపై రెండేళ్ళు సర్వే నిర్వహించారు. వారు తీసుకునే ఆహారం, చేసే వ్యాయమం, నిద్రపోయే సమయం వీటన్నింటితో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. పచ్చని చెట్ల మధ్య నివసించేవారిలో పై వ్యాధులు తక్కువ శాతం ఉన్నట్టు వీరు గమనించారు. ఇంటి ఆవరణలో చిన్నపాటి మొక్కకూడా లేనివారిలో అసహనం, అశాంతి స్థాయి ఎక్కువగా ఉన్న విషయం వీరి దృష్టికి వచ్చింది. ఆరోగ్యకరంగా జీవించాలంటే కనీసం కుండీలలోనైనా మొక్కలు పెంచుకోవాలని వీరు సూచిస్తున్నారు. మొక్కలను చూస్తూ, వాటికి నీళ్ళుపోయడం, వంటి పనుల ద్వారా శారీరక వ్యాయమంతో పాటు మానసిక శాంతిని కూడా సొంతం చేసుకోవచ్చని తద్వారా పలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచిస్తున్నారు.

చికెన్ బిర్యానీ ప్రమాదమే!

చాలామంది భోజనప్రియులు చికెన్ బిర్యానీ అంటే ప్రాణం పెడతారు. దీంతో పాటు కూల్‌డ్రింక్ కూడా తాగుతుంటారు. ఇవే కాలేయ సమస్యలకు కారణం అవుతాయి అంటున్నారు పరిశోధకులు. కొంతమంది భోజనప్రియుల మీద పరిశోధనలు నిర్వహించారు. వీరిలో కొందరికి వారంలో మూడు లేదా నాలుగు రోజుల పాటు చికెన్ బిర్యానీ, కూల్ డ్రింక్ ఇచ్చారు. మరికొంత మందికి అన్నం, కూరగాయల భోజనం అందించారు. కొన్ని రోజులు వీరి ఆరోగ్యాన్ని పరిశీలించగా చికెన్ బిర్యానీ తిన్న వారిలో కడుపులో, ఛాతిలో మంటతో పాటు కాలేయ సమస్యలు తలెత్తడాన్ని పరిశోధకులు గుర్తించారు. బిర్యానీలో ఉపయోగించే మసాలా దినుసులే కాకుండా కోడి మాంసం కూడా ఆరోగ్య సమస్యలకు కారణమన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. ముఖ్యంగా ఐటి కంపెనీ ఉద్యోగుల్లో ఈ సమస్యలు ఎక్కువగా కనపడుతున్న విషయం మరొక సర్వేలో వెల్లడైంది. చికెన్ బిర్యానీ అనేది నెలలో ఒకటిరెండు సార్లు తినడం వలన పెద్దగా హాని కలిగించదనీ, అదే తరచూ తీసుకుంటే మాత్రం కాలేయ సంబంధ సమస్యలు తప్పనిసరిగా తలెత్తుతాయని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.

-అవినాష్

డేర్ డెవిల్



-మధుబాబు

28

'నేను మీకు శత్రువుని కాదు. మీకు అపకారం చెయ్యాలనే కోరిక కూడా నాకు లేదు. దారి తప్పి ఈ దరిద్రపు ఎడారిలో చక్కర్లు కొడుతున్న దురదృష్టవంతుడిని' అంటూ సామరస్యంగా మాట్లాడటానికి శక్తివంచనలేకుండా ప్రయత్నం చేశాడు.

వినిపించుకోలేదు ఆ మనిషి. వినిపించుకోవాలన్న కోరిక కూడా నఫీజుకి కనిపించలేదు అతని మొఖంలో. చెవులు చిల్లులు పడిపోయేటట్లు అరవనే అరిచాడు. వెహికల్ దగ్గరకుపోతున్న వాళ్ళు అదిరిపడి వెనక్కి చూసేటట్లు.

'నీ వంటి బటాచోర్లు మర్యాదగా మాట్లాడితే కొంచెంగా కూడా లెక్కచెయ్యరని తెలిసి కూడా ఏమీ తెలియని మూర్ఖశిఖామణి మాదిరి మాట్లాడటం నాదే తప్పు. చెంపలు వేసుకుంటున్నాను' అంటూ కింది నుంచి తీసి గట్టిగా పట్టుకున్న కొండరాయితో అతని నోటి మీద బలంగా కొట్టనే కొట్టాడు నఫీజు.

ఛట్‌మని శబ్దం చేస్తూ ఎగిరి అవతల పడ్డాయి ఆ మనిషి నోటిలో నుంచి రెండు పళ్ళు.

ఎర్రటిరక్తం వెల్లువలా వెలుపలికి వస్తూ ఉండటాన్ని చూసుకునేసరికి మరింత అధికం అయిపోయింది అతని బాధ.

'నీ అంతు చూస్తాను. నీ ప్రాణాలు తీస్తాను. నీ మెడను కొరికేస్తాను' క్రూరంగా అంటూ ఎగిరి దూకాడు నఫీజు మీదికి.

అతన్ని అక్కడ వదిలి, ముందుకుపోయిన పర్స నాలిటీలన్నీ వెనుతిరిగి, మహావేగంగా వస్తూ ఉండటాన్ని కనుచివరల నుంచి గమనించుకుంటూ, చేతిలోనే ఉండి పోయిన కొండరాయితో ఇంకో దెబ్బ వేశాడు నఫీజు.

పది పౌండ్ల బరువు ఉండే ఐరన్ హేమర్‌తో కొట్టినట్లు మొఖానికి అతుక్కుపోయింది ఆ మనిషి నాశిక. మెత్తగా ఉండే ఎముక మధ్యకు విరిగింది కాబోలు - బొటాబొటా వెలు వడటం మొదలయింది రక్తం అతని ముక్కులో నుంచి.

నోటిమీద పడిన దెబ్బకు, ఆ బాధ కూడా తోడయ్యే సరికి కళ్ళు గిర్రున తిరిగి, నేలమీద చతికిలబడిపోయాడు అతను.

ఆ పైన ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయలేదు నఫీజు. కొండరాయిని వదిలేశాడు. గిరుక్కున పక్కకు తిరిగి, కొండగుట్టలకేసి పరుగుమొదలు పెట్టాడు.

'పట్టుకోండి.. వాడిని పారిపోనీయకండి... పట్టుకోండి" అని అరుస్తూ తమ పరుగు వేగాన్ని మరిం

జరిగిన కథ

జుబ్బా కొండల్లో నిక్షిప్తమైన నిధికోసం జుబ్బా రాజ్య మహాసుల్తాన్ అన్వేషిస్తూ ఉంటాడు. ఫిలోలజి సబ్జెక్టు చదివే జాబిల్లికి పురాతన లిపిలో ఉన్న పత్రా లిచ్చి అధ్యయనం చేయమంటాడు మహాసుల్తాన్. అతడి సోదరుడు రహంతుల్లా ఆ నిధిని కాజేసేందుకు జాబిల్లిని కిడ్నాప్‌చేస్తాడు. అతడి చెరనుంచి తప్పించు కున్న జాబిల్లి ఘనీసుల్తాన్ మనుషులకు దొరికి పోతుంది. గూఢచారి శ్యామ్‌సుందర్, నఫీజు ఇద్దరూ జాబిల్లిని వెతుక్కుంటూ ఘాడీ పట్టణం వస్తారు. రహంతుల్లా జుబ్బారాజ్య నేత అవుతాడు. ఇటు జాబి ల్లిని బంధించిన ఘనీసుల్లాన్ బృందం, దాసోబు బృందం, మహాసుల్తాన్‌తో పాటు శ్యాం, మరోవైపు నఫీజు అంతా వేర్వేరు మార్గాల్లో జుబ్బా కొండల దగ్గ రకు చేరుకుంటారు.

ఆ తర్వాత....



తగా పెంచాయి వెనకే వస్తున్న ఆ పర్సనాలిటీలు.

వాళ్ళు రహంతుల్లాకి చెందిన వాళ్ళు కాదని కచ్చితంగా తెలిసిపోయింది నఫీజుకి. మిలటరీ మొఖాలు ప్రవర్తించే పద్ధతి చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఎటువంటి ప్రమాదకర పరిస్థితి ఎదురైనా క్రమశిక్షణను మర్చిపోరు వాళ్ళు. ఆర్డినరీ వీధిరౌడీల మాదిరి నోటికి వచ్చిన అరుపులు అరవరు.

అడ్డువచ్చిన రాతి బండల మీది నుంచి ఎగిరెగిరి దూకుతూ, తన పరుగు వేగం మరింతగా పెంచేశాడు అతను. కన్నుమూసి తెరిచేటంతలో అర ఫర్లాంగు దూరం వెళ్ళిపోయాడు.

'వదిలిపెట్టకూడదు. తప్పించుకున్నాడంటే ఘనీభాయ్ మన చర్మాలు వలిపించి చెప్పులు కుట్టించుకుంటాడు. పరిగెత్తండి పట్టుకోండి' ఒకరినొకరు హెచ్చరించుకుంటూ వస్తున్నారు వాళ్ళు.

నఫీజుకి వినిపిస్తూనే ఉన్నాయి ఆ మాటలు. ఘనీభాయ్ ఎవరో గుర్తు చేసుకోవటానికి ప్రయత్నం మొదలు పెడుతూ ఉండగానే స్ట్రైకైంది.

ఎర్రకొండల దగ్గర్నించి ఎడారిలోకి వచ్చిన శ్యామ్ సుందర్‌ని పట్టుకోవటం కోసం అక్కడ ఉండే పెద్ద మనిషి ఘాడీపట్టణంలో ఘనీసుల్తాన్ అనే పర్సనాలిటీకి మెస్సేజి పంపించి ఉండవచ్చని దాసోబు తనకూ శ్యామ్‌సాబ్‌కి చెప్పాడు.

ఘనీభాయ్ అంటే ఆ ఘనీసుల్తానే కావచ్చు. తమవంటి అమాయకులు ఎవరినో తరుముకుంటూ ఆ గుట్టల దగ్గరికి సపరివారంగా వచ్చి ఉండవచ్చు.

దాసోబు చెప్పిన ఆ పెద్దమనిషే గనుక ఈ ఘనీభాయ్ అయిఉంటే... తను పట్టుబడకూడదు. పట్టుబడితే తన గుట్టు రట్టు అవటమే కాకుండా, శ్యామ్

ఘనీసుల్తాన్ మనుషుల్ని తప్పించుకునేందుకు కొండ బొరియలో దూరిన నఫీజు తనకు తెలియకుండానే జారిపోయి కింద లోతులో ఉన్న నీటి మడుగులో పడ్డాడు. ఆశ్చర్యం. ఆ ఎడారిలో బండరాయి లోపల నీటి జాడ! తనివితీరా నీరుతాగి తన దాహం తీర్చుకున్నాడు. చీకటి గుయ్యారం. అక్కడి నుండి బైటపడే దారి కనిపించలేదు. అప్పుడతను ఏం చేశాడు?

సాబ్ గుట్టు కూడా బట్టబయలు అయిపోతుంది. తమ వివరాలు బయటికి వచ్చిన వెంటనే జాబిలమ్మను గురించి కూడా అందరికీ తెలిసిపోతుంది.

మరింత అధికం అయిపోయింది నఫీజు పట్టుదల. పళ్ళు బిగించి పైకి ఎగిరాడు. అడ్డుగా వచ్చిన ఒక బండరాయిని తప్పించుకోవటానికి.

కొద్దిగా తప్పింది కాలిక్యులేషన్. ఎడమ పాదం ఆ బండకు ప్రక్కభాగంలో ఉన్న పెద్ద ముళ్ళ పొదకు తగిలింది.

బెత్తెడు పొడవున, చిటికెన వేలంత లావున ఉన్నాయి ఆ పొద మీది ముళ్ళు. చురకత్తుల మాదిరి దిగబడ్డాయి రెండు ముళ్ళు అతని పాదంలో. పై ప్రాణాలు పైనే పోయినంత పని అయ్యేసరికి, తనకు తెలియకుండానే, పక్కకు తూలాడు నఫీజు.

తేలికగా అధిగమించగలనని అతను భావించిన బండరాయికి దభీమని కొట్టుకున్నది అతని మోకాలు. ఆ దెబ్బకు అనుకోని విధంగా మందగించిపోయింది వేగం.

పక్షిమాదిరి బండను దాటి అవతలి పక్కన పడిపోవాల్సిన మనిషి కాస్తా మధ్యలోనే ఆగి, మళ్ళీ పొద పక్కనే పడిపోయాడు. చేతులు ముందుకు జాచి దెబ్బ తగలకుండా కాచుకోవటానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. గులకరాళ్ళతో నిండి ఉన్న నేలను పొడుచుకుంది ముఖం. కళ్ళు బైర్లు కమ్మటంతో కదలిక నశించిపోయింది.

•••

కదలకుండా పడుకున్న జాబిల్లికి ఆరు అడుగుల దూరంలో ఒక బండరాయికి ఆనుకుని కూర్చుని ఉన్నాడు ఘనీసుల్తాన్.

'ఏదో గొడవ జరిగింది. వెహికల్ దగ్గరికి పోకుండా వెనక్కి వచ్చేస్తున్నారు చంచాగాళ్ళు అందరూ' తనలో తను అనుకుంటున్నట్లు పైకే అంటూ గబుక్కున లేచి నిలుచున్నాడు.

'వాళ్ళు చంచాగాళ్ళల్లో మొదటి రకం చెంచాలని నాకు ఎప్పుడో అర్థమైంది' అంటూ లేచి కూర్చున్నది జాబిల్లి.

నువ్వు మర్యాదగా మాట్లాడటం నేర్చుకో. వాళ్ళకి గనుక కోపం వస్తే ఏం చేస్తారో వాళ్ళకే తెలియదు. నిన్నేం చేయకుండా వాళ్ళని ఆపటం నావల్ల కాదు. చురుకుగా చూస్తూ హెచ్చరించాడు ఘనీసుల్తాన్.

'వాళ్ళుగానీ, నువ్వుగానీ నన్ను చేయగలిగింది ఏమీలేదు. ఒక్క ప్రాణాలు తీయటంతప్ప. ఇదే పరిస్థితి మా దేశంలో, మా రాష్ట్రంలో, మా ఊరికి దగ్గర ఎదురై ఉంటే ఈపాటికి మీ అందరి తలల్ని మా ఊరు కట్టమైసమ్మకి దండలుగా మార్చేసి ఉండే

వాళ్ళు మా వాళ్ళు' నిర్వికారంగా చెప్పింది జాబిల్లి.

పళ్ళు పటపటమని కొరికి, ముక్కును గట్టిగా ఎగబీల్చాడు ఘనీసుల్తాన్. ఏదో అనటానికి నోరు తెరిచాడు. మాట బయటికి రాకముందే తోడేళ్ళ గుంపు మాదిరి వేగంగా వచ్చేశారు అతని అనుచరులు. వాళ్ళేకాదు, ముక్కుమొఖానికి అతుక్కుపోయిన హీరో కూడా వారి వెనుకగా ప్రత్యక్షమయ్యాడు.

'ఏమయిందిరా? ఏమిటి హడావిడి?' జాబిల్లి మాటలకు ముంచుకువచ్చిన కోపాన్ని అతి ప్రయత్నం మీద అదుముకుంటూ, అనునయంగా అడిగాడు అతను.

'ఎవరో పరాయి మనిషి. మన దేశం వాడు కాదు. మనల్ని ఫాలో అవుతున్నాడు' అంటూ గాయపడిన తమ మనిషిని అతనికి చూపించారు వాళ్ళు.' పట్టుకోబోయేసరికి ఇటుగానే పారిపోయి వచ్చాడు' అని కూడా చెప్పారు.

అణిచిపెట్టుకున్న కోపానికి బదులు తీవ్ర ఆందోళన తన్నుకుంటూ బయటికివచ్చేసింది ఘనీసుల్తాన్ గుండెల్లోనుంచి.

చాలాశ్రద్ధగా వింటున్న జాబిల్లి గుండెలు ఝుల్లుమన్నాయి.

'పరాయిమనిషి. ఈ దేశంవాడు కాని వాడు వాళ్ళని ఫాలో అవటం చాలా కష్టం. ఆల్‌మోస్ట్ ఇంపాజిబుల్. పాజిబుల్ అయితే మాత్రం అది తన కోసమే. తన వారి ప్రయత్నాల వల్లనే జరిగిఉంటుంది. బుద్ధి జ్ఞానం ఉన్నవాడు ఎవడూ ఈ జుబ్బా గుట్టల్లోకి రాడు. అందులోను పరాయి దేశస్థుడు పొరపాటున కూడా రాడు, రాలేదు. డెఫినెట్‌గా తన వారి హస్తం ఏదో ఉండే ఉంటుంది'.

ఆ మాటలు మనసులో మెదిలేసరికి వెయ్యి ఏనుగుల బలం వచ్చిన అనుభూతి కలిగింది జాబిల్లికి.

'వెతకండిరా.... వాడెవడో మనల్ని ఫాలో అవటానికి వచ్చిఉంటే, ఈ చుట్టుపట్లే నక్కి ఉంటాడు. వెతికి పట్టుకోండి' అని ఆజ్ఞలు ఇస్తున్నాడు ఘనీసుల్తాన్.

జట్లుజట్లుగా చీలి తలా ఒక పక్కకు బయలుదేరబోతున్న ఆ దృఢకాయులను చూసి 'నాకు ఆకలి చాలా ఎక్కువగా ఉంది. వెంటనే నేను ఆహారం తీసుకోకపోతే నీరసించిపోతాను. సరిగ్గా పని చెయ్యలేను' అన్నది జాబిల్లి ఉన్నట్లుండి.

'కొంచెం ఓపికపట్టాలి. ఎవరో శత్రువు మనల్ని ఫాలో అవుతున్నట్టుంది. వాడిని పట్టుకోకపోతే చాలా ప్రమాదం" ఆమెకు చెప్పాడు ఘనీసుల్తాన్.

'నేను ఓపిక పట్టను. నాకు ఆహారం చాలా అవసరం. ఆ వచ్చింది ఎవరో మీకు శత్రువుగానీ, నాకు కాదు' మొండిగా అన్నది జాబిల్లి.

జట్లుజట్లుగా చీలిన అతని అనుచరుల్లో కనీసం ఇద్దరు ముగ్గురినైనా వెదుకులాటకు వెళ్ళకుండా ఆపగలిగితే వారు గమనించిన మనిషికి కాస్తంత వెసులుబాటు లభిస్తుందని ఆమె ఆశ.

పట్టినపట్టు వదలకుండా మరో రెండుమార్లు ఆకలి హెచ్చరికలు చేసిన తర్వాత ఆమె కోరిక నెరవేరింది.

'మీరు వెహికల్ దగ్గరికివెళ్ళి ఆహారం పాకెట్లు తీసుకురండి' అంటూ ముగ్గుర్ని అటుగా పంపించాడు ఘనీసుల్తాన్.

తృప్తిగా నిట్టూర్చింది జాబిల్లి. తనకోసం వచ్చింది ఎవరై ఉంటారో ఊహించే ప్రయత్నం మొదలుపెట్టింది.

•••

గులకరాళ్ళకు తగిలి చెక్కుకు పోయినట్లు తయారైన ముఖం, చిమచిమలాడటం స్టార్ట్ అయ్యేసరికి తెలివివచ్చింది. కళ్ళు తేలవేసిన నఫీజుకి.

తెలివి వచ్చిన మరుక్షణం వినిపించాయి అతనికి, అడుగుల చప్పుళ్ళు.

'ఇక్కడ అన్నీ ముళ్ళపొదలే ఉన్నాయ్. వాడు ఇటుగా వచ్చి ఉంటాడనే నేను అనుకుంటున్నా' అనే మాటలు కూడా వినవచ్చాయి.

పట్టువదలని విక్రమార్కుల మాదిరి ఆ రాక్షసులు తనకోసం వెతుకుతూనే ఉన్నారని అర్థమయ్యేసరికి వేపాకులు నమిలినట్లు చేదుగా తయారయింది అతని నోరు.

'నదియా బేటీ దగ్గర కూర్చుని అల్లాఉద్దీన్ అద్భుత దీపం కథలు చెపుతూ కాలక్షేపం చేయకుండా, ఎగరేసుకుని ఇటుగా రావల్సినంత బుద్ధితక్కువ మరొకటి ఉండదు. ఎటువంటి కర్మ పట్టింది నాకు' తనలో తను అనుకుంటూ, పడిపోయిన చోటనే ముడుచుకు కూర్చోబోయాడు. మరోసారి అతని చేతులకు పొడుచుకుంది అతనికి ఆ గతి పట్టటానికి కారణమైన బండరాయి. పళ్ళు బిగించి దానివైపు కోపంగా చూడబోయి అప్రయత్నంగా నోరు తెరిచాడు నఫీజు.

ఒక మనిషి తల దాచుకునేందుకు సరిపడినంత వెడల్పు కలిగి ఉన్నది ఒక గొయ్యి. ఆ బండ దగ్గర. అతని పాదాన్ని గాయపరిచిన ముళ్ళపొద ఆ గోతికి ఆవలి పక్కన ఉన్నది.

'ఇదేదో సరైన సమయంలో దేవుడు సృష్టించినట్లు ప్రత్యక్షమైంది. పాములు తేళ్ళు కాపురం చేస్తూ ఉండి ఉండక పోతే, చక్కటి స్థావరం అవుతుంది. ఆ ఘనీభాయ్ ఎవరోగాని, ఇంకో వంద మందిని మన కోసం పంపించినా, పొరపాటున కూడా పట్టుకోలేడు' అనుకుంటూ అందులోకి జరిగాడు.

పాములు తేళ్ళు ఇంకా రకరకాల ఇబ్బందులకు గురిచేసే విషజీవులు ఉండటం జరిగితే, అన్యాయమైపోవడం గ్యారెంటీ అని అనిపిస్తూనే ఉన్నా ఆగలేదు.

బండరాయి దగ్గరికి వచ్చేశారు వెతుకులాట కంటిన్యూ చేస్తున్న హీరోలు. టార్చిలైటు వంటి దాన్ని ఫోకస్‌చేస్తే ఆ గోయి గుట్టు రట్టు అవుతుందేమోనన్న భయం కొత్తగా అతన్ని కలవరపెట్టటం స్టార్ట్ చేయక ముందే జరిగిపోయింది అతను కలలో కూడా ఊహించని ఆ సంఘటన.

ముడుచుకు కూర్చోవటానికి వీలుగా ఉంటుందని అతను అనుకున్న ఆ గోయి - కూర్చోవటానికి మాత్రమే పనికి వచ్చేది కాదు.

అదొక పెద్ద సొరంగానికి మొట్టమొదటి మార్గం. రెండు మూడు మూరల లోతు మాత్రమే ఉంటుందని అనుకున్న నఫీజుకు తల గిర్రున తిరిగిపోయినంత పనైంది. గుండ్రాయి మాదిరి అందులో చతికిల బడి కూర్చోవలసిన వాడు కాస్తా, ఎంతో ఎత్తునుంచి స్విమ్మింగ్ పూల్‌లో దూకినట్లు వేగంగాపోయి పాతిక అడుగుల కిందగా మోకాలి లోతున ఉన్న నీటిలో పడ్డాడు.

ఆఖరి క్షణంలో తెలివి ఉపయోగించి కాళ్ళు ముడుచుకుని కాపాడుకోవటం వల్ల దెబ్బలు తగలలేదు. ఊపిరి మాత్రం ఆగిపోయినంత పని అయింది.

నీటి జాడలు మాత్రమేకాదు, వాసన కూడా తెలియక దానంత డ్రైగా ఉండే ఆ జుబ్బా ఎడారిలో గలగలలాడుతూ ప్రవహించే నీటిజాలు కన

ఆ హీరోని చూసి కుళ్ళుకుంటోంది

ఏ హీరోయిన్ అయినా తనతో చేసిన హీరోల గురించి నెగెటివ్‌గా మాట్లాడడానికి కొద్దిగా జంకుతారు. కానీ లోకనాయకుడు కూతురు శ్రుతికి అలాంటి జంకుగొంకులు ఏవీ లేవు. అందుకే ఓ హీరో గురించి అలా కామెంట్ చేయగలిగింది అని టాలీవుడ్ జనాలు అంటున్నారు. నిజానికి శ్రుతి మాటలు వింటే నెగెటివ్‌గా అనిపిస్తాయి కానీ ఆ మాటల్లో మెప్పు మాత్రమే ఉందని ఆమె సన్నిహితులు అంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్ గురించి ఆమె చేసిన కామెంట్లు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. సెట్‌లో జూనియర్ ఎన్టీఆర్ స్టామినా చూస్తే తనకు కుళ్ళుగా ఉంటుందట! యాక్షన్ సీన్ కానీ, డ్యాన్స్ మూమెంట్ కానీ ఏదైనా సరే ఒక్కసారి చూస్తే చాలు పట్టేస్తాడు అంటూ కితాబిస్తోంది శ్రుతి. డ్యాన్స్ మూమెంట్లు తను ఒకటికి పదిసార్లు ప్రాక్టీస్ చేస్తే కానీ చేయలేననీ, జూనియర్ ఎన్టీఆర్ మాత్రం ఒక్కసారి చూసేసి రిలాక్స్ అయిపోతాడని చెప్పుకొచ్చింది.

బడటం అంటే, మట్టికోసం తవ్వినగోతిలో బంగారపు గని ప్రత్యక్షమైనట్టే.

రెండో ఆలోచన లేకుండా బోర్లా పడుకున్నాడు నఫీజు ఆ నీటిలో. కడుపు పగిలి పోతుందేమో నన్నంత ఫీలింగ్ కలిగేంతవరకూ గుటకలు వేశాడు. కళ్ళల్లోకి కారుతున్న నీటిని అరచేతులతో అడ్డుకుంటూ చుట్టూ చూశాడు.

మట్టి అనే పదార్థం లేని ప్రదేశం అది. బారెడు వెడల్పు మాత్రమే ఉంది ఆ ప్రవాహం. అటూఇటూ కటికబండరాయి గోడలు.

నీరు కనిపించటం వరకూ బాగానే ఉంది. వెతుకుతున్న చంచాల దృష్టిలో పడకుండా తప్పించుకోవటం కూడా సూపర్బ్‌గాను ఉంది. కాని తిరిగి పైకి పోవటం మాత్రం చాలా ప్రాబ్లెమ్ అయ్యేటట్లు అనిపించింది అతనికి.

చెయ్యివేస్తే జారిపోయేటంత నునుపుగా ఉన్నాయి ప్రవాహం పక్కనఉన్న కోటలు. పట్టు జిక్కించుకోవడం కష్టమే కాదు ఇంపాజిబుల్‌గా కనిపిస్తోంది.

'పెనం మీదినుంచి నిప్పుల్లో పడ వేశావురా భగవంతుడా! ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి?" తనలో తను అనుకుంటూ, ఆ ప్రవాహం ఎటునుంచి వస్తున్నదో ఆ దిశలో నడక మొదలు పెట్టాడు అతను.

అరగంట, గంట గడిచిపోయింది. కాళ్ళ కింద నీళ్ళు, చుట్టుపక్కల బండరాయి గోడలు తప్ప, మరో దారి ఏదీ అతనికి కనిపించలేదు.

మరో పది అడుగులు వేసిన తర్వాత ఉన్నట్లుండి వచ్చింది ఒక అనుమానం. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని ఆ కటిక చీకటిలో ఎటుగా పోతున్నాడో, ఎక్కడికి పోతున్నాడో తెలుసుకోకుండా ప్రయాణం చేయటం అవసరమా?

తనకు తెలిసిన ఒకేఒక ఇతర అవుట్‌లెట్ - తాను జారిపడిన ప్రదేశం. బండల్లో గిరికీలు కొడుతున్న హీరోలు తనను గమనించే అవకాశం లేనేలేదు కాబట్టి అక్కడికేపోయి, వెలుగు కనిపించే వరకూ వెయిట్ చేయటం చాలా మంచిది.

ఆ మాట అనుకున్న వెంటనే వెనక్కి తిరిగాడు నఫీజు. పక్కనేఉన్న గోడను చేతులతో తడుముతూ నడక మొదలు పెట్టాడు.

పాతిక అడుగులు మాత్రమే వేశాడు. ఉన్నట్లుండి ఆ గోడను తడుముతున్న అతని చేతికి వట్టి శూన్య ప్రదేశమే తగిలింది.

అదిరిపడి కనులు చిట్లించాడు నఫీజు. ఎదురుగా ఉంది మూడు అడుగుల వెడల్పు ఉన్న ద్వారం వంటి ఒక పగులు.

లోపల ఏముంటుందో తెలియకపోయినా, తెలుసు కోకుండా అడుగు ముందుకు వేస్తే ఎటువంటి ప్రమాదం ఎదురవుతుందోనని భయం కలిగినా, ఆగ లేదు అతను. నీళ్ళల్లో నుంచి ఎగిరి ఆ పగులు లోకి ఎంటర్ అయ్యాడు.

ఏటవాలుగా పైకి ప్రయాణం చేసింది అది. మూడే మూడు నిమిషాల్లో చల్లగా అతని మొఖానికి తగిలింది ఎడారిలో వీచే చలిగాలి. పైన పెద్ద రంధ్రం ఉన్నట్లు, మిణుకుమిణుకుమంటున్న నక్షత్రాలు దర్శనం ఇచ్చాయి.

చెవులు చిల్లులు పడిపోయేటట్లు పెద్ద పొలికేక ఒకటి పెట్టాలన్నంత ఆనందం అతన్ని ఆవరించుకుంది.

కళ్ళు తిరిగే రేటు చెప్పిందట!

తమన్నాకి ఐటెంసాంగ్స్ కొత్త కాకపోయినా 'జనతాగ్యారేజ్'లో ఐటెంసాంగ్‌కి మాత్రం కళ్ళు తిరిగే మొత్తం డిమాండ్ చేసింది. అంతకు ముందు తమన్నాకి ఐటెంసాంగ్‌కి బెల్లంకొండ సురేష్ 50 లక్షలు సమర్పించుకుంటే ఇప్పుడు దాదాపు కోటిన్నర అడిగిందట! 'బాహుబలి' పుణ్యాన తమన్నా కెరీర్ తిరిగి గాడిలో పడింది. తెలుగులో, తమిళంలో వరుసపెట్టి సినిమాలు చేస్తోంది. అంతే కాకుండా ఆమె కాల్షీట్ల కోసం బోలెడంత మంది దర్శకనిర్మాతలు క్యూ కట్టి మరీ ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో ఐటెంసాంగ్స్ చేస్తే డిమాండ్ తగ్గిపోతుందనుకుందేమో అంత మొత్తం అడిగిందట! ఆ మొత్తం విని దర్శకనిర్మాతలు షాక్ తిన్నట్టయిపోయారట!

'ధన్యవాదాలు భగవంతుడా, ఈ అనామకుడిని పెద్ద ఆపదనుంచి గట్టెక్కించటమే కాకుండా తాగటానికి అంతులేని జల నిక్షేపాన్ని బహూకరించిన నీకు వేనవేల నమస్కారాలు' తనలోతను అనుకుంటూ ఆ రంధ్రంలో నుంచి కొంచెం తల బయట పెట్టాడు.

కరెంట్‌షాక్ తగిలినట్లు అదిరిపడి, అర్జంటుగా తల వెనక్కి తీసేసుకున్నాడు.

•••

'ఆకలి అవుతున్నదని ఎన్నిసార్లు చెప్పాలి?' కోపంగా ఘనీసుల్తాన్‌ని అడిగింది జాబిల్లి.

మూడు ఫర్లాంగుల దూరంలో ఉన్న బండలన్నింటినీ వెతికి, కాళ్లు ఈడ్చుకుంటూ వచ్చిన తన అనుచరులతో మాట్లాడుతున్నాడు ఘనీసుల్తాన్. 'మా వాళ్ళు వెహికల్ దగ్గరకు వెళ్ళారు. ఆహారం పాకెట్లతో వస్తూనే ఉంటారు' ఒక్క క్షణం మాటల్ని ఆపి, కోపంగా చెప్పాడు, 'ఓపిక పట్టు వాళ్ళు రాగానే మొదట నీకే ఆహారం ఇస్తాం' అంటూ తిరిగి తనవారి మీద దృష్టి కేంద్రీకరించాడు.

'సుల్తాన్‌భాయ్ వాళ్ళువెళ్ళి చాలా సేపు అయింది. ఈసరికి వచ్చేసి ఉండాలి. ఇంకా రాలేదంటే ఏదో జరిగి ఉంటుంది' ఉన్నట్లుండి తన అభిప్రాయం బయట పెట్టాడు ఒక అనుచరుడు.

'మనలాంటి తెలివితక్కువ సైతాన్‌కి బచ్చాలు తప్ప ఈ గుట్టల్లోకి వేరే ఎవరూ రారు రాలేరు. వెహికల్ తాళం చెవులు వీళ్ళు ఎక్కడో పారేసుకుని వాటికోసం దేవులాడుతూ ఉండి ఉంటారు. అంతే' అతి తేలికగా అన్నాడు ఘనీసుల్తాన్.

అతను మాటల్ని పూర్తి చేయటం, చెవులు చిల్లులు పడేటట్లు ఒక నాటు తుపాకీ శబ్దం చేయటం ఒకేసారి జరిగింది.

అదిరిపడి ప్రక్కకు దూకాడు ఘనీసుల్తాన్. తన దుస్తుల్లోనుంచి చిన్న పిస్టల్‌ని బయటికితీసి, ఆ శబ్దం వినవచ్చినవైపు గురిపెట్టబోయాడు.

మరోసారి గర్జించింది నాటు తుపాకీ. ఎగిరి అవతల పడిపోయింది పిస్టల్. 'కళ్ళకు గంతలు కట్టుకుని కూడా నేను గురిచూసి తుపాకీ ఉపయోగించగలను. ఖబడ్దార్ ఘనీభాయ్, కదిలావంటే ఈసారి నీ గుండెలకు గురిపెడతాను' ఖంగుమంటూ వినవచ్చింది ఒక కంఠం.

'దాసోబూ... మేరా దోస్త్. దాసోబూ... నువ్వేనా? నిజంగా నువ్వేనా?' కింది నుంచి లేచి, విపరీతమైన సంతోషాన్ని కంఠం నిండా నింపుకుంటూ అరిచాడు ఘనీసుల్తాన్.

చీకట్లలో నుంచి అడుగులో అడుగులు వేస్తూ ముందుకు వచ్చాయి బలంగా ఉన్న గుర్రాలు. తుపాకులు బరిశెలు పట్టుకుని వాటిమీద కూర్చుని ఉన్న దాసోబు అతని అనుచరులు అందరికీ కనిపించారు.

'ఆహారం కోసం మా వాళ్ళని పంపాను. వచ్చేస్తూ ఉంటారు. హాయిగా ఆనందంగా విందు చేసుకుందాం. కిందికిదిగు మేరాదోస్త్..' ముందుకు కదలటానికి రెడీఅవుతూ అన్నాడు ఘనీసుల్తాన్.

తల తిప్పి తనవారి వైపు చూశాడు దాసోబు.

కాళ్ళు చేతులు కట్టేసి ఉన్న ఘనీసుల్తాన్ అనుచరుల్ని ముందుకు నెట్టారు వెనక వరుసలో తమ వాహనాలను నిలబెట్టి ఉంచిన అతని సహచరులు.

'అన్యాయం ఇది. అక్రమం. నీకు నాకు ఏమిటి విరోధం?' ఆశ్చర్యంగా అడిగాడు ఘనీసుల్తాన్.

'ఈ ఎడారిలో తిరిగేహక్కు నాది. ఘాడీ పట్టణంలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే హక్కు నీది. అది మన ఒప్పందం. మర్చిపోయావా?' అడిగాడు దాసోబు.

'అన్యాయంగా మాట్లాడకు. ఎడారిలో నీ ఇష్టం వచ్చినట్లు నువ్వు చేసుకోవచ్చుగాని అటూఇటూ తిరగటానికి అభ్యంతరం పెట్టటం నిషిద్ధం' కోపంగా అన్నాడు ఘనీసుల్తాన్.

'తిరగటానికి రాలేదు నువ్వు. తిరిగే వాళ్ళని దోచుకోవటానికి వచ్చావు' అన్నాడు దాసోబు.

విపరీతమైన ఆశ్చర్యంతో మ్రాన్పడిపోతున్నట్టు ముఖం పెట్టాడు ఘనీసుల్తాన్. 'ఎవరిని దోచుకోబోయాను? ఎడారిలో ఆ పని చేసే హక్కు నీకు మాత్రమే ఉందని నాకు తెలుసు' అమాయకంగా అన్నాడు.

కాళ్ళు చేతులు కట్టేసి తీసుకువచ్చిన అతని అనుచరులవైపు చూశాడు దాసోబు. తన గుర్రం మీది నుంచి కిందికి దూకాడు. వేగంగా రెండు అడుగులువేసి ఒక అనుచరుడి భుజాల మీద బలంగా తన్నాడు.

'జబ్బాకొండల్లో ఉండే నిధి కోసం వచ్చాం' ప్రత్యేకంగా అడుగకపోయినా కీచు కంఠంతో బిగ్గ రగా అరిచాడు ఆ అనుచరుడు.

ఘనీసుల్తాన్ మొఖంలో చకచకమని మారటం మొదలు పెట్టాయి రంగులు. ఉన్నట్లుండి మరో సారి ఆ అనుచరుడిని తన్నాడు దానోబు.

'రహంతుల్లా ఎత్తుకువచ్చిన జిలేబీని మేము పట్టు కున్నాం. ఆ నిధికి ఆమె దారి చూపిస్తోంది' మరో మాట పెద్దగా చెప్పాడతను.

'ఈ ఎడారి మాది. ఇందులో ఏమైనా మిఠాయి ఉంటే అవి మాకు మాత్రమే చెందాలి. ఘాజీ పట్ట ణానికి ఎటువంటి సంబంధం లేదు' అంటూ అటూ ఇటూ చూసి, 'ఎక్కడ ఆ జిలేబీ?' అని అడిగాడు దానోబు.

•••

గుబగుబలాడుతున్న గుండెల్ని చిక్కబట్టుకుంటూ ఆ సంభాషణను ఆలకిస్తోంది జాబిల్లి. తాను దూరంలో గమనించిన మెరుపు ఆ దానోబు తమను చూడటంవల్ల ఉత్పన్నమైనదేనని అర్థం అయిపోయింది ఆమెకు.

ఘనీసుల్తాన్ దగ్గర్నించి తనను తప్పించగల వారెవరో తమ కదలికల్ని గమనించటం చాలా బాగుందని అనుకోవటం పెద్దపొరపాటని ఇప్పుడు తెలిసి వచ్చేసరికి ఆమెను ఆవరించుకున్నది విప రీతమైన నీరసం.

ఘనీసుల్తాన్ కంటే వెయ్యిరెట్లు దుర్మార్గుడిలా కనిపిస్తున్నాడు ఆ మనిషి. అతని చేతుల్లోపడితే తన ప్రాణాలకు మాత్రమేకాదు, మానానికి కూడా హాని కలిగేట్లుంది పరిస్థితి.

ఛెంగునలేచి ఎడారిలోకి పరుగుతీసే ఆలోచన చేయబోయి దానోబూ అనుచరుల పర్సనాలిటీ లను చూసి ఆగిపోయింది ఆమె. రహంతుల్లా అయి పోయాడు. ఘనీసుల్తాన్ అయిపోబోతున్నాడు. ఇక మీదట తాను ఈ ఎడారి దొంగలకు ఆ నిధి వెతికి పెట్టవలసి ఉంటుంది.

చివ్వున నీటితో నిండిపోయిన కనుల్ని అరచేతు లతో అద్దుకుంటూ, తల వంచుకోబోయిన జాబిల్లిని పలుకరించింది మూడే మూడు అడుగుల దూరంలో ఉన్న ఒక బండరాయి వెనుకనుంచి ఒక కంఠం.

'మీ కోసం శ్యామ్‌సుందర్ సాబ్‌తో కలిసి వచ్చాను నేను. నేను ఎవరినో మాటలతో చెపితే మీకు అర్థం కాకపోవచ్చు. మొఖం చూస్తే గుర్తు పట్టటానికి అవకాశాలు ఉన్నాయి'

తన చెవులు తనను ఏమారుస్తున్నాయేమో ననిపించింది జాబిల్లికి. శత్రువులుతప్ప స్నేహితులు ఎవరూ కనిపించని ఆ ప్రత్యక్ష నరకంలో తనకు తెలిసిన ముఖం తనను వెతుక్కుంటూ రావటమా?

'ఆశ్చర్యంవద్దు. ఆలస్యం అస్సలు చేయవద్దు. ఈ బండ దగ్గరికి వచ్చేయండి' మరోసారి విన వచ్చింది ఆ కంఠం.

'ఎక్కడ దాచావు ఘనీభాయ్? ఆ పిల్లను నాకు వెంటనే చూపించు' అంటున్నాడు దానోబు.

దట్టమైన చీకటి మూలంగా ముడుచుకు కూర్చుని ఉన్న జాబిల్లిని గమనించలేకపోయాడు అతను.

'నువ్వు తొందరపడకు మేరాదోస్త్. మనం తాపీగా తీరికగా మాట్లాడుకుందాం. తొందరపడితే మహాసుల్తాన్‌ని మట్టికరిపించిన రహంతుల్లా సైని కులు మన జాడల్ని పసికట్టేస్తారు' అంటూ దానో బుని కన్విన్స్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాడు ఘనీసుల్తాన్.

ఒక్కసారిగా లేచింది జాబిల్లి. తన కదలికలు దానోబు కేసి చూస్తున్న ఘనీసుల్తాన్ అను చరులకు అగుపించేలోపల దగ్గర్లో ఉన్న బండ రాయి దగ్గరికి జంప్ చేసింది.

వెలుగున్న సమయంలో రెండు మూడుమార్లు ఆ బండ దగ్గర నిలబడింది ఆమె. నడుము ఎత్తున ఉన్న ఆ బండకు అవతలివైపు ఏముందో కూడా గమనించిన గుర్తు.

ఎత్తులు పల్లాలు, ఎగుడు దిగుడు బండలు ఎడారి ప్రదేశాల్లో సర్వసాధారణం. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఎడారి జీవులు అటువంటి బండల దగ్గర బొరియలు చేసుకోవటం కూడా సాధారణమే.

అటువంటి బొరియే ఒకటి ఆ బండ వెనుక ఉన్నది. అయితే అది అంతకుముందు భావించి నట్లు సాధారణమైనది కాదు. అందులో నుంచి ఆమె వంక చూస్తున్నది ఇప్పుడు ఒక మనిషి తల.

'వచ్చేయండి, త్వరగా, త్వరగా..' ఆత్రుతగా హెచ్చరించింది అది, ఆలోచించుకునే స్టేజిని దాటి పోయింది జాబిల్లి. భయపడే పరిస్థితిని కూడా అధిగమించేసింది ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయ కుండా బండ పక్కనుంచి ఆ బొరియదగ్గరికి పోయింది. చేతులుజాచి ఆమె భుజాలు పట్టు కున్నాడు అందులో ఉన్న నఫీజు. బర్రున లోపలికి లాగేశాడు.

•••

'ముందు నాకు ఆ పిల్లను చూపించు ఘనీభాయ్. మాటలు తర్వాత మాట్లాడుకుందాం' అంటూ తన దగ్గర ఉన్న తుపాకీని ఘనీసుల్తాన్ గుండెలకు గురిపెట్టాడు దానోబు.

'తీసుకు రండిరా. ముందుకు తీసుకురండి' తన అనుచరులకు ఆజ్ఞ ఇచ్చాడు ఘనీసుల్తాన్.

వెనక్కి తిరిగి చూశారు వాళ్ళు. 'ఎక్కడా? ఎక్కడ ఉంది? ఏమైపోయింది?" అంటూ ముందుకు పరిగెత్తారు.

కన్నుమూసి కన్ను తెరిచేటంతలో తమ వాహ నాల మీదినుంచి కిందికి దూకారు దానోబు అను చరులు. తమ ఆయుధాల్ని సిద్ధంగా పట్టుకుని దూర దూరంగా జరిగారు.

'మంట వేయండి. చితుకుల మంటవేసి వెత కండి. బండలచాటున చూడండి' జీరపడిన కంఠంతో అరిచి, తనుకూడా ముందుకు పోబోయిన ఘనీ సుల్తాన్‌ని వెనుకనుంచి గట్టిగా పట్టుకుని ఆపేశాడు దానోబు.

'నువ్వు కదలబోకు. అడుగు వేశావంటే హతమారి పోతావు' కరుకు కంఠంతో హెచ్చరించాడు.

'వెతకండిరా వెతికి పట్టుకోండి' కీచుగా మారి పోయిన కంఠంతో మరోసారి తన వారిని మోటి వేట్ చేశాడు ఘనీసుల్తాన్.

బండలన్నిటినీ రౌండ్ కొట్టారు అతని అను చరులు. చిన్నచిన్న పొదల్ని సైతం వదిలి పెట్ట కుండా కదిలించి బిక్కమొగాలతో అతని దగ్గరకు వచ్చారు.

'అది పిల్లకాదు పిడుగు. కాళ్ళు చేతులు కట్టేసి కూర్చోబెట్టి ఉండవలసింది. పొరపాటు జరిగి పోయింది. ఈ దానోబూ వచ్చిన హడావుడిని అడ్డం పెట్టుకుని పిల్లిపిల్ల మాదిరి జారుకున్నది' నీరసంగా అన్నాడు ఒకతను.

జీవంలేని చూపులతో తనకేసి తిరిగిన ఘనీ సుల్తాన్‌వైపు నిశితంగా చూసి చిన్నగా నవ్వేశాడు దానోబూ.

'నీ గురించి నాకు బాగా తెలుసు. ఏ మాత్రం అవకాశం దొరికినా నువ్వు మహామహుల్నే మోసం చేయ గలవు' అన్నాడు.

'నిజం చెపుతున్నాను మిత్రమా. ఆ పిల్ల నన్ను మోసం చేసింది' హీనస్వరంతో చెప్పాడు ఘనీసుల్తాన్.

'నమ్ముతున్నాను ఘనీభాయ్. ఈ ఒక్కసారికీ నీ మాటలు నేను నమ్ముతున్నాను. నీ అనుచరుల్ని పంపి ఆహారం తెప్పించు. విందుచేసుకుంటూ మాట్లాడు కుందాం" అన్నాడు దానోబు.

చేతికి దొరికిన పిల్ల చేజారిపోయింది. విందులు చేసుకుంటూ కూర్చుంటే ఇంకా ఇంకా దూరంగా వెళ్ళి పోతుంది. ఇప్పుడే వెతికి పట్టుకోవాలి' అన్నాడు ఘనీ సుల్తాన్.

'నువ్వు ఎడారిలో మాత్రమే లేవు. ఎడారికి కిరీటం వంటి జబ్బాకొండల్లో ఉన్నావు. చీకటి మాటున తప్పటడుగు వేస్తే ఇసుక ఊబులు చాలా ఉన్నాయి. సరాసరి పాతాళ లోకంలోకి ప్రయాణం కట్టేస్తావు' అన్నాడు దానోబు.

'ఆ పిల్ల ఈ ఎడారికే కాదు. అసలు ఈ ప్రాంతా నికే కొత్త. మరి తను ఏదైనా ఊబిలో చిక్కుకుంటే?' అడిగాడు ఘనీసుల్తాన్.

ఆలోచనలో పడినట్లు నొసలు విరిచాడు దానోబు.

(ఇంకా వుంది)



భాయ్ దూజ్

-ఆనందరావ్ పట్నాయక్

సుప్రీంకోర్టులో పని పడితే ఢిల్లీ వెళ్లాడు రావు. పని ముగిశాక యమునా నది ఒడ్డున ఉన్న అక్షయధాం చూడ్డానికి వెళ్లాడాయన. తిరిగి తిరిగి లేజర్ షో దగ్గరకు వచ్చి చతికిలబడ్డాడు. పక్కన ఒక జంట కూర్చుంది. వాళ్లకో బాబు. చూడముచ్చటగా ఉన్నాడు. తన వైపు చూసి బోసినవ్వులు రువ్వాడు భడవ. చిటికె వేశాడు రావు. నవ్వాడు బుడతడు. బుగ్గ మీద సొట్ట పడింది.

'వకీల్ సాబ్!' మీరా? నమస్కారం అన్నారు ఆ జంట కోరస్‌గా. రావు తదేకంగా చూశాడు. నీటుగా గడ్డం చేసుకుని లాల్చీ, పైజామాలో సినీ నటుడు ప్రభాస్‌లా ఉన్నాడతను.

మేం భిలాయ్ నుండి వచ్చాం...'

'ఎస్... ఎస్...' గుర్తుకొచ్చింది అన్నాడు రావు. చిచ్చరపిడుగు కొత్త అని చూడకుండా రావు ఒడిలో వాలాడు.

'బాబు అనుకుంటాను. గుడ్... పేరేమిటి?' అడిగాడు రావు.

'కంజాక్షి... కంజాక్షిరావ్...' అందామె. అది చాలా అరుదైన పేరు. కారణం అది తన పేరే. అతని ఆలోచనలు గతంలోకి పరుగెత్తాయి.

●●●

ఉదయం తొమ్మిదైంది. లాయరు పీకే రావు చాంబర్ యమబిజీగా ఉంది. క్లర్కుకి లెటర్ డిక్టేట్ చేస్తున్న రావు ఆగాడు. తెల్లకారొకటి అతని బంగళా కాంపౌండు లోనికి ప్రవేశించింది. అతనివి డేగ కళ్లు. కారు రిజిస్ట్రేషను బట్టి అది పై రాష్ట్రానిది అని పసిగట్టేశాడు. భలే మంచి రోజు. పసందయిన రోజు. బకరాగాడు దొరికాడు. బాగా పిండాలి అనుకున్నాడా న్యాయవాది. అతని అంచనా తారుమారయ్యింది. కారులోంచి దిగింది ఒక వయ్యారి భామ.

నడకేది అన్నాను నడిచింది ఒకసారి

నడుమేది అన్నాను నవ్వింది ఒకసారి

పి.బి.శ్రీనివాస్ పాడిన ఆ సినిమా పాట రావుకి ఎంతో ఇష్టం. ఆ పాట సన్నివేశానికి తగినట్లు నడిచి వస్తోంది. ఒప్పుల కుప్ప వెనుక బ్రీఫ్‌కేసు పట్టుకొని వస్తున్నాడు డ్రైవరు.

'నమస్తే' వకీల్ సాబ్!' అని వచ్చిందామె. ఆమె కన్నా ముందుగా వచ్చి పలకరించింది మొగలిరేకుల అత్తరు. ఆ పరిమళానికి ఇనుప కచ్చడాలు కట్టుకున్న మునిపుంగవుడు కూడా లేచి వస్తాడు. నిమిషంలో చాంబర్ ఖాళీ అయిపోయింది. అందులో ఇప్పుడు రావు, ఆమె ఉన్నారు.

'నా భర్త అండర్ ట్రయల్‌గా ఉన్నాడు. బెయిల్ కోసం మీ దగ్గరకు వచ్చాను' అందామె. ఆమె మాట్లాడిన భాష హిందీ అయినా యాస ఉంది.

అంతకన్నా ఆమె ముక్కు కున్న నత్తు, వేసుకున్న అద్దాల రవిక, అందులో బిగించి కట్టిన రొమ్ములు.. అతన్ని అయోమయంలో పడేస్తున్నాయి.

'వకీల్ సాబ్! నా మాటలు వింటున్నారా?' అందామె. ఆమెనే తదేకంగా చూస్తూ మరో లోకంలో విహరిస్తున్న రావు వెంటనే అటెన్షన్ లోకి వచ్చాడు.

'హు... హు... బోలియే మేడం!' అన్నాడు గుటకలు వేస్తూ. కేసు వివరాలు చెప్పి, నోట్ల కట్ట ఒకటి టేబుల్ మీద పెట్టిందామె.

"నేను హోటల్ ఒయాసిస్సు, రూం నెం.333లో ఉంటున్నాను. డీటెయిల్స్ ఏవైనా కావాలంటే నాతో రండి. ఈరోజు నాతోపాటు డిన్నరు తీసుకుంటున్నారు' అంది ఆ ముగ్ధ మనోహరి క్రీగంట చూస్తూ. అది అభ్యర్థనలా లేదు, ఆదేశంలా ఉంది. అత్తరు వాసన అంతర్ధానమైపోయింది.

●●●

రాయ్‌పూర్, విజయనగరం రైలు రూటులో రాత్రిపూట దొంగతనాలు జరుగుతుంటాయి. రిపోర్టులు వస్తుంటాయి. పోలీసులకు దొంగలెవరో తెలుసు. రాధే.. రాధే.. అధే.. అధే... అన్నట్లు దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకుంటారు. ఇన్వెస్టిగేషన్ పేరిట పిలుపు వస్తే పోయిన సొత్తు దొరికిందన్న ఆశతో అప్పు చేసి, వాహనాలలో వచ్చి, ఐడెంటిఫికేషన్‌లో దొంగలు ఎవరో తేల్చుకోలేక, అవమానాలపాలై ఆఖరికి ఖాకీలకి దండం పెట్టి ఊరుకుంటుంటారు. కానీ ఈసారి పోయింది కొద్దిపాటి సొత్తయినా, పోయింది రిటైర్డు హైకోర్టు జడ్జిగారిది. మీడియా హైలైట్ చేయడంతో డీజీపీ స్వయంగా కేసు టేకప్ చేయడంతో అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా పట్టుబడింది. దానికి లీడరు నారాయణ. పోలీసులు సొత్తు రికవరీ అయినట్లు చూపినా బెయిలు దొరకలేదు నారాయణకి. ఆ ఊరికి బెయిల్ స్పెషలిస్టు పీకేరావు. అతను కోడిగుడ్డు మీద ఈకలు పీకే వాడని అంటుంటారు గిట్టని వాళ్ళు.

రావు జైలుకి వెళ్లి నారాయణని కలిశాడు. అతను ఆశ్చర్యపోయాడు. జీన్స్‌లో తెల్లగా మంచి బందోబస్తులో ఉన్నాడు. గడ్డంతో అతగాడు రానాలా ఉంటే, గడ్డం తీసేస్తే ప్రభాస్‌లా ఉంటాడు. ఆ ముందురోజే బాహుబలి సినిమా చూశాడతను. నారాయణతో మాట్లాడినప్పుడు అతనుండేది రాయ్‌పూర్‌లో అని, చదువు అబ్బలేదు కాని తెలివితేటలకు, తెగింపుకీ లోటులేదు. రాజకీయాల్లో దిగితే మంత్రి అవ్వడం ఖాయం. కారణం గద్దెమీద కూచున్నవాడికి ఆ రెండూ అవసరం.

'వేగంగా బయటకు తియ్యండి లాయర్ సాబ్!' దీనంగా అడిగాడు నారాయణ. ఏం? ఎందుకు అన్నట్లు చూశాడు రావు.

'చచ్చిపోతున్నాను ఈ మెతుకులు తినలేక. గోధుమ రొట్టెలు ఇవ్వరు. తిండి కారంగా ఉంది. ఆఖరికి టాయ్‌లెట్‌లో నింపాదిగా కూచోడానికి కూడా కుదరదు. ఆంధ్రాలో జైళ్లు ఇంత అధ్వానంగా ఉంటాయనుకోలేదు!

నిజమే అండర్ ట్రయల్స్ పాయిఖానాకి వెళ్లే నెపంతో గోడ దూకి పారిపోవడం పరిపాటి. అందుకే జైలు వార్డర్లు ప్లాస్టిక్ మగ్గులకి మేకు

స్కిన్ కలర్ నైటీలో ఆమె అంగాంగాలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. అతడికి పిచ్చెక్కిపోయింది. అంతలోనే తూలి అతడి ఒడిలో పడిపోయిందామె. కాసేపటికి లేచి నైటీ వేసుకుంటూ హడ్డీ ఫిసల్ గయా అందామె.

లతో కన్నం చేస్తారు. రెండు నిమిషాల కన్నా ఎక్కువ నిల్వ ఉండవు అందులోని నీళ్లు.

అమావాస్య రాత్రి. అంతా అంధకార బంధుర మైనా హోటల్ ఒయాసిస్సు మాత్రం వెలిగిపో తుంది. 'రూం. నెంబరు 333 ముందు నిలబడి ఉన్నాడు రావు. తలుపుకున్న టవరు బోల్టు తీసింది నారాయణ నాయకీమణి. ఆమె చంక ల్లోని చెమటవాసన గుప్పుమంది. రావు రాశి ఏమిటో కాని సువాసనల కన్నా దుర్వాసనలకే అతనిలో కామగ్రంథులు కచ్చితంగా పని చేస్తాయి.

సోఫాలో ఎదురుబొదురుగా కూర్చున్నారు వాళ్లిద్దరు. 'బెయిలు' దొరక్కపోవచ్చు. పోలీసులు నాన్ బెయిలబుల్ సెక్షన్స్ బాగా బిగించేశారు అని ఆగాడు ఆ క్రిమినల్ లాయర్. ఆమె లేచి మినీఫ్రిజ్ నుంచి బాటిల్ తీసింది. రెండు గ్లాసుల్లో విస్కీపోసి ఐస్‌క్యూబ్స్ వేసింది. జీడి పలుకులు నములుతూ రెండు రౌండ్లు ముగించారు వాళ్లి ద్దరు.

'ఈ కేసు వెనుక డి.జి.పి., హైకోర్టు జడ్జీ ఉన్నారు కాబట్టి కొన్నాళ్ల పాటు ఆగుదాం' అన్నాడా కొంటె కోర్టు పక్షి కొనకంటా ఆమెను చూస్తూ.

'ఏక్ మినిట్.. అని లేచి వెళ్లిపోయింది. ఐదు నిమిషాలనంతరం బాత్రూం తలుపులు తెరచు కున్నాయి. అతను అప్రయత్నంగా కళ్లు మూసు కున్నాడు. అతని ఒంట్లోని ధమనుల్లోని రక్తం విపరీతమైన వేగంతో ప్రవహించడం మొదల యింది. ముక్కు, చెవిలోంచి వెచ్చని ఆవిర్లు రాసాగాయి.

'పీకే... ఓ పీకేజీ..' ఆమె పిలుపుతో కళ్లు తెరి చాడు రావు. నగ్నంగా నడిచి వచ్చిందని భ్రమ పడ్డాడు. స్కిన్ కలరు నైటీలో ఆమె అంగాంగాలు ప్రస్ఫుటంగా కన్పడుతున్నాయి. గదంతా నీలి రంగు అలుముకుంది. రావుకి పిచ్చెక్కి పోయింది. తలలో నరాలు చిట్లి పోతున్న భావన.

'డిన్నరు ఆర్డర్ చేసేదా..' అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా ఫోను దగ్గరకు నడవ బోయింది. తూలి రావు ఒడిలో పడిపోయింది.

'సారీ..'

ఆమె రెండు చేతులు అతని భుజాల మీద వేసింది. గుండెలు గుచ్చుకున్నాయి. ఆమె లేవ గలదు. కాని తన అసహాయతని తెలియబరుస్తూ నీకే శరణ్యం సుమా అన్నట్లు పెదిమలు గొణి గాయి. అతను ప్రవరాఖ్యుడు కాదు. ఒడిసి పట్టాడు ఆ అయిదున్నర అడుగుల అందాన్ని.

వరదలో పడి కొట్టుకుపోతున్న వాడికి గడ్డిపరకలు దొరికితే చాలు అన్నట్టు రావు బట్టతల మీదున్న రెండు వెంట్రుకలు లాగింది. లేచి కూచుంది అతని ఒడిలో. రావుకు జివ్వుమంది. బాధతో కాని తీయని తేటలాగా ఉంది'.

'ముఝె జె.పి, చాహియే... మిలేగా?' అతని చెవిలో గుసగుసగా చెప్పింది.

'జరూర్..' నత్తిగా పలికాడు రావు. విస్కీ మత్తో, తమకంతో నాలిక మొద్దుబారి మాటలు నంగిగా వస్తున్నాయో తెలియలేదు అతనికి. ఆ తర్వాత జరిగింది మాటలతో కాదు, చేతల్లో. 'హడ్డీ ఫిసల్ గయీ రావ్!' అందామె లేచి నైటీ వేసుకొని. ఆ మాట చాలు ఎంతటి మగాడికైనా. ఇన్నాళ్ల ప్రాక్టీసులో రావు వైన్, వెల్త్ చూశాడు కాని విమెన్‌ని పొందడం ఇదే మొదటిసారి. మరి కొంతసేపు అక్కడే ఉంటే ఆమె నోట తన పేరు 'ఒరే' అయిపోతుందేమోనని భయపడి బయట పడ్డాడా రసికరాజా.

షరతులతో నారాయణకి బెయిల్ దొరకడం, ఆ జంట రాయ్‌పూర్ రయ్యిమని దూసుకు పోవడం జరిగింది.

●●●

రాత్రి పది గంటలకు ఫోను మోగితే రిసీవరు తీశాడు రావు. భిలాయ్ నుండి రాజాభయ్యా మాట్లాడాడు. ఉక్కు కర్మాగారం నిర్మాణమవు తున్న సమయంలో అతగాడి తాత కట్టుబట్టలతో వెళ్లి స్థిరపడిపోయాడు. అతని ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల నుండి తెలుగువాళ్ళు వెళ్లి ఉద్యోగాలలో కుదురుకున్నారక్కడ. ఒక క్రిటికల్ కేసులో రాజా భయ్యాకి సహాయ పడ్డాడు రావు. అతని ఋణం తీర్చుకునే సమయం వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రప్రథమంగా భిలాయ్‌లో మూడ్రోజుల పాటు తెలుగు మహాసభలు జరుపు తున్నామని, వాటిలో పాల్గొనాలని కోరాడు రాజాభయ్యా. రావు వృత్తిపరంగా న్యాయవాది అయితే, సాహితీసేవ ప్రవృత్తి. నెలలు నిండితే బిడ్డ, మనసు నిండితే రచన అంటుంటాడతను. ఏదో జోకు విన్నట్టు పగలబడి నవ్వుతుంటారు అతని చెంచాలు. దానితో తానొక రావిశాస్త్రిలా ఫీలవుతుంటాడు రావు.

రాజాభయ్యా రావుని రిసీవు చేసుకొని భిలాయ్ హౌసులో పెట్టాడు. స్టీల్ ప్లాంటు నిర్మాణ సమయంలో రష్యన్ ఇంజనీర్లు అందులో ఉండే వారు. అది స్టార్ హోటలుకి తక్కువ, గెస్ట్ హౌస్‌కి ఎక్కువ. ఎదురుగా ఎత్తైన నటరాజ విగ్రహం. చుట్టూ పూలతోట. రంగురంగుల పూలతో కళ్లకు ఇంపుగా కన్పించింది. రోజూ నేర గాళ్ళు, పోలీసుల మధ్య తిరుగుతూ వాద, ప్రతి వాదనలు వింటూ ఎడారిలో గడిపిన రావుకి ఒక్కసారి ఒయాసిస్సులోకి వచ్చినట్లనిపించింది.

రాష్ట్రేతర ప్రాంతం కాబట్టి తెలుగుసభలు బ్రహ్మాండంగా జరిగాయి. లక్షా యాభై వేల మంది తెలుగు జనాభా ఉన్న నగరం అది. తోట మాలి నుండి జనరల్ మేనేజరు లాంటి కీలక పదవుల్లో ఉన్న వారంతా తెలుగుబిడ్డలే. సభలు విజయవంతమవడానికి కారణం రాజాభయ్యా. అక్కడి స్థానిక ప్రజల్లో ఒక్కడైపోయి భైర్రాజు కాస్త రాజాభయ్యా అయిపోయిన ప్రవాసాం ధ్రుడు. భిలాయ్‌లో ఉన్నా తల్లిభాషను మరచి పోలేదు. సభలు ఘనంగా జరిపి మాతృఋణం తీర్చుకున్న ధన్యజీవి. హైదరాబాదు నుండి సినీ నటులు, కవులు, గాయకులు రావడం ఒక ఆక ర్షణ అయితే విందులో కమ్మని తెలుగు వంట కాలు మరో పెద్ద ఆకర్షణ.

ఉదయం లేచి మార్నింగ్‌వాక్ వెళ్లడం రావుకి హాబీ. భిలాయ్ హౌస్‌చుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్ మీద నడవడం థ్రిల్లనిపించింది. ఉషా తుషార ధవళకాంతులు ముంచెత్తుతుంటే, చల్లని ఆహ్లాద



కరమ్మైన గాలి వీస్తుంటే శేషజీవితం అక్కడే గడిపేయాలనిపించింది. 'అప్పిగాడు నూతిలో పడిపోతే ఆడి గోచీ నాదే' తనిక్కడ సెటిలయి పోతే తోటి లాయర్లు తన ప్రాక్టీసు తన్నుకుపోవడం ఖాయం. తనలో తనే నవ్వుకున్నాడు రావు.

తన మిత్రుడైన ఒక కవి గారి ప్రసంగాన్ని బట్టీపట్టి ఆనాటి సభలో ధాటిగా మాట్లాడాడు అతను. ఫొటోని మెయిల్ చేశాడు. మర్నాడు దిన పత్రికలలో తనను పొగుడుతూ కవరేజీ వస్తుంది. అది చదివి తోటి లాయర్లు ఉడుక్కుని చస్తారు. జడ్జీలకు తన మీద కాస్త గురి పెరుగుతుంది.



సభలో ఆఖరు రోజున లంచ్ చేసి బసకు చేరుకున్నాడు రావు. కునుకు తీసి చూస్తే నాలుగైంది. అంతటి భిలాయ్ హౌసులో బోయ్ సదుపాయం లేదు. లేచి క్యాంటీన్‌కి వెళ్లాడు. విశాలమైన హాలు ఎయిర్ కండిషన్ చేసి ఉంది. ఆర్డరు చేసిన టీ? అరగంటయినా రాలేదు. విసుగ్గా చూశాడు. అతని కళ్లు పెద్దవయ్యాయి. బార్బీ బొమ్మలా వస్తోంది. ముఖ్యంగా ఆమె కురులు, తలారా స్నానం చేసింది కాబోలు నల్లని పొడవాటి జుత్తు పిరుదులు దాటింది. నడుస్తున్నప్పుడు పాంజేబులు చిరుసవ్వడి చేస్తున్నాయి. 'చోళీకే పీచే క్యాహై' పాట గుర్తుకొచ్చింది. అతని రోమాలు నిక్కబొడుచుకున్నాయి. అవి పాలిండ్లు కావు. పసిడి బిందెలు. ఎదురుగా ఉంటే శ్రుతి హాసన్‌లా, సైడ్‌లుక్ ఇచ్చుకుంటే తమన్నాలా, వెనుకగా చూస్తే అనుష్కలా ఉందామె. ఎవరో పలకరించడంతో ఈ లోకంలోకి ఊడి పడ్డాడు.

'వ్వా వకీల్ సాబ్! అప్ కబ్‌ఆయే..' అడుగుతున్నాడు నారాయణ. టీ తాగుతూ ఇద్దరూ మాట్లాడుకున్నారు. భిలాయ్‌లో ఇల్లుందట. తల్లీ, తండ్రీ, భార్య ఉన్నారు. ఇప్పుడు వైఫ్‌ను డ్రాప్ చెయ్యడానికి వచ్చానన్నాడు. కంప్యూటరు ముందు కూచున్నామెని చూశాడు. ఆమె.. ఆమె... శ్రుతి, తమన్నాల మేలు కలయిక. పూర్వం రాజులు దండయాత్రకి వెళ్లినప్పుడు అక్కడి రాకుమార్తెని పెళ్లి చేసుకొని వచ్చేవారు. రాజ్యానికో రమణీమణి ఉండటం సర్వసాధారణం. నారాయణ మహర్జాతకుడు. మర్నాడు భోజనానికి ఇంటికి రమ్మని కోరాడు రావుని. తమ వాళ్లని పరిచయం చేస్తానన్నాడు. అది ముఖ్యం కాదు. ఒకసారి మనిషి నెత్తురు మరిగిన ముఖం అతను. వాళ్లు జాతి, నీతి లేని మనుషులు. అధో జగత్‌కి చెందిన అల్పప్రాణులు. కాస్త బెట్టుచేసి తన ఊరికి మర్నాడే వెళ్లిపోవాలన్నాడు రావు. అలా అయితే రాత్రికే డిన్నరుకి రమ్మని ఆహ్వానించాడు నారాయణ.

చీకటి తెరలు నాలుగువైపులా జారడంతో భిలాయ్ నగరం రంగు రంగుల దీపాల ముసుగు వేసుకున్న ముగ్ధలా ఉంది. రావుని ఇంట్లో విడిచిపెట్టి పనుందని వెళ్లిపోయాడు నారాయణ. సీనియరు నారాయణ చెప్పింది వింటున్నాడు రావు. కాని మనసంతా ఎక్కడో ఉంది. చూపులు పదేపదే గుమ్మం వైపు ఉన్నాయి. ఎమర్జెన్సీలో లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ శిష్యుడైపోయి ఉద్యమంలో చేరడం, అప్పుడు పుట్టిన కొడుకుకి ఆ మహనీయుడి పేరు పెట్టుకున్నట్లు చెప్పుకొచ్చాడు ముసిలాయన. కాని వ్యసన పరుడై, గ్యాంగ్‌స్టర్ అవడం బాధగా ఉందన్నాడాయన. ఏరి కోరి కట్నం లేకుండా అందమైన అమ్మాయిని కోడలిగా చేసుకున్నా ఫలితం సున్నా. రాయ్‌పూర్‌లో ఉంపుడుగత్తెతో ఉంటూ ఎప్పుడో పండగకో, పబ్బానికో వస్తాడని వాపోయాడు. మొగుడి అన్యాయపు ఆర్జన వద్దని, ఉద్యోగం చేస్తూ కోడలు తమని పోషిస్తోందని చెప్పి కళ్లు తుడుచుకున్నాడా తండ్రి. రోజంతా ఉపవాసం చేసింది. నడిచి వెళ్తే కళ్లు తిరిగి పడిపోతుందని కోడలిని క్యాంటీన్ వద్ద దింపి రమ్మని కొడుక్కి చెప్పడం మూలాన అతని కారులో ఆ రోజే కూచుందట కోడలు.

అప్పుడు వచ్చింది అన్నులమిన్న. ఆమె చేతిలో పళ్లెం ఉంది. రావుకి తిలకం దిద్ది, హారతి ఇచ్చింది. మిఠాయి తినిపించి కాళ్లకి మొక్కింది. ఇదేదో తమాషాగా ఉందని సంభ్రమంతో చూస్తున్న రావుకి 'ఈరోజు భాయ్‌దూజ్ పండగ. తోబుట్టువులని పూజించడం మా ఆచారం' అన్నాడు సీనియర్ నారాయణ. హైవోల్టేజీ ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లయింది. ఊహించని పరిణామం. మైండ్ బ్లాంక్ అయినట్లనిపించింది. గ్లాసుడు నీళ్లు తాగి తేరుకున్నాడు. జేబులోంచి గుప్పెడు నోట్లు తీసి ఆమె పళ్లెంలో వేయబోయాడు. ఆమె పళ్లాన్ని తప్పించి, 'నాదో అప్పీలు భయ్యా! నా మెర్సీ పిటీషను ఆమోదిస్తే చాలు. ఈ కరెన్సీ నోట్లు, కర్టసీలు వద్దు' అందామె వినయంగా. ఏమిటీ అన్నట్లు చూశాడు రావు. అతనికి తోబుట్టువులు లేరు. ఆమె ఏది అడిగినా ఇచ్చే భోళా శంకరుడిలా తల ఊపాడు.

'నా భర్తకి వ్యసనాలు మాన్పించి, నేర ప్రవృత్తిని అరికట్టండి. ఆ క్లిష్టమైన కార్యాన్ని చేయగల సమర్థులు మీరొక్కరే. అవే ఈ చెల్లికి ఇచ్చే భాయ్‌దూజ్ కానుక' ఆమె మాట్లాడితే బుగ్గ మీద సొట్ట పడింది.

•••

తగిన సాక్ష్యాధారాలు లేవని కేసు కొట్టేశారు. నారాయణని నిర్దోషిగా ప్రకటించడంతో ఆనందంతో చాంబర్‌కి వచ్చి పర్సు ఇవ్వబోయాడు.

'ఏమిటిది?' అన్నాడు రావు.

'మీ ఫీజు సాబ్' ఉత్సాహంగా చెప్పాడు నారాయణ.

'ఇక నుండి నీవు సన్మార్గంలో ఉంటానని హామీ ఇవ్వాలి. ఈ చోరీ, డెకాయిట్లకి స్వస్తి చెప్పకపోతే జీవితాంతం జైళ్ళలో మగ్గిపోతావు. తెలుసుగా నా సంగతి, ఆంధ్రా జైళ్ల సంగతి. అదే నీవు నాకివ్వాల్సిన ఫీజు' అన్నాడా న్యాయవాది.

నవ్య



ఎలా ఎలా ఎలా తెలుపను? ఎదలోని ప్రేమను?

రాజు, రాణి బాల్యం నుంచీ స్నేహితులు. కలిసి చదువుకున్నారు. ఆడుకున్నారు. ఆమెకి కష్టం వస్తే నేనున్నానంటూ అక్కున జేర్చుకుంటాడు. అతనికి ఆపద వస్తే చెంతజేరి సాంత్వన చేకూర్చే మనస్తత్వం ఆమెది! ఎన్నో సంతోషాల్నీ, విషాద క్షణాలనూ కలిసి పంచుకున్నారిద్దరూ. ఒకరి గురించి ఒకరికి క్షుణ్ణంగా తెలుసు. ఒకరంటే మరొకరికి ప్రాణం. అదే వారి మధ్య ప్రేమను చిగురింపచేసింది. కానీ ఆ ప్రేమ అవ్యక్తంగానే మిగిలిపోయింది. బాహాటంగా చెబితే ఎక్కడ కాదంటుందో...!
ఎక్కడ అపార్థం చేసుకుంటాడో...!
వారి మనసు మూలల్లో ఎక్కడో గుబులు.

మనిషి వ్యక్తిగత జీవితంలో ప్రధాన పాత్ర పోషించేవి స్నేహం, ప్రేమ. ఈ రెండే! స్నేహంలో అనుభవాలనే పంచుకుంటాం. ప్రేమలో మధురానుభూతుల్ని కూడా పంచుకుంటాం! మరి ఒకరంటే ఒకరికి ఇష్టం ఉన్నా సరే కొన్ని సార్లు మనసులోని ప్రేమ భావనను వ్యక్తీకరించడమెలాగో తెలియదు! అదొక పెద్ద అవరోధం! అదో అడ్డుగోడ! అదో తెలియని సందిగ్ధావస్థ! మీరు కూడా ఇలాంటి సందిగ్ధంలోనే ఉన్నారా? అయితే ఈ టిప్స్ పాలో అవ్వండి!

మనసున ఉన్నదీ..

మనసున ఉన్నది చెప్పాలనున్నది మాటలు రావే...ఎలా?.. అంటూ సినీ రచయిత మూగ ప్రేమను చక్కగా చెప్పారు. కానీ అసలు అలా అని ఆలోచించడం మానేయండి. మీరు ఇష్టపడే వ్యక్తితో మీరు ఎన్నో సార్లు ఏవేవో విషయాల గురించి స్వేచ్ఛగా మాట్లాడే ఉంటారు. కానీ మీ మనసులో భావాలను తెలిపే విధంగా ఎప్పుడైనా మాట్లాడారా? ఒక్కసారి ఆలోచించుకోండి.ఒకవేళ అలా చేయలేదంటే ఓసారి ప్రయత్నించి చూడండి. మీకు వారంటే ఎంత ప్రేమ ఉందో ఆప్రేమని వ్యక్తం చేసేలా తీయగా, సౌమ్యంగా మాట్లాడండి. వారితో ఉన్నప్పుడు ఎలా ఫీలవుతున్నారో ఇతరులతో ఉన్నప్పుడు ఎలా ఫీలవుతున్నారో తేడా తెలియచేయండి. మీరు నేరుగా ప్రేమిస్తున్నానని చెప్పకుండా, మీ భావాలను కవితల ద్వారానో, ఫీలింగ్స్ ద్వారానో తెలియచేయండి. ఒకవేళ ఐ లవ్ యూ చెప్పే ధైర్యం ఉన్నట్లయితే కేవలం మీరు తనకి ప్రపోజ్ చేయడం మాత్రమే కాదు ఇద్దరూ పెళ్లి చేసుకుంటే జీవితం ఎలా ఆనందంగా ఉంటుందో మీ మాటల ద్వారా తను ఫీలయ్యేలా చేయాలి. అయితే ఏ విషయాన్నయినా సరే ఎదుటి వ్యక్తి మూడ్‌ను బట్టి మాత్రమే మాట్లాడాలి.

కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడు

చికాగో యూనివర్సిటీ శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం, మనల్ని ప్రేమించే వ్యక్తినీ, అతడెంతో విశ్వసనీయుడనే విషయాన్నీ, ఆ వ్యక్తి కళ్ళు చూసి చెప్పేయొచ్చట. వారు జరిపిన సర్వే ప్రకారం 45 శాతం మంది ఎదుటి వ్యక్తి కళ్ళను చూసి ప్రేమను అంగీకరిస్తారని తేలింది. అందుకని మీ

ప్రేమ పై సర్వేలు

ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న ప్రేమ వారిని మానసికంగానే కాదు శారీరకంగా కూడా మార్చేస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయి.

- ప్రేమలో ఉన్న వ్యక్తులు ఇచ్చిన పని సరిగ్గా పూర్తి చేయలేరని ఓ సర్వేలో వెల్లడైంది.
- యూకే మెడిక్స్ డాట్ కామ్ అనే ఓ వెబ్ సైట్ నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు ప్రేమలో పడినట్లయితే బరువు పెరుగుతారట. ప్రేమలో పడిన తొలినాళ్లలో సగటున 3.2 కేజీల బరువు పెరుగుతారని ఈ సర్వే స్పష్టం చేసింది.
- ప్రేమలో పడడానికి బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఓ కారణమట. ఈ విషయం జపాన్‌లో జరిపిన ఓ సర్వే ద్వారా వెల్లడైంది. బ్యాక్ గ్రౌండ్ సంగీతం మనుషుల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చి ఇద్దరు వ్యక్తులు ప్రపోజ్ చేసుకునే సమయంలో వారి భావోద్వేగాలపై మరింత ప్రభావం చూపిస్తుందట.
- ఆక్సిటోసిన్ రెస్పాన్సివ్ బ్రెయిన్ సెల్స్ ఆడవారికి శృంగారం మీద మక్కువ కలిగిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ ఆక్సిటోసిన్‌నే లవ్ హార్మోన్లని కూడా పిలుస్తారు. ఎలాంటి వ్యక్తిని పెళ్ళి చేసుకోవాలి అన్న ఆలోచనకు గానీ, లేదా రొమాంటిక్ ఫీలింగ్ కలిగించడంలో ఈ మహిళల్లో ఈ హార్మోన్ల పాత్ర కూడా ఉంటుందట.

భావాల వ్యక్తీకరణ సమయంలో కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడడం కూడా ఎంతో ముఖ్యమైన విషయ మని గుర్తుంచుకోండి. మీ మనసులోని భావాలు మీ కళ్ళలో ప్రతిబింబిస్తాయి కాబట్టి ఎదుటి కళ్ళు మీ ప్రేమను గుర్తించే అవకాశం ఉంది. అందుకని ఆ చూపులతోనే వారంటే మీకెంత ఇష్టమో వాళ్ళం తట వారే గ్రహించేలా చేయండి.

యూ ఆర్ వెరీ స్పెషల్

మీరు ప్రేమించిన వారికి మీరు ప్రత్యేకంగా కనిపించాలి. మీ గురించి తెలిసినా సరే ఇంకా ఎంతో కొంత తెలుసుకోవాలనే ఉత్సాహం ఎదుటి వ్యక్తికి కలగాలి. మీ ప్రవర్తన కూడా అందుకు తగినట్లుగానే ఉండాలి. మీ గురించి మీరే చెప్పేయకుండా ఎదుటి వ్యక్తే స్వయంగా తెలుసు కునేలా చేయండి. దీనివల్ల వారు మీ గురించి ఎలా ఆలోచిస్తున్నారో వారి మనసులో మీ స్థానం ఏమిటన్నది తెలుస్తుంది. మీ ఫ్రెండ్స్ ఎంత మందిలో ఉన్నా సరే తనపట్ల ప్రత్యేక అభిమానం చూపండి. ఈ ప్రత్యేకతను వారు ఫీలయ్యేలా చేయండి. దీంతో వారికి మీరంటే ఎంతిష్టమో తెలుస్తుంది. అలాగే వారు కూడా మీ మనసులో తన స్థానం గురించి తెలుసుకోవాలని ఆరాట పడుతుంటారు కూడా!

చిలిపిగా మాట్లాడండి!

ఎప్పుడూ మామూలు విషయాలే కాక అప్పు డప్పుడూ కాస్త చిలిపి సంభాషణలు చేయండి! ఆ సంభాషణకు తగినట్లు ఓరచూపులు జతచేస్తే ఎదుటి వ్యక్తి మీ ప్రేమని గుర్తించే అవకాశం ఉంది. అలాగే మీరు ఒకరి విషయంలో మరొకరు చేసిన అల్లరి పనులు సరదా సన్నివేశాలు గుర్తు తెచ్చుకుని సరదాగా ఒకరినొకరు ఆటపట్టించు కోండి అయితే ఇవి హాయిగా నవ్వుకునేలా ఉండాలి. బాల్యం నాటి ఆనంద క్షణాలు గుర్తు చేసుకోండి. ఆసమయంలో ఏం మాట్లాడారో ఇద్దరూ ఓసారి గుర్తు చేసుకుంటే మీ మనసులోని మాట ఎదుటి వ్యక్తికి చెప్పకుండానే అర్థమవుతుంది.

చిన్న స్పర్శ చాలు

ప్రేమతో తాకే ఆత్మీయస్పర్శ ఎదుటి వ్యక్తితో ఉన్న అనుబంధాన్ని మరింత దృఢం చేస్తుంది. ప్రేమించిన వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు సంద ర్భానికి తగినట్టు వారికి మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేయండి. టెన్షన్లో ఉంటే చేయిపట్టు కుని ధైర్యం చెప్పండి. వారి భుజంపై అలా పడు కుని కబుర్లు చెప్పండి. ఎదుటి వారి భావాలను గమనిస్తూ మాత్రమే ఇదంతా చేయండి. లేదంటే నెగెటివ్ ఫీలింగ్స్ వచ్చే ప్రమాదం ఉంది.

ప్రశంసలూ అవసరమే

ఎవరైనా సరే వారి ఆశయాలు, అభిరుచులు గౌరవించే వాళ్లంటే చాలా ఇష్టపడతారు. అందు కని మీరు ఇష్టపడే వ్యక్తి విజయాలను మెచ్చు కోండి. ఆమె సామర్థ్యం పట్ల, మీకు నమ్మకం, విశ్వాసం ఉన్నాయనే భావాలను ఒకరికొకరు వ్యక్తపరుచుకుంటే బాగుంటుంది. వారి లక్ష్య సాధనలో చేయూతనిచ్చేందుకు, పాలు పంచుకు నేందుకు సంసిద్ధంగా ఉన్నట్టు సంకేతాలివ్వండి. ఒక్కొక్కసారి మనం ప్రేమించిన వ్యక్తి తప్పు చేసినా సరే అర్థమయ్యేలా మెల్లిగా ప్రేమతో చెప్పండి. ఎదుటి వ్యక్తి పట్ల ఎప్పుడూ గౌరవంగా మసులు కుంటే ఇలాంటి వాటివల్ల కూడా ఒకరిపై ఒకరికి ఇష్టం ఉందని తెలియవచ్చు.

ఐ లవ్ యూ చెప్పేదెప్పుడు?

ఇష్టపడుతున్న వ్యక్తికి ప్రపోజ్ చేయాలంటే చాలా ధైర్యాన్నే కూడదీసుకుంటారట. బ్రిటన్‌కు చెందిన మ్యాచ్ డాట్ కామ్ అనే డేటింగ్ సైట్ ఇలాంటి విషయాలపై నిర్వహించిన ఒక సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఎక్కువ మంది బ్రిటన్ వాసులు తొలి చూపులోనే తమ కొత్త పార్ట్‌నర్‌ను ముద్దాడేస్తున్నారట. రెండు వారాలు తిరిగేసరికి డేటింగ్ చేస్తున్నారట అయితే ఐ లవ్ యూ చెప్పడానికి మాత్రం కనీసం ఐదు నెలల సమయం తీసుకుంటున్నారట. సుమారు రెండువేలమంది స్త్రీ, పురుషులపై నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. తమ భాగస్వామిని వెంటనే ముద్దు పెట్టుకుంటున్నా మని 31 శాతం మంది చెప్పుండగా, 34 శాతం మంది కనీసం వారిని తాకడానికే రెండు వారాల సమయం పట్టిందని చెప్పారు. అయితే ఏదేమైనా సరే ఇష్టపడిన భాగస్వామికి ఐ లవ్ యూ చెప్ప డానికి మాత్రం ఐదు నెలలు పర్‌ఫెక్ట్ సమయం అని ఎక్కువ మంది భావిస్తున్నారని ఈ సర్వేలో తేలింది.

- విజేత

ప్రేమలో ఐదు దశలు

ప్రేమలో ఐదురకాల దశలు గుర్తించారట పరిశోధకులు. ఈ ఐదు రకాల దశలలోనే ఇద్దరి మధ్య ఉన్న బంధం దృఢమైనదా లేక వారిద్దరూ ఎప్పటికీ కలిసి ఉంటారా విడి పోతారా అన్న విషయం తెలిసిపోతుంది. బటర్ ఫ్లై, బిల్డింగ్స్, అర్థం చేసుకోవడం, నిజాయితీ, స్థిరత్వం అని పిలుస్తారీ ఐదు దశల్నీ.

బటర్ ఫ్లై స్టేజీలో ప్రేమికుల మధ్య సాన్ని హిత్యం పెరుగుతుంది. ఈ సమయంలో వారు ఏం చేస్తున్నారన్న విషయం కూడా మరిచిపో తారు. రెండో స్టేజీలో శరీరంలో న్యూరో కెమికల్ విడుదలై అప్పటి వరకూ ఉన్న ఆనంద క్షణా లను ఇంకా ఎక్కువ శాతానికి తీసుకెళ్తాయి. మూడో స్టేజీలో వస్తుంది అసలైన చిక్కు ప్రశ్న. నాకు ఇతను లేదా ఈమె సరైన వ్యక్తేనా కాదా అనేది. ఇది ఇరువురూ ఒకరినొకరు అర్థం చేసు కోవడంలో వస్తుంది. ఇక నాలుగో దశలో ఒత్తిడి స్థాయి తీవ్రంగా పెరిగిపోతుందట. ఇక ఆఖరిది నమ్మకం. ఈ దశలో ఇంటిమసీ లెవల్స్ బాగా పెరిగిపోతాయట. ఈ ఐదు దశలను అనుభవిస్తేనే ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం ఒక స్థిరమైన రిలేషన్ షిప్ దిశగా ప్రయాణిస్తుంది.

బర్త్ డే బోయ్ కిడ్నాప్

'మా బాబు కనబడటం లేదు. మీరే వాడిని వెతికి పట్టుకోవాలి. వాడిని ప్రాణాలతో మాకు అప్పగించాలి' డిటెక్టివ్ శరత్ కాళ్ల మీద పడుతూ అభ్యర్థించింది అంజలి. కన్నీరు మున్నీరవుతూ పక్కనే నిలబడ్డాడు ఆమె భర్త భార్గవ్.

'వివరాలు చెప్పండి' అడిగాడు శరత్.

'మా బాబు భరణికి నాలుగేళ్లు. మాకు పెళ్లయిన పద్దెనిమిదేళ్లకు లేకలేక పుట్టాడు. మాకు అపురూపం. వాడు లేందే బ్రతకలేను' ఏడవటం ఆరంభించింది అంజలి.

'మొన్ననే వాడి పుట్టినరోజు పెద్దఎత్తున జరుపుకున్నాం. హోటల్ హోరైజన్ హైట్స్‌లో పార్టీ ఇచ్చాం. మూడు పూర్తయి నాలుగు వచ్చాయి. పార్టీ సగంలో ఉండగా చూస్తే అబ్బాయి కనబడలేదు. వెతుకుతూనే ఉన్నాం. ప్రకటన లిచ్చాం. పోలీసులకు రిపోర్టిచ్చాం. చివరకు మీ దగ్గరకు వచ్చాం' ఏడుపు ఆపుకుంటూ చెప్పాడు భార్గవ్.

'కేసు టేకప్ చేస్తాను. నా అసిస్టెంట్ రాముకు వివరాలు ఇవ్వండి. అతడి ప్రశ్నలకు గుర్తున్నంత వరకు సమాధానాలు చెప్పండి' అన్నాడు.

వాళ్లు వెళ్లగానే ఇన్‌స్పెక్టర్ విజయ్‌కి ఫోను చేశాడు శరత్.

'పిల్లవాడు అదృశ్యమై 24 గంటలు అవుతోంది. ఆలస్యమయ్యేకొద్దీ ప్రాణాలతో దొరకటం కష్టమవుతుంది. ఫైగా డిమాండ్స్ ఏమీ రాలేదు. బంధువులందరినీ ప్రశ్నించాం. ఏమీ తెలీటం లేదు' గబగబా చెప్పాడు విజయ్.

'ఓ.కే. దర్యాప్తు వివరాలు నేనోసారి చూస్తా' అన్నాడు శరత్.

•••

శరత్, రాము, విజయ్‌లు బర్త్‌డే పార్టీ వీడియో పరిశీలిస్తున్నారు.

అప్పటికి అది పదోసారి చూడ్డం. బాబు పార్టీలో ఉత్సాహంగా ఉన్నాడు. అందరితో ఆడుతున్నాడు. కేకు కోశాడు. తిన్నాడు. తినిపించాడు. భోజనాల సమయానికి నిద్రవల్లో, విసుగువల్లనో ఏడుపు అందుకున్నాడు. వాళ్లమ్మ ఎత్తుకుంది. ఆయా వచ్చి తీసుకుంది. తరువాత వీడియో భోజనాలపైకి మళ్లింది. గంట తరువాత కానీ బాబు గుర్తు రాలేదెవరికీ.

'రాత్రి తొమ్మిది, పది మధ్య అబ్బాయి అదృశ్యమయ్యాడు' చెప్పాడు విజయ్.

'ఆయాని ప్రశ్నించారా?' అడిగాడు శరత్.

'అరెస్టు చేశాం. ఏమీ చెప్పలేకపోతోంది. బాబుని గెస్ట్‌గదిలో పడుకోపెట్టి తలుపువేసి వచ్చిందట. తరువాత చూస్తే బాబు లేడు'.

మళ్లీ వీడియో పరిశీలించాడు శరత్.

'భోజనాల్లో ఆయా ఎక్కడా కనిపించ లేదు?' అడిగాడు.

'బాబుని పడుకోబెట్టి వచ్చి గెస్ట్‌లకు అవసరమైనవి అందిస్తోందట'.

రాము వైపు తిరిగాడు శరత్. 'రామూ ఓసారి ఆయా నేపథ్యం తెలుసుకో. అలాగే బంధువుల నేపథ్యం. బ్యాంకు బాలెన్సులు తెలుసుకో. తల్లి తండ్రిని కూడా వదలకు' చెప్పాడు.

'తల్లిదండ్రులను కూడానా?' ప్రశ్నార్థకంగా అడిగాడు.

'నేరస్థుడెవరో, నేరానికి కారణమేంటో తెలిసే వరకూ ప్రతి వాడినీ అనుమానంగా చూడక తప్పదు' చెప్పాడు శరత్. విజయ్‌వైపు తిరిగి అడిగాడు 'మీరు పిల్లలను ఎత్తుకుపోయేవాళ్ళని, అమ్మేసే వాళ్లని పరిశీలించారు కదా?'

ఆ పిల్లాడికి మూడు నిండి నాలుగేళ్ళు వచ్చాయి. ఓ హోటల్‌లో బర్త్ డే పార్టీ గ్రాండ్‌గా ఎరేంజ్ చేశారు తల్లిదండ్రులు. అందరూ భోజనాలు చేస్తున్న సమయంలో పిల్లాడు అదృశ్యమయ్యాడు. కిడ్నాపర్లు ఎలాంటి డిమాండ్‌లూ చేయలేదు. పిల్లాడి తల్లిదండ్రులు డిటెక్టివ్ శరత్‌ను ఆశ్రయించారు. అతడు కేసు టేకప్ చేశాడు. ఆ పిల్లాణ్ణి కిడ్నాప్ చేయాల్సినంత అవసరం ఏమొచ్చింది? పిల్లాడు దొరికాడా?

తల ఊపాడు విజయ్. 'పిల్లవాడు నగరం సరిహద్దు దాటలేదని కచ్చితంగా చెప్పగలను. బస్సులు, రైళ్ళు, ప్రైవేట్ వాహనాలు, ప్రతి దాన్నీ అణువణువూ పరీక్షిస్తున్నారు పోలీసులు' చెప్పాడు విజయ్.

'ఓసారి హోటల్‌ను పరిశీలిద్దాం' అన్నాడు శరత్ లేస్తూ.

•••

'పార్టీ జరిగింది ఈ హాలులోనే. హాలుని ఆనుకుని ఉన్నాయి గెస్ట్‌హౌజ్‌లు' చూపించాడు హోటల్ మేనేజర్.

తలాడించాడు శరత్. హాలులోకి ప్రధాన ద్వారం ఒకటే ఉంది. కానీ హాలు లోంచి డైనింగ్ గదిలోకి దారి ఉంది. తిండి పదార్థాలు తేవటానికి వెయిటర్లకు ప్రత్యేకంగా తిన్నగా కిచెన్‌లోకి వెళ్ళే మార్గం ఉంది. రెండు మూడు మార్లు.... ఆ మార్గాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు శరత్. మూడోసారి చూస్తున్నప్పుడు ఆ తలుపుకి తాళం వేసి ఉండటం గమనించాడు.

'ఈ తలుపు ఎటు వెళ్తుంది?' అడిగాడు.

'వాడటం మానేసి చాలా కాలమైంది' చెప్పాడు మేనేజర్. 'వాడటం మాని చాలాకాలమైతే, తాళం పైన దుమ్ము ఉండాలి కదా?' ప్రశ్నించాడు శరత్.

వెంటనే గ్లవ్స్ వేసుకుని దానిపై వేలి ముద్రలు సేకరించాడు శరత్. ఇంతలో మేనేజర్ తాళం తెరిపించాడు.

అంతా చెత్తగా ఉంది. ఒక్క మనిషి మాత్రమే పట్టేంత సన్నని దారి ఉంది. చెత్తను దాటి లోపలికి వెళ్ళాడు శరత్. అది తిన్నగా మెయిన్ రోడ్ చేరుకుంది.

'ఈ తాళం చెవి ఎంతమంది దగ్గర ఉంటుంది?' అడిగాడు శరత్.

'నా దగ్గరే ఉంటుంది'. వణుకుతున్న పెదిమలతో చెప్పాడు మేనేజర్.

అతడిని జాగ్రత్తగా గమనించాడు శరత్. మళ్లీ అదే దారిలో లోపలకు వచ్చి డైనింగ్ గది నుంచి హాలులోకి వచ్చాడు. బాబును పడుకోపెట్టిన గదిలోకి, హాలులోకి అటూ ఇటూ తిరిగి తల ఊపాడు.

'ఈ మధ్య ఎవరికైనా ఈ తలుపు తాళం చెవి ఇచ్చారా?' అడిగాడు.

'లేదు' అసలు ఇలాంటి తలుపు ఉందనే మాకు గుర్తులేదు.

'మీరు లేనప్పుడు ఎవరైనా మీ గదిలోకి వచ్చారా?'

'తెలియదు'

'సర్వేలెన్స్ కెమెరాలు, ఆ టేపులు చూద్దాం ఇవ్వండి' అడిగాడు శరత్.

'మేనేజర్ దగ్గర టేపులు తీసుకుని వస్తుంటే ఎంట్రన్స్ దగ్గర పెద్ద గోల వినిపించింది.

'స్వామీజి శవానంద్ వస్తున్నారు అదీ గోల' చెప్పాడు విజయ్.

'శవానంద్. పేరు గమ్మత్తుగా ఉందే' అన్నాడు శరత్. 'ఆశలు చచ్చిన వారి ఆశలకు ప్రాణం పోస్తాడట. అందుకని శవానంద్ పేరు' నవ్వుకున్నారిద్దరూ బయటకు నడుస్తూ.

•••

'బాస్... ఆరోజు పార్టీకి హాజరైన వారిలో అంజలి అన్న, తమ్ముడు ఉన్నారు. భార్గవ అక్క, బావ, చెల్లి ఆమె భర్త ఉన్నారు. వీళ్లకి డబ్బుల సమస్యలేదు. ఎకౌంట్లలోంచి విత్‌డ్రాయల్స్ కానీ డిపాజిట్లు కానీ పెద్ద మొత్తంలో లేవు. వీళ్లంతా స్వామి శవానంద్ భక్తులు. ఆయనకి డొనేషన్లు ఇచ్చారు' చెప్పాడు రాము.

ఆ వివరాలు పరిశీలించాడు శరత్.

తల అడ్డంగా తిప్పాడు. 'అనుమానించాల్సిందేమీ లేదు. ఓసారి పరిశీలిద్దాం. నువ్వోసారి ఈ శవానంద్ గురించి తెలుసుకో' ఆలోచిస్తూ అన్నాడు శరత్.

రాము వెళ్లగానే హోటల్ నుంచి సేకరించిన వీడియో టేపులు చూశాడు.

మేనేజర్ గదితోపాటు మెయిన్ ఎంట్రన్స్, మెట్లు వీడియోలు తీసుకున్నాడు శరత్. పార్టీ హాలు నుంచి లోపలకు, బయటకు వెళ్లే వీడియోలు చూస్తున్నాడు. మేనేజర్ గది వీడియోలు చూస్తున్న శరత్ ఒక చోట ఆగాడు. మేనేజర్ బయటకు వెళ్తుంటే ఓ వ్యక్తి లోపలకు వస్తున్నాడు. అతడిని కూర్చోమని మేనేజర్ బయటకు వెళ్లాడు. పదిహేను నిమిషాల్లో తిరిగి వచ్చాడు.

ఆలోచిస్తూ మేనేజర్‌కి ఫోను కలిపాడు శరత్. 'వస్తున్నాను' చెప్పాడు మేనేజర్.

అతడు వచ్చేలోగా భోజనాల వీడియో మళ్లీ చూశాడు శరత్. వీడియో తినేవాళ్ల వైపు ఉండటంతో గోడవారగా కెమేరా వెనుకవైపు వెళ్లే వారు వీడియోలో కనపడరు. ఎవరైనా గెస్ట్‌రూమ్ నుంచి పిల్లవాడిని బట్టల్లో చుట్టి డైనింగ్ హాలు నుంచి రహస్యద్వారం వైపు తీసుకెళ్ళవచ్చు. కానీ వడ్డించే వాళ్ళవెనుక ఉంది రహస్యద్వారం. అటు వెళ్ళేవాళ్ళు కెమేరాలో పడాల్సిందే. ఈసారి వీడియో మరీ జాగ్రత్తగా చూశాడు. వడ్డించేవాళ్లు కనబడే స్థలాల్లో నేపథ్యాన్ని జూమ్ చేశాడు శరత్.

వడ్డించే వాళ్లు వస్తున్నారు. పోతున్నారు. ఖాళీ గిన్నెలు తీసుకెళ్లి నింపిన గిన్నెలు తెస్తున్నారు.

హఠాత్తుగా ఓ వ్యక్తి కెమేరా వెనుకనుంచి వచ్చి ఆ మార్గంలోకి వెళ్ళడం కనిపించింది. వీడియో ఆపి, ఆ వ్యక్తి ఇమేజ్ పెద్దదిచేసి చూశాడు శరత్.

ఇంతలో మేనేజర్ గదిలోకి వచ్చాడు.

అతడికి మేనేజర్ గదిలోకి వెళ్లిన వ్యక్తిని చూపించాడు. 'ఇతడెవరో తెలుసా?'

మేనేజర్ ఆలోచించాడు. 'ఇతడు స్వామీ శవానంద్ గది బుక్‌చేయటానికి వచ్చాడు. అప్పుడే నాకు రిసెప్షన్‌లో పిలుపు రావటంతో వెళ్లాను'.

'ఎవరా పిలిచింది'.

'ఎవరో అర్జంటుగా ఫోనులో పిలిచారు. వెళ్లాను. ఏమీ మాట్లాడలేదు. కానీ ఆ వైపు లైన్‌లో ఉన్నారు. చివరికి విసుగొచ్చి కట్ చేశాను. రిసెప్షన్‌లో వారితో మాట్లాడి వెనక్కు వచ్చాను'.

'ఇతని పేరు అదీ గుర్తుపట్టగలరా?'

డైరీ తీసి చూశాడు. 'నన్ను కలిసిన ప్రతి వారి పేరు, నెంబరు, తేదీ, సమయం అన్నీ డైరీలో రాసుకుంటాను. ఇతను ఫకీర్‌బాబా శిష్యుడు జావేద్. ఫకీర్‌బాబా శవానంద్ శిష్యుడు. వారం రోజులు రూమ్ బుక్ చేయాలని వచ్చాడు. ఈ రోజు రాత్రికి శవానంద్ హోటల్ వదిలి వెళ్లిపోతాడు'.

జావేద్ నెంబరు రాసుకున్నాడు శరత్. డైనింగ్ వీడియో చూపించాడు.

'ఇతడు మీ వెయిటరా?'

తల అడ్డంగా ఊపాడు మేనేజర్ అతడిని ఎప్పుడూ చూడలేదు'.

మేనేజర్ వెళ్లగానే జావేద్ నెంబరు కలిపాడు శరత్. స్విచ్ఛాఫ్ వస్తోంది. వివరాలు కనుక్కుని రాముకి ఇచ్చాడు. మళ్లీ బంధువుల వివరాలు పరిశీలించటం ప్రారంభించాడు.

భార్గవ అక్కకి ఇద్దరు అమ్మాయిలు. చెల్లెలికి ఒక అబ్బాయి, అమ్మాయి. అంజలి అన్నయ్యకు ఒకే ఒక్క ఆడపిల్ల. అతని భార్య గర్భవతి. తమ్ముడికి పిల్లల్లేరు. ఇంతలో రాము నుంచి ఫోను వచ్చింది.

'బాస్... ఫకీర్‌బాబా, శవానంద్ పిల్లల స్పెషలిస్టులు. పిల్లలు లేని వారికి పిల్లలు కలిగిస్తామంటారు. ఆడపిల్లలే ఉన్న వారికి మగపిల్లల్ని ఇప్పిస్తామంటారు' వీళ్లు అనుసరించే పద్ధతులు కూడా విచిత్రంగా ఉంటాయిగానీ అవేమిటో ఎవరూ చెప్పటం లేదు'.

రాము ఫోను పెట్టగానే విజయ్‌కి ఫోను చేశాడు శరత్.

●●●

'స్వామీ శవానంద్ ఇక్కడ బయలుదేరాడు. నీ పరిస్థితి ఏమిటి?' శరత్‌ని అడిగాడు విజయ్.

'ఫకీర్‌బాబా కూడా బయలుదేరాడు. నేను ఫాలోచేస్తున్నా'

'నేను కూడా ఆ పన్లోనే ఉన్నా' చెప్పాడు విజయ్.

అలా ఒకరికొకరు ఫోన్లు చేసుకుంటూ శరత్, విజయ్ ఇద్దరూ శవానంద్, ఫకీర్‌బాబాలను అనుసరించారు.

శ్మశానం దగ్గర విజయ్, శరత్ కలిశారు.

భార్గవ బావ, అంజలి అన్న, తమ్ముడు చేరుకున్నారు.

పోలీసులు సిద్ధంగా దాక్కుని ఉన్నారు.

అర్ధరాత్రి దగ్గర పడుతుండగా ఫకీర్‌బాబా తన జోలెలోంచి పిల్లవాణ్ణి తీశాడు. పిల్లాడు అపస్మారకస్థితిలో ఉన్నాడు. శవానంద్ మంత్రాలు చదవసాగాడు. పిల్లవాడిని ఓ సమాధిపై పడుకోబెట్టి తళతళలాడే కత్తి తీశాడు ఫకీర్‌బాబా.

'హ్యాండ్సప్' అరుస్తూ ముందుకు దూకాడు విజయ్'. వాళ్ళందర్నీ పోలీసులు చుట్టుముట్టారు.

●●●

'పిల్లలు లేని వారికి పిల్లల్ని, ఆడపిల్లలున్న వారికి మగ పిల్లల్నిస్తాం అని భ్రమపెట్టి నమ్మిస్తారు వీళ్ళు. ఓ బంధువు. మగపిల్లవాడిని బలి ఇవ్వాలని చెబుతారు. ఫలితంగా ఈ ముగ్గురూ కలిసి ఈ పథకం వేశారు. మగ పిల్లవాడు కావాలని భార్గవ అన్న, అంజలి అన్న, పిల్లల్లేని తమ్ముడు కలిసి వేసిన పథకం. వాళ్ళిచ్చింది డొనేషన్ కాదు. పిల్లవాణ్ణి తస్కరించి బలివ్వటానికి ఫీజు. మేనేజర్ గదిలోంచి తాళం దొంగిలించి డూప్లికేట్ తయారుచేశాడు ఫకీర్‌బాబా భక్తుడు. ఇంకో భక్తుడు. పిల్లాణ్ణి దొంగిలించాడు. అమావాస్య రోజు బలిచ్చేందుకు ఫకీర్ పిల్లవాడిని దాచాడు. మత్తుమందు ఇచ్చి పడుకోబెట్టారు. భార్గవ, అంజలిలు, బాబాలను నమ్మకపోవటం కూడా ఈ పిల్లాణ్ణి ఎత్తుకుపోవడానికి మరో కారణం' చెప్పాడు శరత్.

-కస్తూరి మురళీకృష్ణ
సెల్: 98496 17392

కామరూప

4

-డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి సెల్: 98852 97983



సీతకు గర్భాశయంలో అనుకూల పరిస్థితి లేనందున సరోగసీ తప్పదని నిర్ధారించారు.

సరోగసీ ప్రథమంగా 1985 సంవత్సరంలో విజయవంతంగా జరిగింది. ఇందులో రెండు రకాల ప్రక్రియలు ఉంటాయి. ఒకటి సరోగసీ, అంటే దంపతుల నుంచి గ్రహించిన అండం, బీజాలను సంఘటితం చేసి వేరే స్త్రీ గర్భాశయంలో ప్రవేశపెట్టి ప్రసవం దాకా పరిరక్షిస్తూ ఉండే కార్యక్రమం. మరొకటి ట్రెడిషనల్ సరోగసీ, అనగా వేరే స్త్రీ అండాన్ని తండ్రి బీజంతో అనుసంధానం చేసి, అదే స్త్రీ గర్భాశయంలో ఆ ఎంబ్రియోను ప్రవేశపెట్టే విధానం.

ప్రాచీన ఆయుర్వేద వైద్యశాస్త్రంలో గర్భధారణకు 'ఋతువు, క్షేత్రము, అంబు, బీజము' ఆరోగ్యంగా అనుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఆధునిక వైద్యశాస్త్రం దానిని ఆచరించి అనువైన పరిస్థితులను వైద్యపరంగా కనుగొంది.

దానికి అనుగుణమైనదే ఈ సరోగసీ. పురాణకాలంలో ప్రత్యేక పరిస్థితులలో చేసిన ప్రయోగం బహుప్రసిద్ధం. అదే మహాభారతంలోని ఒక గాథ!

గాంధారి, కుంతీదేవి కంటే ముందుగా ప్రసవించలేక పోవడంతో తన సంతానానికి రాజ్యాధికారయోగ్యత పొందలేకపోయామే! అనే చింతలో పొట్టమీద కొట్టుకొని రోదించగా, ఆ గర్భం విచ్ఛిన్నం అయింది. ఆ గర్భస్రావ పిండాన్ని తన యోగశక్తితో వ్యాసుడు, నూరు మృణ్మయ పాత్రలలో భద్రపరుస్తాడు. ఆ మృణ్మయ పాత్రల నుండి నూరుగురు జన్మిస్తారు. కౌరవజన్మ వృత్తాంతంగా ఈ గాథ బహు ప్రసిద్ధమైంది.

నేటి ఆధునిక భారతంలో సరోగసీకి సిద్ధమైన స్త్రీలు, వారి వివరాలతో ప్రధాన నగరాలలో ఎన్నో ఏజెన్సీలు వెలిశాయి. సరోగసీకి అవసరమైన సలహాలు, సూచనలతో సహా అన్ని వివరాలూ ఈ ఏజెన్సీలు అందిస్తాయి.

ఉదయాన్నే రంగయ్య ఊరి నుండి నీలాంబరి టీచర్‌ను తీసుకువచ్చాడు. వసుంధరకు పరిచయం చేశాడు. నీలాంబరి సభ్యతగా నమస్కరించింది. దగ్గరగా తీసుకొని అక్కున చేర్చుకుంది వసుంధర. తన బ్యాగు తీసుకొని లోనికి రమ్మనమంది. ఆమెను తన గదిలోకి తీసుకు వెళ్లి వసతి అక్కడే ఏర్పాటు చేసుకోమంది.

బ్రేక్‌ఫాస్ట్ అయ్యాక దాక్షాయిణికి నీలాంబరిని పరిచయం చేసింది. ఆమె వ్యక్తిగత వివరాలు అన్నీ అడిగి తెలుసుకుంది దాక్షాయిణి. తరువాత ఆమెను రెస్టు తీసుకోమని, వివరాలు రేపు మాట్లాడుదాం అని చెప్పుకొచ్చింది.

•••

హాస్పిటల్ సీనియర్ స్టాఫ్‌నర్స్ విజయమ్మ వచ్చి వెయిట్ చేస్తున్నది.

"ఏం విజయమ్మా, ఎట్లా ఉన్నావు" పరామర్శగా అడిగింది దాక్షాయిణి.

"మీ కోసమేనమ్మా వచ్చాను, కొంచెం మాట్లాడాలి"

"రా... కూర్చో.." అంది దాక్షాయిణి.

"కాదమ్మా, కొంచెం సీక్రెట్" అంది నెమ్మదిగా.

"సరే, పద నా రూమ్‌లోకి" అంటూ లోపలికి వచ్చి తలుపులు వేసింది దాక్షాయిణి.

"ఏమిటి చెప్పు?"

"హాస్పిటల్ సంగతులమ్మా, ఏమిటేమిటో మాట్లాడుతున్నారు డాక్టర్లు. అవి వినలేక మీ చెవుల్లో వేద్దామని వచ్చాను. అక్కడ మాట్లాడటానికి వీలు పడదు".

"ఏమైంది చెప్పు".

"రామచంద్రుడు గారు ధర్మప్రభువు. బీదా బిక్కి, జాలి, ధర్మం అన్నీ ఉన్నాయి. కొందరు డాక్టర్లు మరీ నీతిమాలిన పనులు చేస్తున్నారు. మొన్న మీరు మీటింగ్‌లో చెప్పిన దగ్గరనుంచి మీ మీద గాలి వార్తలు ప్రచారం చేస్తున్నారు".

"ఏమని?"

"అవి ఏమైనా వారి విషయంలో జాగ్రత్తమ్మా"

జరిగిన కథ

తల్లి కోరిక మేరకు అమెరికా నుండి తిరిగొచ్చి ఆసుపత్రి ప్రారంభిస్తాడు డాక్టర్ రామచంద్రుడు. ప్రియురాల్ని త్యాగం చేసి తల్లి చెప్పిన అమ్మాయినే పెళ్ళాడి అడ్జస్ట్ అయిపోతాడు. కాలేజీరోజులనాటి మధురానుభూతులింకా రామచంద్రుడు, దాక్షాయిణి అంతరంగాలను వెంటాడుతూనే ఉంటాయి. అతడి ఆసుపత్రిని, ఇంటిని సంస్కరించే బాధ్యతలు చేపడుతుంది దాక్షాయిణి. రామచంద్రుడు భార్య సీతకు కృత్రిమ పద్ధతిలో పిల్లలు కలిగేందుకు కూడా గట్టి ప్రయత్నాలు ప్రారంభిస్తుంది.

ఆ తరువాత....



నవ్యవీక్లి-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి పొందిన నవల

"అవి అన్నీ ముందుగా ఊహించాను. ఎంతగా చదువుకున్నా మనిషిలో మకిలితనం ఉంటుంది. సంస్కార హీనులు, డబ్బు, డబ్బు, డబ్బా" దీర్ఘంగా నిట్టూర్పుని వదిలింది దాక్షాయిణి.

"సంస్కరణలు అన్నవి ప్రవేశపెడితే వర్గాల మధ్య సంఘర్షణ తప్పదు. సిద్ధపడాల్సిందే. సంస్థ బాగుకోసం".

"ఏమోనమ్మా, పాడుబుద్ధులు, పాడు మనుషులు" అనుకుంటూ వెళ్లింది విజయమ్మ.

నీలాంబరిని తనతో హాస్పిటల్‌కు తీసుకువెళ్ళింది దాక్షాయిణి. తనకు కావలసిన సమాచారం తీసుకుని బ్లడ్ టెస్ట్, అల్ట్రాసౌండ్ టెస్ట్ చేయించింది. అప్పటికే ఎంబ్రియో సిద్ధం చేసుకునేందుకు అవసరమైన ప్రక్రియలు చకచకా పూర్తి చేసుకుంది. ఏర్పాట్లు చాలా గోప్యంగా జరిగాయి. ఈ ప్రక్రియ పట్ల రామచంద్రుడు ప్రత్యేకమైన ఆసక్తిగాని అనాసక్తిగాని చూపడం లేదు.

'అమ్మ మాట శిరసావహిస్తూ వారి సూచనలను పాటిస్తున్నాడు'.

●●●

"ఎడ్యుకేషన్ ఎంతవరకు సాగింది" నీలాంబరిని అడిగింది దాక్షాయిణి.

"గ్రాడ్యుయేషన్ అయ్యాక బి.ఎడ్ కూడా చేశాను".

"ఓ...వెల్... అయితే సూక్ష్మగ్రాహివి అన్నమాట."

మెచ్చుకోలుకు సిగ్గుపడింది నీలాంబరి.

"సో, ఈ ప్రాజెక్టు వినూత్నమైంది కాదు గానీ, మన కుటుంబాలలో కొత్త. మహానగరాలలో ఇప్పుడిప్పుడు ప్రసిద్ధ మవుతోంది".

"అవును మేడమ్".

"మనస్సు ప్రశాంతంగా ఉంచుకో! పీరియాడికల్ మెడికల్ చెకప్ చేస్తుంటాం. ఒక మాతృమూర్తి కోరికకు మనం సహకరిస్తున్నాం. సాకారం చేస్తున్నాం".

"నాకు కూడా థ్రిల్లింగ్‌గా ఉంది మేడమ్" అంది నీలాంబరి.

'ఎంబ్రియో'ను ప్రవేశపెట్టే ముహూర్తం ఖరారైంది. నీలాంబరి వెళ్లి సంప్రదాయంగా వసుంధర గార్కి నమస్కరించింది. నీలాంబరి శిరస్సు మీద అక్షతలు ఉంచి వసుంధర ఆశీర్వదించింది. సీతను పిలిచి నీలాంబరికి పట్టుచీర, పండ్లు, పూలు సీత చేతనే ఇప్పించింది. నీలాంబరి సీతకు పాద నమస్కారం చేసి వస్త్రాలు స్వీకరించింది.

అందరూ శ్రీమతిగారి ఫెర్టిలిటీ సెంటర్‌కు వెళ్ళారు. నీలాంబరిని ఎడ్మిట్ చేసుకుని హార్మోన్స్ చికిత్స ప్రారంభించారు. అప్పటికే సిద్ధం చేసుకున్న ఎంబ్రియోను ఆపరేషన్ థియేటర్‌లో నీలాంబరి గర్భాశయంలోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. ప్రత్యేకమైన గదిలో నీలాంబరిని ఉంచే ఏర్పాటు చేశారు. సీత పూలబొకేను నీలాంబరికి అందించింది.

●●●

గదిలో ప్రశాంత వాతావరణం. తన ఇంద్రియాలను నిగ్రహం చేసుకుని శూన్యమనస్కుడై కూర్చున్నాడు సుబ్రమణ్యం. గది అంతా చిమ్మ చీకటి. అంతా ఆసక్తిగా కూర్చున్నారు. సంశయ మనసుతో ఎవరూ ఉండరాదని సుబ్రమణ్యం అందరికీ చెప్పాడు.

గది అంతా ఏదో అయస్కాంత వశీకరణమై ఉన్నట్లుగా అందరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.

సుబ్రమణ్యం బిగ్గరగా ఆవులించాడు. మరలా మరలా అతని కళ్ళు ప్రకాశవంతంగా అంత చీకటిలోనూ విచ్చుకున్నాయి.

తన ఒంటిమీద రెండు చేతులు వేసినట్లు



బరువుగా అనిపించాయి వసుంధరకు.

"వసూ" "వసూ" చిన్నగా గుసగుస శబ్దం వసుంధర చెవులకు తాకింది.

"అదే స్వరం! అదే పిలుపు! ఆయనదే!" వసుంధర ఒళ్లు జలదరించింది.

"ఏమండీ!" మెల్లిగా బదులు పలికింది. ఒంటి మీద చేతులు వేసినట్టు ఫీలింగ్ అనిపించింది.

"ఎట్లా ఉన్నావు! మా ప్రపంచం నుండి గమనిస్తూనే ఉన్నాను".

"మా సంకల్పం నెరవేరుతుందా?" మానసికంగా తన భావాన్ని వ్యక్తం చేసింది.

"సక్సెస్ అవుతుంది. లక్ష్మీనరసింహం గారి సూచనలు పాటించు".

"మీరెక్కడ, ఎట్లా ఉన్నారు?"

"మా రాజ్యంలో, ఆత్మసంబంధమైన పారమార్థికమైన స్పిరిట్ వరల్డ్‌లో చాలా సుఖంగా, సంతోషంగా ఉన్నాను. ఆరవతలంలో (6 ప్లేన్) ఉన్నాను".

బిగ్గరగా ఆవలించాడు సుబ్రమణ్యం. పక్కకు ఒరిగి దిండుపై పడుకున్నాడు. లైటువేసి, ఆయనకు ఎవరో శీతలోపచారం చేస్తున్నారు. అతను చేతులతో సైగ చేసి అందరినీ బయటకు వెళ్లమన్నాడు. అందరూ లేచి బయటకు వెళ్లారు.

'వసూ' అనే పిలుపుతో ఆ క్షణంలోనే జీవించినట్లయింది. ఒక జీవన సత్యం, గాఢ సుషుప్తిలోంచి తనలోని స్త్రీత్వాన్ని సుతారంగా లేపిన మనఃసమాగమ క్షణం.

ఆమె ఆ పిలుపుకే పరవశించిపోయింది.

సదస్సు ఏర్పాటుచేసిన సుబ్రమణ్యం మీద ఒక్కసారిగా అలవిమాలిన అభిమానం పెల్లుబికింది. ఇదివరకటి వ్యతిరేక భావం పటాపంచలయింది.

హాస్పిటల్ నుంచి అప్పుడే ఇంటికి వచ్చిన సీతను వివరాలు అడిగి తెలుసుకుంది వసుంధర. నీలాంబరికి కంప్లీట్ బెడ్ రెస్ట్ అవసరమని, ఆమె హాస్పిటల్‌లోనే ఉండాలని, అక్కడ అన్ని ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని భరోసా ఇచ్చింది.

సియాన్స్ అనుభవాలను అడిగింది సీత.

తనకు చాలా నమ్మకం ఏర్పడిందని, సీత మామగారి పిలుపు వినిపించిందని, తమ కార్యక్రమం సక్సెస్ అవుతుందని చెప్పారని సంతోషంగా చెప్పింది వసుంధర.

"కాలం ఎంత విచిత్రంగా మారిపోతున్నది? కొద్దిరోజుల్లో ఎన్ని సంఘటనలు? ఎన్నిమార్పులు వస్తున్నాయి. ఆశ్చర్యంగా ఉంది గదండీ" అంది సీత.

"నిజమే సీతా! నాకే నమ్మబుద్ధి కావటం లేదు. ఎంతో స్తబ్దంగా జరుగుతున్న రోజుల్నుంచి సంచలనాత్మక విశేషాలు" అంది వసుంధర.

"నాకూ అదే అనిపిస్తుంది. చిత్రమైన మార్పు అందరిలో కనిపిస్తున్నది. ఆయన ఎందుకో స్తబ్ధుగా ఉండిపోతారనిపిస్తున్నది" అంది సీత.

ఇంతలో రవి, సుబ్రమణ్యం కలిసి వచ్చారు.

"రండి" అంటూ లోపలికి వెళ్లింది సీత.

"రా...నాయనా కూర్చో..."అంటూ సుబ్రమణ్యాన్ని తన పక్కగా వచ్చి కూర్చోమని చేతిని చూపింది వసుంధర.

"చాలా చిత్రమనిపించింది నిన్నటి కార్యక్రమం".

"అత్తా, అసలు నాకేమీ తెలీదు.."

"అదేమిటి, నీ నోటి నుంచే వచ్చినట్లున్నాయి, ఆ మాటలు పిలుపులు".

"నిజంగా అత్తా, అప్పటి నా పరిస్థితి ఏమిటంటే నా నుంచి, నా మనస్సు విడిపోయింది. అప్పుడు శరీరంలో నేను లేను. ఒక మాటలో చెప్పాలంటే బ్రెయిన్‌లెస్ బాడీ అన్నమాట. ఒక పూట పడుతుంది మరలా 'నేను' రికవర్ అవడానికి! అయినా చేసిన ప్రయోగం నీకు సంతోషం కలిగిస్తే, అదే చాలు" అంటూ నమస్కరించాడు.

భుజం మీద చేయివేసి దగ్గరగా జరుపుకుంది సుబ్రమణ్యాన్ని. వంగి ఆమెకు పాదనమస్కారం చేశాడు.

రామచంద్రుడు, రవి అన్నదమ్ములు. సరోగసీ, ఐవీఎఫ్ పద్ధతుల్లో వారిద్దరికీ సంతానప్రాప్తికోసం ఏర్పాట్లు చేసింది దాక్షాయిణి. సరోగసీ పద్ధతిలో నీలాంబరి ద్వారా రామచంద్రుడికి బిడ్డ కలిగే ఏర్పాటు విజయవంతమైంది. నీలాంబరి మనసు నిండా రామచంద్రుడి ఆలోచనలే! అతడి ధాతువును తన క్షేత్రంలో పోషించడం తప్పుకానప్పుడు అతన్ని కోరుకోవడంలో తప్పేంటి? అని ఆలోచించింది. నీలాంబరి ఏం చేయబోతోంది?

"అవునయ్యా, నిజంగా జరిగిందంటావా?" అంటూ మరలా ఆశ్చర్యంగా అడిగింది.

"అదేంటి అత్తా, ఇంతలోనే అట్లా అంటావు?"

"నిజంగా నమ్మబుద్ధి కాలేదంటే నమ్ము".

"సంభాషణ ఏమి జరిగిందో చెప్పండి".

"ఏమో, మొదటగా నన్ను ఆయన ఎప్పుడూ పిలిచే విధంగా పిలిచారు. మన కార్యక్రమం సక్సెస్ అవుతుందని అన్నారు. తన స్పిరిట్ వరల్డ్‌లో ఆరవ తలంలో ఉన్నానన్నారు".

"అంటే ఆయన దివ్యమైన ప్రదేశంలో చాలా సుఖంగా ఉన్నారన్నమాట. స్పిరిట్ వరల్డ్‌లో మొదటి రెండు చాలా క్లిష్టమైన ప్రదేశాలు. మూడు, నాలుగు మధ్యమ స్థాయి. అయిదు, ఆరుతలాలు స్వర్గ సుఖాలకు సామీప్య వాతావరణం. ఒకరికొకరు ప్రేమాభిమానాలతో తేలికైన శరీరాలతో ఉంటారు. మొత్తం ఏడు అంతస్తుల రాజ్యం. ఏడవ తలములో దివ్యమైన సూక్ష్మాంశతో ఉంటారు. ఈ స్థాయికి చేరినవారు పునర్జన్మ రహితంగా ఉంటారు.

ఈ విధంగా మీడియంగా ఉండేవారు మన మధ్య ఉన్నారా?

"లేకేం, నేను విద్య నేర్చుకున్న గురువులు,

ఆ హీరో పక్కన చందమామ?

కెరీర్ డౌన్ అవుతున్నప్పుడు సాధారణంగా చిన్న సినిమాల్లో చేయవలసి వస్తుంది. అది కాల మహిమ! ఈ మహిమకే టాలీవుడ్ చందమామ కాజల్ గురి కావలసి వచ్చేట్టు ఉంది అంటున్నారు సినీ జనాలు. కొత్త న్యూస్ ప్రకారం కాజల్ సందీప్ కిషన్‌తో ఓ సినిమా చేయబోతోంది. మామూలుగా అయితే కాజల్‌లాంటి స్టార్ హీరోయిన్ చిన్న హీరోతో చేయవలసి వస్తే కొద్దిగా సంశయిస్తారు. కానీ కాజల్ మాత్రం వెంటనే ఓకే చెప్పేసిందట! దానికి కారణం ఆ సినిమా దర్శకుడు కృష్ణవంశీ. తనకు మొదటి సక్సెస్ అందించిన ఆ దర్శకుడితోనే కాజల్ రెండవ సారి 'గోవిందుడు అందరివాడేలే' సినిమా చేసింది. ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. రెండుసార్లు తనకు విజయాన్ని అందించిన కృష్ణవంశీ మీద గౌరవంతో మూడవసారి హీరో సంగతి చూడకుండా ఓకే చెప్పేసిందట.

నిత్య మారిపోయిందట!

సూర్యుడు పడమర ఉదయించడం ఎంత అసాధ్యమో నిత్య గ్లామర్ పాత్రలు చేయడం అంతే అసాధ్యమని ఇప్పటి వరకూ చాలా మంది భావించారు. గ్లామర్ పాత్రలు చేయమని ఆమెను అడగడానికి దర్శకనిర్మాతలు కూడా కొద్దిగా జంకేవారు. అలాంటిది నిత్య ఒక్కసారిగా తన నిబంధనలకు నీళ్ళొదిలేసి, గ్లామర్ పాత్రలు చేయడానికి పచ్చజెండా ఊపింది. దాంతో అందరూ నిత్య ఇలా మారిపోయిందేమిటి? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్లామర్ పాత్రలు చేయడానికి ఓకే కానీ మరీ అభ్యంతరకరంగా కనిపించడానికి మాత్రం నో అంటోంది. కథలు నచ్చాలి అప్పుడే చేస్తానన్న మాటపై కూడా మాట్లాడడం లేదు. పెద్ద హీరోలు, పెద్ద బ్యానర్ అయితే చేసేందుకు రెడీ అంటోందట! మూడు పదుల వయస్సు దగ్గరపడుతుంటే కెరీర్ మీద బెంగ పట్టుకున్నట్టుంది. అందుకే నిత్య అలా మాట్లాడుతోందంటున్నారు సినీ జనాలు.

నాతో ప్రాక్టీసు చేయించిన వేలూరు అమ్మాళ్, మనకు దగ్గరలోనే ఉన్నారు" చాలా ఉత్సాహంగా చెప్పాడు.

"మనం రవి దంపతుల గురించి ఇక కార్యక్రమం మొదలెట్టాలి" అంది వసుంధర.

ఇంతలో కాఫీలు తెచ్చింది సీత.

"అవును మరి రమ్య దంపతుల సంగతేమిటి?" సీత ప్రశ్నించింది.

"అది డాక్టర్ల వ్యవహారం కదా, వారి ఇష్టం" అన్నాడు రవి.

"తక్షణ కర్తవ్యం" అన్నాడు తనదైన ధోరణిలో సుబ్రమణ్యం.

"కాఫీ తాగడం" రవి ముక్తాయింపు. అందరూ నవ్వుకున్నారు.

"ఏమిటీ, నవ్వుకుంటున్నారు" అంటూ వచ్చింది దాక్షాయిణి.

"తక్షణ కర్తవ్యం అని సుమ అంటే, కాఫీ తాగడం అని రవి అంటున్నాడు" విడమరచి చెప్పింది సీత.

"అవునమ్మా దాక్షాయిణీ! మరి రమ్య సంగతి?"

"ఈ వారంలో ప్రొసీడ్ అవుతాం. ప్రిలిమినరీ ప్రొసీజర్స్ ఉంటాయి కదా, అవి ఫాలో కావాలి. మై హూనా!" అంటూ కళ్లు ఎగరేసింది దాక్షాయిణి. అందరిలో ఒక విధమైన ఉత్సాహ వాతావరణం నిండిపోయింది.

●●●

ఎవరూలేని ఆ ఏకాంతంలో ఆ ఇద్దరూ ఒకరికొకరు ఎదురెదురుగా, రాత్రంతా ఆలోచిస్తూ రవితో మాట్లాడాలి అనుకున్న రమ్య మౌనంగానే ఉండిపోయింది.

అవన్నీ చూస్తూనే ఆలోచనలలో పడిపోయింది.

"ఏంది రమ్యా" అంటూ చేతులు చాచాడు.

వెళ్లి రవి గుండె మీద వాలిపోయింది.

ఆమె కళ్ల నుండి కన్నీరు జాలువారింది.

ఆమెను నెమ్మదిగా సోఫాలో పక్కన కూర్చోపెట్టుకొని టిష్యూబాక్స్ నుండి టిష్యూపేపరు తీసి తుడిచి, ఆమె తలపైకెత్తాడు.

"రవి నాకెందుకో దిగులుగా ఉంది. మన గురించి వీళ్లు పట్టించుకున్నట్లు లేదు. చాలా వేదనగా ఉంది".

"అదేమిటి అట్లా ఆలోచిస్తున్నావు" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"నిజం, నా ఆలోచనలు ఆ విధంగానే ఉన్నాయి".

"చాలా తప్పు, అందరూ మన గురించే ఆలోచిస్తున్నారు. ఇప్పుడే డిస్కషన్ అయింది. మనది ఐ.వి.ఎఫ్. ద్వారా జరుగుతుంది. అదే మెడికల్ డెసిషన్! రమ్యా తప్పుగా అర్థం చేసుకుంటున్నావు, నో ప్లీజ్" అంటూ దగ్గరకు తీసుకున్నాడు రవి.

"నాకు అర్థం కావటం లేదు".

"నో, నో... వదిన గారిది కొంచెం కాంప్లికేటెడ్. ఆ అరేంజ్‌మెంట్స్ అన్నీ పూర్తిఅయ్యాయి. ఇక రమ్య గారి వంతు వచ్చింది. బీ హేపీ" అన్నాడు రవి.

ఆమె అతని కౌగిలిలో ఒరిగిపోయింది.

●●●

"రేపు మంచిరోజు. నా పారాయణం ప్రారంభిస్తాను" అన్నాడు సుబ్రమణ్యం.

"ఏమైనా ప్రత్యేకమైన ఏర్పాట్లు.." అంటూ ఆగిపోయింది వసుంధర.

"ప్రతిరోజు పారాయణం తర్వాత ఒక కొబ్బరి కాయ, ఒక గ్లాసు పాలు చాలు" అన్నాడు సుబ్రమణ్యం.

●●●

టేబుల్‌లైట్ వెలుతురులో రామచంద్రుడు చదువుకుంటున్నాడు. వెళ్లి పక్కనే కూర్చుంది సీత.

మెదడు నిండా చిత్రవిచిత్ర ఆలోచనలు. మనస్సు మాత్రం కాసేపు కళ్లు మూసుకొమ్మంది. మాట్లాడకుండా మౌనంగానే ఉండిపోయింది.

చదివే వాడల్లా ఆపి పక్కకు చూసి, "ఏమైంది సీతా?"

"ఏం లేదు"

"మరి మౌనంగా ఉన్నావు, ఏదో ఆలోచిస్తున్నట్లున్నావు"

"మీరు చదువుకుంటున్నారు కదా? డిస్టర్బ్ చేయడమెందుకని".

"ఓ, అదా!"

"నీలాంబరి బాగా నచ్చింది"

రామచంద్రుడు ఏమీ మాట్లాడకపోవడంతో తనే మరలా, "నీలాంబరి నాకు బాగా నచ్చింది"

"మంచిదే, అయితే?" అన్నాడు.

నీలాంబరి మాటతీరు, స్నేహభావం అదీ తనకు నచ్చాయి. ప్రత్యేకంగా ఎందుకు మెచ్చుకుంటున్నదో తనకు అంతుబట్టలేదు.

"మీరేమిటి ఈ మధ్య చాలా డల్ అయ్యారు. ఎనీథింగ్ రాంగ్" అడిగింది సీత.

"తరచుగా కొంచెం అలసటగా ఉంటుంది. అంతే.."

ఆమె ఏదో చెప్పాలని అడగాలని నోటిదాకా వచ్చినా ఆ ప్రయత్నం విరమించుకుంది.

"నేను బాగా అలసిపోయాను. ఇక పడుకోవాలి. పొద్దుటే లేవాలి కదా" అన్నాడు రామచంద్రుడు.

"నేను కాసేపు ఇక్కడే పడుకుంటాలే, మీకు అభ్యంతరం లేకపోతే" అంది సీత.

ఆమెను దగ్గరకు తీసుకొని నుదుటిపై ముద్దు పెట్టాడు. సీత హత్తుకుంది అతన్ని.

కళ్లు మూసుకోగానే వారివారి మానసిక ప్రపంచంలోకి ఒదిగిపోయారు.

ఆమెకు ఆ సమయంలో ఏదైనా సరే, అడిగే ధైర్యం లేదు. మనసు కూడా లేదు.

●●●

తనను కళ్లతోనే తాకిన చూపుల స్పర్శను గుర్తు చేసుకుంటోంది నీలాంబరి. అప్పటిదాకా ఆయనను చూడనే లేదు. ఈ రోజు ఒంటరిగా వచ్చి పరామర్శించినప్పుడు అప్పటి దాకా ఉండి వెళ్లిన చూపుల జ్ఞాపకాల్ని మళ్లీ మళ్లీ గుర్తుకు తెచ్చుకొని పరవశించి పులకించిపోయింది నీలాంబరి.

రామచంద్రుడు అలా నీలాంబరిని దగ్గరకు లాక్కొని వదలడం విభ్రాంత విభ్రమానుభూతి. ఆ క్షణాన అతనిని ప్రతిఘటించాలని అన్పించలేదు. ఆ ఊహల్లోనే ఆమె అతని కౌగిలిలో బందీ అయిపోయింది.

రామచంద్రుడి మీద ఇష్టం రోజురోజుకీ పెరిగిపోయిందని నీలాంబరి గ్రహించింది. తన శరీరాన్ని అతను స్పర్శించాలని కోరుకుంటోందా? ప్రశ్నించుకుంది. ఔను, నిజమే! ఆయన ధాతువును మనసావాచాకర్మణా స్వీకరించి తన క్షేత్రంలో పోషణ చేస్తున్నప్పుడు, అది తప్పుకానప్పుడు నా శరీరం అతన్ని కోరుకోవటం మాత్రం తప్పెందుకు అవుతుంది? అంతరాత్మను సర్దిపుచ్చుకుంది నీలాంబరి.

సరోగసీ ప్రక్రియను అంగీకరించటం వలన శరీరం మలినం కానప్పుడు, మనసు అతనిని ఇష్టపడటం మలిన మెందుకవుతుంది? పైకి తను చెప్పినా చెప్పకపోయినా, ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నా శరీరం అంగీకరించింది కదా! శరీరంతో చేస్తే ఒప్పు, మనస్సుతో చేస్తే తప్పు అవుతాయా! అయితే రెండూ తప్పే! కాదంటే, రెండూ ఒప్పే! అనుకుంది నీలాంబరి.

తన మనస్సులో కదులుతున్న ఊహలను బట్టి ఆమె ఏం కోరుకుంటున్నదో తెలుస్తున్నట్లే ఉంది.

కానీ ఒప్పుకోబుద్ధి కావటం లేదు. కారణం ఏమిటో ఆ లాజిక్ ఏమిటో నీలాంబరికి అంతుబట్టలేదు.

తన మనస్సులో చెలరేగుతున్న ఊహల్ని

ఆనందిస్తూనే ఆలోచించసాగింది.

ఎవరినీ ఇబ్బందిపెట్టకుండా ఒక మంచి స్నేహంలాగా తన ప్రేమను ఉంచుకోవాలనుకున్నది.

తొలిచూపు నుంచి అంతర్లీనంగా ఉన్న ఇష్టం ఆ క్షణం వరకూ తనకసలు తెలియనే తెలియ దనుకుంది నీలాంబరి.

"ఈ రిలేషన్‌షిప్ ఎప్పటిదాకా! కాన్పు అయ్యేంతవరకూ! అంతే. తరువాత నా లైఫ్ ఏమ వుతుంది" తనను తాను ప్రశ్నించుకుంది. ఏదైనా రహస్యబంధం కొనసాగుతుందా? ఈ ఆలోచన రాగానే ఒక్కసారి ఆమె వెన్ను జలదరించింది. ఈ పరిస్థితులు ఇక్కడికి వచ్చేదాకా తానెంత మౌనంగా కళ్ళు మూసుకొని ఉండగలిగిందో ఆమెకు ఆ క్షణాన అర్థం కాలేదు. కానీ అపురూపంగా దొరికిన ఆ కుటుంబ సభ్యుల ప్రేమ, నిస్తేజంగా, నిరాసక్తంగా మారిన తన మనస్సుని కొత్త ఉత్సాహంతో ఓ కొత్త జీవశక్తితో సరికొత్త ఆశలు నింపిన ఈ అవ కాశం తన అంకిత భావాన్ని పెనవేసింది.

దాక్షాయిణి హాస్పిటల్ రెనోవేషన్ ప్రణాళిక

ఫలితాలు అందరికీ అర్థమవుతున్నాయి. తత్ఫలి తంగా గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, ల్యాబ్ ఇన్‌చార్జ్ ఒక్కొక్కరూ మానుకున్నారు. ఇక ఫార్మసీ మీద దృష్టి సారించింది దాక్షాయిణి. ఎక్కడ మొదలెట్టాలో తెలియని పరిస్థితి. కొందరు డాక్టర్లు ఈ కొత్తపద్ధతుల్లో ఇక ఇమడలేమని వెళ్ళిపోవడంతో, వారికీ, ఫార్మసీకీ గల సంబంధాలు ఒక్కొక్కటీ బయట పడ్డాయి. ఈ విషయాలు తెలిసి అవా క్కయ్యాడు రామచంద్రుడు.

'అన్నీ సంస్థ మంచికే జరుగుతున్నాయి' అని కామెంట్ చేశాడు.

గతంలో తనకు ప్రామిస్ చేసిన వైద్యబృందాన్ని దాక్షాయిణి చర్చలకు ఆహ్వానించింది. వచ్చినవారు సంస్థ నిబంధనలకు తమ అంగీకారం తెలుపుతూ అగ్రిమెంట్ చేసు కున్నారు. మిగతా సిబ్బందిలో కొత్త ఉత్సాహం మొదలయింది. శ్రియమ్ సంస్థ తరపున ఇతర ఇన్స్యూరెన్స్ కంపెనీలతో ఎం.ఓ.యు. కుదుర్చుకుంది. దాని వలన రోగులకు బిల్లుల భారం తగ్గి, తగిన విధంగా చెల్లింపులు ఉంటు న్నాయి.

ఇన్స్యూరెన్స్ ఉంది గదాని అనవసర పరీక్షలు లేకుండా, అవసరమైన మందులు మాత్రమే సూచిస్తూ ఉండటం వలన సంస్థ క్రమశిక్షణ అనతి కాలంలో అందరి అభిమానాన్ని చూరగొంది.

కొన్ని గ్రామాలను సెలక్ట్ చేసుకొని దత్తత స్వీకరించి, ఆ గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. ప్రజా బాహుళ్యానికి దగ్గ రయ్యేందుకు ఈ క్యాంపులు తోడ్పడటం అదనపు ఆకర్షణ.

రామచంద్రుని నాన్నగారి పేరిట ఒక ట్రస్టు ఏర్పడింది. మెడికల్ క్యాంపులకు కావలసిన మందులు వగైరా ఖర్చులు వంటి లావాదేవీలన్నీ ట్రస్ట్ ద్వారానే జరుగుతున్నాయి.

క్యాంపు రోజు ఏదో ఒక రోగానికి సంబంధిం చిన పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ, అవసర మైన మందులను ఉచితంగా, ఒక నెలకు సరి పడా ఇవ్వటం, ప్రసిద్ధ వైద్యనిపుణులు కూడా క్యాంపుకు రావటం అదనపు ఆకర్షణగా మారింది. కొద్దికాలంలోనే వీళ్ళు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులకు మంచి పేరు వచ్చింది.

తరువాత క్యాంపు ఏ రోజు ఏర్పాటు చేస్తారో, ఏ వ్యాధికి పరీక్షలు నిర్వహిస్తారో కూడా ప్రెజెంట్ క్యాంపులోనే వెల్లడించడం, హాజరయ్యే వైద్య బృందం పేర్లు ప్రకటించడం జరుగుతోంది.

వివిధ మందుల కంపెనీలు తమ సహాయంగా మందులను ఉచితంగా అందించడం జరుగుతున్నది.

ఔత్సాహిక సంస్థలు, ఉదారవంతులు క్యాంపు లకు తోడ్పడేందుకు తమవంతు సహాయాన్ని సమకూర్చడం ఊపందుకుంది.

మెడికల్ క్యాంపు నిర్వహణ చాలామంది ప్రశంసలు అందుకుంది.

క్యాంపులో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది సహాయం పొందిన రోగులు తృప్తి చెందారు.

●●●

అప్పటికే ఎగ్‌ఫ్రీజింగ్ కార్యక్రమం పూర్తి అయింది. ఐవీఎఫ్ (ఇన్ విట్రియో ఫెర్టిలిటీ) పద్ధతి ద్వారా రవి నుండి సేకరించిన బీజాన్ని అను సంధానం చేసి కార్యక్రమం పూర్తి చేశారు.

ఈ కార్యక్రమం అంతా శ్రియమ్ హాస్పిటల్ లోనే శ్రీమతి గారి పర్యవేక్షణలోనే జరిగింది. రెనో వేషన్ కార్యక్రమంలో భాగంగా ఐ.వి.ఎఫ్. ఫెసి లిటీ ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు.

ప్రొసీజరు టైమ్‌లో డా. శ్రీమతి వచ్చి చేసి వెళ్తున్నది. కొత్త బృందం వచ్చాక, పనిచేసే విధా నంలో సమూలమైన మార్పులు కనిపించాయి. రిసెప్షను, డాక్టర్ల అపాయింట్‌మెంట్, డాక్టర్ల గదుల నిర్వహణ తదితర విషయాలపై అంకితభావం ఉన్న సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ ఆకర్షణీయంగా ఉంది. దాక్షాయిణి మౌనంగా గమనిస్తూ ఉన్నది. ఆమె దృష్టి అంతా, పారలాజికల్ లేబరేటరీ, ఫార్మసీ మీద కేంద్రీకృతమైంది. వైద్యుల మీద ఎటువంటి ఒత్తిడి, కండీషన్స్ ఉంచలేదు. చాలా రిలాక్స్‌డ్‌గా, టెన్షన్ ఫ్రీమూడ్‌లో రోగుల పరీక్షా విధానం సాగుతోంది.

రమ్యను చూసుకోవడానికి రమ్య తరపు వాళ్ళు, వసుంధర హాస్పిటల్‌లోనే ఉన్నారు. మూడు రోజులు ఉన్నాక, అవసరమైన సూచనలు ఇచ్చి డిశ్చార్జ్ చేశారు.

●●●

తెలియని ఆందోళన మొదలయింది రామ చంద్రుడిలో. నీలాంబరి కళ్లలో కనిపించిన మెరుపు ఆయనను కలవర పెట్టింది. తెలియని ఆకర్షణ, ఎందుకిలా జరిగింది? అంతుబట్టలేదు. కొన్ని ఫీలింగ్స్ అర్థమయ్యేవి కావు. అవి అనుభవంతోనే అర్థమవు తాయి. తెలుసుకోవాలని అనిపించలేదు. ఏదో ఒక మధుర భావనగా అనిపించింది. కాని అతని వివేకం హెచ్చరిస్తోంది.

ఈ సంఘటన, నీలాంబరితో ఈ విధంగా పరిచయం జీవన ప్రయాణంలో ఒక మధురస్మృతిలా మిగిలిపోతాయి. ఇంతలో బాధ్యతలన్నీ తనమీద వేసుకుని అందరినీ కలుపుకుపోతూ, హాస్పిటల్ సక్సెస్‌కి కారణమైన దాక్షాయిణి కళ్ళ ముందు కద లాడింది.

మనం అనుకునే నీతులూ ధర్మాలు అన్నీ ఒక గమ్య స్థానానికి చేరే మార్గాలు మాత్రమే కదా, కానీ దాక్షాయిణిలో ఓ సృజనశక్తి నిగూఢమై ఉంటుంది. దానిని నిరంతరం సృజించుకుంటూ ఆ సృజనకు, అంతకు ముందటి నీతిధర్మాలు అన్వయించుకుంటూ కొనసాగిపోతున్నది. ఒక్కొ క్కప్పుడు అవే అడ్డంకిగా తయారవుతుంటాయి. కాలానుగుణంగా మార్చుకోగలగాలి. ఆ శక్తి, నైపుణ్యం దాక్షాయిణిలో ఉన్నాయని రామచంద్రుడి భావన.

సంస్థ పురోగమనాన్ని కోరుకుంటూ అంతకు ముందు తనకు ఊతంగా ఉన్న వ్యక్తుల జీవనా ధారం దెబ్బతినకుండా జాగ్రత్త వహించాలని రామచంద్రుడు జాగరూకం చేశాడు.

దాక్షాయిణి ఎప్పటికప్పుడు రాబోయే దశల రూపకల్పనకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తోంది.

(ఇంకావుంది)

వంటలు

హనీ సలాడ్

కావలసిన పదార్థాలు:

సపోటా ముక్కలు - 50 గ్రా, మామిడి ముక్కలు - 50 గ్రా, పైనాపిల్ ముక్కలు - 50 గ్రా, అరటి ముక్కలు - 50 గ్రా, ఖర్జూరం - 50 గ్రా, మిరియాల పొడి - 2 టీ స్పూన్లు, తేనె - సరిపడినంత

తయారీ విధానం:

పండ్ల ముక్కలన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకుని, మిరియాల పొడి చల్లి, బాగా కలుపుకోవాలి. తరువాత తేనె కలుపుకుని పొడిగా ఉన్న వేరొక గిన్నెలోకి తీసుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. వచ్చిన అతిథులకు చల్లచల్లగా అప్పుడే ఫ్రిజ్‌లో నుంచి తీసిపెడితే హనీ సలాడ్ టేస్టే వేరు!

జింజర్ - క్యారెట్ సూప్

కావలసిన పదార్థాలు:

మీడియం సైజు ఉల్లిపాయ - ఒకటి, రెండు అంగుళాల అల్లం ముక్క, వెల్లుల్లి రెబ్బ - 1, క్యారెట్‌లు - పెద్దవి 3, కూరగాయలు ఉడకబెట్టిన నీళ్ళు - 6 కప్పులు, నిమ్మకాయ - ఒకటి, పెరుగు - ఒక కప్పు, ఉప్పు - తగినంత, మిరియాలపొడి - చిటికెడు, ఆలివ్ నూనె - 2 టేబుల్ స్పూన్లు

తయారీ విధానం:

మందపాటి గిన్నె స్టవ్ మీద ఉంచి, కొద్దిగా నూనె వేసి వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలు వేయాలి. అవి కొంచెం మెత్తబడ్డాక తరిగిన అల్లం, వెల్లుల్లి ముక్కల్ని కూడ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. తరువాత తరిగిన క్యారెట్ ముక్కలు కూడా వేసి కలిపి, కూరగాయలను ఉడికించిన నీళ్ళు పోయాలి. క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు దాదాపు 25 నిమిషాల సేపు ఉడికించాక, గిన్నె దింపి మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఇదంతా స్టవ్‌ని తక్కువ మంట మీదే పెట్టుకుని చేయాలి. మిశ్రమం చల్లారిన తరువాత మిక్సీ జార్‌లో వేసుకుని గ్రైండ్ చేసుకోవాలి. తరువాత ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం రెండు గంటల పాటు ఉంచాలి. సర్వ్ చేసేముందు పెరుగు, నిమ్మరసం కలుపుకుని, ఉప్పు, మిరియాలపొడి పైన చల్లుకుంటే చల్లచల్లని జింజర్, క్యారెట్ సూప్ రెడీ! ఇది ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్నివ్వడమే కాక శక్తినిస్తుంది.

పెరుగు కబాబ్స్

కావలసిన పదార్థాలు:

పెరుగు - కేజీ, అల్లం వెల్లుల్లి ముద్ద - ఒక చెంచా, పచ్చిమిర్చి - నాలుగు, గరంమసాలా - పావు చెంచా, జీడిపప్పులు - నాలుగు, కొత్తిమీర - కొద్దిగా, మొక్కజొన్న పిండి- మూడు చెంచాలు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - కప్పు

తయారీ:

పెరుగులో నీళ్ళు వంపి, వస్త్రంలో తీసుకుని గట్టిగా కట్టి పైన బరువు పెట్టాలి. కొద్దిసేపటికి మరో గిన్నెలోకి తీసుకొని అందులో అల్లం వెల్లుల్లి, పచ్చిమిర్చి తరుగు, కారం, జీడిపప్పు, ఉప్పు, మొక్కజొన్న పిండి, కొత్తిమీర తరుగు వేసి బాగా కలియతిప్పాలి. గట్టిగా ఉన్న పెరుగు మిశ్రమాన్ని చేత్తో తీసుకుని బిళ్ళలుగా చేసి పెనం మీద నూనెతో కాల్చుకోవాలి. బంగారువర్ణంలోకి వచ్చాక దించేస్తే పెరుగు కబాబ్స్ సిద్ధమైనట్లే!

లేయర్డ్ బనానా పుడ్డింగ్

కావలసిన పదార్థాలు: మైదా - అరకప్పు, బ్రౌన్ షుగర్ - రెండున్నర కప్పులు, పాలు - రెండు కప్పులు, గుడ్లు - రెండు, వెన్న - రెండు టేబుల్ స్పూన్లు, వెనిల్లా ఎసెన్స్ - చెంచా, గిలక్కొట్టిన క్రీం - కప్పు, అరటిపండ్లు - ఆరు (చక్రాల్లా తరగాలి), డ్రైఫ్రూట్స్ పలుకులు - కొన్ని

తయారీ: వెడల్పాటి పాన్‌లో మైదా, బ్రౌన్ షుగర్ వేసి కలిపి పొయ్యి మీద పెట్టాలి. తరువాత అందులో పాలు పోయాలి. మిశ్రమం చిక్కగా అయ్యేవరకు కలిపి తరువాత దించేయాలి. ఇందులోంచి కొద్దిగా మిశ్రమం తీసుకుని గుడ్లసొనలో కలపాలి. దీన్ని మళ్ళీ మిగిలిన మిశ్రమంలో వేసి బాగా కలపాలి. రెండు

నిమిషాల తరువాత వెన్న, వెనిల్లా ఎసెన్స్ కూడా వేసి మరోసారి కలిపి చల్లారనివ్వాలి. ఇప్పుడు వెడల్పాటి గ్లాసు లేదా గిన్నెలో రెండు అంగుళాల్లో ఈ మిశ్రమాన్ని సర్దాలి. దానిపై కొద్దిగా క్రీం, తరువాత కొన్ని అరటి పండ్లు ముక్కలు వేయాలి. దానిపై మిగిలిన మిశ్రమాన్ని మరి కొంచెం పరిచి, తరు వాత క్రీం మళ్ళీ అరటి పండు ముక్కలు పరవాలి.

ఇలా మిశ్రమం, క్రీం, అరటి పండు ముక్కలు మూడు వరుసల్లో పరవాలి. పైన కొన్ని డ్రైఫ్రూట్స్ పలుకులు అలంకరించి ఫ్రిజ్‌లో ఉంచాలి. గంట తరువాత చల్లచల్లగా తీసి సర్వ్ చేయాలి. అంతే!

వర్కింగ్ ఎట్మాస్ఫియరే గీటురాయి

“పరిసరాలు మనిషిని ఉన్నతుడిగా తీర్చిదిద్దుతాయి. వివేకవంతుణ్ణి చేస్తాయి. విలువలు గల జీవితాన్నిస్తాయి. అపజయాలకి అడ్డుకట్టవేసి, విజయానికి రహదార్లు వేస్తాయి”

-జార్జి బెర్నార్డ్ షా

మన గుణగణాలు, ప్రవర్తన, మనం తినే ఆహారం, స్నేహాలు, చదివే పుస్తకాలు, మనం సంచరించే ‘పరిసరాలు’ ఇవన్నీ ఎదుటి వారితో ఏ సమయంలో ఎలా ప్రవర్తించాలో నేర్పుతాయి. అద్భుత ఫలితాలకు తోడ్పడతాయి.

ఒక అడవిలో చెట్టుమీద ఒకే తల్లికి పుట్టిన రెండు చిలుక పిల్లల్ని బోయవాడు వలపన్ని పట్టుకున్నాడు. వీటిలో ఒకటి సాధువుకి, మరోటి దొంగకి అమ్మాడు. సాధువు తన చిలకకి ‘రాముడు’ అని పేరు పెడితే, దొంగ ‘దుర్ముఖుడు’ అని పేరు పెట్టాడు. సాత్వికాహారం తింటూ, మధుర మైన మాటలతో మంచి సంస్కారం నేర్చుకుంది రాముడు. ఇంటికి అతిథులొస్తే “నమస్కారం! లోపలికి రండి!” అని గౌరవించేది. హింసా పూరిత కార్యాల్ని చూసిన దుర్ముఖుడు దుష్ట సంస్కారం అలవర్చుకున్నాడు. ఇంటికి ఎవరు వచ్చినా “దొంగ! దొంగ” అని అరిచేది. కొంతకాలానికి ఆ రెండూ స్వేచ్ఛగా ఎగిరిపోయాయి. మామిడిచెట్టు మీద రాముడు, మర్రిచెట్టుమీద దుర్ముఖుడు నివసించ సాగాయి. ఒకరోజు ఓ బ్రాహ్మణుడు మర్రిచెట్టు కింద విశ్రాంతి తీసుకోసాగాడు. “ఎవడో దొంగొ చ్చాడు. వాడి శరీరాన్ని పొడిచి హింసిద్దాంరండి!” అని దుర్ముఖుడు అరవడంతో బ్రాహ్మణుడు భయ పడి మామిడి చెట్టు కింద తలదాచుకున్నాడు.

బ్రాహ్మణుడి రాక గమనించిన రాముడు, ఇతర పక్షులతో “ఎవరో అతిథి, ఆకలితో ఉన్నట్టు న్నాడు. స్వాగతం పలికి, పండ్లు ఇచ్చి ఆకలి తీరుద్దాం రండి!” అంది. మిగిలిన పక్షులు మామిడి పళ్ళను ముక్కులతో తెంపాయి. రాముడు చిలక కిందికిదిగి ఆ విప్రునికి నమస్కరించి అతిథి మర్యాదలు చేసింది.

పై కథలో చిలుకలు రెండూ ఒకే తల్లికి పుట్టినా, వాటి ప్రవర్తనలో పరిసరాల ప్రభావం ప్రస్ఫుటంగా గోచరించింది.

బాల్యంలో మంచివారి స్నేహం, సత్ప్రవర్తన అలవర్చుకున్నవారే పెద్దయ్యాక కూడా వాటిని కొనసాగిస్తారు. తమ ఎదుగుదలకి కావాల్సిన పరిసరాలు సృష్టించుకుని విజయాన్ని కైవసం చేసుకుంటారు.

“ప్రేమ ఉన్నచోటే జీవితం ఉంటుంది. జీవితం బాగున్నచోట పరిసరాలు ఆహ్లాదంగా ఉంటాయి. పరిసరాలు బాగున్నచోట ‘విజయాలు’ చీకట్లో కూడా నక్షత్రాల్లా మెరుస్తాయి”.

-జార్జి ఇలియెట్

పని ప్రదేశంలో పరిసరాలు ఆహ్లాదంగా ఉండాలి. అది యాజమాన్యం బాధ్యత.

యజమాని

యజమాని అంటే, గంభీరత్వం, కింది వారిని దూరంగా ఉంచే నైజం, శ్రమని దోపిడీ చేసే తత్వం... లాంటివి గుర్తొస్తాయి. కానీ ఇవన్నీ సినిమాల్లో చూపించే యజమాని లక్షణాలు. నిజ జీవితంలో యజమానులు అలా ఉండరు. కోట్ల రూపాయలు పెట్టుబడితో వేలకోట్లు టర్నోవర్ చేసేదీ మన లాంటి మనుషులే. తేడా వాళ్ళ ప్రవర్తనలోనే ఉంటుంది. బాస్ అంటే అంతిమ నిర్ణయాలు తీసుకునేవాడు. అన్ని రంగాల్లోనూ బాస్‌లుంటారు. కష్టసుఖాలు తెలియని, పైశాచికానందం పొందే వాళ్ళలా ఉండకూడదు. పదిమందికి ఉపాధి కల్పించేలా ఉండాలి. కింది సిబ్బందిని ఆదరణతో చూస్తూ తనకు కావల్సిన పనిని ప్రేమతో రాబట్టుకోగల్గాలి. కింది ఉద్యోగులు సవ్యంగా పని చెయ్యడానికి అనుకూల వాతావరణం, పరిసరాలు సమకూర్చాలి. యజమాని ప్రవర్తన ఉద్యోగులకు మనోధైర్యం కలిగించినప్పుడు ఎంతకష్టమైన పనైనా చిటికెలో సానుకూలమౌతుంది.

పరిసరాలు

భిన్న ఆలోచనాశక్తి, భిన్న వ్యవహారశైలి యజ మాని సొంతం చేసుకోవాలి. తనకంటూ ప్రత్యేక శైలి, డిగ్నిటీతో ఆహ్లాదకరమైన పరిసరాలు కల్పిస్తూ ‘విజయ’ శిఖరం మీద కూచునే వాడే యజమాని. అయితే ఇందులో ప్రముఖ పాత్ర మాత్రం పరిస రాలదే. పరిసరాల్ని తమకు అనుకూలంగా మల చుకున్న యజమానే శిఖరాగ్రం చేరగలడు.

టాటా, బిర్లా, విప్రో వంటి దిగ్గజ సంస్థల్లో పని చెయ్యడానికి యువత ఉత్సాహం చూపించ డానికి కారణం వర్కింగ్ ఎట్మాస్ఫియర్. ఉద్యో గుల్లో ఉత్సాహం కల్గించే ఎన్నో అంశాలు పరిస రాల్లో కన్పిస్తుండటమే. అందుకే ప్రభుత్వాఫీసుల్లో గంటలో చేసే పని ప్రైవేటు కంపెనీలు పది సెక న్లలో చేసేస్తున్నాయి. ‘చేస్తే ఇలాంటి కంపెనీలో పని చెయ్యాలి” అనేట్టు పరిసరాల్ని క్రియేట్ చెయ్యడానికి కంపెనీలు పోటీ పడుతున్నాయి.

విజయ విలాసం

స్టెప్స్ టు సక్సెస్ 19

-ఎం. వెంకటేశ్వరరావు, సెల్: 90307 07037

ఫుడ్ కోర్టులు, జిమ్ సెంటర్లు, గేమ్‌జోన్స్, ఆఫ్ సైట్ టూర్లు, స్విమ్మింగ్ పూల్స్, క్లబ్‌హౌజ్, కౌన్సె లింగ్స్ వంటివే కాకుండా అందమైన భవనాలు, పరిశుభ్రత, పచ్చని లాన్లు వంటివన్నీ ఉద్యోగి విశ్రాంతిగా పని చెయ్యడానికి దోహదపడుతున్నాయి.

"పరిసరాలు మనిషి ప్రతిభని వెలికి తీయ గలవు, పతనానికి పునాదీ వెయ్య గలవు"

-ఎమర్సన్

ప్రతి ఒక్కరిలోని స్పార్క్‌ని వెలికితెచ్చే పరిస రాలు కల్పించటమే బాస్ పని" అంటాడు వ్యాపార దిగ్గజం సునీల్ మిట్టల్.

స్వేచ్ఛనివ్వాలి

నువ్వు ఏ పనిచేసినా మూస పనిలా ఉండ కూడదు. మూసలో కొట్టుకు పోవడంలోనే సగం వైఫల్యం ఉంది.

సినిమావాళ్ళు కథ చెప్పమని రచయితల్ని పిలుస్తారు. మొదలెట్టడానికి ముందే..ఫలానా సినిమా లాంటి కథ చెప్పండి అని పరిసరాల్లో తను టెన్షన్ క్రియేట్ చేస్తారు. దీనివల్ల రచయిత అద్భుతంగా తయారు చేసుకున్న కథ చెప్పడానికి ముందే స్వేచ్ఛ కోల్పోతాడు. ఎంతమంచి సీను చెప్పినా ఇది ఫలానా సినిమాలోనిదే అంటూ కథని ఖూనీచేసి రచయితని తరిమేసి మూస సినిమాలు తీస్తూ చతికిల పడుతుంటారు.

ఆలోచనల్ని మలుచుకో

- ఎదుటివారి ప్రతిభని ప్రశంసిస్తున్నామంటే విజయానికి దగ్గరవుతున్నట్టే.
- పరిసరాలు ప్రతిభను ప్రోత్సహిస్తే, ప్రశంస విజయాన్నిస్తుంది.
- పరిసరాలకు అనుకూలంగా ఆలోచనల్ని మలచుకున్నప్పుడే విజయం వరిస్తుంది.
- ఎదుటివారు చెప్పేది వినగల్గడమే అను కూల వాతావరణం.
- కలిసికట్టుగా సిబ్బందితో కలిసి పని చెయ్యగల్గినవాడే యజమాని. అప్పుడే పని వాళ్ళలో 'మన' అనే నైజం అలవడు తుంది.
- కింది ఉద్యోగి సలహా తీసిపారెయ్యకండి. ఒక చిన్న చర్య గొప్ప మార్పుకి నాంది.
- కోపం, విసుగు, విమర్శ అడ్డుగోడల్ని ఇట్టే కట్టేస్తాయి. చిరునవ్వు, ప్రశంస, వినేగుణం పరిసరాల్ని ప్రక్షాళన చేస్తాయి.
- నిజాయితీ లేని ప్రశంస ఎడారిలో ఎండ మావి.

ఆలోచనల్లో స్వేచ్ఛ ఉండాలి. అంటే 'అనాటమీ ఆఫ్ థాట్స్' ఉన్న వాళ్ళదే అంతిమ విజయం. స్వేచ్ఛ ఉన్నంత మాత్రాన విజయం వరించదు. స్వేచ్ఛాపూరిత ఆలోచనల్ని ఆచరణలో పెట్టడానికి తగిన పరిసరాలుండాలి.

హేట్సాఫ్

ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆందోళన ఆయన చెంతకిరాదు. అవరోధాల్ని తొలగించుకోవడంలో ఆయన మెదడెప్పుడూ చురుగ్గా పని చేస్తుంది. 36 దేశాల్లో విభిన్న వ్యాపారాలు చేస్తున్నా 'అధి పతిని' అనే అహం ఆయన మొహం ప్రదర్శించ దేనాడు.

'దీర్ఘకాలిక వ్యాపార విధానాలకు నిరంతర సవాలు విసరాలి నాయకుడు. ఆ సవాలు సక్సెస్ కావాలంటే, కింది వారి సహకారం ఉండాలి. సహకారం కావాలంటే, అందుకు తగిన పరిస రాల్ని కల్పించడంలో నాయకుడు నైపుణ్యం చూపించాలి' అంటాడు బిర్లా వ్యాపార దిగ్గజం "కుమార మంగళం బిర్లా".

అందరి ఉద్యోగుల్లాగే ఆఫీసుకి సమయానికి వస్తాడు. ఆఫీసు పని అయిన తర్వాత కూడా తన పని తను చూసుకుంటాడు. పనిలో ఇత రుల్ని ఇబ్బంది పెట్టడు.

ఇండియాలో సి.ఎ., లండన్‌లో ఎం.బి.ఎ చదివిన బిర్లా 1995లో బిర్లా గ్రూపు పగ్గాలు చేపట్టి రెండు దశాబ్దాల్లో వ్యాపారాన్ని రెండు బిలియన్ల నుండి 41 బిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాడు.

కింది వారిని గౌరవించడం, వారి అభిప్రాయా లకి విలువ ఇవ్వటం, పరిసరాల్ని ప్రశాంతంగా ఉంచటం బిర్లా గుణం.

ఇతరుల్ని చిరునవ్వుతో ప్రశ్నిస్తూ సమా ధానాలు రాబడతాడు. చెప్పేందుకు భయపడే ఉద్యోగులు. తమ ఆలోచనల్ని కాగితం మీద రాసిచ్చే వెసులుబాటు కల్పిస్తాడు. బాగున్న వాటిని వెంటనే ప్రోత్సహిస్తాడు.

సింప్లిసిటీ కోరుకునే కుమారమంగళం అంటే అందరికీ ఇష్టుడు. కష్టకాలంలో ఉద్యో గులంతా తనకు అండగా నిలబడటమే తన విజయంగా వర్ణిస్తాడు. క్యూలో నిలబడటం, తన పని తానే చేసుకోవడం, ఉద్యోగుల్లో ప్రతిభ వెలికి రావడానికి పరిసరాలే ప్రధానమని నమ్మ డంలో ఎప్పుడూ ముందే ఉంటాడు కుమార మంగళం. అందుకే బిర్లా గ్రూపు వైపు వైఫ ల్యాలు చూడటానికే భయపడతాయి.

-హేట్సాఫ్.

తమ కింద పనిచేసే ఉద్యోగులకు వనరులు, పరిసరాలు కల్పించి, ఇక 'బాస్' తన పనైపోయిం దనుకుని ఎ.సి. చాంబర్‌లో కూచుంటే చాలదు.

స్థాయి పేరుతో బాస్ తన కింది ఉద్యోగుల్ని నిర్లక్ష్యం చేస్తే ఆశించిన ఫలితాలు క్షణాల్లో తారు మారయ్యే ప్రమాదం ఉంది. ఏ స్థాయి ఉద్యోగితో నైనా యజమాని మాట్లాడే చొరవ చూపించాలి. వాళ్ళకి స్వేచ్ఛ నివ్వాలి.

ఏ స్థాయి ఉద్యోగైనా బాస్‌తో పోట్లాడే స్వేచ్ఛ, ఆ పోట్లాటలో గెల్చిన వారిని మనసారా అభినం దించే విశాల హృదయం సునీల్ మిట్టల్‌ది. మంచి ప్రతిభతో, ఫలితాలు అందించే కంపెనీ ఉద్యోగుల్ని గుర్తించి ఆ ప్రతిభను వెలుగులోకి తేవడం మిట్టల్‌లోని మరో సుగుణం.

అదేవిధంగా, ప్రతి ఉద్యోగి ఓ సలహాదారుడే అంటాడు గౌతమ్ అదానీ. మార్పులు, కొత్త ఆలో చన అందించినవారిని గుర్తు పెట్టుకుని అభి నందించటం గౌతమ్ అలవాటు.

పరిసరాలంటే

పరిసరాలు అంటే ఆకాశ హర్మ్యాలు, పచ్చని లాన్లు, టైట్ సెక్యూరిటీ, దేశ విదేశీ వంటకాలు, వ్యక్తిత్వ కౌన్సెలింగులూ కాదు. ఇవన్నీ ఒక భాగం మాత్రమే. ప్రతిభని గుర్తించి అందించే 'చిరు ప్రశంస' వీటన్నింటినీ మించినది.

- ఇంట్లో చక్కని పరిసరాల్ని మనమే సృష్టించు కోవాలి. ఇంట్లో భార్య 'చిన్న ప్రశంస' ఆశి స్తుంది. తమ క్రియేటివిటీని మొదట తల్లి దండ్రులే గుర్తించాలనుకుంటారు పిల్లలు. వారు చెప్పేది వినకుండా అశ్రద్ధ చేస్తే ఆణి ముత్యాలు అదృశ్యమైపోతారు.
- ఇంటి పరిసరాలు బాగుంటేనే చిరుద్యోగైనా, బాస్ అయినా ప్రశాంతంగా పని చేసుకో గల్గుతాడు. ఇంటి కోపాన్ని ఆఫీస్‌కి, ఆఫీసులో అసహనాన్ని ఇంటికి మోసుకెళ్తే ఫలితాలు తారుమారై, మానవ సంబంధాలు మృగ్యమై పోతాయి.
- చిరునవ్వు, కరచాలనం, 'బావుంది ', 'వెరీ గుడ్ యుకెన్ ట్రై లిటిల్ బెటర్, అవసరమైతే చిన్న హగ్, వంటివి కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెంచే బూస్టర్స్. ఉద్యోగిని నలుగురిలో తిట్టి అవమా నించకుండా, చాంబర్‌కి పిలిచి అర్థమయ్యేలా వివరిస్తే మళ్ళీ ఆ తప్పు చెయ్యడు.
- కింది ఉద్యోగుల మనసుల్లో 'ఇది మనది' అనే భావన బీజాలు నాటగల్గిన యజమానికి ఇంటా బయటా విజయమే.

•••

"మనిషిని, అతనిలోని సృజనని గౌరవిస్తే ఎన్ని అద్భుతాలైనా చేస్తాడు. అనుకూల పరిసరాలు, వెన్నుతట్టే ప్రోత్సాహం, 'చిరుప్రశంస...' వంటి పరిసరాలుంటే విజయం వెంటే వస్తుంది".

-లాంగ్‌మెన్

(ఇంకావుంది)

సూపర్ టీచర్ సిండ్రోమ్

-రోహిణీ వంజారి

సమయం ఉదయం తొమ్మిది గంటలు. అది హైదరాబాద్ యూసఫ్‌గూడలోని ఓ ప్రైవేటు స్కూల్. ప్రార్థనా సమయం కావడంతో పిల్లలందరు వరుసగా బారులు తీరి నిలబడి ఉన్నారు. ఇక ప్రార్థన మొదలవుతోందనగా స్కూల్‌లోకి ప్రవేశించింది రాగిణి టీచర్.

రాగిణి టీచర్ ఆ స్కూల్‌లో చేరి వారం రోజులే అయింది. అంతకుముందు చిన్న టౌన్‌లోని స్కూల్లో పనిచేసింది. హైదరాబాద్ ఆమెకు కొత్త. మొదటి వారం రోజులూ పిల్లలకు పాఠాలు చెప్పడం, బోర్డు మీద ప్రశ్నలు, జవాబులు రాసి పిల్లల చేత నోట్సులలో రాయించడం, వాటిని దిద్దటం, వారాంతపు పరీక్షల కోసం పిల్లలను ప్రిపేర్ చేయించడం వంటి వాటిలో మునిగిపోయి పక్క టీచర్లను పెద్దగా పట్టించుకోలేదు రాగిణి. దాంతో 'ఆ టీచర్‌కి గర్వం, ఎవరితోనూ కలవదు' అంటూ మిగతా టీచర్లు కొందరు చాటుగా గుసగుసలాడుకోసాగారు. ఇక ఇలా కాదు అనుకుని స్టాఫ్‌రూమ్‌లో కూర్చోసాగింది. అక్కడ తనతో పాటు ఆరో తరగతికి పాఠాలు చెప్పే టీచర్లు హేమలత, సుమతి పరిచయం అయ్యారు. మిగతా టీచర్లు కూడ మెల్లగా రాగిణి వివరాలన్నీ కనుక్కున్నారు.

కొత్తస్కూల్లో చేరిన పిల్లలు తోటి విద్యార్థులకు ఎలా అలవాటు పడతారో అలాగే కొత్తగా టీచర్‌గా చేరిన వాళ్ళకు, వాళ్ళు ఎంత సీనియర్లయినా, ఎంత అనుభవమున్నా తోటి టీచర్లతో కలవడానికి, స్కూల్ రూల్స్‌కి అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. ఎందుకంటే స్కూల్‌కో రూల్ చొప్పున ప్రతి స్కూల్ ఇంకొక స్కూల్‌కి భిన్నంగా ఉంటుంది.

స్టాఫ్‌రూమ్‌లో టీచర్లు తమ పనిని పక్కనబెట్టి కబుర్లాడటం, పక్క టీచర్ల గురించి కామెంట్స్ చేయడం ఇవన్నీ రాగిణికి చిరాకు అనిపించింది. స్టాఫ్‌రూంలో కూర్చోవడం మానేసింది. ఎవరైనా టీచర్ లీవ్ పెడితే, ఆ క్లాసుకి వెళ్ళి కూర్చునేది. పిల్లల దగ్గరే ఎక్కువ సమయం గడుపుతూ తన పని తాను చేసుకునేది.

'ఇంటి దగ్గర తల్లిదండ్రుల మాట వినని పిల్లలకు టీచర్ల మాటంటే వేదం. వాళ్ళకి టీచర్లు ఎంత చెప్తే అంత. టీచర్లను మార్గదర్శకులుగా అనుసరిస్తారు విద్యార్థులు. రాగిణి టీచర్ స్కూల్‌కి కాటన్ చీరలు లేకుంటే

కొంచెం తక్కువ ధరగల చీరలు కట్టుకుని వెళ్ళేది. మిగతా టీచర్లు మాత్రం రోజుకో రకం కొత్తచీరలు కడుతూ ప్రతిరోజు ఏదో ఫంక్షన్‌కి వెళుతున్నట్టుగా అలంకరించుకుని వచ్చేవాళ్ళు. కొందరు టీచర్లయితే తమ వయస్సును కూడా లెక్క చెయ్యకుండా ఎంతటి భారీకాయమైనా చుడీదార్‌లో దించేసి చిన్నసైజు రోడ్డు రోలర్‌లా కనబడేవారు. టీవీలో యాంకర్స్‌లాగా పాఠం చెప్పేప్పుడు జుట్టు వెనక్కి నెట్టుకుంటూ ఒళ్ళంతా ఊగిస్తూ యాక్టింగ్ చేసినట్టు ఉండేదిగాని పిల్లలకు విజ్ఞానాన్ని బోధిస్తున్నట్లుండేది కాదు.

ప్రిన్సిపాల్ సార్ రౌండ్స్‌కి వస్తే చాలు ముఖాన్ని చాటంత చేసుకుని, ఉన్నవీ లేనివీ కబుర్లు చెప్పేవాళ్ళు. పేరుకు ఇంగ్లీషు మీడియం స్కూలే అయినా ఇంగ్లీషు సరిగ్గా మాట్లాడటం రాకున్నా ప్రిన్సిపాల్ సార్‌ని అట్రాక్ట్ చెయ్యటం వస్తే చాలు. అలాంటి టీచర్లనే ప్రిన్సిపాల్ సార్ ప్రోత్సహించేవారు. నిజంగా టీచింగ్‌లో మంచి టాలెంట్ ఉన్నవాళ్ళని పెద్దగా పట్టించుకునేవారు కాదు.

ఇలాంటి వాళ్ళా పిల్లలకి విజ్ఞానం బోధించే గురువులు అనిపించింది రాగిణికి. అయినా సిటీలో ఇది మామూలే అని సరిపెట్టుకుని తన పని తాను చేసుకునేది.

"ఒక నెల తిరిగే సరికల్లా రాగిణి పిల్లలకు బాగా అలవాటయింది. ఆమె చెప్పే సైన్సు పాఠాలు పిల్లలకు బాగా అర్థం అయి, వారి సందేహాలను తీర్చుకోవడానికి స్వేచ్ఛనివ్వడంతో రాగిణి టీచర్ అంటే ఇష్టం ఏర్పడింది పిల్లలకు. దాంతో అటు పిల్లల్లో ఇటు పేరెంట్స్ దగ్గరా రాగిణికి మంచి టీచర్ అని మార్కులు పడ్డాయి. అప్పట్నించీ మొదలయ్యాయి ఆమె కష్టాలు. అప్పటివరకూ రాగిణితో మొక్కుబడిగా మాట్లాడే హేమలత, సుమతి టీచర్లకు రాగిణి పట్ల అశాంతి మొదలై, అది అసూయగా మారింది.

హేమలత, సుమతి ఇద్దరికీ 'ఈ ప్రపంచంలో తామే గొప్ప టీచర్ల'మనే భావన. తమకు తెలియనిదంటూ ఏమీ ఉండదు. అందరూ తమనే పొగడాలి. మెచ్చుకోవాలి. అందరూ తమ దగ్గరికే వచ్చి సందేహాలు తీర్చుకోవాలి. తమని కాదని ఇంకెవరినైనా పొగిడితే చాలు, ఇక ఆ టీచర్‌కి స్కూల్ నుంచి ఉద్వాసన పలికేవరకు ఊరుకునేవారు కాదు. సామదాన భేద దండోపాయాలు ఉపయోగించి ఆ టీచర్‌కి మనశ్శాంతి లేకుండా చేసి తనంత తానుగా ఆ స్కూల్ నుంచి బయట పడేటట్లు చేసేవారు.

"ఎప్పుడైతే రాగిణికి స్కూల్‌లో కొంచెం మంచిపేరు వచ్చిందో ఆ రోజు నుంచి వాళ్ళు ఆమెతో మాట్లాడటం మానేశారు. రాగిణి టీచర్ వాళ్ళకు ఎదురుపడితే ముఖం తిప్పుకోవడం, చాటుగా చేరి గుసగుసలు చెప్పుకుంటూ నవ్వుకోవడం చేసేవాళ్ళు. క్లాసులో కూడా వాళ్ళిద్దరివీ పక్కపక్క క్లాసులైతే పిల్లలను వారి మానాన వాళ్ళని వదిలేసి క్లాస్‌రూమ్ బయటికొచ్చి, ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటుండేవారు. ప్రిన్సిపాల్ సార్ రౌండ్స్‌కి వచ్చినప్పుడు మాత్రం సీరియస్‌గా పిల్లలకు పాఠాలు చెబుతున్నట్లు నటించేవాళ్ళు.

'వాళ్ళు సీనియర్ టీచర్లు కాబట్టి ప్రిన్సిపాల్ సార్ వాళ్ళకి ఏదైనా సమాచారం చెబితే ఆ విషయాన్ని వాళ్ళు రాగిణీ టీచర్‌కి చెప్పేవాళ్ళు కాదు. దాంతో స్కూల్‌కు సంబంధించిన కొన్ని పనులలో రాగిణి వెనకబడి ప్రిన్సిపాల్ సార్ చేత చీవాట్లు పడాల్సి వచ్చేది. ప్రిన్సిపాల్‌గారు రాగిణిని మందలించే సమయంలో, సుమతి, హేమలత టీచర్ల కళ్ళల్లో కనిపించే సంతోషం మాటల్లో చెప్పలేనిది.

'ఆరోజు హేమలత టీచర్ ఓ పిల్లవాడిని వాతలు తేలేటట్టు కొట్టింది. కారణం 'రాగిణి టీచర్ లెసన్స్ బాగా చెప్తుంది' అని పక్కపిల్లవాడితో వాడు అనడం ఆవిడ చెవినపడిందట. అదే వాడు చేసిన పెద్ద నేరం. ఇక వాడికి ఆమె క్లాసులో రోజూ నరకయాతనే.

"ఇతర టీచర్లు కొంచెం మంచిపేరు తెచ్చుకున్నా, తన కంటే మంచి చీర కట్టుకుని వచ్చినా, తనకంటే ముందే వర్క్ కంప్లీట్ చేసినా హేమలత టీచర్ ఓర్చుకో లేకపోయేది. తననే అందరూ "సూపర్ టీచర్" అనాలి. అదొక ఫోబియాగా మారి, చివరికి సైకోగా మారిపోయిందామె. ఇతర టీచర్ల మీద ఉన్న అసూయ,

తాప్సీని బాగా చూసుకుంటున్నారట!

తనని టాలీవుడ్ కన్నా బాలీవుడ్డే బాగా చూసుకుంటోందని తెగ మురిసిపోతోంది తాప్సీ. టాలీవుడ్‌లో హిట్ అన్న పదం లేకపోయినా వరుసపెట్టి సినిమాలు చేసి ఓ విధంగా తాప్సీ రికార్డు సృష్టించింది. టాలీవుడ్‌లో లక్ కానరాక దాన్ని వెతుక్కుంటూ బాలీవుడ్‌కి వెళ్ళిపోయింది. అక్కడా హిట్ అన్న పదం వినపడకపోయినా, పెద్ద దర్శకుల సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసింది. దీనికి ఓ కారణం ఉంది అంటున్నారు బాలీవుడ్ జనాలు. బాలీవుడ్‌లో తాప్సీకి గ్లామర్ హీరోయిన్, సెక్సీ హీరోయిన్ అన్న బిరుదులు రాలేదు. దాంతో వెరైటీ పాత్రలు మిగతా హీరోయిన్లు ఒప్పుకోని పాత్రలు వరుసపెట్టి వస్తున్నాయట! ఆయా సినిమాల్లో తాప్సీ ఫ్రెష్‌గా కనిపిస్తుండడంతో బాలీవుడ్ జనాలు కూడా బాగానే ఎంజాయ్ చేస్తున్నారట! అయితే అక్కడ గ్లామర్‌కే పెద్దపీట కాబట్టి తాప్సీ దీని మీద కూడా ఓ కన్నేసి ఉంచాలి అంటున్నారు అక్కడి జనాలు.

కోపంగా మారి పిల్లల నెత్తిమీద డిప్పకాయలుగా, వీపుల మీద విమానం మోతలుగా వాచిపోయేవి.

"స్టాఫ్ రూంలోకి అడుగుపెట్టిన హేమలత టీచర్‌కి, ఆరోజు తనకంటే ముందుగా ఎవ్వరూ రాలేదని నిశ్చయంగా తెల్సిన తర్వాతగానీ ఆమె మనస్సు కుదుట పడలేదు.

ఇంతలో సుమతి రానే వచ్చింది. "అబ్బా రోజూ మనిద్దరమే అందరి కంటే ముందువచ్చేది. మన తర్వాతే మిగతా వాళ్ళు వచ్చేది" అంది హేమలత టీచర్.

"అవును. ఆ వనజా టీచర్ రోజూ లేట్‌గా వస్తుందని నిన్న కూడా ఆమెకి అక్షింతలు వేశారు ప్రిన్సిపాల్ సార్ అంది సుమతి టీచర్. అలా ఇద్దరూ తమ గురించి గొప్పలు, ఇతరుల గురించి చులకన మాటలు చెప్పుకుంటూ నవ్వుకుంటూ కబుర్లలోకి దిగారు.

•••

ఆ రోజు ఇంటర్వెల్ తర్వాత ప్రిన్సిపాల్ టీచర్లందరినీ పిలిపించి ఆఫీస్ రూంలో చిన్న మీటింగ్ నిర్వహించారు. డిసెంబర్ నెలలో స్కూల్‌లో ఏర్పాటుచేసే సైన్స్ ఫెయిర్ గురించి, టీచర్లు విద్యార్థులతో చేయించవలసిన ప్రయోగాలు, మోడల్స్ గురించి మాట్లాడారు. ప్రతి టీచర్‌కి ఐదు మోడల్స్ చొప్పున తయారు చేయమని చెప్పారు.

•••

సైన్స్ ఫెయిర్‌ను స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులే కాక చాలా మంది ఆ సైన్స్ ఫెయిర్‌కి వచ్చి చాలా బాగుం

సగటు మనిషికి సంవత్సరానికి 1460 కలలు వస్తాయి. కానీ అందులో గుర్తుండేవి చాలా తక్కువ.

దని కొనియాడారు.

హేమలత, సుమతి టీచర్లు రకరకాల మట్టిని సేకరించి విద్యార్థుల చేత ప్రదర్శింపజేశారు. ఇంకా దేశ నాయకుల మోడల్స్‌ని థర్మోకోల్‌తో తయారు చేయించి పెట్టారు.

రాగిణి టీచర్ 'మానవ ఆరోగ్యంలో విటమిన్ల పాత్ర' అనే అంశాన్ని తీసుకుని ఒక్కొక్క విటమిన్‌కి ఒక్కొక్క విద్యార్థి చొప్పున విటమిన్‌లకి సంబంధించిన కూరగాయలతో విద్యార్థులకు డ్రస్సులు తయారుచేసి, విటమిన్ల గురించి వారు చక్కగా వివరణ ఇచ్చేలా తర్ఫీదు ఇచ్చింది. ఇంకా ఆకులతో డ్రస్సులు కుట్టించి, ఇద్దరుపిల్లలకు అడవి మనుషులలాగ వేషాలు వేయించింది.

తన కోపమె తన శత్రువు, తన శాంతమె తనకు రక్ష...అని ఏనాడో మన పద్యాలు తేటతెల్లం చేశాయి. కోపం అసూయా ద్వేషాల వల్ల అక్షరాలా ఆరోగ్య నష్టం కలుగుతుందని వైద్యరంగం కోడై కూస్తోంది. ఈ కథలో మాత్రం బాగా చదువుకున్న హేమలత, పిల్లలకు పాఠాలు చెప్పే ఉద్యోగం చేస్తున్నా జీవిత పాఠాలు నేర్చుకోలేని స్థాయిలోనే ఉండిపోయింది. ఇంతకూ ఆమెకు ఏం జరిగింది?

ట్రైబల్స్ అరుపులు, మాటలు మాట్లాడేటట్లు వారికి తర్ఫీదునిచ్చింది.

•••

సైన్స్ ఫెయిర్‌కి వచ్చిన వారందరు కామెంట్ బుక్‌లో విటమిన్ల గురించి, అడవి మనుషుల గురించి రాశారు. "రాగిణి టీచర్ చాలా చక్కగా విద్యార్థులకు నేర్పించింది" అంటూ అందరూ పొగిడారు. రాగిణి టీచర్ పట్ల తల్లిదండ్రుల రెస్పాన్స్ చూసి ప్రిన్సిపాల్ సార్ కూడా ఆవిడను మెచ్చుకున్నారు.

దాంతో జంట కవులైన హేమలత, సుమతి టీచర్ల ముఖాలు కందగడ్డలైనాయి. ఆ రోజు నుంచి వాళ్ళలో రాగిణి టీచర్ పట్ల ఈర్ష్య, అసూయ పెరిగి 'ఇంతింతై వటుడింతై' లాగ పెరిగిపోసాగింది. ఏదో ఒక వంక పెట్టి రాగిణి టీచర్‌ని స్కూల్ నుంచి వెళ్ళగొట్టేందుకు వాళ్ళు కంకణం కట్టుకున్నారు.

•••

ఆ రోజు ఆరునెలల పరీక్షల సెలవుల తర్వాత స్కూల్ తెరిచిన మొదటిరోజు. 'స్టాఫ్ రూం'లో రాగిణి, కుమారి టీచర్లు కూర్చుని ఉన్నారు. రాగిణి, కుమారి టీచర్‌తో, "ఈరోజు స్కూల్ రీ ఓపెనింగ్ డే కాబట్టి పిల్లలు కూడా ఎక్కువ మంది రాలేదు. ఈ రోజు స్టడీ అవర్స్ ఉంటాయా టీచర్" అని అడిగింది.

"పిల్లలు ఎక్కువమంది లేరు కదా, ఈ రోజు స్టడీ అవర్ ఉండదులే" అంది కుమారి టీచర్.

చాటునుంచి వాళ్ళమాటలు విన్న హేమలత, సుమతి టీచర్లు అలర్ట్ అయిపోయి లాంగ్ బెల్ అవగానే స్టడీ అవర్‌లో ఉండే పిల్లలను ఒకరిద్దరిని ఇంటికి పంపకుండా క్లాస్ ఉందంటూ కూర్చోబెట్టేశారు.

సుమతి టీచర్ స్టాఫ్‌రూమ్‌కి వచ్చి "ఏంటి, మీరు స్టడీ అవర్ క్లాస్‌లు తీసుకోరా" అంది.

దాంతో రాగిణి టీచర్ "సార్ ఈ రోజు తీసుకోమని చెప్పలేదు కదా! మనంతట మనం ఎందుకు నిర్ణయం తీసుకోవడం" అంది. అదే ఆవిడ చేసిన పెద్ద నేరం. ఆ మాటకి ఇంకొన్ని మాటలు చేర్చి ప్రిన్సిపాల్ సార్‌కి ఉన్నవి లేనివి కల్పించి రాగిణి టీచర్ మీద చాడీలు చెప్పారు హేమలత, సుమతి టీచర్లు. దాంతో సార్ రాగిణి, కుమారి టీచర్లని పిల్చి స్టడీ అవర్ తీసుకోండి అంటూ చీవాట్లు పెట్టారు. ఆయన హేమలత, సుమతీలు చెప్పిన చాడీలు విని రాగిణి టీచర్ పట్ల చాలా కఠినంగా వ్యవహరించాడు. దాంతో అటు హేమలత, సుమతీల అహం చల్లబడింది. ఇటు ఆత్మాభిమానం దెబ్బ తిన్న రాగిణి టీచర్ త్వరలోనే స్కూల్ నుంచి బయట పడాలనుకుంది.

మార్చి నెల శివరాత్రితో శివశివా అంటూ చలి జారుకోగా నేనున్నానంటూ ఎండ మెల్లగా వచ్చి తీవ్రమవసాగింది. ఐదు నిమిషాల పవర్ కట్‌ని కూడా పిల్లలు భరించలేక పుస్తకాలను ఫ్యాన్‌లుగా (విసన కర్రలుగా) చేసి విసురుకుంటున్నారు. సంవత్సరం ఆఖరి పరీక్షలు దగ్గర పడటంతో విద్యార్థులకు రివిజన్ చేయించే పనిలో పడ్డారు టీచర్లందరూ.

ప్రిన్సిపాల్ అనుమతి మీద అప్పుడే కొందరు టీచర్లు స్కూల్‌లో కొత్త అడ్మిషన్ల కోసం ఎక్కడెక్కడ పిల్లలు ఉన్నారా? అని గల్లీగల్లీకి వెళ్ళి జల్లెడ పట్టసాగారు. చదువుకునే రోజులు పోయి చదువు'కొనే' రోజులు వచ్చేశాయి మరి!

విద్యావ్యాపారం వింత పోకడలు పోతోంది. టీచర్ల జీతాలు పోను నెల ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, యూనిఫామ్, పుస్తకాలు ఆఖరికి చిన్న రబ్బరుముక్క, పెన్సిల్ లిడ్స్ కూడా స్కూల్లోనే కొనుక్కోవాలి పిల్లలు. మరుసటి సంవత్సరం మరో గల్లీలో అదే స్కూల్‌కు చెందిన మరో బ్రాంచ్ బిల్డింగ్ లేస్తుంది. సిటీలో ప్రతిస్కూల్‌కి ఇలా ఐదారు బ్రాంచ్‌లు తప్పకుండా ఉంటాయి.

•••

పరీక్షలు అయిపోయి విద్యార్థులకు సెలవులు ఇస్తారు. ఇక ఆ స్కూల్లో మానేద్దామనుకున్న రాగిణి టీచర్ త్వరత్వరగా పిల్లల పేపర్లు దిద్దేసి మార్కుల జాబితా తయారు చేసేసింది. ఇక సార్‌కి చూపించడమే తరువాయి.

•••

శరవేగంతో అందరికన్నా మొదట మార్కుల లిస్ట్ తయారు చేసి సార్ దగ్గర ఇంప్రెషన్ కొట్టేసి తన రికార్డు ఎవరూ బద్దలు కొట్టకూడదనుకున్న హేమలత టీచర్ నిద్రాహారాలు మాని పేపర్లు దిద్దసాగింది.

•••

ఆరోజు ఫస్ట్ పీరియడ్‌లోనే రాగిణి టీచర్ ప్రిన్సిపాల్ సార్ రూమ్‌లోకి వెళ్ళి మార్కుల లిస్ట్‌మీద సంతకాలు చేయించుకుని విద్యార్థుల

రిజిస్టర్ గురించి సార్‌తో మాట్లాడసాగింది.

ఆఫీస్ రూంలోకి వెళుతున్న రాగిణి టీచర్‌ని చూడనే చూసింది సుమతి టీచర్. ఆత్రుతను అణుచుకోలేక క్లాస్ వదిలేసి హేమలత టీచర్ క్లాస్ దగ్గరికి పరిగెత్తింది.

“చూడు టీచర్, ఆవిడ అప్పుడే సార్ దగ్గరికి వెళ్ళింది. కొంపదీసి మార్కుల లిస్ట్‌మీద సంతకాలు పెట్టించుకుంటుందేమో’ అంది హేమలత టీచర్‌తో.

“దాని మొహం. ఆవిడకంత సీను లేదు. ఎప్పుడూ మన తర్వాతే కదా అవిడ లిస్ట్ పూర్తి చేసేది. అయినా మనంత త్వరగా ఇంకెవరూ పేపర్లు దిద్దలేరు అంటూ గర్వంతో కూడిన బింకాలు పోయింది హేమలత టీచర్.

ఇంతలో చిన్నసార్ రౌండ్స్‌కి రావడంతో ఒక్క గెంతులో తన క్లాస్‌లోకి దూకింది సుమతి టీచర్. సార్ అటు వెళ్ళాక రాగిణి టీచర్ ఇంకా ‘ప్రిన్సిపాల్ సార్ గది నుండి బయటకు రాలేదే! అని క్షణక్షణానికి ఆత్రుత ఎక్కువై గుండెవేగం హెచ్చసాగింది హేమలత టీచర్‌కి.

అటుగా వెళుతున్న ఆయమ్మను పిలిచింది సుమతి టీచర్. ‘ఆయమ్మా, నువ్వు ఇప్పుడు ఆఫీసు రూం నుంచి వస్తున్నావు కదా. అక్కడ రాగిణి టీచర్ ఉంది కదా ఏం చేస్తోంది” అడిగింది సుమతి టీచరు.

“ఆ టీచర్ ప్రిన్సిపాల్ సార్ దగ్గర మార్కుల జాబితాల మీద సంతకాలు చేయించుకుంటోంది” అంది ఆయమ్మ.

అంతే సుమతి టీచర్ తుపాకీ నుంచి వెలువడిన బుల్లెట్‌లాగ హేమలత టీచర్ ఉన్న క్లాస్‌లోకి దూసుకొచ్చి “టీచర్ ఇది విన్నారా! ఆ రాగిణి మహాతల్లి మనకంటే ముందుగానే మార్కుల లిస్ట్‌మీద సంతకాలు చేయించుకుందిట” అంది మూతిని ముప్పై వంకర్లు తిప్పుతూ.

అంతే, ఒక్కసారిగా భూమి బద్ధలై పాతాళంలోకి జారిపోతున్నట్లు తన చెవులు వినకూడని అపభ్రంశపు మాటలేవో వినబడినట్లు తన మెదడు మొద్దుబారిపోయి చేష్టలుడిగి శిలా ప్రతిమలా నిలబడిపోయిన హేమలత టీచర్ వెయ్యి ఓల్టుల విద్యుత్ షాక్ కొట్టిన పక్షిలా (క్లాస్‌లో పిల్లల సాక్షిగా) కుప్పకూలిపోయింది. అది గమనించిన మిగిలిన టీచర్లు పరుగున వెళ్ళడం, ముఖాన నీళ్ళు చల్లడం జరిగింది. ఐదు నిమిషాలకు తెప్పరిల్లి కళ్ళు తెరిచిన హేమలత టీచర్‌ని లేవదీయడానికి ప్రయత్నించారు మిగతా టీచర్లు. కాని మూతి వంకరపోయి నోటి నుంచి కారిన చొంగ ముఖం మీద చల్లిన నీటితో కలిసిపోగా కుడి కాలు, కుడిచేయి స్వాధీనం తప్పాయి. ఎంత ప్రయత్నం చేసినా లేవలేకపోయింది. ఆ రోజు నుంచి హేమలత టీచర్ ‘మంచం మీది మర బొమ్మ’ అయింది.

●●●

ఇతర టీచర్ల మీద ఆమె పెంచుకున్న అసూయ పక్షవాతం రూపంలో ఆమెనే దహించి వేసింది. ఆమె బారినపడి ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్న ఇతర టీచర్లు ఆమె పరిస్థితికి లోలోపల తెగ సంతోషపడి పైకి మాత్రం జాలి పడినట్లు నటించి ఆమె ఎదుట మొసలి కన్నీరు కార్చారు.

నేను అందరికంటే గొప్ప. నన్ను మించిన వాళ్ళు లేరు. నన్నే అందరూ పొగడాలి. నన్నే అందరూ అనుసరించాలి అనుకున్న హేమలత టీచర్ ఈ రోజు ఇతరుల సాయం లేకుండా తన పని కూడా తాను చేసుకోలేక మంచం మీద పడి మనస్సులోని మాట కూడా బయటకు చెప్పలేక పిచ్చి చూపులు చూడసాగింది. సూపర్ టీచర్ అనిపించుకోవాలనుకున్న ఆమెను “సూపర్ టీచర్ సింగ్రోమ్” ఆవహించింది.

సెల్: *86868 78455*



విచిత్ర అద్భుత ప్రదేశాలు

భారతదేశ సందర్శనం అంటే ఒక రోలర్ కోస్టర్ రైడ్‌లా, మరపురాని అనుభూతిగా, థ్రిల్లింగ్‌గా ఉంటుంది. అందమైన ప్రకృతి దృశ్యాలు, పర్వతాలు, చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, బీచ్‌లు, లగ్జరీ హోటళ్ళు.. ఒకటేమిటి, ఇలా చెప్పుకుంటూ పోతే భారత్‌లో చూడదగ్గ ప్రదేశాలు ఎన్నో. వాటి వైభవాన్ని చూసినప్పుడు ప్రతి ఒక్కరూ ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తారనటం ఏమాత్రం ఆశ్చర్యం కాదు. విలక్షణమైన వాతావరణ పరిస్థితులు, అద్భుతమైన సహజ సౌందర్యంతో అలరారుతున్న మన గడ్డపై ఎవరికీ తెలియని, ఎవరూ చూడని ఎన్నో వింతలు, ప్రదేశాలు ఉన్నాయి. అవేంటో, ఆ విశేషాలేంటో తెలుసుకుందామా!

మినీ ఎడారి

ఎడారి అనగానే రాజస్థాన్ గుర్తొస్తుందా? కానీ ఇది రాజస్థాన్‌లోని థార్ ఎడారి కాదు. కర్నాటకలో ఉన్న మినీ ఎడారి. కావేరి నది ఒడ్డున ఉంది. కర్నాటకలోని చామరాజనగర్ జిల్లాలో ఉన్న తాలకాడ్ గ్రామం పూర్తిగా ఇసుకతో నిండి ఎడారిని తలపిస్తుంది. ఒకప్పుడు ఈ గ్రామంలో 30 దేవాలయాలు ఉండేవట. అందులో శివుడి పంచ ముఖాలకు ప్రతీకగా ఐదు శివలింగాలు కూడా ఉన్నాయట! కానీ అవన్నీ ఇసుకులో కూరుకుపోయాయి. స్థానికుల కథనం ప్రకారం శివ భక్తురాలైన ఓ వితంతువు ఈ భూమిని శపించిందట! అప్పటి నుంచి ఈ గ్రామం మొత్తం ఎడారిగా మారిందని చెబుతారు స్థానికులు.

రాయి ఎగురుతుంది

ఓ 70 కేజీల బరువైన రాయిని నలుగురైదుగురు కలిసి ఎత్తితే సరిపోతుంది. కానీ శివ్‌పూర్‌లోని హజరత్ ఖమర్ అలీ దర్వేష్ దర్గాలో ఉన్న రాయిని ఎత్తాలంటే మాత్రం పదకొండు మంది కావాల్సిందే! ఒక్కరు తక్కువైనా రాయి పైకి లేవదు. ఆ ఎత్తడం కూడా రెండు చేతులతో బలమంతా ఉపయోగించి ఎత్తుతారనుకుంటే పొరపాటు. పదకొండు మందీ కలిసి తమ చూపుడు వేళ్ళను ఆ రాయిపై పెట్టి ఓ ఋషి పేరు చెబితే చాలు ఆ రాయి అమాంతం పైకి లేస్తుందట! దాదాపు 800 సంవత్సరాల క్రితం ఖమర్ అలీ అనే సూఫీ మతగురువు ఆ రాయిని శపించాడంటారు. అందువలన ఆ రాయిని పైకి లేపాలంటే 11 మంది తమ చూపుడు వేళ్లను చూపించటంతోపాటు ఖమర్‌అలీ పేరు చెబితే, వెంటనే ఆ రాయి దానంతట అదే గాలిలోకి లేస్తుంది.

అయస్కాంత కొండలు

లడక్ అంటేనే కొండలు, గుట్టలు, వాటి అందాలు, ట్రెక్కింగ్ స్థలాలు ఇవన్నీ గుర్తుకు వస్తాయి. ఆ కొండలు, గుట్టల్లోనే ఒక వింత కొండ కూడా ఉంది. అది వాహనాలను తనవైపు లాక్కుంటుందట! అంటే మాగ్నెటిక్ హిల్, అయస్కాంత కొండ అన్నమాట.

లడక్‌లో ఉన్న మాగ్నెటిక్ హిల్ గురుత్వాకర్షణ శక్తికి విరుద్ధంగా పనిచేస్తుందట. అక్కడ రోడ్డుపైన ఏదైనా వాహనం నడపాల్సిన పని లేదు. వాటంతట అవే ముందుకు కదులుతాయి. పార్క్ చేసి ఉంచితే అవి వాలుకు తగ్గట్టుగా కదిలిపోతాయట. ఇక్కడ ప్రయాణం చేసే వారికి పైకి వెళ్తున్నారో కిందకి వెళ్తున్నారో అర్థం కాదు. ఈ కొండ దగ్గరికి రాగానే ఎంచక్కా తమ వాహనాల ఇగ్నీషన్ కీ ఆఫ్ చెయ్యవచ్చని చెబుతారు.

అస్థిపంజరాల సరస్సు

ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల్లో ఉన్న ఓ సరస్సు చమోలీ. ఈ సరస్సు నిండా అస్థిపంజరాలే! సరస్సేంటి? అస్థిపంజరాలేంటి? అనుకుంటున్నారు కదూ! దాదాపు మూడు వందల నుంచి ఆరు వందల అస్థిపంజరాలు ఈ చమోలీ సరస్సులో ఉన్నాయట. ఇదొక గ్లేసియర్ అవటం మూలాన అస్థిపంజరాలన్నీ చలికాలంలో మంచు అడుగున ఉండిపోతాయి. మంచు కరగడం మొదలుపెట్టిన తరువాత నెమ్మదిగా బయట పడతాయి. స్థానికుల కథనం ప్రకారం కనౌజ్‌ను పాలించే రాజుగారు తన పరివారంతో కలిసి తీర్థయాత్రలు చేసే సమయంలో భయంకరమైన తుఫానులో చిక్కుకుని ఈ కొలను సమీపంలో ప్రాణాలు పోగొట్టుకున్నారట! ఈ అస్థిపంజరాలు వారివే అని చెబుతారు స్థానికులు. ఈ అస్థిపంజరాలు క్రీ.శ. 15వ శతాబ్దానికి చెందినవని చరిత్రకారుల అభిప్రాయం.

శతవత్సరాల అఖండజ్యోతి!

మనదేశం దేవాలయాలకు ప్రసిద్ధి. ఒక్కో ఆలయానికి ఒక్కో ప్రత్యేకత . అలాంటివాటిలో జ్వాలాజీ ఆలయం ఒకటి. దిగువ హిమాలయాల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రాలో కొలువై ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టమైందని చెబుతారు. ఈ ఆలయం గర్భగుడిలో రెండు రాళ్ళ మధ్య ఉన్న దీపం వంద సంవత్సరాలుగా వెలుగుతూనే ఉంది. శాస్త్రవేత్తల పరిశోధనల వల్ల తెలిసిందేంటంటే, అక్కడ ఉన్న మీథేన్ వంటి నేచురల్ గ్యాస్ నిక్షేపాలు ఉండటం వల్లనే ఈ జ్వాల నిర్విరామంగా వెలుగుతూనే ఉందని! కానీ భక్తులకు మాత్రం అదొక దైవలీల. ఇప్పటికీ ఈ ఆలయాన్ని ఒక మిస్టరీ ప్రాంతంగా భావిస్తుంటారు.

మిస్టరీ బీచ్

మన దేశంలో దేవాలయాలే కాదు ఎన్నో మిస్టరీ ప్రదేశాలు ఉన్నాయి. వాటి గురించి ఎన్నో కథలు, కథనాలు ప్రచారంలో ఉన్నాయి. అలాంటివాటిలో గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో ఉన్న డుమాస్ బీచ్‌ను కూడా కలుపుకోవచ్చు. ఆ బీచ్‌కు వెళితే అక్కడ ఎవరో గుసగుసలాడుతున్న శబ్దం వినిపిస్తుందట! తీరా చూస్తే ఎవరూ కనిపించరు. ఆ బీచ్‌కెళ్ళినవాళ్ళలో కొంతమంది అదృశ్యమైన సంఘటనలు కూడా జరిగాయని చెబుతారు. ఒకప్పుడు ఆ బీచ్ శ్మశానం అనీ, చనిపోయినవారి ఆత్మలు అక్కడ ఇంకా తిరుగుతూనే ఉన్నాయని ఒక నమ్మిక! ఈ ప్రాంతానికి ఒక మిస్టరీ ప్రదేశంగా గుర్తింపు రావడానికి ఇదే కారణం!

బడా ఇమామ్ బరా

బడా ఇమామ్ బరా అనే నిర్మాణాన్ని లక్నోలో 18వ శతాబ్దంలో నిర్మించారు. ఈ నిర్మాణంలో ఉన్న సెంట్రల్ ఆర్చ్ హాలు 50 మీటర్ల పొడవు, మూడు అంతస్తుల ఎత్తు ఉంటుంది. నాణ్యమైన ఇటుకతో, ఇతర పదార్థాలతో దీన్ని నిర్మించారని చెబుతుంటారు. అయితే ఇది ఏ సహాయం లేకుండా గాలిలో ఉంటుందట. పిల్లర్ గానీ, నిర్మాణం సపోర్ట్‌గానీ ఉండదట! ఇందులో అరబిక్, యూరోపియన్ నిర్మాణశైలి కనిపిస్తుంది.

నీటిపై తేలే ద్వీపాలు

ద్వీపాలు తేలడం ఎక్కడైనా చూశారా? మణిపూర్‌లో ఉండే లోక్‌టక్ సరస్సులో ఇలాంటి అద్భుతం చూడవచ్చు. ఈ సరస్సులోని ద్వీపాలు నీటిపై తేలుతాయి. ఒక్కో ద్వీపం ఒక్కో ఆకారంలో కనువిందు చేస్తుంది.

ఇలా మనకు తెలియని ఎన్నో వింతలు, విశేషాలు భారత్‌కి సందర్శకుల తాకిడిని పెంచుతున్నాయి. ఎక్కడెక్కడినుంచో యాత్రికులను రప్పిస్తున్నాయి.

-లక్ష్మి నర్మద

కృష్ణాస్ బటర్ బాల్



వాలుగా ఉన్న ప్రదేశాల్లో బండరాళ్ళు నిలబడతాయా? కానీ మహాబలిపురంలో ఒక బండరాయి అలానే ఉంది. ఈ రాయి గురుత్వాకర్షణ శక్తికి విరుద్ధంగా, ఎప్పుడు పడిపోతుందా అనే విధంగా ఉంటుంది కానీ పడదట. బల్లపరుపుగా ఉన్న రాయిపై 45 డిగ్రీల కోణంలో వాలిపోయి ఈ వింతరాయి ఉందట. ఐదు మీటర్ల వ్యాసం, 25 టన్నుల బరువు కలిగిన ఈ రాయిని ఏడు ఏనుగుల సాయంతో తొలగించాలని 1908లో మద్రాసు గవర్నర్ ప్రయత్నించారట. కానీ ఆ రాయి ఒక్క అంగుళం కూడా కదలలేదు.

ఈ రాయి గురించి స్థానికులు ఒక కథ చెబుతుంటారు. శ్రీకృష్ణుడికి వెన్న అంటే ఎంత ఇష్టమో అందరికీ తెలుసు. అతడు వెన్న కోసం చిలిపి పనులు చేసి వెన్న దొంగిలించేవాడు. వెన్న దొంగిలిస్తాడనే భయంతో కొందరు గోపికలు తమ వెన్నను ఈ రాయిలో దాచుకున్నారట. అప్పటినుండి ఈ రాయి కదలలేదని అలాగే నిలిచిపోయిందనేది స్థానికుల నమ్మిక. అయితే మరికొంతమంది ఈ రాయి స్వర్గం నుంచి వచ్చిందని, దీనిని దేవుళ్ళు మాత్రమే కదిలించగలరనీ అంటుంటారు. ఈ రాయిని అక్కడి ప్రజలు కృష్ణాస్ బటర్ బాల్ అని పిలుస్తారు.



కాలేజీ కెళ్ళాను.

కంపెనీ పెడుతున్నట్టు ఎలా తెలిసిందోగాని అభినందనలతో ముంచెత్తారంతా.

'కంపెనీ పేరేంటి?' 'క్యాపిటల్ ఎంత?' 'నువ్వు ఎమ్‌డీవా?' అంటూ ఆసక్తిగా అడిగారు. స్టైలు ఒలకబోస్తూ జవాబిచ్చాను. నాకేదో ఇంద్ర పదవి లభించినట్టుగా ఉంది మరి.

"అయితే ఇక కాలేజీకి రావా?" ఒకరడిగారు.

"వానొచ్చినప్పుడొస్తా"

నవ్వులు పువ్వుల్లా విరబూశాయి.

'పెళ్లెప్పుడు విజితా?' ఓ కొంటె కోణంగి అడిగాడు ఇంటర్వ్యూ చేస్తున్నట్టు.

'మా డాడీ ఎప్పుడు చేస్తే అప్పుడు'.

'ఎలాంటి వాడు కావాలి? నేనేమైనా అప్లై చేసుకోవచ్చా?' వాట్సాప్‌లో సొల్లు కార్చే సర్వారావు అడిగాడు.

'నో ఛాన్స్. మా డాడీకి నచ్చాలి'.

'మీ డాడీ ఫోన్ నెంబరివ్వు' అని ఒకరడిగేసరికి ఘొల్లుమన్నారంతా.

ఐమాక్స్‌లో ట్రీట్ ఇస్తానని ప్రామిస్ చేశాక గాని వాళ్లు వదల్లేదు.

ప్రాంజలీ, సుధారాణీ నన్ను క్యాంటీన్‌కు లాక్కెళ్ళారు.

"నాకు నీ కంపెనీలో జాబ్ ఇవ్వవే. మా ఫ్యామిలీకి సపోర్టుగా నిలవాలి. ఉద్యోగం చాలా అవసరం' అభ్యర్థించింది ప్రాంజలి.

'ఇంకా ప్రాథమిక దశలోనే ఉందే. టైము పడుతుంది. అదీగాక కంపెనీ కొత్తది గనుక అనుభవజ్ఞులనే తీసుకుందామనుకుంటున్నాను. ఒక స్థాయికి చేరాక ఇవ్వడానికి ప్రయత్నిస్తాను'.

ఆశాభంగమైనట్టుంది. 'అప్పుడే బిజినెస్ ఉమెనైపోయావ్. మేం నీ కళ్ళకి కన్పించంలే' అంది నిష్ఠూరంగా.

'విహాన్ నీ దగ్గర జాబ్ చేస్తున్నాడా?' సుధారాణి అడిగింది.

'ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో చేరి నటనలో శిక్షణ తీసుకుంటున్న వాడు నా దగ్గరేం పని చేస్తాడు? ఎందుకు చేస్తాడు?' ఎదురు ప్రశ్నించేసరికి తడబడింది.

'అతడింటికి దగ్గర్లోనే ఆఫీసు పెడుతున్నావంట కదా! నిజమేనా?'

'అది మా డాడీ సజెషన్. ఆ బిల్డింగ్ మా సొంతం. నువ్విలా సీబీఐలా ఆరా తీయడం ఏం బాలేదు. విహాన్‌ని ఆకట్టుకోడానికి నీ పాట్లేవో నువ్వు పడుతున్నావుగా. మధ్యన నన్ను లాగటం ఎందుకు?"

"అతడు నీ ఆకర్షణలోంచి బయటికి రాలేక పోతున్నాడు గనుక!"

పక్కనే వేయి శతఘ్నులు పేలినట్టు అదిరిపడ్డాను.

●●●

'కంగ్రాట్స్ విజ్జీ. నువ్వు లక్కీవని తెలుసు కాని ఇంత అదృష్టవంతురాలివనుకోలేదు' సంతోషతరంగమయ్యారు నాన్న.

'నా కంపెనీకి ప్రమోటర్లు దొరికారా డాడీ' అక్షరాలా ఆనంద నాట్యమాడుతూ అన్నాను.

'అది ఇష్యూ కాదులే. నీ లైఫ్ పార్టనర్ దొరికాడు. నాకెంత సంతోషంగా ఉందో చెప్పలేను'.

అమ్మ, అన్నయ్య, వదిన ముసిముసి నవ్వులు నవ్వుతూ అభినందనపూర్వకంగా చూశారు.

'ఎవరో ఏంటో అడగవేంటి?' నన్ను ముందుకు తోసింది వదిన.

'కుబేరుడి దత్తుడయ్యుంటాడు' అమ్మ అంది చిన్నగా నవ్వుతూనే.

"నువ్వు వ్యంగ్యంగా అన్నా అది నిజం. ఈ

నిండు నూరేళ్ళు

4

-సింహప్రసాద్ సెల్: 98490 61668

రుద్రేశ్వర్రావుకి అల్లుడయ్యే అర్హత ఎవరికైనా ఉందీ అంటే అది పాండురంగకి మాత్రమే ”.

“పాండురంగ! పాతకాలం పేరు. ఇక మని షెలా ఉంటాడో!

నా మనస్సు తెలిసినట్టు ఐప్యాడ్‌లో అతడి ఫొటో చూపించారు నాన్న.

కొంచెం ముదురుగా ఉన్నాడు. జుట్టు తక్కువ.

అయినా హుందాగా ఉన్నాడు.

మొత్తానికి ఫరవాలేదనుకున్నాను.

'ముహూర్తం పెట్టించేశారా' అమ్మ అడిగింది.

“విజ్జీ చూడందే నచ్చాడని చెప్పందే ఎలా పెడతారు డాడీ” అన్నయ్య నోరు తెరిచాడు.

'నచ్చాకే పెడదాం, కాని నచ్చక పోవడమన్న ప్రశ్నే లేదు. రేపొస్తున్నారు. రెడీగా ఉండండి.' ఆర్డ రేసినట్టు చెప్పి తన బిజినెస్ రూంలో కెళ్ళిపో యారు నాన్న.

'నాకేం నచ్చలేదు విజ్జీ. అసలు మీ ఇద్దరికీ ఈడూ కుదరదు జోడూ కుదరదు. ఆస్తిపాస్తులుంటే ఉండొచ్చు గాక డబ్బు మూటని పెళ్లాడతావా ఏంటి?”

వదిన మాటలకు బిత్తరపోయాను. అన్నయ్య వదిన మీద కోప్పడ్డాడు.

“ష్.. నెమ్మదిగా మాట్లాడు. డాడీ మాటంటే శిలాశాసనమే! దానికి తిరుగుండదు” అన్నాడు అన్నయ్య.

“మీరైనా చెప్పండత్తయ్యా. ఆ అబ్బాయి మన విజ్జీకి నచ్చడు' ప్రాధేయపడింది వదిన.

'ఆ ముక్క రేపు దాన్నే చెప్పమను. డాడీకూచి కదా. మధ్యలో మనం కల్పించుకుంటే ఆయన రెచ్చిపోతారు. ఆయన అభిప్రాయాన్ని తోసిపుచ్చితే నన్నైనా సరే వదలరు. రాచిరంపాన పెడతారు. అంత కసి ఉంటుందా మనిషికి!” అమ్మ గొంతు అనేక దిగుళ్ళ కలయికలా ఉంది.

నాకు బాధేసింది.

'ఏమీ అవ్వకుండానే మనం హైరానాపడటం ఎందుకు. రేపతడు వచ్చాక, చూశాక, మాట్లాడాక అప్పుడు డిస్కస్ చేద్దాం. డాడీకన్నీ తెలుసు. నా సుఖం ఎక్కడుందో తెలుసు. ఒకవేళ నాకు నచ్చక పోతే బలవంతపెడతారనుకోను. నా ఇష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారనీ అనుకోను. సో, ఈ మీటింగు రేపటికి పోస్టుపోన్ చేద్దాం.'

నా మాటలకు వాతావరణం తేలికపడింది.

“నీ జీవితం ఇప్పుడు ముఖ్యమైన మలుపు తిరగబోతోంది. ఎటు మళ్ళుతుందన్నది నీ నిర్ణయం మీదే ఆధారపడి ఉంటుంది. అది నీ భవిష్యత్తుని శాసిస్తుంది. ఆ సంగతి గుర్తు పెట్టుకుని బాగా ఆలోచించుకో. నాలాగా చదువులేని దానివి కాదు'.

నా ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకుని నా నుదుట ముద్దుపెట్టుకుంది అమ్మ. ఆమె మాటలు అప్పుడప్పుడు చిత్రంగా ఉంటాయి. ఐశ్వర్యంలో మునిగి తేలుతూ కూడా ఏదో దక్కనట్టు ఎందుకు ఫీలవుతుంటుందో ఎవరైనా విడమరచి చెబితే బావుణ్ణు!

•••

పెళ్లి వారొచ్చారు. ఘనంగా ఆహ్వానించారు. కదిలితే కంది పోతారేమో అన్నట్టు చూశారు. నాన్న సైతం అగ్గగ్గలాడుతూ మర్యాదలు చేశారు.

పట్టుచీర కట్టుకున్నాను. రకరకాల నగలు అలంక రించుకున్నాను. బ్యూటీపార్లర్ నుంచి బ్యూటీషియన్ వచ్చి ప్రత్యేక మేకప్ చేసింది. హెయిర్ స్టైల్ నా ముఖాకృతికి తగ్గట్టుగా మార్చింది.

అద్దంలో నా ప్రతిబింబం చూసుకుని 'ఇది నేనేనా' అని మురిసిపోయాను. 'నా దిష్టే తగిలేట్టుంది' నా బుగ్గ మీద ముద్దు పెట్టుకుంటూ అంది రాణి వదిన.

'కుందనపుబొమ్మలా ఉంటావు, నువ్వు నచ్చక పోవడం ఏమిటీ!” అంది అమ్మ చీరకుచ్చిళ్ళు సరి చేస్తూ.

వదిన నన్ను వాళ్ళముందుకు తీసుకెళ్తూ, 'కొంచెం తలవంచుక్కూర్చో' అని చెవిలో ఊదింది.

మరీ సినిమాల్లోని పెళ్లి చూపుల తతంగంలా ఈ రోజుల్లో ఇదంతా అవసరమా అన్పించింది. అయినా వెళ్ళి ఒద్దికగా కూర్చున్నాను. పాండురంగతో బాటు అతడి పేరెంట్సూ అక్కయ్య వచ్చారు. నన్ను నిశితంగా చూస్తోంటే కుంచించుకుపోయాను.

నాన్న నా గురించీ, నా చదువు గురించీ, వినయం గురించీ, నడవడిక గురించీ చాలా చెప్పారు. నా

జరిగిన కథ

ఏడు నెలల క్రితం విజ్జీ వివాహం జరిగినా విహాన్ జ్ఞాపకాలను మరిచిపోలేదామె. పబ్‌లో జరిగిన పరిచయం వారిలో ప్రేమ అంకురింప జేసింది. విహాన్ ఆత్మహత్య చేసుకోబోతున్నట్టు సెల్‌లో మెసేజ్ చూసి అతన్ని రక్షించే ప్రయ త్నంలో భర్తను కూడా లక్ష్యపెట్టకుండా అర్ధరాత్రి పూనే నుండి హైదరాబాద్ వెళ్ళేందుకు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంది విజ్జీ. ఆమె ఆలోచనలు గతం లోకి జారుకున్నాయి. విహాన్ వల్ల నిరుపేద కుటుంబ జీవితాల స్థితిగతుల్ని వారి బాధల్ని విని తెలుసుకుంటుంది విజ్జీ. వారి మధ్య తెలియని ప్రేమ మొదలవుతుంది.

ఆ తర్వాత....

తల నిమురుతూ 'పెద్దలకు నమస్కరించమ్మా' అన్నారు.

సిగ్గు నటిస్తూ నమస్కరించాను. అందరి కళ్ళల్లోను ప్రశంస, తృప్తి కన్పించాయి. వారాశించిన లక్షణాలన్నీ నాలో ఉన్నాయన్నమాట. నేనీ పరీక్షలో పాసైనట్టే అన్పించేసరికి పిసరంత గర్వంగా ఫీలయ్యాను.

"విజ్జీ! నువ్వు, పాండురంగ గారూ అలా డ్రైవ్ వెళ్ళి రండి"

నేనూ పాండురంగా బయటికి నడిచాం. నేను అతడి భుజాల వరకూ వచ్చాను. మనిషి కూడా ఫోటోలో కన్నా బాగున్నాడు. వదిన వంకలు పెట్టలేదులే అని విశ్వసించాను.

నా ఐటెన్ బయటికి తీశాను.

కారు వంక అయిష్టంగా చూసి "ఇంకేమీ లేవా?" అనడిగాడు.

"దిసీజ్ మై కార్..."

"ఐసీ.. దిగు.." నా పక్కకొచ్చి అన్నాడు.

అతడికి స్టీరింగ్ అప్పగించి ముందు సీట్లో కూర్చున్నాను.

"నా గురించి మీ వాళ్ళు చెప్పే ఉంటారు. యుఎస్‌లో ఎంబిఏ చేశాను. మాది తాతలకాలం నుంచీ బిజినెస్ ఫ్యామిలీయే. మాకు బెంగుళూరులో చాలా రకాల బిజినెస్సులున్నాయి.

"బిజినెస్సంటే నాకు చాలా ఇష్టం'.

'గుడ్... అయామ్ హ్యాపీ..'

'ఇందాక డాడీ చెప్పడం మరచిపోయారు. నేనో కంపెనీ స్టార్ట్‌చేశాను. ప్రిలిమినరీ వర్కు జరుగుతోంది. ఇంకో ఆర్నెల్లలో లాంచ్ చేస్తాను. అప్పటికి ఫుల్‌ఫ్లెడ్జ్ అవుతుంది. ఆ వెంటనే మార్కెటింగ్ మొదలుపెడతాం. నా యాంబిషన్ ప్రాజెక్ట్. ఒక్క ఏడాదిలో బ్రేక్ ఈవెన్ అవడం ఖాయం. తర్వాత బెంగుళూరు, చెన్నైలలో బ్రాంచెస్ స్టార్ట్ చెయ్యాలనే ఆలోచన ఉంది. ఏమౌతుందో చూడాలి' ఉత్సాహంగా చెప్పాను.

'కంపెనీలో నీ రోల్ ఏమిటి?'

నాకు పూనకం వచ్చేసింది. 'కంపెనీ ఎండీనీ. కొత్తదీ చిన్నదీ గనుక టాప్ టు బాటమ్ అన్నీ నేనే చూసుకుంటాను. ఇది సర్వీస్ ఓరియంటెడ్ గనుక పర్సనల్ సూపర్విజన్ కంపల్సరీ..' ఆగకుండా గుక్కతిప్పుకోకుండా అరగంట లెక్చరిచ్చాను.

నా పరిజ్ఞానానికీ ప్రణాళికకీ అబ్బురపడి అభినందనలతో ముంచెత్తుతాడని ఆశించాను. ఆసక్తిగా అతడివంక చూశాను.

అతడు సీరియస్‌గా డ్రైవ్ చేస్తున్నాడు.

"నా అప్రోచ్, ప్లానింగ్ మీకెలా అన్పించాయి?'

"అఫ్‌కోర్స్ గుడ్.."

"ఆ చిన్ని మాటే పెద్ద సర్టిఫికెట్‌గా భావిస్తున్నాను..' అంటూ బయటికి చూసి కంగుతిన్నాను.

కారు తిరుగుముఖం పట్టింది!

"ఏ కాఫీ షాపుకో వెళ్ళి మాట్లాడుకుందాం. ఒకరికొకరం బాగా అర్థమవ్వాలిగా..."

అతడు జవాబివ్వలేదు.

పోర్టికోలో కారు దిగి గంభీరంగా అడుగులేస్తూ ఇంట్లో కెళ్ళిపోయాడు. నన్ను పట్టించుకోనే లేదు.

'ఇలాంటి మనిషితో ఎలా వేగుతాంరా బాబూ' అనుకుంటూ ఉసూరుమంటూ లోపలి కెళ్తోంటే వాళ్ళంతా ఎదురొచ్చారు.

అందరి ముఖాలూ అప్రసన్నంగానే ఉన్నాయి. అతడేం చెప్పాడో వాళ్లేమనుకున్నారో ఏమీ అర్థం కాలేదు.

వాళ్ళటు వెళ్ళగానే నాన్న నామీద ఫైర్ అయ్యారు.

"బిలియనీర్లతో ఏం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో తెలుసుకోవద్దూ? నీ ఇష్టమొచ్చినట్టు వాగెయ్యడమే?"

"నా కంపెనీ గురించి చెప్పేను.." జరిగిందానిలో నా తప్పేంటో అర్థం గాలేదు.

'బోడి కంపెనీ! లిక్కులిక్కుమంటూ ఓ కంపెనీ ఫ్లోట్ చేస్తున్నావని దాని గురించి గొప్పగా చెప్పేసుకోవాలా? అవతలి వాళ్ళు వింటున్నారో లేదో నీకక్కర్లేదా? నీ గురించి అతడు అతడి గురించి నువ్వూ తెలుసుకోవాలని బయటికి పంపిస్తే మధ్యలో ఈ కంపెనీ గోల ఏంటి?'.

బిజినెస్ ఫ్యామిలీ నుంచి వచ్చిన కుర్రాడితో పెళ్ళిచూపులు పెట్టారు ఆమెకు. కానీ ఆమె భావాలు అతడికి నచ్చలేదు. పెళ్ళిచూపులు చెడగొట్టుకున్నావంటూ కూతుర్ని తిట్టిపోశాడు తండ్రి. కన్నీటి పర్యంతమైంది. విహాన్ తప్ప నీకు ఎవరూ నచ్చరు అని స్నేహితులు చెబితే కోపగించుకుందామె. ఇంతకూ ఆమె నిజంగా విహాన్‌ని ప్రేమిస్తోందా? తన ప్రేమను బహిర్గతం చేసిందా? అతడామె ప్రేమను తిరస్కరించాడా?

'వాళ్ళది బిజినెస్ ఫ్యామిలీ అని..' నసిగాను.

"అవన్నీ మగమహారాజులు చూసుకుంటారు. ఇంట్లో పడుండాల్సిన దానివి నీకెందుకు? ఆ మాత్రం సెన్స్ లేకపోతే ఎలా?'

కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాను. తప్పంతా నాదే నన్నట్టు మాట్లాడుతున్నారు నాన్న!

"అక్కడికే కాఫీ షాపుకెళ్ళి మాట్లాడుకుందాం అన్నాను"

'ఇంప్రెషన్ పోయాక ఎన్నని ఏం లాభం. గోల్డెన్ ఛాన్స్ చేజేతులా మిస్ చేసుకున్నావు'.

నిటారుగా అయ్యాను. 'ఏవన్నారు?'

'వాళ్ళకి హౌస్‌వైఫ్ కావాలి గాని బిజినెస్ ఉమన్ అక్కర్లేదుట. నీకెవరో బ్రెయిన్‌వాష్ చేసినట్టున్నారు. నీకు పుట్టిన బుద్ధి అన్పించట్లేదు.' అమ్మ వదినల వైపు అనుమానంగా చూస్తూ అన్నారు.

'నాకెవరూ ఏమీ చెప్పలేదు. అయినా అలాంటి సంకుచిత మనస్కులు సంస్కారహీనులు నాకు అక్కర్లేదు'.

'ఆ తలబిరుసు సమాధానమేంటి?'

'ఇది తలబిరుసు కాదు డాడీ, ఆత్మాభిమానం. అలాంటి వారి మధ్య నేను ఇమడలేను. నాకు ఊపిరాడదు. సుఖంగా బతకలేను".

విసురుగా నా గదిలోకి వెళ్ళిపోయాను. మంచానికి అడ్డం పడి బావురుమన్నాను.

ఎంతాలోచించినా నా తప్పేంటో నా ప్రవర్తనా లోపమేంటో బోధపళ్ళేదు. కాదంటే విహాన్‌తో మాట్లాడినట్టే ఆ పాండురంగతో ఫ్రీగా మాట్లాడాను. నా భవిష్యత్ ప్రణాళిక వివరించాను.

నచ్చకపోతే ఆ సంగతి చెప్పొచ్చు. 'బిజినెస్ మానెయ్యలేవా?' అనీ ప్రశ్నించొచ్చు. 'మన గురించి మనం తెలుసుకుందాం' అని లీడ్ తీసుకోవచ్చు.

అదేమీ లేకుండా ఈ డొంక తిరుగుడెందుకో!

అతడి వివరాలేమీ నేను అడగలేదు. తప్పే. అతడేమిటో అతడి కలలూ అభిరుచులూ ఏమిటో తెలుసుకునుండాల్సింది. అందుకింకా సమయం

రాశి ఎదురుచూపులు

వయసులో ఉన్న ఆడపిల్లల ఎదురుచూపులు కాబోయే భర్తకోసమే అయి ఉంటాయి. కాకపోతే కెరీర్‌లో మంచి పొజిషన్ కోసమో అయి ఉంటుంది. కానీ హీరోయిన్ రాశి మాత్రం డీగ్లామర్ పాత్రల కోసం ఆత్రంగా ఎదురు చూస్తోందట! ఫుల్ మేకప్‌తో అందాల భామగా కనిపించి ప్రేక్షకులను అలరించడంలో కిక్ లేదంటోంది. డీగ్లామర్ పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పించినప్పుడే నిజమైన కిక్ వస్తుందట! గతంలో ఎంతో మంది హీరోయిన్లు డీగ్లామర్ పాత్రల ద్వారా ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నారు. వారినే ఆదర్శంగా తీసుకుని డీగ్లామర్ పాత్ర ఒక్కటన్నా చేయాలని డిసైడ్ అయ్యాను అని చెప్పుకొచ్చింది రాశి. అయితే అలాంటి పాత్ర నాకు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని వాపోతోంది.

ఉందనుకున్నాను గాని అవన్నీ అనవసరమని నేను భావించలేదే!

అందిన అవకాశాన్ని అందిపుచ్చుకుని అందని వాటినీ తమ కనుకూలంగా మార్చుకుంటూ అటు ఉద్యోగాల్లోనూ, ఇటు వ్యాపారాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. నువ్వా నేనా అని మగాళ్ళతో పోటీ పడుతున్నారు. మేం ఆకాశంలో సగం కాదు ఆకాశమే మాది అని దూసుకుపోతున్నారు. జేజేలు అందుకుంటున్నారు.

అలాంటిది వీళ్ళింకా బీసీ కాలంలో ఉండటం ఏమిటో! ఆ మడిగట్టుకోవడం ఏవిటో! అసలు వాళ్ళకి సర్వోన్నత మహిళ కావాలో, బానిస కావాలో!

మనస్సూ శరీరమూ కుతకుత ఉడికిపోతున్నాయి.

ఆ పాండురంగానికి ఫోన్‌చేసి చడామడా తిట్టేయాలన్నంత ఆవేశం వచ్చింది. నాన్న ముఖం గుర్తొచ్చి కంట్రోలు చేసుకున్నాను.

అమ్మా, వదిన గదిలోకి వచ్చారు.

'మీ డాడీ అరిచారని నువ్వేం ఇదవ్వకు. రేపటికి తనే సర్దుకు పోతార్లే. నువ్వంటే ఆయనకి తగని ప్రేమ. నీకు గొప్ప సంబంధం తప్పిపోయిందనే అక్కసుతో ఏదేదో వాగేశారంతే. ఇదేమీ మనస్సులో పెట్టుకోకు. ఇది నీ మంచికే జరిగింది. దేవుడున్నాడు" అంది అమ్మ నన్ను అనునయిస్తూ.

"నాకు మాత్రం చాలా హ్యాపీగా ఉంది. ఆ సంబంధం చేసుకోవడమంటే బంగారు పంజరంలోకి వెళ్ళి నీ అంతట నువ్వు గడియ బిగించుకోవడమే" అని వెళ్ళిపోయింది వదిన.

చెళ్ళున కొరడాతో కొట్టినట్టన్పించి అదిరిపడ్డాను. మంటల్లో పడబోయిన చిగురుటాకులా వణికాను.

మనస్సులో ఆలోచనలు సుడి తిరుగుతున్నాయి.

ఒక సందిగ్ధం. ఒక సంకోచం. ఒక వ్యాకులత.

ఫోన్ రింగ్ టోన్ డిస్టర్బ్ చేసింది.

లైన్లో ప్రాంజలి!

"ఈ మధ్య బొత్తిగా నల్లపూసై పోయావు!"

"కంపెనీ పనుల్తో బిజీగా ఉన్నాను."

"నీ వాయిస్ అదోలా ఉందేమిటి విజితా? ఏం జరిగింది?

స్నేహ స్పర్శ కదిలించింది. ఉరకబోయిన కన్నీళ్ళు నిలువ రించాను.

"మాట్లాడవేమే." రెట్టించింది.

"బాగానే ఉన్నానే.."

"లేదు లేదు. ఎంతో అప్‌సెట్ అయినట్టు ఉన్నావ్. ఏం జరిగింది? నిజం చెప్పు".

మరి దాచలేక పోయాను. పెళ్లిచూపుల వ్యవహారమంతా ఏకరువు పెట్టాను.

అంతా విన్నాక అంది "నీకొకటి చెప్పనా? నువ్వేమీ అనుకోకూడదు మరి"

"ఏమైనా అనుకునే విషయమా?"

"అవును. నీకు ఏ సంబంధమూ నచ్చదు. ఎవరూ నచ్చరు - విహాన్ తప్ప!"

"ప్రాంజలీ!"

"నువ్వూ, విహాన్ ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ, ఎన్నెన్నిసార్లు కలుసుకుంటున్నారో మాకు తెలియదనుకోకు. తన పాలిట విలన్‌వయ్యావని సుధ ఒకటే గోల చేస్తోంది".

"దటీజ్ టూ మచ్. మాకలాంటి ఆలోచనే లేదు. మేమేం పార్కులు, సినిమాలు, షికార్లు అంటూ ఊరికే తిరగటం లేదు".

"ఇక తిరుగుతారు".

"షటప్!" లైను కట్ చేశాను.

●●●

నా కంపెనీకి స్టార్టింగ్ ప్రోబ్లం వచ్చింది.

ఇంటీరియర్ డిజైనింగ్, వెబ్‌సైట్ డిజైనింగ్.. అన్నీ ఎక్కడివక్కడే నిలిచిపోయాయి.

మొదట్లో ఎంతో ఎంకరేజ్ చేసిన నాన్న ఈ మధ్య 'చూద్దాంలే', 'చేద్దువుగానిలే' అని వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా సీడ్ క్యాపిటల్ సొమ్ము ఇవ్వలేదు.

ఇదంతా పాండురంగ ఎఫెక్టేమో తెలీదు.

ఎంబీఏ క్లాసులకి అడపాదడపా వెళ్తున్నాను గాని దాని మీద మనస్సు పెట్టలేక పోతున్నాను.

క్లాసయ్యాక కారులో కాలేజీ గేటు దాటుతోంటే గబగబా కారు ముందుకొచ్చాడు విహాన్. అతడి చేతిలో స్వీట్స్ డబ్బా ఉంది.

నాలో సంతోష తరంగం ఎగసెగసిపడింది.

కారు నాపాను. 'కమాన్ యార్. గుడ్ న్యూసేంటో త్వరగా చెప్పు".

కారెక్కి స్వీట్స్ డబ్బా ముందుకు చాపి "నోరు తీపి చేసుకున్నాక తీపి కబురు" అన్నాడు.

ఒకటి తీసుకుని కొరికాను. "కిళ్ళీ స్వీట్. చాలా బావుంది గాని స్వీట్ న్యూస్ ఇంకా స్వీట్‌గా ఉండాలి".

"అగ్నిపరీక్ష అనే టీవీ సీరియల్లో కీలకమైన రోల్‌కి సెలక్టయ్యాను. ఎడ్వాన్సిచ్చారు".

"ఓ.. కంగ్రాట్స్. ఇంక బండి ఆగదు. దూసుకుపోతుంది. అలాగని అలసత్వం వద్దు. నీ సత్తా నిరూపించుకోవాలి. రైటర్స్‌తో డిస్కస్‌చేసి ఆ పాత్ర తీరు తెన్నులు తెలుసుకో. అది రొటీన్ పాత్రే అయినా దానికి ఓ ప్రత్యేకత, ఓ స్పెషల్ లుక్, ఓ మేనరిజమ్ కల్పించాలి. అప్పుడే జనం నిన్ను గుర్తుపడతారు. గుర్తుంచుకుంటారు.

"నీ సలహా పాటించేస్తాను. నా డైలాగ్స్ ఇమ్మన్నాను. ఫైనలైజ్ అయ్యాక ఇస్తామన్నారు. ఈలోగా అద్దం ముందు ప్రాక్టీసు చేస్తాను. ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని తీరతాను".

"అదీ స్పిరిట్. ఎంత ఛాలెంజింగా తీసుకుంటే పాత్ర అంత బాగా పండుతుంది".

తలాడించి, "కారుని లెఫ్ట్‌కి తిప్పు" అన్నాడు.

"అటెందుకు?"

"ఆపైన కొత్తగా ఛాట్‌బండార్ పెట్టార్లే. పానీ పూరీ చాలా బాగుంది".

"ఎప్పుడో మనం కలిసిన మొదట్లో చెప్పిన మాట, ఇంకా మర్చిపోలేదన్నమాట" ఆశ్చర్యం ఆనందం ఏక కాలంలో కలగగా అన్నాను.

"మనకిష్టమైన వారి ఇష్టాల మీద ఇష్టం పెంచుకుంటే ఎంతో హ్యాపీగా ఉంటుంది. నేనూ పానీపూరీ ఇష్టంగా తింటున్నాన్లే".

ప్రాంజలి మాటలు బుర్రలో గింగిర్లు తిరుగుతోంటే అతడి వంక చురుగ్గా చూశాను. ఎప్పట్లానే ఉన్నాడు. మరెలాంటి మార్పులేదు!

ఆరుబయట వేసిన రంగుల గొడుగు కిందున్న టేబుల్ దగ్గర కూర్చున్నాం.

పానీపూరీ తింటూ అతణ్ణి పరీక్షగా చూశాను.

విహాన్ బావుంటాడు. తెలివైనవాడు. మరీ ముఖ్యంగా నిజాయితీపరుడు. ఇద్దరి అభిప్రాయాలూ అభిరుచులూ చక్కగా కలిశాయి. ఒకరికొకరం బాగా అర్థమయ్యాం. ఒకరంటే ఒకరికెంతో ఇష్టం ఉంది. అభిమానం ఉంది. ఒకరి గురించొకరికి 'కేర్', 'కన్సర్న్' ఉన్నాయి. అసలు ప్రేమకి మరో పేరే 'కేర్' అంటారు.

దాన్ని ప్రేమగా మార్చుకుంటే?

పాండురంగలాంటి ఇగోయిష్టులూ, ధనఅహంకారులూ, మగ దురహంకారులూ నాకు సరిపోరు. సరిజోడు కాదు. వారి సాంగత్యం నన్ను సంతోషపెట్టదు. నూరేళ్ళు వాళ్ళతో నడచి బతుకు పండించుకోలేను!

విహాన్ స్నేహశీలుడు. అర్థం చేసుకుంటాడు. అనురాగం పంచుతాడు.

సో, మా బంధాన్ని పెళ్ళిపీట లెక్కిస్తే?

ఆనందోద్విగ్న అయ్యాను. మనసున మల్లెల మాలలూగుతున్నాయి. బుగ్గల్లోకి కనురెప్పల్లోకి సిగ్గులు గబగబా పాకాయి.

అతడి అభిప్రాయం తెలుసుకోకుండా... టూఎర్లీ అన్పించింది. మనస్సుకు కళ్ళెం వేశాను.

అతడి ఆలోచన తెలుసుకోవాలి. బరువులూ బాధ్యతలూ కమిట్‌మెంట్లూ ఏంటో అవగాహన

నయనతార ప్రియుడి పోస్ట్ ఖాళీ!

నయనతార ప్రేమ వ్యవహారం ముచ్చటగా మూడవసారి బెడిసికొట్టింది. మొదటి రెండు బ్రేకప్‌ల నుంచి ఎలాగో బయటపడి మూడవ సారి కోలీవుడ్ దర్శకుడితో ప్రేమను పెళ్ళి దాకా తీసుకెళ్ళగలిగింది. ఆ దర్శకుడిని పెళ్ళిచేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంది. అయితే ఒక్కసారిగా అవకాశాలు వెల్లువెత్తడంతో పెళ్ళి నిర్ణయం వాయిదా వేసిందట! ఆ దర్శకుడేమో తొందరగా పెళ్ళిచేసుకుని పిల్లల్ని కనేద్దాం అని తొందరపెట్టాడట! దాంతో అతగాడికి బ్రేకప్ చెప్పేసింది అంటున్నారు తమిళ తంబిలు. ప్రస్తుతం నయనతార చేతిలో తెలుగు, తమిళ భాషలకు సంబంధించి ఆరేడు సినిమాలు ఉండడంతో ప్రియుడ్ని పక్కన పెట్టేసిందట!

చేసుకోవాలి. అంతదాకా తొందరపడకూడదు. మా స్నేహానికి మచ్చ తేకూడదు గాక కూడదు!

"సీరియస్‌గా ఆలోచిస్తున్నావు, దేని గురించేవిటీ".

"మన గురించే".

నవ్వేడు. "నిన్నమొన్నటి మనమే ఇవాళ ఉన్నాం. తేడా ఏముంది?"

"దృష్టి దృక్కోణం కూర్చుంటే కన్పిస్తుంది".

"వాడ్డూ యూ మీన్?"

"మన బంధాన్ని ప్రేమబంధంగా మార్చుకుంటే? జస్ట్ ఇది ప్రపోజల్ మాత్రమే".

అతడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాశ్చర్యంగా చూశాడు. చూసిచూసి తలదించుకున్నాడు. మౌనాన్ని ఆశ్రయించాడు.

"ప్రేమించుకుందాం అనుకుని ప్రేమించుకోవడం ఏ కథల్లోనూ చదవలేదు. వినలేదు. కాని మనం ట్రై చేద్దాం. మెచ్యూర్డ్ పర్సన్స్‌గా నిజాయితీగా నేల మీద నిలబడి ఆలోచిద్దాం. ఆచరిద్దాం" ఉద్విగ్నమై అన్నాను.

అతడింకా దీర్ఘాలోచనా ముద్రలోనే ఉన్నాడు.



"ఒక ఆడ, ఒక మగ మధ్య ఉండాల్సిన లక్షణాలు సహవాసం, సాహచర్యం, సాన్నిహిత్యం, సాంగత్యం మనమధ్య పుష్కలంగా ఉన్నాయి విహాన్.

తలెత్తి చూశాడు. అతడి కళ్ళ నిండా ఆనందపు వెలుగులు. బాష్పాలు!"

"నేన్నీకు తగినవాడిని కాదు. ఆ సంగతి నా కళ్ళకు తెలుసు. కాని నా హృదయానికి కళ్ళులేవు కదా, పేరాశ పడుతోంది".

"ఎంత భావస్ఫూర్తితో ఎక్స్‌ప్రెస్ చేశావు. కాకపోతే చిన్న సవరణ. మనస్సుకి కళ్ళుండవు గాని అంతర్నేత్రం ఉంటుంది. దానికి ఎక్స్‌రే పవరూ, అల్ట్రాసౌండ్ శక్తీ ఉంటాయి.

"మన స్నేహానికి ఎలాంటి ఢోకా రాదని ప్రామిస్ చేస్తే ప్రేమకు ఓకే".

"రానేరాదు. మనం స్నేహానికి బ్రాండ్ అంబాసిడర్లం విహాన్!" ఆనందోద్వేగంతో ఊగిపోతూ చెప్పాను. అతడి చేతులు నా చేతుల్లోకి తీసుకుని కళ్ళల్లోకి చూస్తూ చెప్పాను.

"నువ్వు చెప్పింది 100% కరెక్ట్. నేనూ ఏకీభవిస్తున్నాను".

"సో ఈ క్షణం నుంచి మనం ప్రేమపక్షులం అన్నమాట. ఆ ఊహే ఆ భావనే ఆ ఫీలింగే థ్రిల్లింగా ఉంది. ఐ ఫీల్ లవ్ నౌ!.

విహాన్ పెదవుల మీద అద్భుతమైన నవ్వు అరవిరిసింది.

"నువ్వూ, నీ నవ్వూ, నీ ఆలోచనా, నీ అభిమానమూ... నీకు సంబంధించిన ప్రతీదీ నాకు నచ్చుతుంది. టోటల్‌గా నువ్వు నా ప్రాణం విజితా. నీ కోసం ప్రాణం ఇవ్వడానికి సిద్ధమే" ఆవేశపడ్డాడు.

అతడి పెదాలు మూసేశాను. "అవేం మాటలు, పిచ్చీ!"

"పిచ్చి కాదు వాస్తవం. డబ్బు, అంతస్తు, అహంకారం ప్రేమికుల మధ్య అడ్డుగోడలుగా నిలుస్తాయి.."

"ఐ డోంట్ కేర్".

"మన వెనుక మన పెద్దవాళ్ళున్నారు. వారికి కొన్ని ఆశలూ అభిప్రాయాలూ ఉంటాయి. ఆ సంగతి మనం మరచిపోకూడదు".

"ఎందుకు మరిచిపోతాం? ఏ తల్లిదండ్రులైనా పిల్లల సుఖసంతోషాలనే కోరుకుంటారు. జీవిత భద్రత ఉందా? లేదా? అని చూస్తారు. కలకాలం హ్యాపీగా కలిసుంటే చాలని ఆశిస్తారు. వాళ్ళకంతా చెబుదాం. మన గురించి ఎలాంటి భయాలూ పెట్టుకోనవసరం లేదనీ, ఆందోళన పడక్కర్లేదనీ వివరిద్దాం. వాళ్ళని బాధ పెట్టకుండా సంతోషంగా ఒప్పించి వారి ఆశీస్సులతోనే పెళ్ళి చేసుకుందాం!"

"ఒప్పుకుంటారా అని. ముఖ్యంగా మీ వాళ్ళు..."

"ఒప్పుకుంటేనే ఒకటవుదాం. ఒప్పించలేకపోతే, నమ్మించలేకపోతే మనలో, మన ప్రేమలో, మన శక్తి సామర్థ్యాల్లో ఏదోలోపం ఉన్నట్టే. వాటిని చక్కదిద్దుకుని మళ్ళీ మళ్ళీ ప్రయత్నిద్దాం" అంతకంతకీ నా మీద నాకు నమ్మకం పెరుగుతోంటే, ఆత్మవిశ్వాసం బలపడుతోంటే ఆవేశంగానే అన్నాను. మనోధైర్యంతోనే అన్నాను.

"నిన్ను చూస్తూ నీ మాటలు వింటోంటే నాకూ ఎక్కడలేని ధైర్యం వస్తోంది. మన ప్రేమ విజయం సాధించి తీరుతుందని నమ్మకం కలుగుతోంది. కాని.."

"కాని? ఆగిపోయావేం, చెప్పు విహాన్. సందేహాలూ, సంకోచాలూ మనల్ని వెనక్కి లాగక ముందే వాటిని క్లియర్ చేసుకుందాం".

"మా కుటుంబం గురించి నీకెప్పుడూ చెప్పలేదు. ఇప్పుడు నేను చెప్పాలి. నువ్వు తెలుసుకోవాలి. ముఖ్యంగా మన అంతస్తుల మధ్య గల అగాధాన్ని"

"నువ్వు రిచ్‌గై అని నేననుకోవడం లేదు గాని ఏం చెప్పాలనుకుంటున్నావో చెప్పు".

"నేను దిగువ మధ్య తరగతి వాణ్ణి. అమ్మ, చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్ళు నా మీద ఆధారపడి ఉన్నారు. నేను డబ్బు పంపందే ఇల్లు గడవదు. ఇంకా కొన్ని అప్పులూ ఉన్నాయి. ఇంకో ఏడాది కష్టపడితే తప్ప అప్పులు తీరవు. ఆ తర్వాతగాని మా కుటుంబం నిలదొక్కుకోలేదు. అంతవరకూ పెళ్ళి చేసుకోలేను".

"అలాగే ఆగుదాం. ఈలోగా నా బిజినెస్ కూడా గాడిన పడుతుంది".

"ఇంకోసారి ఆలోచిద్దాం. ఇంకొంచెం టైము తీసుకుందాం".

"నాకైతే అవసరం లేదు. నా ఆలోచనలు క్లియర్‌గా ఉన్నాయి. ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్ నీకో సంగతి చెప్పాలి. మా డాడీ ఇప్పటికే నా పేరున పెట్టిన స్థిరాస్తులూ చరాస్తులూ ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. నేను కోట్లకి పడగెత్తాను. మన పెళ్ళయ్యాక ఆ కోట్లన్నీ నీవే కదా. నువ్వూ కోటీశ్వరుడైనట్టే. మన అంతస్తు ఒకటైపోయినట్టే. ఆ విషయం గ్రహించలేనంత అజ్ఞాని కాదు మా డాడీ. అందుకే మన పెళ్ళికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేస్తారని ధీమాగా చెబుతున్నాను".

"అలా ఆలోచిస్తే పరవాలేదు. మిలియన్లు కాదు బిలియన్లు ఉన్నవాడు కావాలనుకుంటేనే తంటా వస్తుంది".

"రాదు. వచ్చేట్టుంటే నేను విహాన్‌నే పెళ్ళి చేసుకుంటాను. లేకపోతే పెళ్ళే చేసుకోనని తురుపుముక్క ప్రయోగిస్తాను. మా డాడీకి నేనంటే చాలాప్రేమ. దెబ్బకి ఓకే అనేస్తారు. కనీపెంచిన వాళ్ళు ప్రేమ పంచకుండా ఉండరు విహాన్!"

"ఒకవేళ".

"ఉన్నది ఒకటేవేళ. కోయిల కూసిన వేళ. పున్నమి కురిసిన వేళ. సన్నాయి మోగిన వేళ. మనం ప్రేమికులైన ఈ వేళ!"

"ఫ్లాట్ అయిపోయాను డియర్".

చేతులు చాచి నన్ను దగ్గరకి తీసుకున్నాడు. నేనతడి బుగ్గ మీద ముద్దు పెట్టుకున్నాను. అతడి చేతులు నా చుట్టూ బిగిశాయి. బిగి కౌగిలిలో ఒదిగిపోయాను. తమకంతో అల్లుకుపోయేవాళ్ళమే. అది పబ్లిక్ ప్లేస్ కావడంతో మెల్లగా విడివడ్డాం. కాంక్ష పూరితంగా చూసుకున్నాం. అల్లరిగా నవ్వుకున్నాం.

ఈల పాట పాడుతూ గాలిలో తేలిపోతూ ఇంటికెళ్ళాను.

ఒక బాంబు నా నడినెత్తిమీద పేలడానికి సిద్ధంగా ఉంది!

(ఇంకావుంది)

సాహితీ వికాసానికి మార్గదర్శనం

తెలంగాణ సాహిత్య వికాసం

(ఆధునికత వైపు సొంత అడుగులు 1900-1940)

కె. శ్రీనివాస్

ప్రతులకు: నవోదయ బుక్ హౌస్, కాచిగూడ, హైదరాబాద్.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పుస్తకాల దుకాణాల్లో

వెల: రూ. 300/-, **పేజీలు:** 535

తెలంగాణ సాహితీ సంపదకు ఓ ప్రత్యేక గుర్తింపును, అస్తిత్వాన్ని వెలుగులోకి తెచ్చేందుకు చేసిన బృహత్ ప్రయత్నం ఇది. తెలంగాణ ప్రాంతం ఓ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కూడా ఈ రాష్ట్రానికి సాహితీపరంగా ఓ ప్రత్యేక అస్తిత్వం లభించలేదనేది వాస్తవం. ఇందుకు మరికొంత కాలం పాటు సాహితీవేత్తలంతా ఒక్క తాటి మీద నిలిచి కృషి చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు భాషా వికాసానికి, సాహితీ పునర్వికాసానికి వందలాది మంది సాహితీవేత్తలు, సాహితీప్రియులు గట్టి పునాదులే నిర్మించినప్పటికీ, ఇప్పటి అవసరం దృష్ట్యా సాహితీ వికాసానికి తెలంగాణ సాహితీవేత్తల కృషి ఏ స్థాయిలో ఉందన్నది తేలాల్సి ఉంది. అందుకు మరో ఉద్యమం అవసరం కావచ్చు. ప్రస్తుత 'తెలంగాణ సాహిత్య వికాసం' గ్రంథ రచయిత, ప్రసిద్ధ పాత్రికేయుడు, విమర్శకుడు, భాషాశాస్త్రవేత్త డాక్టర్ కె. శ్రీనివాస్ చేసిన ప్రయత్నం అదే. సాహిత్య పరంగా కూడా విముక్తి లభిస్తే తప్ప, తెలంగాణకు రాజకీయంగా, సామాజికంగా కూడా విముక్తి లభించదు. ఈ గ్రంథం ఓ పరిశోధనా వ్యాసం కాదు... అంతకు మించి ఓ తెలంగాణ సాహిత్య వికాస ఉద్యమంగా భావించాల్సి ఉంటుంది.

సాహిత్య పరంగా కూడా విముక్తి లభిస్తే తప్ప, తెలంగాణకు రాజకీయంగా, సామాజికంగా కూడా విముక్తి లభించదు. ఈ గ్రంథం ఓ పరిశోధనా వ్యాసం కాదు... అంతకు మించి ఓ తెలంగాణ సాహిత్య వికాస ఉద్యమంగా భావించాల్సి ఉంటుంది.

తెలంగాణ సాహిత్యాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సాహిత్యం నుంచి వేరు చేయడంలో డాక్టర్ శ్రీనివాస్ 1900 నుంచి 1940 వరకూ నాలుగు దశాబ్దాల చరిత్రను శోధించారు. వివిధ సమయాల్లో, కాలాల్లో ఏయే తెలంగాణ ప్రాంత రచయితలు ఏ విధంగా తెలుగు భాషా వికాసానికి లేదా సాహితీ వికాసానికి తోడ్పడిందీ ఆయన విశ్లేషించారు. సాహితీ విశ్లేషణ, శోధనకు సమాంతరంగా సాంస్కృతిక, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరామర్శ కూడా కొనసాగింది. సాహిత్య రంగం మీద వివిధ రంగాల ప్రభావాన్ని ఆయన స్పృశించారు. ఉదాహరణకు, ఆర్యసమాజ్ ప్రభావం అటు సాహితీ రంగం మీదే కాక, ఇటు రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలను కూడా ఏ విధంగా ప్రభావితం చేసిందీ వివరించారు.

సమగ్ర భారతీయ సాహిత్యంలో తెలంగాణ స్థానంతో ప్రారంభమైన ఈ పరిశోధన 18, 19వ శతాబ్దాల నుంచీ వివిధ రాజుల, రాజ్యాల కాలంలో ఏవిధంగా పరివర్తన చెందుతున్నదీ పరిశీలించి, ఆధునిక తెలంగాణ వైపు ఏ విధంగా అడుగులు వేసిందీ లోతుగా చర్చించింది. కాళోజీ, దాశరథి వంటి సాహితీ ఉద్దండులే కాక, 1940లలో అవతరించిన కవుల్లో పల్లా దుర్గయ్య, అడ్లూరి అయోధ్య రామకవి, పర్సా జానకీ బాయి, కె.వి. భూపాల రావు, చిల్లర భావనారాయణ రావు, ఊటుకూరు రంగారావు వంటి దిగ్గజాలు తెలంగాణ సాహిత్యాన్ని ఎలా ఆధునికత వైపు అడుగులు వేయించిందీ వివరించారు. విద్యాధికుల సాహిత్య వేదికగా సాధన సమితి, తెలంగాణ విమోచనోద్యమ అవసరాలను నెరవేర్చే సాధనాలుగా అణా, దేశోద్ధారక గ్రంథమాలలు, భాషా సాహిత్య వికాసాల్లో భాగమైన విద్యావ్యాప్తి, సాహిత్య పోషణ, కర్తవ్యాల కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు 1940లలో చురుకుగా పనిచేశాయని ఆయన తెలిపారు.

తెలంగాణ సాహిత్య వికాసం పట్ల సానుకూల దృక్పథంతో ఆయన గ్రంథాన్ని ముగించారు. అటు తెలంగాణ సాహిత్య వికాసాన్నే కాక, ఇటు ఆంధ్ర సాహిత్యాన్ని కూడా కళ్లకు కట్టించింది ఈ సాహితీ వికాస గ్రంథం. సాహిత్య పరిశోధకులు, సాహితీ ప్రియులందరి దగ్గరా ఉండాల్సిన అపూర్వ గ్రంథం ఇది.

- జి. రాజశుక

సహచరణం
కవిత్వం
జగద్ధాత్రి
ధర: 150 రూపాయలు
పేజీలు: 134
ప్రతులకు: చినుకు ప్రచురణలు, విజయవాడ.
సెల్: 98481 32208

లౌకిక చింతన, తాత్విక భావన గల కవయిత్రి, అనువాదకురాలు జగద్ధాత్రి. మానవతా ప్రేమకు పెద్దపీట వేసి వచన కవిత్వానికి వన్నె తెచ్చే యాభై కవితల సమాహారం ఈ పుస్తకం.



ఆధ్యాత్మిక తోరణం
వ్యాసాలు
గోపాలుని రఘుపతిరావు
ధర: 100 రూపాయలు
పేజీలు: 168
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక దుకాణాలు

రచయిత రఘుపతిరావు రెండు దశాబ్దాలుగా పలు పత్రికల్లో రాసిన 86 ఆధ్యాత్మిక వ్యాసాల సంకలనం ఈ వ్యాస తోరణం.



ఆధునిక తెలుగు సాహిత్యంలో
అధిక్షేప ధోరణులు
డా.రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు
ధర: 150 రూపాయలు
పేజీలు: 220
ప్రతులకు: ఆంధ్రప్రదేశ్‌లోని పది విశాలాంధ్ర బుక్‌హౌస్‌లలో లభ్యం.

వీరేశలింగం మొదలుకొని 1980వ దశకం వరకు తెలుగు రచయితల నాటకాలు, ప్రహసనాలు, నవలలు, కథలు, వ్యాసాలు, కవిత్వంలో రాశిపోసి కనిపించే అధిక్షేప (వ్యంగం) ధోరణులపై డాక్టర్ రెంటాల చేసిన పరిశోధనా గ్రంథమిది.

స్వీకారాలు

రసరాజు గజళ్ళు
రసరాజు
ధర: 100 రూపాయలు, **పేజీలు:** 80
ప్రతులకు: ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు

లొంగిన ప్రతిసారీ కవిత్వం
పచ్చల కిరణ్‌కుమార్
ధర: 50 రూపాయలు, **పేజీలు:** 94
ప్రతులకు: ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు

మరోలా అనుకోకండి

డా॥ మద్దాలి ఉషాగాయత్రి

"నాన్నా"

ఆ పిలుపు కొడుకు తండ్రిని పిలిచిన పిలుపు కాదు. ఆరేళ్ల కొడుకుని తండ్రి గారాబంగా పిలిచిన పిలుపు.

"ఏంటి నాన్నారండి" ముద్దుగా బదులు పలికాడు బంతిగాడు.

గుండ్రని మొహం, అంతకన్నా గుండ్రంగా ఉన్న ఒళ్లు. వాణ్ణి చూస్తే బంతి గుర్తుకొస్తుంది అందరికీ. ఇంతలేసి బుగ్గలతో భలే చలాగ్గా ఉంటాడు.. బంతి అనబడే బబ్లూ వురఫ్ భరత్.



వాడి ముద్దు పలుకులకే మురిసిపోయాడు బలరాం.

"చూడు బబ్లూ, మనమేమో ఇప్పుడు గిరిజా ఆంటీ వాళ్లింటికి డిన్నర్‌కి వెళ్తున్నాం"

"మమ్మీ రాదా!"

"వస్తుంది నాన్న. మనం అంటే మన ముగ్గురం"

"ఓకే" అని పరిగెత్తబోయాడు. ఒక్క ఉదుటన లేచి వాణ్ణి పట్టుకున్నాడు బలరాం.

"ఎక్కడికి నాన్న పరుగు"

"తయారవ్వద్దా నాన్నారండి" కళ్లు చక్రాల్లా తిప్పుతూ అడిగాడు భరత్.

"తయారవుదూగానిలే, ముందు నా దగ్గరకురా ఓసారి. నీకో ముఖ్యమైన సంగతి చెప్పాలి."

మరుక్షణం తండ్రి ఒళ్లో వాలాడు భరత్.

"చూడు నాన్నా! ఆంటీ వాళ్లింటికెళ్తున్నాం కదా! అక్కడేమో చాలా మంది అంకుల్స్, ఆంటీలు వస్తారు కదా!..నువ్వు అక్కడ అల్లరి చేయ కూడదు సుమా!

"అల్లరి అంటే..మనింట్లోలాగా గట్టిగట్టిగా మాట్లాడకూడదు, సోఫాలవీ ఎక్కితొక్కకూడదు. గాజు గ్లాసులు, ప్లేట్లు ఉంటాయి కదా జాగ్రత్తగా పట్టుకోవాలి. పగలకొట్టకూడదు. షోకేసులో ఉన్న బొమ్మలవీ అడగ కూడదు. అందరితో సరదాగా ఉండాలి. ఎవ్వరితో కొట్లాడకూడదు అంటూ ఏకధాటిగా చెప్పుకుంటూ పోతున్నాడు బలరాం.

భరత్‌కి అయోమయంగా ఉంది "ఇది కూడదు అది కూడదు" అన్న లిస్టు వింటుంటే వాడి చిన్ని బుర్రలో చికాకు పుట్టింది.

"నాన్నారండి నాన్నారండి" తండ్రి వాక్ప్రవాహాన్ని ఆపడానికి ప్రయత్నించాడు చిన్ని చిన్ని చేతులతో తండ్రి బుగ్గలపై మెత్తగా తడుతూ.

"ఏంటినాన్నా" వాడి చిట్టి చేతుల్ని ముద్దు పెట్టుకుంటూ అడిగాడు.

రోజుకి కొన్ని వందల సార్లు కొడుకుని నాన్నా అనే పిలుస్తాడు. అలా పిలుస్తుంటే బలరాంకి తన తండ్రి తనని పిలిచే పిలుపే గుర్తుకొస్తుంది.

"ఇప్పుడు ఇప్పుడు..మనము మనము..ఆంటీ వాళ్లింటికి వెళ్లాలా? వాడికి బోల్డు సందేహం వచ్చేసింది.

ఎందుకంటే హాయిగా మనింట్లోనే ఉంటే ఆ 'కూడదు'లన్నీ హాయిగా చేసుకోవచ్చుగా! అని వాడి ఫీలింగ్. బలరాంకి వాడి మాటలు వింటుంటే ముచ్చటేస్తుంది.

"అదికాదురా నాన్న. నువ్వు బిగ్‌బోయ్ అవుతున్నావు. మరి ఎంత సేపూ మనింట్లోనే ఉంటే ఎలా? బయట లోకం కూడా చూడాలి కదా నాన్నా! అలాగే ఎన్నోఎన్నో నేర్చుకోవాలి మరి"

నాన్నారు చెప్పేదేదీ భరత్‌కి బొత్తిగా నచ్చడంలేదు.

కానీ ఆంటీ వాళ్లింట్లో ఐస్క్రీములు, చాక్లెట్లు మిస్ అయిపోతానే మోనని వాడి భయం.

సరేలే ఒక్కరోజే కదా! సర్దుకుంటే పోలే అని, వెళ్లడానికి డిసైడ్ అయిపోయాడు బబ్లూ అనబడే భరత్. అమ్మయ్య అనుకున్నాడు బలరాం. ఇంత త్వరగా వాణ్ణి కన్విన్స్ చేయగలనని అనుకోలేదు

●●●

ఓ ఇరవైఏళ్లు ఇట్టే గడిచిపోయాయి

ఇప్పుడు బంతిని ఎవ్వరూ బంతి అని పిలవడం లేదు. బబ్లూ అనికూడా చాలా తక్కువమంది పిలుస్తారు. ఇంజనీరింగ్‌లో చేరాక భరత్ అనే పిలవసాగారు. బంధువులు గానీ, స్నేహితులుగానీ, కాలేజీలో లెక్చరర్లు గానీ, అందరూ అదే పిలుపు. కానీ ఇంట్లో బలరాం ఏమాత్రం మారలేదు.

అదే పిలుపు. 'నాన్నా' అంటూ పిలిచే పిలుపులో మమకారం ఇసుమంతైనా తగ్గలేదు.

కొడుకు ఎంత ఎత్తు ఎదిగినా, ఎంత పెద్దవాడైనా తండ్రికీ కొడుకుకూ మధ్య వయసు మాత్రం మారదు కదా!

భరత్ ఇండియాలో ఇంజనీరింగ్ పూర్తి చేశాక, పై చదువులకు అమెరికా వెళ్లాడు.

బలరాంకి కొడుకుని తలచుకున్నప్పుడు గర్వంగా ఫీలవుతూ భార్యతో అనుక్షణం కొడుకు గొప్పతనాన్ని గురించి గొప్పగా చెప్తుంటాడు. భర్త మాటల్ని పెద్దగా పట్టించుకోదు భారతి.

"ఏమోయ్" గట్టిగా భార్యని కేకేశాడు బలరాం.

రిసీవర్ ఓ చేత్తో పట్టుకుని ఉన్న అతని మొహం ఆనందంతో వెలిగిపోతోంది.

భర్తకేక విని "ఏంటి పిలిచారు" అంటూ వంటింట్లోంచి గరిటె చేత్తో పట్టుకునే ఒక్క పరుగులో వచ్చింది భారతి.

"నాన్న ఫోను చేశాడు" అణచుకోలేనంత ఆనందం అతని గొంతులో ధ్వనిస్తోంది.

ఏంటి సంగతి" భర్త ఆనందానికి కారణం వెతుకుతోంది.

"మనిద్దరినీ అమెరికా రమ్మంటున్నాడు."

వెంటనే ఉన్నపాటే విమానం అవసరం లేకుండా రెక్కలు కట్టుకుని కొడుకు దగ్గర వాలిపోవాలన్న ఆరాటం బలరాంది.

భారతి, భర్త ఆరాటం గమనించింది.

"అంతకన్నానా" తను కూడా తల్లిగా గర్వపడింది కొడుకుని తలచుకుని.

వారం తిరిగే సరికి ఇద్దరూ కొడుకు దగ్గరికి ప్రయాణమయ్యారు.

విమానంలో పక్కపక్కన కూర్చున్న ఇద్దరి మనసులూ అత్యంత వేగంగా ప్రయాణం చేస్తున్నాయి.

భార్య చేతిని తన చేతిలోకి తీసుకుని, 'నిజంగా నాకు ఎంతో సంతోషంగా ఉంది మనవాడు ఇత ప్రయోజకుడైనందుకు'

'ఔనన్నట్టు తలూపింది భారతి.

తన కళ్లకి ఇంకా బంతిలా ఉండే భరత్ కనిపిస్తున్నాడు.

పొద్దున్న నిద్రలేవగానే తన కొంగుతో మొహం తుడుచుకుని చిన్న చిన్న చేతులతో మెడను వాటేసుకునే చిన్న తండ్రి కనిపిస్తున్నాడు.

అమెరికా దేశంలోని న్యూజెర్సీ విమానాశ్రయంలో విమానం నేలకు దిగింది.

భారతి, బలరాం మాత్రం ఆకాశాన్నంటిన ఆనందం నుంచి నేలకు దిగలేదు.

ఎయిర్ హోస్టెస్ అనౌన్స్‌మెంట్‌తో ఈ లోకంలోకి, అదే అమెరికా లోకంలో వచ్చి పడ్డారు.

హ్యాండ్‌బ్యాగేజెస్‌తో బయటకి వచ్చారు.

ఇమ్మిగ్రేషన్ మొదలైన అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని బయటకు వచ్చారు.

'హాయ్ మామ్, హాయ్ డాడ్ ఎదురొచ్చాడు భరత్.

కొడుకును కంటినిండుగా చూసుకున్నారు భారతి, బలరాం.

సన్నగా, పొడుగ్గా ఉన్న భరత్ ఇప్పుడు చిన్నప్పటిలా గుండ్రని బంతిలా లేడు.

భరత్‌పై అమెరికా వాతావరణ ప్రభావం బాగా పడింది.

రంగు బాగా తేలేదు. ఇక మాట్లాడే విధానంలో కూడా విదేశీ ధోరణి బాగా కనిపిస్తోంది, వినిపిస్తోంది.

ఏది ఏమైనా కన్న కొడుకు కళ్లముందు కనిపించేసరికి తల్లిదండ్రులిద్దరికీ ఆనందం అవధులు దాటింది. 'నాన్నా' అంటూ దగ్గరగా తీసుకున్నాడు బలరాం.

భారతి కొడుకు తల నిమిరింది. అప్రయత్నంగా ఆమె కళ్లల్లో నీళ్లు ఉబికాయి.

సీన్ అంతా సెంటిమెంటల్ అయిపోతోందని గ్రహించిన భరత్, "కమాన్ కమాన్ బయల్దేరదాం పదండి" అంటూ ట్రాలీని ముందుకు తోసుకుపోయాడు.

ఎమ్.ఎస్ పూర్తికావటంతోనే అదృష్టం కొద్దీ ఎక్కువ కష్టపడకుండానే మంచి ఉద్యోగం సంపాయించాడు. మంచి ఇల్లు కొనుక్కున్నాడు. కారు ఉండనే ఉంది. అతి తక్కువ వ్యవధిలో అమెరికాలో బాగా స్థిరపడ్డాడు భరత్.

మొట్టమొదటిసారిగా అమెరికా రావడంతో అక్కడ అన్నీ వింతగానూ, కొత్తగానూ అనిపించాయి భారతి, బలరాంలకు. అక్కడ వాతావరణానికి అలవాటు పడడానికి ఒకవారం రోజులు పట్టింది. శని, ఆదివారాలు వీకెండ్ పార్టీలు, గెట్‌టుగెదర్‌లు జరగడం అక్కడి రివాజు.

తన ఆరేళ్ళ కొడుకుని నాన్నా అంటూ గారంగా పిలిచి అక్కున జేర్చుకున్నాడా తండ్రి. చూడు నాన్నా! ఆంటీ వాళ్ళింటికి వెళ్తున్నాం కదా అక్కడ నువ్వు అల్లరి చేయకూడదు, గట్టిగా మాట్లాడకూడదు, గాజు గ్లాసులూ, ప్లేట్లూ జాగ్రత్తగా పట్టుకోవాలి, షో కేసులో బొమ్మలు ఇమ్మని అడగకూడదు అంటూ ఎన్నో చెప్పాడు. అప్పుడా పసి హృదయం ఏమని ఆలోచించింది? ఆ తర్వాత కొంత కాలానికి ఏం జరిగింది?

అలా ఒక వారాంతంలో ఒకరింట్లో సాయంకాలం పార్టీకి వెళ్లవలసి వచ్చింది.

"అమ్మా..ఒకసారి నువ్వూ, నాన్నా ఇలా వచ్చి కూర్చోండి" డ్రాయింగ్ రూంలో నుంచి పిలిచాడు భరత్.

'ఏంటి నాన్నా' అంటూ ముందు బలరాం, వెనక భారతి వచ్చారు. కూర్చోండి అన్నట్టు సోఫా చూపించాడు. సరేనని కూర్చున్నారిద్దరూ.

'చూడండి డాడీ, ఇవాళ సాయంకాలం మిస్టర్ కుమార్‌స్వామి తంగిరాల వాళ్లింటికి డిన్నర్‌కు వెళ్తున్నాం కదా! ఔనని తల ఊపారు.

మీరు మరోలా భావించకండి. ఇక్కడి వాతావరణం, మనుషులు తేడాగా ఉంటారు. అందరూ ఒక్కలా ఉండరు. అందుకే కొన్ని జాగ్రత్తలు, హెచ్చరికలు చేస్తున్నాను.

మనం వెళ్లే వాళ్లు చాలా ధనవంతులు. అమెరికాలో బాగా స్థిరపడ్డవాళ్లు. మీరు అక్కడ చాలా జాగ్రత్తగా ఉండాలి. వాళ్ల జీతాలు అవీ అడగకూడదు. వాళ్లింట్లోని ఖరీదైన వస్తువులు, అవి ఎక్కడ దొరుకుతాయి అంటూ ఆరాలు తీయకూడదు. వాళ్లు వాడే క్రాకరీ చాలా ఖరీదైనవి. హ్యాండిల్ చేసేటప్పుడు కొద్దిగా కేర్‌ఫుల్‌గా ఉండాలి. గట్టి గట్టిగా అరచి మనింట్లోలా మాట్లాడకూడదు. అందర్నీ నవ్వుతూ పలకరించాలి.

ఇంకా అదే ధోరణిలో చెప్పుకుంటూపోతున్న కొడుకుని చూసి విస్తుపోయేడు బలరాం.

"ఏమోయ్ భారతి, ఈ కూడదు కూడదు ఏంటి నాకు చచ్చేంత చికాగ్గా ఉంది. ఇన్ని ఆంక్షలా? అసలు వెళ్లకపోతే ఏం మునిగిపోతుంది. నేను రాను" కొద్దిగా హర్ట్ అయ్యాడు బలరాం పార్టీకి తయారయ్యే ప్రయత్నం ఆపేసి.

బెడ్‌రూంలో చీర మార్చుకుంటున్న భారతికి మాత్రం చిన్నప్పటి సంఘటన గుర్తుకొచ్చింది.

బంతిగాణ్ణి అదే బబ్లూని, అదేనండి భరత్‌ను కూర్చోపెట్టుకుని బలరాం బోధించిన సన్నివేశం, హాయిగా ఒక్కనవ్వు నవ్వేసింది.

"ఊరుకుందురు, మరీ అలా ఉడుక్కుంటారేం? అయినా వాడు చెప్పిందాంట్లో తప్పేముంది చెప్పండి? మనం కొత్త దేశానికొచ్చాం. సరికొత్త ప్రదేశానికొచ్చాం. ఇక్కడ మనుష్యులు, వాతావరణం, అలవాట్లు అన్నీ తేడాగానే ఉంటాయి. మరి వాడికి మనకన్నా ఎక్కువ అనుభవం ఉంది కదా. ఇలాంటి వ్యవహారాల్లో చిన్నప్పుడు వాణ్ణి కూర్చోపెట్టుకుని వేరే వాళ్లింట్లో ఎలా ఉండాలో మనం చెప్పలా? అలానే ఇది కూడా! మనం పెద్దవాళ్లం, మన కన్నా చిన్నవాడు చెప్పడమేమిటని చిన్నబుచ్చుకోకూడదు. మనం కూడా పెద్దరికంగా వ్యవహరిస్తే వాడికీ ఇబ్బందిగా ఉండదు, చిన్న బుచ్చుకోడు. సరేలే! లేవండి, త్వరగా తయారవండి, వాడు కారు తీయడానికి వెళ్లాడు" భర్త భుజంతడుతూ అంది భారతి సానునయంగా.

కథాసూత్రం

ఒక్కో సందర్భంలో వయసుతో నిమిత్తం లేకుండా సమయాన్ని, పరిస్థితుల్ని బట్టి చిన్న వాళ్లయినా, మన సంతానం అయినా ఇచ్చే సూచనలు పాటించడంలో ఎలాంటి చిన్నతనం లేదు. తప్పు అంతకంటే కాదు.

సెల్: 099890 41777



రామాయణం

85

దక్షిణసముద్రతీరంలో రాముడు విడిది చేశాడని తెలియడంతో ముఖ్యులతో మళ్ళీ సమావేశాన్ని ఏర్పాటు చేశాడు రావణుడు. రాముడి సంగతి చెప్పి, యుద్ధం గురించి ఓ నిర్ణయానికి రావాల్సిందిగా రాక్షసజాతిని ఆజ్ఞాపించాడు. కుంభకర్ణుడూ, మంత్రి మహాపార్శుడూ, కొడుకు ఇంద్రజిత్తూ...అంతా ఒక నిర్ణయానికి వచ్చారు. యుద్ధం వైపు మొగ్గు చూపి, రావణునికి వత్తాసు పలికారు. విభీషణుడు అందుకు భిన్నంగా ప్రవర్తించాడు. సీతాసాధ్విని రామునికి అప్పగించమన్నాడతను. అప్పగించి యుద్ధం మానుకోమన్నాడు. రాక్షసజాతిని ఆదుకోమన్నాడు. ఆ మాటలు రావణునికి రుచించలేదు. ఆగ్రహోదగ్రుడయ్యాడతను. విభీషణుణ్ణి 'ద్రోహి' అన్నాడు.

విభీషణ శరణాగతి : హనుమ అభయం

"గోవుల్లో భాగ్యలక్షణాలు, బ్రాహ్మణుల్లో ఇంద్రియ నిగ్రహం, స్త్రీలలో చాంచల్యంలా దాయాదికి మరో దాయాది కీడు చేయడం సహజ లక్షణం. ఇప్పుడు అర్థమైంది. నువ్వు శత్రుహితుడివి."

"అన్నా" కాదు కాదన్నట్టుగా చేతులూ, తలా ఊపాడు విభీషణుడు.

"అనుమానం లేదు. నువ్వు శత్రుహితుడివే! తమ్ముడివి కావడంతో నీ మాటలు ఇంతవరకూ సహించాను. భరించాను. అదే ఇంకొకరు ఇలా మాట్లాడి ఉంటే ఈపాటికి వాడి తల తెగిపడేది." అన్నాడు రావణుడు.

"అది కాదన్నా..."

"వద్దు! నువ్విక మాట్లాడొద్దు! నీ ముఖం నాకు చూపించొద్దు! వెళ్ళు! వెళ్ళిక్కణ్ణుంచి. ఈ క్షణమే నిన్ను బహిష్కరిస్తున్నాను. ఈ నగరం వదిలి తక్షణం వెళ్ళిపో!"

హతాశుడయ్యాడు విభీషణుడు. అన్నను బ్రతిమలాడబోయాడు. వినిపించుకోలేదు రావణుడు. ముఖం తిప్పుకుని నిల్చున్నాడటు. సాటివారు కూడా చేరరాలేదు. అప్పుడు తప్పదిక అనుకున్నాడు విభీషణుడు. వెళ్ళిపోవాల్సిందే అనుకున్నాడు. గదాయుధం అందుకున్నాడు. తల వంచుకుని నిండుసభలోంచి బయటకి నడిచాడు. అతనికి మద్దతు పలుకుతూ నలుగురు మంత్రులు విభీషణుణ్ణి అనుసరించారు. వారితో పాటుగా ఆకాశానికి చేరుకున్నాడు విభీషణుడు. అక్కణ్ణుంచి రావణుణ్ణి చూస్తూ అన్నాడిలా.

"మహారాజా! నువ్వు నాకు అన్నవే కాదు, పూజనీయుడివి కూడా. నువ్వు ఎన్ని విధాల తిట్టినా, కొట్టి పొమ్మన్నా నాకు కోపం రాదు. కాక పోతే నన్ను అవమానించావు. అనుమానించావు. 'శత్రుహితుడు' అన్నావు చూడూ, ఆ మాటకు బాధగా ఉంది."

సర్లే అన్నట్టుగా చూసి, తల తిప్పుకున్నాడు రావణుడు.

"రాక్షసేంద్రా! నువ్వు రాజువి కాబట్టి నీ మాటలకు తాళం వేస్తారు. బళాబళీ అని నిన్ను మెచ్చుకునేవారుంటారు కాని, నీకు హితం చెప్పే వారు ఉండరు. ఆ పని చేసి నీకు నేను చేదు అయ్యాను. అన్నా! ఇంటికి నిప్పు అంటుకుంటే ఇంటిలోని వారే ముందు ఆర్పే ప్రయత్నం చెయ్యాలి. ఆ ప్రయత్నంలోనే నేను నీకు మంచి చెప్పాను. అది నీకు చెడు అయింది. సరే! నీ ఇష్టప్రకారమే కానీయ్! నేను వెళ్ళిపోతున్నాను. ఇక మీదటైనా బుద్ధిగా నడుచుకుని, నిన్నూ, నీవారినీ, రాజ్యాన్నీ కాపాడుకో." అన్నాడు విభీషణుడు. అక్కణ్ణుంచి నిష్క్రమించాడు. ఇంటివైపు దారితీయబోయి తనని తాను సంబాళించుకున్నాడు. వెళ్ళలేదటు. తిన్నగా రామదండు విడిసిన చోటుకి బయల్దేరాడు.

ఏ క్షణంలోనైనా రాక్షసులు తమపైకి దండెత్తి వచ్చే అవకాశాలు ఉన్నాయని, విడిది చేసిన చోట రామదండు చాలా అప్రమత్తంగా ఉంది. సుగ్రీవాది వానరముఖ్యులు నిలువెల్లా కళ్ళు చేసుకుని అన్ని వైపులా గమనిస్తున్నారు.

అంతలో ఆకాశమార్గాన మేరుశిఖరంలా మెరిసిపోతూ, ఎత్తుగా, దృఢంగా గదాయుధంతో విభీషణుడూ, అతని మంత్రులూ కనిపించడంతో వానర ముఖ్యులు ఆందోళన చెందారు. ఆకాశంలోని వారిని హనుమంతాదులకు చూపించాడు సుగ్రీవుడు. అన్నాడిలా.

"ఆ రాక్షసుడెవడో గదాయుధాన్ని ధరించి, ఆయుధధారులైన అనుయాయులతో ఉన్నాడు. మనమీదికి ఏ క్షణంలోనైనా దండెత్తి రావచ్చు. యుద్ధానికి సిద్ధంగా ఉండండి."

సుగ్రీవుని మాట ముగియనే లేదు, వానరులంతా చెట్లూ, రాళ్ళూ పట్టుకుని ఆకాశంలోని అసురులను ఎదిరించేందుకు సిద్ధమయ్యారు.

వానరుల యుద్ధసన్నాహాలు చూసి ఆందోళన చెందాడు విభీషణుడు. మంత్రులు కూడా ఆందోళన వ్యక్తం చేయడంతో ఏం చెయ్యాలో క్షణం పాలు పోలేదతనికి. అయితే రాముడు తమని రక్షిస్తాడని నమ్మకంగా ఉన్నాడతను. ఆ నమ్మకంతోనే ఆకాశంలో ఉండే, అక్కణ్ణుంచే గట్టిగా చెప్పాడిలా.

"అయ్యా! నా పేరు విభీషణుడు. నేను రాక్షసరాజు రావణుని తమ్ముణ్ణి. సీతను అపహరించి తేవడం తప్పనీ, ఆమెను అశోకవనంలో రాక్షసస్త్రీల మధ్య ఉంచి హింసించడం పాపం అనీ మా అన్నకు చాలాసార్లు గట్టిగా చెప్పాను. అతను విని పించుకోలేదు. పైగా ఇలా చెప్పినందుకు నిండుసభలో నన్ను శత్రుహితుడన్నాడు. నన్ను చంపబోయాడు. ఆఖరికి లంక నుంచి నన్ను బహిష్కరించాడు."

అవునా? అన్నట్టుగా సుగ్రీవాదులు ఒకరిని ఒకరు చూసుకున్నారు. అంతలోనే మళ్ళీ ఆకాశం కేసి చూశారు.

"అది నా మంచికే అనుకుని, పరమధార్మికుడూ, సర్వభూతశరణ్యుడూ అయిన రాముణ్ణి శరణు వేడేందుకు ఇక్కడకి వచ్చాను. నా నలుగురు మంత్రులసహా వచ్చానిక్కడికి. భార్యాబిడ్డల్నీ, సర్వస్వాన్నీ వదలి మరీ వచ్చాను. ఈ మాట ఆ కరుణానిధికి, రామునికి చెప్పండి." అన్నాడు విభీషణుడు. చేతులు జోడించి నమస్కరించి వేడుకున్నాడు.

అతని వేడుకోలు చూసి రాముడు ఎక్కడ అతనికి తొందరపడి అభయం ఇస్తాడేమోనని భయపడ్డాడు సుగ్రీవుడు. పరుగున వెళ్ళి రాముణ్ణి సమీపించాడు.

"రామా! రావణునికి సాక్షాత్తు తమ్ముడట! పేరు విభీషణుడు. అతని నలుగురుమంత్రులసహా వచ్చి శరణు వేడుకుంటున్నాడు." చెప్పాడు సుగ్రీవుడు.

"రామా! రాక్షసులు కామరూపులు. కోరిన రూపాన్ని ధరిస్తారు. వారిని నమ్మలేం. నువ్వు త్వరపడి అభయం ప్రకటించకు. ప్రకటిస్తే ఏమరుపాటున ఉన్నవేళ మనపై వారు దాడి చేయొచ్చు. ఆలోచించు! బాగా ఆలోచించి నిర్ణయం తీసుకో." అన్నాడు అంతలోనే!

మహారాజు. వీరుడు. శరణన్నా క్షమించరాని రాక్షసుడని విభీషణునిపై దండెత్త లేదు సుగ్రీవుడు. రాముణ్ణి సమీపించి విషయాన్నంతా వివరించాడు. అందుకు సంతోషించాడు రాముడు. మెచ్చుకోలుగా సుగ్రీవుణ్ణి చూశాడు. విభీషణుని శరణాగతి విషయమై చర్చించాలనుకున్నాడు. అంగద జాంబవంత హనుమంతాదులను దగ్గరగా పిలిచాడు రాముడు.

"సుగ్రీవుని మాటలు విన్నారుగా! ఏదైనా నిర్ణయించేటప్పుడు ఏ ఒక్కవాదంతోనూ రాజు అనేవాడు సంతృప్తి చెందకూడదు. ప్రాజ్ఞులైన వారందరి అభిప్రాయాలూ తీసుకోవాలి. తీసుకుని ఓ నిర్ణయానికి రావాలి. కాబట్టి విభీషణునికి శరణు ప్రకటించే విషయమై మీ మీ అభిప్రాయాలను నాకు చెప్పండి." అడిగాడు రాముడు.

ఏం చెప్పాలి? ఎలా చెప్పాలన్నది తర్జన

భర్జన పడ్డారంతా. అంగదుణ్ణి చూశారు. అతను ముందు మాట్లాడితే బాగుంటుందన్నది వారి చూపుల్లో వ్యక్తం చేశారు. అప్పుడు అన్నాడిలా అంగదుడు.

"రామా! శరణు కోరిన వ్యక్తిలో దుర్గుణాలు ఉంటే అతన్ని కాదనాలి. సద్గుణాలు ఉంటే కాదనడం తప్పు. మంచివారిని మనలో చేర్చుకోవడం అన్ని విధాలా మనకే మంచిదని నా అభిప్రాయం."

"అయితే ఓ పని చేద్దాం ప్రభూ! విభీషణాదుల్ని అక్కడే ఉండమని చెప్పి, మన చారుల్ని వారి దగ్గరకు పంపుదాం. చారులు వారిని అనేక రకాలుగా పరిశీలించి, పరిశోధించి ప్రమాదం లేదని చెప్పిన మీదటే వారిని మనలో చేర్చుకుందాం." అన్నాడు శరభుడు.

"నీ అభిప్రాయం ఏమిటి జాంబవంతా?" అడిగాడు రాముడు.

"నా అభిప్రాయం ఏమిటంటే...మన శత్రువు రావణుని తమ్ముడు ఆ విభీషణుడు. ఇప్పుడు ఈ స్థితిలో అతను మనల్ని శరణు వేడడం అనుమానాస్పదం అంటాను."

"అయితే అప్పుడు ఓ పని చేద్దాం. విభీషణుణ్ణి మాట్లాడిద్దాం. ఆ మాటల్లో రావణుని పట్ల అతని ధోరణిని గమనించి, అతడు దుష్టుడో, శిష్టుడో నిర్ణయిద్దాం." అన్నాడు మైందుడు.

హనుమ ఏమీ మాట్లాడడం లేదు. దీర్ఘంగా ఆలోచిస్తూ నిల్చున్నాడు. అతన్ని అడిగాడు రాముడు.

"హనుమా! నువ్వేమంటావు?"

"ఇతరుల మాటల్ని ఖండించడానికిగానీ, నా వాక్చాతుర్యం ప్రదర్శించడానికిగానీ నేను మాట్లాడడం లేదు ప్రభూ! ముందది మీరు గ్రహించాలి.

అన్న రావణుడు బహిష్కరించడంతో విభీషణుడు తన నలుగురు మంత్రులతో కలిసి ఆకాశమార్గంలో ప్రయాణించాడు. రామదండు విడిదిచేసిన దక్షిణ సముద్రతీరానికి చేరుకున్నాడు. ఆకాశంలోనే నిలబడి వానరవీరులను శరణు కోరాడు. తన రాకను రామునికి తెలియజేయమన్నాడు. అప్పుడు సుగ్రీవుడు ఏం చేశాడు? రాముడు అందరి అభిప్రాయాలు కోరినప్పుడు హనుమ ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేశాడు?

మీరే కాదు, మీతో పాటు అందరూ గ్రహిస్తే ఆనందిస్తాను. విభీషణునికి శరణు ప్రకటించే విషయంలో నా ముందు మాట్లాడిన వానర ప్రముఖులందరి మాటల్లోనూ నాకు తప్పులు కనిపిస్తున్నాయి." అన్నాడు హనుమ.

"ఏమిటా తప్పులు?" అడిగాడు రాముడు. హనుమ సమాధానం కోసం చూశాడు.

"దుర్గుణాలు ఉంటే కాదనాలి. సద్గుణాలు ఉంటే కాదనడం తప్పు అన్నాడు అంగదుడు. అతని గుణగుణాలను ఇప్పటికిప్పుడు నిర్ణయించేదెవరు స్వామి?" అడిగాడు హనుమ.

"చారుల్ని పంపించి, ఆకాశంలో ఉన్న విభీషణాదులను పరిశీలించి, పరిశోధించిన అనంతరమే వారిని మనలో చేర్చుకోవడం హాస్యాస్పదం అవుతుంది స్వామి. ఎక్కడో దూరంగా ఉన్న వారి విషయంలో చారుల చొరబాటు అవసరమేమోగాని, ఎదురుగా ఉన్న వ్యక్తుల దగ్గరకు చారుల ప్రవేశం, వారిని పరిశోధించడం...నగుబాటు అవుతుంది. పైగా తక్షణ నిర్ణయాల్లో చారుల ప్రసక్తే ఉండదు. ఉండకూడదు." అన్నాడు హనుమ.

"మన శత్రువు రావణుని తమ్ముడు విభీషణుడు. ఇప్పుడు ఈ స్థితిలో అతను మనల్ని శరణు వేడడం అనుమానాస్పదం అన్నాడు జాంబవంతుడు. అది తప్పంటాను నేను. ఎందుకంటే... రావణుడు శత్రువే! కాదనను. కాని సీతాదేవిని నీకు అప్పగించేందుకు నిరాకరించడంలోనూ, ఖర దూషణ త్రిశిర విరాధ వాలివంటి వారిని నువ్వు సంహరించిన తీరూ, నీ శౌర్య సద్గుణాలూ తెలిసి, సరైన సమయంలోనే సరైన చోటుకే విభీషణుడు వచ్చాడంటాను నేను. అతనికి నీ శరణు కావాలన్నది చాలా స్పష్టం." అన్నాడు మళ్ళీ హనుమ.

"విభీషణుణ్ణి మాటల్లో పెట్టి, వచ్చే సమాధానాలను బట్టి అతను శిష్టుడో, దుష్టుడో తేల్చుకుందామన్నాడు మైందుడు. అది కూడా తప్పే! ఎలాగంటే...ఈ పరిస్థితుల్లో పదేపదే ప్రశ్నిస్తే ఏం చెబితే ఏమవుతుందోనని సంశయానికి గురవుతాడు ఎదుటివ్యక్తి. తగిన సమాధానం ఇవ్వలేకపోతాడు. అప్పుడు నిర్దోషిని దోషిగా పరిగణించాల్సి వస్తుంది. తప్పు మనది అవుతుంది. అతను మాటకారి అయితే అతని గుండెల్లోని మాటను మనం తెలుసుకోలేం." అన్నాడు హనుమ.

నిజం అంటే నిజం అనుకున్నారంతా. హనుమ మాటల్లోని జ్ఞానసంపన్నతను మనసులోనే మెచ్చుకున్నారు.

"అడిగావు కాబట్టి ఇప్పుడు నా అభిప్రాయం చెబుతున్నాను ప్రభూ! దయచేసి విను! విభీషణుని మాటల ధోరణి చూస్తుంటే అతడు దుష్టుడిగా నాకు తోచడం లేదు. ఎందుకంటే...జంకూ గొంకూ లేకుండా వంచకుడైన వాడు శత్రు శిబిరానికి రాలేడు. పైగా అతని మాటల్లో తడబాటు గానీ, లొసుగులుగానీ లేవు. లేవు కాబట్టి విభీషణుడు దోషరహితుడనిపిస్తున్నాడు. రామా! అసలు విషయం చెబుతున్నాను విను. రాక్షసులు కామరూపులు కాబట్టి కోరిన రూపం ధరించవచ్చు. అందులో అనుమానం లేదు. అయితే మనసులోని భావాలను దాచడం కష్టసాధ్యం. వ్యక్తి భావాలకు ముఖం అద్దం పడుతుందంటారు. ఆ ప్రకారం చూస్తే విభీషణుని ముఖం వికారాలేవీ లేకుండా ప్రసన్నంగా పవిత్రంగా ఉంది." అన్నాడు హనుమ.

ఆ మాటకి వానరవీరులంతా తలలు పైకెత్తి విభీషణుణ్ణి పదేపదే చూడసాగారు. హనుమ అన్నది వాస్తవం. విభీషణుని ముఖం ప్రసన్నంగా ఉంది. పవిత్రంగా ఉందన్నారు.

"స్వామీ! నాది మరో మాట! మహా బలశాలి వాలిని సంహరించి, సుగ్రీవుణ్ణి నువ్వు రాజుని చేశావు. ఈ మాట ఆ నోటా ఈ నోటా విభీషణుడు విని ఉంటాడు. దుష్టరావణుణ్ణి నువ్వు అంతమొందిస్తావని అతనికి గట్టి నమ్మకం ఏర్పడి ఉంటుంది. సుగ్రీవునిలా అతను కూడా రాజ్యాన్ని ఆశించడంలో తప్పులేదు. అతను నిన్ను శరణు వేడడంలో అది కూడా ఓ కారణం కావచ్చు అని నాకు అనిపిస్తోంది." అన్నాడు హనుమ.

"రామా! నేను చెప్పిన కారణాల అన్నింటి వల్లా విభీషణునికి నువ్వు అభయం ఇవ్వవచ్చని నా అభిప్రాయం. బృహస్పతి అంతటివాడివి. నీకు మేము చెప్పాల్సిన అవసరం లేదు. అయినా అడిగావు కాబట్టి చెప్పాం. తర్వాత నీ ఇష్టం. మా మాటల్లోని మంచి చెడులు గుర్తించి నువ్వే ఒక నిర్ణయానికి రా! నీ నిర్ణయాన్ని మేమెవరం కాదనం." అన్నాడు హనుమ.

బాగా మాట్లాడాడంటే బాగా మాటాడాడంటూ వానరులంతా హనుమను పొగిడారు. అతని భుజాలను చరిచారు. కొందరైతే హనుమను మెచ్చుకుంటూ కరతాళధ్వనులు చేశారు.

-అరణి

సౌభాగ్య చక్రం

మే 4 నుంచి
మే 10 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

పెట్టుబడులు, వృత్తివ్యాపారాలు, వేడుకలు, చర్చలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోతారు. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. 6,7 తేదీల్లో అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారు. 8,9 తేదీల్లో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. పెట్టుబడులు లాభిస్తాయి. 10న రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

సోదరీసోదరుల విషయాలు, వేడుకలు, బదిలీలు, ప్రేమానుబంధాలు, వృత్తి వ్యాపారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో సినీ, రాజకీయ రంగాల వారు నిదానంగా వ్యవహరించాలి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి. 6,7 తేదీల్లో అదనపు సౌకర్యాలు సమకూర్చుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. 8,9 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. 10న సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఒక శుభవార్త అందుకుంటారు.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

వేడుకలు, ప్రయాణాలు, చర్చలు, కుటుంబ వ్యవహారాలు, ప్రేమానుబంధాలకు ఈ వారం అనుకూలం. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రియతముల వ్యవహార శైలి ఆవేదన కలిగిస్తుంది. 6,7 తేదీల్లో ఉన్నత విద్యా వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. కీలక సమాచారం అందుకుంటారు. 8,9 తేదీల్లో సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల విషయాల్లో ప్రోత్సాహకరం. 10న దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సినీరాజకీయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలం.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

బృందకార్యక్రమాలు, యూనియన్ వ్యవహారాలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లోపిస్తుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. 6,7 తేదీల్లో బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. 8,9 తేదీల్లో సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సన్నిహితులతో ఉల్లాసంగా గడుపుతారు. 10న సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెట్టుబడులు లాభిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు కొంత ఆటంకం కలుగుతుంది.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, పెట్టుబడులు, వేడుకలు, రుణాలు, పొదుపు పథకాలకు ఈ వారం ప్రోత్సాహకరం. బుధ, గురువారాల్లో వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు ఫలించకపోవచ్చు. సమావేశాల్లో పెద్దలను కలుసుకుంటారు. 6,7 తేదీల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాణిజ్య విస్తరణకు అనుకూల సమయం. 8,9 తేదీల్లో శుభకార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. 10న రాజకీయ, సినీ రంగాల వారికి కొంత నిరుత్సాహకరం. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఉన్నత పదవులు లభిస్తాయి.

కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

సమావేశాలు, వేడుకలు, చర్చలు, విద్యా విషయాలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థికపరమైన సమావేశాలకు ఆటంకాలు ఎదురవుతాయి. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. 6,7 తేదీల్లో సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి. 8,9 తేదీల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. 10న సమావేశాలు, బృందకార్యక్రమాల్లో ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి.

తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

వేడుకలు, సంస్మరణలు, ఆర్థికపరమైన సమావేశాలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. స్పెక్యులేషన్లలో నష్టం సంభవం. 6,7 తేదీల్లో రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. 8,9 తేదీల్లో ఆర్థిక వ్యవహారాల్లో శుభపరిణామాలు సంభవం. విలువైన పత్రాలు అందుకుంటారు. 10న పెద్దల ప్రోత్సాహం లభిస్తుంది. సంస్మరణల్లో పాల్గొంటారు. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, వేడుకలు, పెట్టుబడులు, రుణప్రయత్నాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. వేడుకల్లో పాల్గొంటారు. 6,7 తేదీల్లో స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. 8,9 తేదీల్లో ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. 10న సన్నిహితులకు సంబంధించిన ఒక సమాచారం ఆవేదన కలిగిస్తుంది. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

ఉన్నత పదవులు, వేడుకలు, ఆరోగ్యం, బృందకార్యక్రమాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరం. 6,7 తేదీల్లో విందుల్లో పాల్గొంటారు. హోటల్, వైద్య రంగాల వారికి అనుకూల సమయం. 8,9 తేదీల్లో విందులు, వేడుకల్లో పాల్గొంటారు. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. 10న ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుతుంది. వైద్యం, హోటల్, చిట్‌ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

పొదుపు పథకాలు, వేడుకలు, వృత్తిపరమైన సమావేశాలు, కీలక నిర్ణయాలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. బంధు మిత్రుల కలయికతో ఇల్లు సందడిగా ఉంటుంది. 6,7 తేదీల్లో ప్రేమానుబంధాలు బలపడతాయి. పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు శుభప్రదం. 8,9 తేదీల్లో సృజనాత్మకంగా వ్యవహరించి ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. 10న ఖర్చులు అంచనాలు మించుతాయి. వివాహ నిర్ణయాలకు అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి.

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

బదిలీలు, మార్పులు, వేడుకలు, బృందకార్యక్రమాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో విద్యాసంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. 6,7 తేదీల్లో బదిలీలు, మార్పులకు అనుకూలం, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. 8,9 తేదీల్లో ప్రియతముల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. కుటుంబ విషయాల్లో శుభపరిణామాలు సంభవం. 10న కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాల్లో మార్పులకు అనుకూలం.

మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

వేడుకలు, విలువైన వస్తువుల సేకరణ, వృత్తి, వ్యాపారాలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థిక వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించాలి. కీలకపత్రాలు అందుకుంటారు. 6,7 తేదీల్లో సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. స్టేషనరీ, రవాణా, ఏజెన్సీ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. 8,9 తేదీల్లో రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఇల్లు, స్థలం మార్పునకు సంబంధించిన ప్రయత్నాలు ఫలిస్తాయి. 10న ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

నవ్య సినిమా



సంగీత ఇప్పుడు కళ్ళు తెరిచింది!

మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మీద బాలీవుడ్‌లో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే! ఈ సినిమాలో అజారుద్దీన్ మాజీ భార్య సంగీత బిజిలానీగా నర్గిస్ ఫక్రీ నటిస్తోంది. సినిమా ప్రారంభానికి ముందే సంగీతను కలిసి పాత్ర గురించి చెప్పి అవసరమైన వివరాలు తెలుసుకోవడానికి చిత్ర యూనిట్ ప్రయత్నించింది. అప్పుడు సంగీతకి ఈ సినిమా మీద పెద్ద ఆసక్తి లేక వారికి కావలసిన వివరాలు చెప్పను పొమ్మంది. ఇప్పుడు చాలా వరకూ సినిమా పూర్తయ్యింది. ఇప్పుడు తన పాత్రను ఎలా మలుస్తున్నారన్న ఆసక్తి సంగీతకి కలిగిందట! తన పాత్రను సరిగా తీయకపోతే ఊరుకోను, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడను అంటూ చిత్ర యూనిట్‌కి వార్నింగులు ఇస్తోందట! ఇన్ని రోజులు మౌనంగా ఉండి ఇప్పుడు ఈ వార్నింగులేమిటి? అంటూ బాలీవుడ్ జనాలు మండిపడుతున్నారు.

'గ్యారేజీ'లో జపాన్ గెస్ట్

జూనియర్ ఎన్టీఆర్‌కి దక్షిణాదిలోనే కాదు, విదేశాల్లో కూడా వీరాభిమానులు ఉన్నారన్న విషయం 'జనతా గ్యారేజీ' సెట్లో రుజువైంది. జపాన్ నుంచి ఎన్టీఆర్ అభిమాని 'గ్యారేజీ' సెట్‌కొచ్చి కొద్దిసేపు ఎన్టీఆర్‌తో గడిపి మరీ వెళ్ళాడు. ఈ అతిథి పేరు నాన్. పనిమీద ఇండియాకి వచ్చిన నాన్‌కి హైదరాబాద్‌లో ఎన్టీఆర్ షూటింగ్ జరుగుతోందని తెలిసి హైదరాబాద్‌కి వచ్చి తన అభిమాన హీరోని కలిసి, ఆయనతో ఫోటోలు దిగి వెళ్ళిపోయాడట. విదేశీ అభిమానిని చూసి ఎన్టీఆర్ కూడా ఫుల్ హ్యాపీ నట!

కొడుకు కోసం ఆ నిర్మాత ఆరాటం

కొడుకు హృతిక్‌రోషన్‌కి సరైన సక్సెస్ అందించాలని డిసైడ్ అయిపోయాడు నటుడూ, నిర్మాత అయిన రాకేష్‌రోషన్. సూర్య నటించిన '24' మీద ఇప్పటికే భారీ అంచనాలు ఉండడంతో ఈ సినిమా మీద బాలీవుడ్ వాళ్ళ కన్ను పడింది. ఈ సినిమా హిందీ వెర్షన్ రైట్స్ కోసం పోటీ పడడం మొదలెట్టేశారు. పోటీలో అందరికన్నా రాకేష్ ముందున్నాడన్నది తాజా సమాచారం. మంచి ఫ్యాన్సీ రేటుకే సినిమా హక్కులను దక్కించుకోవాలన్న పంతంతో రాకేష్ ఉన్నాడని బాలీవుడ్ జనాలు చెబుతున్నారు. కొడుకు కోసం తండ్రి పడుతున్న ఆరాటం చూసి కొందరు ఆశ్చర్యపోతున్నారట కూడా!

ఇల్లు కొనలేకపోతున్న హీరో

హీరో అంటేనే కోట్లలో ఆదాయం ఉంటుంది. బాలీవుడ్ హీరో అంటే చెప్పనక్కర్లేదు. అందులోనూ ఖాన్ త్రయంలోని అమీర్‌ఖాన్ ఆదాయం సామాన్యుల ఊహకు అందకపోవచ్చు. ఒక్కో సినిమాకి దాదాపు 40 కోట్లకు పైమాటే పుచ్చుకుంటాడు అమీర్. ఇక యాడ్స్ సంగతి చెప్పనక్కర్లేదు. ఇంత సంపాదిస్తున్న అమీర్ ఓ ఇంటిని మాత్రం కొనుక్కోలేకపోతున్నాడట! అమీర్‌కు ఇల్లు లేదా ఏంటి? అని అనుమానం అక్కర్లేదు. మంచి ఖరీదైన ఇల్లే ఉంది. కానీ అమీర్ కొనుక్కోవాలనుకుంటున్నది తన తల్లి నివసించిన ఖ్వాజా మంజిల్‌ని. అయితే ఈ ఇల్లు ఇప్పటికే ఆస్తి వివాదంలో ఉండడంతో దాన్ని కొనడం సాధ్యం కావడం లేదట! ఎంతమంది ద్వారా ప్రయత్నించినా తన కల నెరవేరడం లేదని అమీర్ తన సన్నిహితుల వద్ద వాపోతున్నాడట!



ఆ దర్శకుడితో చేయనన్న ఆది

'సరైనోడు' సినిమా ద్వారా ఆదిపినిశెట్టికి మంచి పేరే వచ్చింది. సినిమా విషయంలో ఆది ఫుల్‌హ్యాపీగా ఉన్నా దర్శకుడి విషయంలో ఆది కొద్దిగా అసంతృప్తిగా ఉన్నాడని అంటున్నారు. ఇంతకీ అసలు సంగతేమిటంటే...'సరైనోడు' సినిమా షూటింగ్ సమయంలోనే తన సినిమాలో మరోసారి విలన్‌గా చేయాలని బోయపాటి ఆది నుంచి హామీ తీసుకున్నాడు. అయితే సినిమాకి మిశ్రమ స్పందన రావడంతో ఇచ్చిన హామీ నెరవేర్చలేను అని ఆది చెప్పేశాడట! అంతే కాకుండా బోయపాటి సినిమాల్లో విలన్ వేషం వేయకూడదని నిర్ణయించుకున్నాడని అతని సన్నిహితులు చెబుతున్నారు.

బూరెల్లాంటి బుగ్గలు, చెంపకు చారడేసి కళ్ళు, ముట్టుకుంటే మాసిపోయే రంగుతో టాలీవుడ్‌కి పరిచయమైంది బుల్లితెర పార్వతి సొనారికా భడోరియా. తొలిసినిమా 'జాదూగాడు'తో వెండి తెర మీద మ్యాజిక్ చేసి, మలి సినిమా 'స్పీడున్నోడు'తో యమస్పీడుగా స్టెప్పులేసి, మూడవ సినిమా 'ఈడోరకం ఆడోరకం'లో పొగరుబోతు అమ్మాయిగా ప్రేక్షకుల మనసు దోచుకుందీ బుల్లితెర పార్వతి. అందాల ఆరబోతకు అడ్డుచెప్పని స్వభావం, ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే తత్వంతో తెలుగులో అవకాశాలను అందిపుచ్చుకుంటున్న సొనారికాతో

ఆయన్ని చేసుకుందామనుకున్నా

-సొనారికా

'ఈడోరకం ఆడోరకం' సక్సెస్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నారా?

చాలా...చాలా....

ఈ సినిమా షూటింగ్ అనుభవాలు...

షూటింగ్ అంతా ఏదో పిక్నిక్‌కి వెళ్ళినట్టు చేశాం తప్ప, ఎక్కడా సీరియస్‌నెస్ అన్నది ఫీలవలేదు. దానికి కారణం విష్ణు సార్, రాజ్‌లే కారణం. ఒక కుటుంబంతో కలిసి ఉన్న ఫీలింగ్ కలిగింది. ఉత్తరాది నుంచి వచ్చినా నన్ను ఇక్కడి అమ్మాయిగానే ట్రీట్ చేశారు. షూటింగ్‌లో అందరం ఎప్పుడూ జోకులు వేసుకుంటూ సరదాగా ఉండే వాళ్ళం. ముఖ్యంగా రాజేంద్రప్రసాద్‌గారు చాలా జోక్‌లు చెప్పేవారు. సీనియర్ అయినా మాతో బాగా కలిసిపోయేవారు.

ఈ సినిమాలో నీలవేణిలాగానే నిజ జీవితంలో కూడా ఉంటారా?

లేదు. నీలవేణికీ, నా స్వభావానికీ అస్సలు పోలికే ఉండదు. సినిమాలో నీలవేణి తలపొగరు అమ్మాయి. ఎవరి మాటా వినదు. వినిపించుకోదు. తను చేయదలచుకుంది చేసే పాత్ర. నిజజీవితంలో నేను అలాంటి అమ్మాయిని కాను. నా స్వభావానికి విరుద్ధమైన ఈ పాత్ర చేసేటప్పుడు ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారా? అని కొద్దిగా భయపడ్డాను. కానీ ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ చూసిన తరువాత చాలా సంతోషం కలిగింది.

ఇప్పటివరకూ టాలీవుడ్‌లో ముగ్గురు హీరోలతో చేశారు కదా? వారి గురించి...

నాగశౌర్య జోవియల్‌గా ఉంటాడు. వెండితెర మీద ఎలా ఉంటాడో బైట కూడా అలానే ప్రవర్తిస్తాడు. బెల్లంకొండ శ్రీనివాస్ కొద్దిగా రిజర్వ్‌డ్. కానీ పరిచయం పెరిగితే చాలా స్నేహంగా ఉంటారు. విష్ణు సార్ వీరిద్దరి కన్నా చాలా సీనియర్. అయినా ఆ గర్వం ఎక్కడా కనపడదు. నాలాంటి అప్‌కమింగ్ హీరోయిన్స్‌కి తెలియని విషయాలు చెబుతూ చాలా హెల్ప్ చేస్తారు. ఆయనతో కలిసి రెండవసారి చేసే అవకాశం దక్కింది.

రెండవసారి ఏంటి? ఈ సినిమానే మొదటి సినిమా కాదా?

వాస్తవానికి ఆయనతో చేసిన సినిమా 'సరదా' నా మొదటి సినిమా. కాకపోతే 'ఈడోరకం ఆడోరకం' సినిమా ముందు విడుదల అయింది. 'సరదా' కూడా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

తెలుగులో సినిమాలు అంగీకరించారా?

లేదు. రెండు మూడు కథలు అయితే విన్నాను. ఇంత వరకూ వేటికీ ఓకే చెప్పలేదు. కోలీవుడ్‌లో ఓ సినిమా చేస్తున్నాను.

తెరమీద అందాల ఆరబోత మీద మీ అభిప్రాయం?

ఇది గ్లామర్ ఫీల్డ్. నిండుగా చీర కట్టుకుని నటిస్తే బుల్లితెర ప్రేక్షకులు ఓకే చేస్తారు కానీ, వెండితెర మీద మాత్రం అలా కనిపిస్తే అంత



టాలీవుడ్‌లోకి ఎలా వచ్చారు?

'మహదేవ్' సీరియల్ చేస్తున్న సమయంలో 'జాదూగాడు' సినిమాలో అవకాశం వచ్చింది. కాకపోతే డేట్లు అడ్జస్ట్ కావని చెప్పాను. దర్శకనిర్మాతలు కొన్ని రోజులు ఆగుతామని చెప్పి, నా డేట్లు అడ్జస్ట్ అయ్యేవరకూ ఆగి ఆ తరువాత షూటింగ్ మొదలెట్టారు. వాళ్ళ సపోర్ట్ లేకపోతే టాలీవుడ్‌లో చేసే అవకాశాన్ని మిస్ అయ్యేదాన్నే!

బాగా ఇష్టపడే హీరో...

హాలీవుడ్ హీరో సిల్వెస్టర్ స్టాలోన్ (Sylvester Stallone). ఆయన నటించిన 'రాకీ', 'రాంబో' ఎన్ని సార్లు చూశానో చెప్పలేను. చిన్నతనంలో ఆయనంటే ఎంత ఇష్టం ఉండేదంటే పెద్దయ్యాక ఆయన్ని పెళ్ళి చేసుకోవాలని అనుకునేదాన్ని. పెద్దవుతున్న కొద్దీ నాదెంత పిచ్చి కోరికో అర్థమైంది. ఎప్పుడైనా చిన్నప్పటి నా క్రష్ గుర్తొస్తే భలే నవ్వొస్తుంది.

టాలీవుడ్‌లో ఎవర్ని ఇష్టపడడం లేదా?

అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టం. ఆయన తాజా సినిమా 'సరైనోడు' చాలా నచ్చింది. ఇప్పటికే చాలా సార్లు చూసేశాను. ఆయన తరువాత అంతగా ఇష్టపడేది మహేష్‌బాబుగారిని. టాలీవుడ్‌లో నటించడం మొదలుపెట్టిన తరువాత వీరిద్దరి సినిమాలే ఎక్కువగా చూశాను. ఒక్కొక్కరిదీ ఒక్కో స్టయిల్. ఎవరి ప్రత్యేకత వారిదే!

త్వరగా అంగీకరించరు. వెండితెర మీద ఎంత అందంగా కనిపిస్తే అంత ఆదరిస్తారు. సినిమాల్లో నటించడం మొదలెట్టిన తరువాత నేను నేర్చుకున్న మొదటి పాఠం ఇది. ఇప్పుడున్న పోటీలో తట్టుకుని నిలబడాలంటే గ్లామర్‌గా కనిపించడం తప్పనిసరి. ఈ విషయంలో నాకు ఎలాంటి అభ్యంతరాలూ లేవు.

టీవీ సీరియల్‌లో నటించే అవకాశం ఎలా వచ్చింది?

లెవెన్త్ స్టాండర్డ్ చదువుతున్నప్పుడు ఓ సీరియల్‌లో అవకాశం వచ్చింది. మా ఆంటీతో కలిసి ఓ ఫంక్షన్‌కి అటెండ్ అయ్యాను. ఆ ఫంక్షన్‌కి వచ్చిన టీవీ సీరియల్ డైరెక్టర్ నన్ను ఆడిషన్‌కి రమ్మని పిలిచారు. మొదట్లో చదువు దెబ్బతింటుందని మా ఫాదర్ ఒప్పుకోలేదు. ఆడిషన్‌కి కూడా ఓకే చెప్పలేదు. చదువు నిర్లక్ష్యం చేయను అని ప్రామిస్ చేస్తే ఒప్పుకున్నారు.. రెగ్యులర్ క్లాసులకి అటెండ్ అవుతూనే ఆ సీరియల్‌లో చేశాను. దురదృష్టవశాత్తు ఆ సీరియల్ ప్రసారం కాలేదు. ప్లస్‌టూ పూర్తి చేసిన తరువాత 'మహదేవ్' సీరియల్‌లో పార్వతిగా చేసే అవకాశం వచ్చింది. ఈ సీరియల్ ద్వారా బుల్లితెర ప్రేక్షకులకి బాగా దగ్గరయ్యాను. ఎప్పుడైనా బయట కనిపిస్తే పార్వతి అంటూ ప్రేమగా దగ్గరకొస్తారు. నా అసలు పేరును వాళ్ళు ఎప్పుడో మరిచిపోయారు.

మీ మదర్ గురించి...

తను హౌస్ వైఫ్. షూటింగ్‌లకి వచ్చినా, నా మేకప్‌రూంలోనే ఉండిపోతుంది తప్ప బయటకొచ్చి షూటింగ్ స్పాట్‌లో కూర్చోదు. షూటింగ్ అయిపోయిన తరువాత మాత్రం ఫైనల్ ప్రింట్ చూస్తుంది. బాగా చేస్తే మెచ్చుకుంటుంది. లేకపోతే ఎక్కడెక్కడ బాగా చేయలేదో చెప్పి ఎలా సరిదిద్దుకోవాలో సూచనలు చేస్తుంది. మా మదర్ అంటే నాకు చాలా ఇష్టం. నాకే కాదు షూటింగ్‌లో అందరూ ఇష్టపడేవారు. నేను అచ్చు మా అమ్మలాగ ఉంటానని అందరూ అంటూంటారు కూడా!

మీ బ్రదర్ గురించి...

తను నా సీరియల్స్ అంటే పెద్దగా ఇష్టపడడు. ఎంత సేపూ యాక్షన్ సీన్లు ఉన్న సినిమాలూ, సీరియల్స్‌ని ఇష్టపడతాడు. వాటిని చూసీ చూసీ అప్పుడప్పుడు నాతో ఫైట్ చేస్తుంటాడు.

చిన్న వయస్సులోనే నటన వైపు వచ్చారు కదా, షూటింగ్‌లకి ఒక్కరే వెళ్ళేవారా?

లేదు. మా ఫాదర్ ఉదయం తొమ్మిది గంటలకల్లా షూటింగ్‌కి తీసుకొచ్చి దింపేసి వెళ్ళిపోయేవారు. తిరిగి సాయంత్రం ఐదు, ఆరు మధ్య వచ్చి నన్ను తీసుకుని వెళ్ళేవారు. నాన్న బిజీ అయితే ఆ బాధ్యత అమ్మ తీసుకునేది. ఇప్పటికీ ఇంట్లో నన్నే చిన్న పిల్లలా ట్రీట్ చేస్తారు. ఓ విధంగా చెప్పాలంటే, నా బలం, బలహీనతా వాళ్ళే! మా ఫ్యామిలీ సపోర్ట్ లేకపోతే ఇక్కడిదాకా వచ్చేదాన్ని కాదేమో!

-చిన్ని

వాటి మీద ప్రేమ లేదట!

సినీరంగంలోకి వచ్చేవారందరూ డబ్బు సంపాదనే లక్ష్యంగా వస్తారు. పైకి ఈ విషయం చెప్పకపోయినా, అంతరార్థం మాత్రం అదే! డబ్బు సంపాదన లక్ష్యాన్ని కొద్దిగా మార్చి చెబుతోంది సమంత. సినిమాలు చేస్తే డబ్బులు వస్తాయి. ముందు డబ్బు కోసమే వచ్చాను. ఇక్కడికొచ్చాక నా అవసరాలకు సరిపోయేంత సంపాదించాను. ఇంకా సంపాదించి నోట్లకట్టలతో బీరువాలను నింపేసుకోవాలన్న అత్యాశ లేదు. ఇక నుంచి సెలక్టివ్‌గా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను అంటూ చెప్పుకొచ్చింది సమంత. అయితే ఆమె చేతిలో ప్రస్తుతానికి ఒకటి రెండు సినిమాలు తప్ప ఎక్కువ లేవనీ, ఆ సంగతి బయటపడకుండా పై మాటలు చెబుతూ కవర్ చేసుకుంటోందని సినీ జనాలు అంటున్నారు. కాకపోతే సమంతకి నిజంగానే డబ్బంటే పిచ్చి లేదనీ, తన సంపాదనలో కొంత భాగాన్ని సేవాకార్యక్రమాలకు ఖర్చుపెడుతుందనీ, డబ్బు పిచ్చి ఉంటే ఈ విధంగా ఖర్చు చేస్తుందా? అనీ ఆమె సన్నిహితులు ప్రశ్నిస్తున్నారు.

ఇంటర్వ్యూ

పాత ఆర్టిస్టులపై పరిశ్రమ దృష్టి పెట్టాలి

- వై.విజయ

మా పల్లెలో గోపాలుడు చిత్రం ద్వారా చేపల పులుసు రుచి చూపించి తన హాస్య సంభాషణలతో సంచలనం రేపిన నటి వై.విజయ. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా 1000 చిత్రాల్లో నటించిన బహు భాషా నటి. ఒక వైపు హాస్య రసం పండిస్తూ, మరోవైపు క్యారెక్టర్ నటిగా ప్రేక్షకులను మెప్పించారు. పాత ఆర్టిస్టులపై పరిశ్రమ దృష్టి కేంద్రీకరించాలంటున్న వై.విజయ ఇంటర్వ్యూ....

